సంపుటి –V
15వ శాసన సభ – సమావేశము–III
సంచిక. 2

వెల : రూ.24-00
17 డిసెంబరు, 2019
మంగళవారం (ఏడవ రోజు)
(శక సంవత్సరము-1941
మార్గశిర - 21)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01-01
2.	గౌరవ సభాపతిచే ప్రకటన (ఒడిశా ప్రభుత్వం దిశ బిల్లును అభినందిస్తూ సంబంధిత బిల్లు కాపీలు పంపమని కోరటం గురించి)	....	01-02
3.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	03-63
4.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	63-67
5.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	67-68
6.	వాయిదా తీర్మానం – తిరస్కరణ (పోలవరం సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం చెయ్యాలని, గోదావరి, పెన్నా నదుల అనుసంధానం గురించి)	....	68-68
7.	జీరో అవర్ (శూన్య గంట)	....	68-76
8.	స్వల్ప వ్యవధి చర్చ (రాజధాని నగర నిర్మాణంపై)	....	76-132
9.	సభా కార్యక్రమం	....	132-137
10.	సభ్యుల సస్పెన్షన్	....	137-138
11.	రాజధానిపై స్వల్ప వ్యవధి చర్చ కొనసాగింపు	....	139-157
12.	గౌరవ సభాపతిచే ప్రకటనలు	....	157-158

ఎ. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు, స్వల్ప వ్యవధి ప్రశ్నలు రూల్-74, 344 నోటీసులకు సంబంధిత మంత్రులు నేరుగా సభ్యులకు సమాధానాలు పంపాలని

బి. చారిత్రాత్మకమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేయుట గురించి

సి. గణాంకాల వివరణ (STATISTICS)

13. సభ నిరవధిక వాయిదా (సాయంత్రం గం. 6.23 ని. లకు) 158–158

అనుబంధం

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు, ... 159–179
స్వల్ప వ్యవధి ప్రశ్నలు జత చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	:	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, డిసెంబర్ 17, 2019

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: There is an important announcement.

ANNOUNCEMENT

"With great pride and pleasure, I am to announce to the House that great applause is being received from every nook and corner of the Country for the Disha Bill passed by the Andhra Pradesh Legislature. The Government of Odisha State has requested to forward the copies of the Disha Bill to enact Legislation on the same lines in their State.

I, once again congratulate the Government of Andhra Pradesh under the dynamic leadership of Sri Y.S. Jagan Mohan Reddy, each and every Member of the House for enacting such a historic Legislation."

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, దేశ వ్యాప్తంగా దిశ బిల్లును praise చేయడమేకాకుండా ఒడిశా నుంచి దిశ బిల్లును పంపించమని అడగడం నిజంగా మనకు గర్వకారణం. దేశ వ్యాప్తంగా దిశ చట్టం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు తెచ్చిన కదలిక సంతోషాన్ని ఇస్తుంది. ఇది దేశవ్యాప్తంగా రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఒక దిశ బిల్లు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా చర్చ జరిగే విధంగా 50శాతం రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇవ్వడంలో 50శాతం రిజర్వేషన్లు ఉమెన్‌కి ఇవ్వడం, 50శాతం బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన బిల్లు తేవడం, ఇంగ్లీషు మాధ్యమం బిల్లు తీసుకురావడంలో, ఆర్టీసీ విలీనం విషయం కానీ స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇచ్చే విషయంలో, సమగ్ర భూసర్వే విషయంలో ఒక చట్టం తీసుకురావడంలో అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలకు సెపరేటు కమీషన్లు తీసుకురావడంలో, కౌలు రైతులకు చట్టాలు తీసుకురావడం, ఎక్సైజ్ పాలసీ లాంటి హిస్టారికల్‌గా బిల్లులు తీసుకురావడం గర్వకారణం అయినందున ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మీ ఆధ్వర్యంలో బిల్లులు పాస్ చేసినందుకు మీకు కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నవరత్నాల్లో హామీలు ఇచ్చిన విధంగా వాహనదారులకు ప్రోత్సాహకం ఇవ్వడం, రైతు భరోసా, ఆరునెలల్లో ఒక మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుని ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయే విధంగా ఉండాలని కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

(శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి మీరు అభినందనలు తెలపండి అని ప్రతిపక్షనాయకుడిని అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : నేను కూడా ఎండార్స్ చేస్తాను సర్. ఇప్పుడు శ్రీకాంత్ రెడ్డిగారు చెప్పిన దానిని నేను ఎండార్స్ చేస్తున్నాను. అదే సమయంలో చాలా గొప్పగా చెప్పారు.

నిన్న కూడా వెళ్లి చూశాను. 4సంవత్సరాల అమ్మాయిపైన దారుణంగా అత్యాచారం జరిగింది.(బెల్) ఒక్క మంత్రి కూడా వెళ్లి పరామర్శించలేదు.

(అధికారపక్షసభ్యులు ఆయన బుద్ధి మారదు అని అన్నారు.)

మీ సభ్యులు నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు ఉన్నారు. వాళ్ల ఏడుమందిపై ఈ బిల్లు కింద కేసులు పెట్టండి.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మీరు వేరే ఫాంలో రండి. ప్లీజ్...

(శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు వారి వారి స్థానాల్లో నిలబడి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

ఇది కరెక్టు కాదు. ఆయన ఒక ఇష్యూమీద మాట్లాడారు. మీరు దానిని కాంట్రవర్సీ చేయకండి. ప్లీజ్ ..

(శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేను డబ్బా కొట్టాలా అని అన్నారు)

దయచేసి కూర్చొండి. నో.....

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా, ఐదు సంవత్సరాల బాలికపై 11వ తారీఖున అత్యాచారం జరిగింది. ఆ కేసు రిజిస్టర్ చేసి, వెంటనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది. ముఖ్యమంత్రిగారితో చర్చించిన మీదట వాళ్లకు కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరిగింది. అంతేగాక ఆ పాప ఎస్సీ వర్గానికి చెందిన పాప కాబట్టి అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది. నిన్న మేము వెళ్లి ఆ కుటుంబానికి పరిహారం అందించడం జరిగింది. ఎవరూ వెళ్లలేదని చెబుతున్నారు. వెంటనే కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

(నిన్న ప్రతిపక్షనాయకుడు వెళ్ళిన తరవాత మీరు వెళ్లారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

MR.SPEAKER: I am not allowing. Now, Question Hour. Question No.744

గిరిజన సహకార సంస్థ ఆస్తులు

ప్రశ్న నెం. 744 (61)

శ్రీమతి విశ్వాసరాయి కళావతి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని గిరిజన సహకార సంస్థల ఆస్తుల వివరాలేమిటి;

ఆ) వాటిలో ఏవైనా గోదాములు ఉన్నాయా, వాటి వివరాలేమిటి;

ఇ) అయితే, సదరు గోదాముల వినియోగానికి సంబంధించి అవి గిరిజన సహకార సంస్థ లేదా ఐటీడీఏ నియంత్రణలో ఉన్నాయా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం)(శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి)

అ)అవునండీ. రాష్ట్రంలో గిరిజన సహకార సంస్థ ఆస్తుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	ఆస్తి రకం	డిపోలు/భవనాల/ బంకుల/గోదాముల సంఖ్య	విస్తీర్ణం
1	డిఆర్ డిపో భవనాలు	540	328212.90 చ.అ
2	గోదాములు	134	262270 చ.అ
3	ఎల్‌పిజినిల్వ కేంద్రాలు	12	116000 కేజీలు
4	పెట్రోలు బంకులు	16	5.31 చ. సెంట్లు
5	కార్యాలయ భవనాలు / సిబ్బంది క్వార్టర్లు	26	89325 చ.అ
6	సూపర్ బజార్లు (సీతంపేట, పార్వతీపురం, గుమ్మ లక్ష్మీపురం,పాడేరు, అరకు వ్యాలీ, రాజేంద్రపాలెం, కేడీపేట, రంపచోడవరం, అడ్డతీగల, కేఆర్ పురం, చింతూరు)	11	12430 చ.అ
7	ఖాళీ స్థలాలు	3	3495 చ.అ
8	పారిశ్రామిక యూనిట్లు	6	10812 చ.అ

ఆ) అవునండీ, 35,723 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న 134 గోదాములు ఉన్నాయి.

ఇ) అవునండీ, సదరు గోదాములు గిరిజన సహకార సంస్థ నియంత్రణలో ఉన్నాయి.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI)(పాలకొండ): ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పిన విషయాలు సహకార సంస్థ ద్వారా ఈ ఆస్తుల వివరాలను తెలియజేశారు. కానీ ఇందులో ఇంకా అన్యాక్రాంతం అయినవి, గుర్తించనివి, ఖాళీ స్థలాలు ఇంకా ఉన్నాయి. వాటిని కూడా గుర్తించి, వాటి వివరాలు కావాలని మీ ద్వారా అడుగుతున్నాను. 1956లో గిరిజన కో–ఆపరేటివ్ కార్పొరేషన్ ఏర్పాటైంది. మా ప్రాంతంలో ఈ సంస్థ ఏర్పడితే మేలు జరుగుతుందని ఆరోజు ఎంతోమంది ప్రజలు ఉదారంగా భూమిని ఇచ్చిన దాఖలా ఉంది. ప్రభుత్వం ఈ స్థలాన్ని జిసిసికి ఇవ్వడం జరిగింది. ఆరోజు ప్రజలు ఉదారంగా ఇచ్చిన భూమి అన్యాక్రాంతం కాకుండా ఉండే విధంగా చూడాలని కోరుతున్నాం.

గిరిజన ప్రాంతంలో ఇప్పుడు చిన్న స్థలం కూడా లక్షలాది రూపాయలు పెడితే గానీ దొరకని పరిస్థితుల్లో వారు గుర్తించి జిసిసి నియంత్రణలో ఉన్నాయని చెబుతున్నారు. ఈ గోడౌన్స్ అన్నీ కూడా 30, 40సంవత్సరాలు కింద కట్టినవి. ఇంకా చాలా అవసరాలు ఉన్నా కూడా వాటికి డబ్బులు వెచ్చించక ఉత్పత్తులు అన్నీ కూడా తడిసిపోతున్నందువల్ల గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజకవర్గ పరిధిలో ఆఫీసుతో సహా 40ఏళ్ల కిందట గోడౌన్స్ కట్టినవి సక్రమంగా లేవు. ఇప్పుడు చెబుతున్నవన్నీ రాష్ట్ర వ్యాప్తంగా వివరాలతో మాకు తెలియజేయమని మీ ద్వారా అడుగు తున్నాను. జిసిసి సహకార సంస్థ నియంత్రణలో ఉన్నాయని చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో ఆక్రమణలకు, అన్యాక్రాంతమయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి మీరు దానిని నియంత్రించాలని కోరు తున్నాను. మా ప్రాంతంలో ఐటిడిఏ నియంత్రణలో ఉన్నాయని అనిపిస్తోంది. ఎందుకంటే మొన్న పెట్రోల్ బంకు జిసిసిదని ఐటిడిఏ వారు టేక్ఓవర్ చేసుకోవడం జరిగింది. అలాగే Adventure park సగం స్థలాన్ని జిసిసిదని, సగం ప్రభుత్వ పోరంబోకుదని అంటున్నారు. అంటే ఏదీ కూడా క్లారిటీ లేకుండా జిసిసిని రక్షించాల్సిన పరిస్థితిలో ఇవన్నీ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఉ.9.10

జిసిసి భూములను ఆంధ్రబ్యాంకుకి, స్టేట్‌బ్యాంకుకి ఇచ్చామన్నారు. జిసిసి సూపర్‌బజార్ చాలా రోజులుగా ఖాళీగా ఉంది. ఐటిడిఏ ద్వారా దాంట్లో ఆఫీసు, గోడౌన్ లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ కట్టడానికి కూడా ప్రజాప్రతినిధులు అయిన మాకు తెలియజేయకుండా నిర్మించినప్పుడు మా గిరిజనులకు ఏమి అవసరాలు ఉన్నాయో తెలుసుకోకుండా కట్టించాలనే ప్రయత్నం చేసినప్పుడు అసలు ఈ ఆస్తులు ఎవరివనేవి చాలా ఇబ్బందిగా ఉంది. టిఎస్‌పి పరిధిలో ఉన్న వీరఘట్టం మండలంలో డిసిఎమ్ఎస్ పక్కన ఖాళీ స్థలం ఉందంటున్నారు. అది ఎవరి నియంత్రణలో ఉందో మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో తెలియజేయలేదు. అలాగే కొత్తూరు, భామిని అన్నిచోట్ల స్థలాలు ఉన్నాయి. వాటికి సంబంధించి మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో తెలియపరచలేదు కాబట్టి మీ ద్వారా ఉపముఖ్యమంత్రిగారిని సంబంధిత సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA)(సాలూరు): అధ్యక్షా, ఈరోజు గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానంగా ఇచ్చారు. తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేయదలచుకున్నదేమిటంటే చాలాచోట్ల డిపోలు, గోదాములు, ఆఫీసు లేదా సిబ్బంది నివాస భవనాలన్నీ కూడా శిథిలమైపోయిన తరవాత ఆ స్థలాలు అన్నీ అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. అదేవిధంగా మరికొన్ని చోట్ల డిపోలు మూసివేయబడ్డాయి. ఆ స్థలాలు, భవనాలను ఇతరులు ఆక్రమిస్తున్నారు. మరికొన్ని చోట్ల స్థలం లేదా భవనాలకు రక్షణ గోడ కానీ, కంచె కానీ లేదు. వాటిని కూడా ఇతరులు ఆక్రమిస్తున్నారు. నా నియోజకవర్గానికి జీసీసీ ఎండీ, జనరల్ మేనేజర్ ఎవరు వచ్చినా ఎన్ని స్థలాలు కబ్జాలు చేశారో నేనే చూపిస్తాను. ఇవి చాలా విలువైన స్థలాలు. 1956లో జీసీసీ వచ్చింది. గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు మరొక ఆధారం లేదని, జీసీసీ వస్తే గిరిజనులకు బాగుంటుందని ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి ఉచితంగా స్థలాలు ఇచ్చారు. ఆ స్థలాలు అప్పట్లో 5సెంట్లు, రెండు, మూడు, ఐదేసి ఎకరాలు ఇచ్చిన వాళ్లు కూడా ఉన్నారు. కానీ వాటిపై సరైన నియంత్రణ లేక కంచె ఏర్పాటు, గోడలుకానీ కట్టకపోవడం వలన అక్కడ పనిచేసే అధికారులు చూసీ చూడకుండా విడిచిపెట్టడం వలన ఇతరులు ఆక్రమిస్తున్నారు. ఆరోజు స్థలం విలువ రూ.500, రూ.600 లేదా రూ.1000 ఉంటే ఈరోజు ఆ స్థలం కొన్ని లక్షల విలువ చేస్తుంది. పట్టణంలో కూడా జీసీసీ స్థలాలు ఉన్నాయి. వాటిని పరిరక్షించమని మా ఉద్దేశం. జీసీసీ అంటే ప్రభుత్వం. ఆ స్థలాలు ప్రభుత్వ అధీనంలో కానీ, జీసీసీ అధీనంలో ఉండాలి. కానీ వాటిని దురాక్రమణ చేసుకుని రియల్ఎస్టేట్‌కు , వ్యాపారాలకు వాడుకుంటున్నారు. గౌరవ ఉపముఖ్యమంత్రి ప్రాంతంలో నేను కూడా ఉద్యోగం చేశాను. అక్కడ నేను ఉన్నప్పుడు చాలా దురాక్రమణలు జరిగితే చాలావరకూ పటిష్టం చేసి లాక్కోగలిగాం. అదేవిధంగా ఇప్పుడు సాలూరు నియాజకవర్గం చూసినా, జిల్లాలో ఎక్కడ చూసినా ఈ విధంగా జరుగుతుంది. నియంత్రణ చెయ్యమని మా ఉద్దేశం. ఇప్పుడు కొత్తగా 15 గోదాములు, 33 ఎల్‌పిజి గోదాములు కడతామంటున్నారు. సుమారు రూ.30కోట్లతో 400డిపోలకు కొత్తగా ప్రతిపాదనలు చూపిస్తున్నారు. వీటన్నింటినీ కట్టిన తరవాత ఇతరులు ఆక్రమించుకోకుండా ప్రభుత్వ అధీనంలో ఉండేట్లు చేసుకోవాలి. ఎక్కడెక్కడ ఖాళీ స్థలాలు, ఆస్తులు ఉన్నాయో సంబంధిత రికార్డులు ఏ ఆఫీసులోనూ లేవు. గతంలో 1990లో ఆస్తులకు సంబంధించి రికార్డు కనిపిస్తోంది. ఈరాష్ట్రంలోని జీసీసీ భవనాలు, స్థలాలను సంరక్షించాల్సిన బాధ్యత ఎవరిది? చాలాచోట్ల జీసీసీ భవనాలు, స్థలాలు ఆక్రమణకు గురైన విషయం ప్రభుత్వం గుర్తించిందా? ఆక్రమణదారులపై తీసుకుంటున్న చర్యలేమిటి అని తమరి ద్వారా గౌరవ ఉపముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ తెల్లం బాలరాజు (SRI TELLAM BALARAJU)(పోలవరం): ధన్యవాదాలు అధ్యక్షా, గిరిజనులు అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడి జీవించేవాళ్లు. వాళ్ల ఆదాయ మార్గాలు అన్నీ కూడా అటవీ ఉత్పత్తుల మీదే ఆధారపడి ఉంటాయి. గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు కనీసమద్దతు ధర లేకపోవడం వల్ల గిరిజన ప్రజలందరూ నష్టపోతున్నారు. ఆ అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర

కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పోలవరం నియోజకవర్గంలో ఇప్పుడు కూడా డి.ఆర్.డిపోలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి. శాశ్వత భవనాలు నిర్మించి అక్కడి ప్రజలకి ఉపయోగపడే విధంగా ఉండాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. నా నియాజకవర్గంలో జీసీసీ అధీనంలో ఉన్న కొన్ని భూములు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిని పరిరక్షించాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): ధన్యవాదాలు అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ పరిధిలో గిరిజనుల సమస్యలు మీకు తెలిసినవే. 2014-19లో గిరిజనుల సమస్యలపై, జీసీసీ కరెక్టుగా పనిచెయ్యకపోవడం వల్ల గిరిజన ఉత్పత్తులైన పైనాపిల్, చింతపండు, సీతాఫలాలు, పప్పులు, పసుపు అన్నీ కూడా తడిసిపోయి ఎవరూ కొనక రూ.100ల సరకును రూ.1కి రూ.0.50పైసలకి కూడా గిరిజనులు అమ్మేసుకుంటున్నారు. దీనికి కారణం అక్కడ శాశ్వత భవనాలు లేక, నిర్మాణాలు లేకపోవడమే. తెలుగుదేశం ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహించింది. ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా మంజూరు అయిన ఎస్టీ లోన్స్, నిధులు వాళ్లకి అందడం లేదు. గిరిజనులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, గిరిజనులకి వచ్చిన డబ్బులన్నీ గత ప్రభుత్వం పక్కతోవ పట్టించింది.

దివంగత మన అభిమాన నేత డా.రాజశేఖర్‌రెడ్డిగారు గిరిజనులని దేవుళ్ల లాగా తలంచి నిర్మలమైన మనస్తత్వం, పవిత్రమైన భావాలకు ఎంతో గౌరవం ఇచ్చి ఆరోజు విద్య, వైద్యం, గిరిజనులకు ఇళ్లు ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్‌రెడ్డిగారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో తొమ్మిది రోజులు సుదీర్ఘమైన పాదయాత్ర చేశారు. అక్కడ కమ్యూనికేషన్స్, రోడ్లు, నీళ్లు లేవని వారు గమనించారు. జీసీసీ ద్వారా గిరిజనులకి ఇంకా మంచి పనులు చెయ్యాలి, వాళ్లకి శాశ్వతమైన ఉపాధి కల్పించాలి అని కోరుకుంటున్నాం. వాళ్లు పండించిన పంటను రెండు కి.మీ దూరంలో ఉన్న పర్లాకు తీసుకువెళ్లి అమ్ముకోవలసి వస్తుంది. పాతపట్నంలో 20ఎకరాల భూమి ఉంది. కొత్తూరులో కూడా భూమి ఉంది. ఉపముఖ్యమంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి నేను తెలియజేసేది ఏమిటంటే జీసీసీ ద్వారా శాశ్వత భవనాలు కట్టించి గిరిజన ఉత్పత్తులన్నీ వాటిలో నిల్వ ఉంచి, గిరిజనులకు జీవనోపాధి కలిగించాలి. జగన్మోహన్‌రెడ్డిగారు గిరిజనుల ఉన్నతి, వికాసానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT. PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, గౌరవసభ్యులు సీతంపేటలో ఆంధ్రాబ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనాలు జీసీసీకి సంబంధించిన పార్క్ స్థలంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ఆ భూమి జీసీసీకి సంబంధించినది కాదు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఖాళీ స్థలాల గురించి మాట్లాడడం జరిగింది. కొత్తూరు గ్రామంలో 1210 చ.గజాలు స్థలం మాత్రమే ఉంది. దానిలో స్థానిక

గిరిజన యువత ఉపాధికి కావలసిన శిక్షణా కేంద్రాన్ని నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. జీసీసీ స్థలాలు ఎక్కడైనా కబ్జా చెయ్యడం జరిగిందా అని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. అలాంటి శాశ్వత ఆక్రమణలు ఎక్కడా లేవని తెలియజేస్తున్నాను. కొన్నిచోట్ల రోడ్డు పక్కన ఉన్న స్థలాల్లో చిన్న, చిన్న షాపులు పెట్టుకోవడం జరిగింది. గౌరవసభ్యులు రాజన్నదొరగారు చాలాచోట్ల భవనాలు ఆక్రమణలకు గురవతున్నాయి అని చెప్పడం జరిగింది. కచ్చితంగా పరిశీలించి అలాంటివి ఏమైనా జరిగితే చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. పోలవరం ఎమ్మెల్యే కనీస మద్దతు ధర గురించి అడగడం జరిగింది. ఐదు అటవీ ఫలసాయాలకు కేంద్రప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ఇంకా కొన్ని అటవీ ఫలసాయములకు మద్దతు ధర ప్రకటించమని కేంద్రానికి మేము ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది. అదేవిధంగా శాశ్వత నిర్మాణాల గురించి గౌరవసభ్యులు రెడ్డి శాంతిగారు అడిగారు. 2019-20 సంవత్సరానికి గాను కొన్ని నిర్మాణ పనులకు టీఎస్పీ కింద కొన్ని ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. అందులో రూ.13.08కోట్లతో 33 ఎల్పీజీ గ్యాస్ గోడౌన్ల నిర్మాణం కొరకు, రూ.12.05కోట్లతో 17 కొత్త గోదాముల నిర్మాణం కొరకు, రూ.4.50 కోట్లతో శీతల గిడ్డంగుల నిర్మాణ మిగులు పనులు చేయుట కొరకు, రూ.2.88కోట్లతో 48 అసంపూర్తిగా ఉన్న డీఆర్ డిపో పనులు పూర్తి చేయుట కొరకు కేటాయించడం జరిగింది.

ఉ.9.20

అదే విధంగా రూ.26.83కోట్లతో విశాఖపట్నంలో గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయం నిర్మాణం కొరకు ప్రతిపాదన కూడా నోడల్ ఏజెన్సీ పరిశీలనలో ఉన్నది. ఈ ప్రతిపాదనలకు నిధులు కేటాయింపులు మంజూరు కావలసి ఉన్నదని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి(SRI SILPA CHAKRAPANI REDDY)(శ్రీశైలం): : అధ్యక్షా, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో చాలామంది చెంచులు నివసిస్తున్నారు. చెంచులను ఆదుకోవాలని, వారికి సహాయం చేయాలని గత ప్రభుత్వాలన్నీ చాలా గొప్పగా చెబుతున్నాయి. ప్రస్తుతం చెంచు జాతి అంతరించిపోతున్నది. అన్ని జాతుల జనాభా పెరుగుతుంటే చెంచు జాతి జనాభా మాత్రం తగ్గుతున్నది. వారు నల్లమల అటవీప్రాంతంలో జీవనం సాగిస్తూ కుంకుడుకాయలు, బంక, వెదురును సేకరించి వాటిని అమ్ముకొని వారు జీవనం సాగిస్తున్నారు. కానీ ఇటీవల చెంచులను అటవీ శాఖాధికారులు ఎక్కువ ఇబ్బందులు పెడుతున్నారు. వారిని అడవులలోకి వెళ్లనీయకుడా వారి బతుకులను సాగనీయకుండా చేస్తున్నారు. ఇటీవల నీటిపారుదల శాఖమంత్రిగారు శ్రీశైలం వచ్చినపుడు మా నియోజకవర్గంలోని చెంచుగూడేలను కూడా చూపించాను. చెంచులు వ్యవసాయం చేసుకుంటున్న 200 ఎకరాలకు సమీపంలోనే సిద్ధాపురం చెరువు ఉంది. ఆ చెరువునుంచి వంద అడుగుల దూరంనుంచి ఆ పొలాలకు నీరివ్వడానికి అవకాశం ఉంది. దానికి కూడా అటవీ శాఖాధికారులు అభ్యంతరం చెబుతున్నారు. చెంచుల జీవన పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి కాబట్టి వారిని

కాపాడాల్సిన అవసరముంది. అదే విధంగా అటవీ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరముంది. వారు జీవనం సాగించడానికి కూడా అటవీశాఖాధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నారు. కాబట్టి వారు కూలీనాలీకి వెళ్లే పరిస్థితులు వచ్చాయి. అడవులలో జీవించేవారికి అటవీహక్కులు కల్పిస్తే చాలు. అటవీ ప్రాంతంలోని చెరువులు నీటితో నింపాలన్నా, చెరువుల వద్దకు చెంచులు వెళ్లాలన్నా చెంచులను అటవీశాఖాధికారులు చాలా ఇబ్బంది పెడుతున్నారు. చెంచులకోసం గిరిజన పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటుచేసినా వారిలో చెంచుల కన్నా ఇతర కులాలవాలే ఎక్కువగా ఉన్నారు. వారి జీవనస్థితిగతులు మారాలంటే వారిని విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరముంది. శ్రీశైలం అటవీ ప్రాంతంలో చిన్న రోడ్డు వేయాలన్నా, బోరు వేయాలన్నా, ఇల్లు కట్టాలన్నా కూడా అటవీశాఖనుంచి అనుమతి కావాలి. అటవీ ప్రాంతంలో ఏమి చేయాలన్నా అటవీశాఖాధికారులతో చాలా ఇబ్బంది ఉంది. వారు ప్రతి పనికీ ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి చెంచు జాతిని కాపాడాలంటే మనం వారిని అటవీశాఖాధికారుల నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI): అధ్యక్షా, మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని నా నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయం నిర్మించాలన్నా కూడా ఇబ్బందిగా ఉంది. మా పాలకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ భవనం ఒకటి శిథిలావస్థలో ఉంది. దానిని పునర్మించాలంటే కూడా ఇబ్బందిగా ఉంది. అడ్వెంచర్ పార్క్ పేరిట అటవీ భూమిని తీసుకొని అభివృద్ధి చేయడం మంచిదే కానీ ఆ స్థలంలో ఇంతకు ముందు గోడౌన్ ఉండేది. ప్రభుత్వ స్థలంలో భవనం ఉన్నప్పుడు, మాది అన్న భావంతో అటవీశాఖ ఉన్నప్పుడు ప్రభుత్వ భవనాలకు అవసరమైన భూమిని అందించే సౌలభ్యం కూడా కల్పించాలి. ఉదాహరణకు పాలకొండలో రైతు బజారు ఏర్పాటుచేయడానికి అనధికారికంగా డీసీఎంఎస్ నుంచి తీసుకోకుండా ఆథరైజ్డ్‌గా రిక్వెస్ట్ చేసి తీసుకున్నాం. అలాగే వీరఘట్టంలో కూడా బాలికల హాస్టల్‌కు భూమి మేం సొసైటీ నుంచి తీసుకొనేటప్పుడు మేం ఆథరైజ్డ్‌గా తీసుకున్నాం. అలాగే గత ప్రభుత్వంలో అనాథరైజ్డ్‌గా ప్రభుత్వ స్థలాలను వారు ఉపయోగించుకొని అక్కడ జీసీసీ కేంద్రంలో పదిరోజులు సరకులు నిల్వ చేసుకొనేందుకు అక్కడనుంచి 600 గ్రామాలకు సరకులు తీసుకెళ్లేందుకు అవసరమైన గోడౌన్ సౌకర్యం కూడా లేదు. వారు చెప్పినట్లుగా పదహారు గోడౌన్లు ఉన్నా వాటిలో ఒక్కటి కూడా నలభై సంవత్సరాల లోపు నిర్మించినవి కావు. అవి పేరుకే ఉన్నాయి కానీ ఒక్కటి కూడా పనికిరావు. గొయిదెన గ్రామంలో, కుసుమళ్ల గ్రామంలో సబ్‌డిపోలు అంతంత మాత్రంగా ఉన్నాయి. నరమామిడి తొక్క, పసుపు, చింతపండు, కొండ చీపుర్లు నిల్వచేసుకోవడానికి ఎక్కడా కూడా అవకాశం లేదు. ప్రభుత్వ స్థలాలను ఉదారంగా ఐటీడీఏనుంచి తీసుకోవడం సమంజసంగా లేదని నాకు అనిపిస్తుంది కాబట్టి గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పాలి. జీసీసీకి అన్యాయం జరుగుతున్నది. జీసీసీ వేరు, ఐటీడీఏ వేరు కాబట్టి జీసీసీ ఆస్తులకోసం గిరిజన సంక్షేమ నిధినుంచి అయినా గోడౌన్లు కట్టడానికి అవకాశం ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHEEDHAR REDDY) (కందుకూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. మైదాన ప్రాంతంలో నివసిస్తున్న యానాదుల స్థితిగతుల మీద సంబంధిత మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు వేసేందుకు మీరు నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. యానాదులకు సంబంధించి నెల్లూరులో ఒక ఐటీడీఏ ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాలకు సంబంధించినది. దురదృష్టం ఏమిటంటే ఈ ప్రాజెక్టు పరిధిలో సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. అందులో ప్రకాశం జిల్లాలో అత్యధిక యానాది జనాభా కలిగిన కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆ ఐటీడీఏ ప్రాజెక్టు కమిటీలో సభ్యులు. కానీ గత ఆరు సంవత్సరాలనుంచి ఐటీడీఏ ప్రాజెక్టు కమిటీ సమావేశాలు నిర్వహించకుండా వచ్చిన నిధులన్నింటినీ జనాభా ప్రాతిపదికన మిగతా జిల్లాలతో సంబంధం లేకుండా కేవలం నెల్లూరు జిల్లాలోనే ఆ నిధులను ఖర్చు పెడుతున్న విషయం వాస్తవమా, కాదా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ సమావేశాలను నిర్వహించడానికి ఏరకమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయో కూడా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మా ప్రాంతంలోని యానాదుల జీవనోపాధిని పెంచడానికి వారి ఉత్పత్తులను విక్రయించుకొనేందుకు వారికి సరైన వసతిసౌకర్యాలు కల్పించేందుకు ఏమైనా చర్యలు తీసుకొన్నారా అనే విషయాలు చెప్పాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు(SRI BOLLA BRAHMA NAIDU) (వినుకొండ): అధ్యక్షా, మా నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో 20వేల మంది లంబాడీలు, 5000 మంది యానాదులు విద్యాపరంగా బాగా వెనుకబడి ఉన్నందున అక్కడ ఆశ్రమ పాఠశాల ఏర్పాటుచేయాలని చాలా కాలం నుండి డిమాండ్ ఉంది. అప్పటి ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల ఏర్పాటుచేస్తామని చెప్పింది కానీ చేయలేదు. అక్కడ ఆశ్రమ పాఠశాల ఏర్పాటుచేస్తే అక్కడి గిరిజనులకు మేలు జరుగుతుందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవదాలు.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT. PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, గౌరవసభ్యులు చక్రపాణిరెడ్డిగారు అటవీశాఖాధికారుల వలన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇలాంటి విషయాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి దృష్టిలో పెట్టినపుడు అటవీశాఖాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. త్వరలోనే అటవీశాఖాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఆ సమస్యల పరిష్కారానికి గుర్తిచేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు కళావతిగారు కొన్ని భవనాలు రిపేర్లలో ఉన్నాయని చెప్పారు. వాటి రిపేర్లకు ప్రతిపాదనలు తెప్పించుకొని ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ.9.30

అధ్యక్షా, గౌరవ సభ్యులు మహీధర్ రెడ్డి గారు యానాదులకు సంబంధించి చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. కచ్చితంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. గౌరవ

సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గారు ఏదైతే ఆశ్రమ పాఠశాలల గురించి చెప్పారు, అది కూడా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Question No.562

బాలికలు, మహిళలపై అత్యాచారాలు

ప్రశ్న నెం.562 (62)

సర్వశ్రీ/శ్రీమతి ఆదిరెడ్డి భవాని, అచ్చెన్నాయుడు కింజరాపు, అనగాని సత్యప్రసాద్, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మద్దాలి గిరిధర రావు, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో బాలికలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, పూర్తి వివరాలతో పాటు 2019, జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య ఎంత;

ఇ) రాష్ట్రంలో సంభవిస్తున్న సంఘటనలతో సంబంధమున్న కేసులను పోలీసు శాఖ నమోదు చేయడంలేదన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమయింది

ఈ)అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి (శ్రీమతి మేకతోటి సుచరిత):

అ) లేదండీ.

ఆ) దిగువ పట్టికలో చూపడమయింది.

2019 జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలో మహిళలపై జరిగిన నేరాలు

వరుస సంఖ్య	ఎమ్.ఓ.హెడ్	జూన్	జూలై	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు	మొత్తం
1	వరకట్న హత్యలు	3	1	3	2	0	9
2	వరకట్న మరణాలు	12	9	8	9	10	48
3	ఆత్మహత్యకు పురికొల్పడం	38	29	60	26	35	188
4	వేధింపులు	690	906	703	671	645	3615
5	హ త్యలు(మహిళలు)	23	23	18	18	27	109
6	డి.పి. – చట్టం	90	129	88	81	92	480
7	మానభంగ కేసులు	102	135	109	98	89	533
8	అపహరించడం, బలవంతంగా	76	75	45	39	31	266

	ఎత్తుకుపోవడం						
9	శీలభంగం	399	487	416	423	363	2088
10	బైగమీ	18	16	12	18	17	81
	మొత్తం	1451	1810	1462	1385	1309	7417

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని(SMT. ADIREDDY BHAVANI)(రాజమండ్రి నగరం): అధ్యక్షా, మనం మూడు రోజుల క్రితం దిశ బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు ఈ అంశాలన్నింటి గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అయినా సరే గత 3, 4 రోజుల్లో జరిగిన సంఘటనలు నేను చెబుతాను. గుంటూరు జిల్లాలో నిన్న ఒక బాలికపైన అత్యాచారం జరిగింది. నిందితుడు లక్ష్మణ్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలో దివ్యాంగురాలైన ఒక బాలికపైన కూడా అత్యాచారం జరిగింది. కృష్ణాజిల్లా కంచికచర్ల మండలంలో ఇంకొక సంఘటన జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో 9వ తరగతి విద్యార్థినిపైన అఘాయిత్యం జరిగింది. చిత్తూరు జిల్లా కుప్పంలో 10 సంవత్సరాల బాలికపైన 15 సంవత్సరాల బాలుడు అత్యాచారం చేయడం జరిగింది. అధ్యక్షా,గుంటూరులో, ప్రకాశం జిల్లాల్లో వీళ్లు బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాలికలు. అత్యాచారం చేసిన వాళ్లు అగ్రవర్ణాలకు చెందినవాళ్లు. ఇట్లాంటివి మనం అసలు సహించకూడదు. ఎందుకంటే బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన మహిళలు ఈజీ టార్గెట్స్‌లాగా ఉంటారు. పోలీసులు తీవ్రంగా వీటిపైన చర్యలు తీసుకోవాలి. ఇంకొక ప్రధానమైన ఇష్యూ ఏమిటంటే బాలికల మీద జరిగే సంఘటనలను మనం స్ట్రెస్ చేయాలి. ఎందుకంటే వాళ్లకు సెల్ఫ్ డిఫెన్స్ కూడా రాదు. నాలుగు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు అంటే కనీసం వాళ్లకు ఊహ తెలియని వయస్సు. జరిగిన సంఘటనను తల్లిదండ్రులకు వివరించలేని వయస్సు వాళ్లది. పెద్ద అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పిస్తున్నారు. కానీ సెల్ఫ్ డిఫెన్స్ అంటే ఏమిటో కూడా తెలియని వయస్సు బాలికల మీద ఇట్లాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారంటే నిజంగానే వీళ్లను మృగాలని సంభోదించాలి. ఇప్పుడు మనం పోలీసు చర్యలతోబాటు ప్రధానంగా మనమందరం ఆలోచించాల్సిన అంశం ఏమిటంటే మనుషుల ఆలోచనా విధానంలోనే మార్పు రావాలి. అది రాకపోతే మనం ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని చర్యలు తీసుకున్నా ముందు ప్రధానంగా మనుషుల ఆలోచనలో మార్పు రాకపోతే మనం చేయగలిగింది చాలా తక్కువ ఉంటుంది.

అధ్యక్షా, వీటితోబాటు నిన్న నేను సభలో మద్యం టాపిక్ మీద మాట్లాడాను. చాలా మంది సభ్యులు దానికి వ్యతిరేకంగా నువ్వెందుకమ్మా మాట్లాడావు అన్నారు. మీరు కూడా ఆ విషయం ప్రస్తావించారు. నీకు సంబంధం లేని టాపిక్ అని చెప్పారు. కానీ ఎందువలన సంబంధం లేదని నేను

సభలోనే అడగదలచుకున్నాను. ఎందుకంటే మద్యం మీద మహిళ ఎందుకు మాట్లాడకూడదు? ప్రభుత్వం నూతనంగా పెట్టిన పాలసీ మహిళల కోసమే పెట్టారు. మహిళలందరూ దీనివలన లబ్ధి పొందాలి, మహిళలను సంతోషపరచడానికే ప్రభుత్వం ఈ పాలసీని ప్రవేశపెట్టినప్పుడు దానిమీద స్ట్రెస్ చేసి నేను మాట్లాడాను. ఇంకొక విషయం ఏమిటంటే... నాకు రెండు నిమిషాల సమయం ఇవ్వండి. మనం మొన్న దిశ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు రెండు, మూడు లైన్స్ చదువుతాను. The A.P.Disha Act Criminal Law Act 2019 has effected amendments to Indian Penal Code and that includes Section 354E to deal with cases relating to harassment of women which includes abuse on social media platforms particularly and making romantic overtures repeatedly to women. Section 354F deals with crimes related to sexual assault on children ఇక్కడ సోషల్ మీడియా గురించి చెప్పదలచుకున్నాను. మా కుటుంబ సభ్యులు అన్నిచోట్ల నుండి నాకు ఫోన్ చేసి నువ్వు ఏమి మాట్లాడావు, తప్పేమీ మాట్లాడలేదు కదా! ఏంటి ఇంత నీచాతినీచంగా సోషల్ మీడియాలో ఆ మెసేజెస్ ఏమిటని నాకు చెబుతూ ఉంటే నాకేమీ బాధ కలగలేదు. ఎందుకంటే నేను రాజకీయాల్లోకి పదవుల మీద వ్యామోహంతో రాలేదు. చిన్నతనం నుంచీ పెద్ద పెద్ద పదవులు మానాన్న గారు ఎర్రన్నాయుడు గారు చేశారు, మావయ్యగారు చేశారు. ఇవన్నీ నాకు కొత్తేమీ కాదు. కేవలం పార్టీకి సేవచేద్దాము, ప్రజలకు సేవచేద్దామని వచ్చాను. పర్టిక్యులర్‌గా మేము పుట్టినప్పటి నుంచీ నా తండ్రిగారి ఆశయాల మీదే బతికాము, ప్రజలకు సేవ చేయడానికే కుటుంబమంతా బతికాము, అదే ఆశయాలను కంటిన్యూ చేయాలనే ఒకే ఒక ఉద్దేశంతో ప్రజలకు నావంతు ఏమైనా చేయడానికి చిన్న వయస్సులో నాకు ఒక అవకాశం వచ్చింది, దేవుడు ఇచ్చిన అవకాశంగా తీసుకుని ప్రజలకు నావంతు సేవచేద్దాం, పదిమందికీ నేను మంచి చేయగలిగితే చాలు అన్న ఒకే ఒక్క ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చాను. మా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారు. అధ్యక్షా, నేను మరలా పర్సనల్‌గా మీదగ్గరకు వచ్చి మీకు సబ్‌మిట్ చేస్తాను. అన్నీ ప్రూఫ్స్‌తో సహా తీసుకువచ్చాను. రకరకాల పోస్టులు పెట్టారు. రకరకాల మెసేజెస్ పెట్టారు. ఇందులో కొన్ని వైసీపీకి సంబంధించిన వాళ్లు కూడా పెట్టారు. ఆధారాలతో సహా నా దగ్గర ఉన్నాయి. మీకు నేను అన్నీ చూపిస్తాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : తప్పకుండా ఇవ్వండి.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT.ADIREDDY BHAVANI) : అధ్యక్షా, నేను ఏమి మెన్షన్ చేయదలచుకున్నానంటే మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు మహిళలపైన ఇట్లాంటివేవీ సహించబోనని ఆయనే స్వయంగా చెప్పారు. ఒక ఎంఎల్ఏగా నాకే ఇటువంటి పరిస్థితి అంటే సాధారణ మహిళ ఎన్ని సమస్యలు ఫేస్ చేస్తున్నారో మీరు జస్ట్ ఊహించుకోండి. ఈ దిశా యాక్టుని నా నుంచి ప్రారంభించండి. మొత్తం మీకు ఆధారాలతో సహా ఇస్తాను.

(గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంలో హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, మీరు పరిశీలించి ఎవరెవరైతే ఉన్నారో వాళ్లందరిపైనా కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా మనం సొసైటీకి ఒక మెసేజ్ పంపించాలి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : పంపించండి.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT.ADIREDDY BHAVANI) : అధ్యక్షా, కచ్చితంగా ఇట్లాంటివి సహించకూడదు.

(కచ్చితంగా చర్యలు తీసుకుంటారు అని కొంత మంది అధికార పక్ష సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : ప్లీజ్....ప్లీజ్...నాకు పంపించండి.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT.ADIREDDY BHAVANI) : అధ్యక్షా, ఇట్లాంటివన్నీ సహించబోమని బయటకు మెసేజ్ పంపించాలి. మనం పంపిస్తేనే మామూలు సాధారణ ప్రజలకు మనపైన నమ్మకం కుదురుతుంది. ఈ బిల్లుపైన కూడా నమ్మకం కుదురుతుంది.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : అమ్మా, మీరు కన్‌క్లూడ్ చేయాలి.

ఉ.9.40

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT.ADIREDDY BHAVANI) : అధ్యక్షా, హోం మినిస్టర్ గారు చెప్పారు. 2019, జూన్ మాసం నుంచి మొత్తం 7,417 కేసులు నమోదు అయినట్టుగా వారు చెప్పారు. అయితే, ఇక్కడ మూడవ ప్రశ్నకు సంబంధించి రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సంఘటనలతో సంబంధం ఉన్న కేసులపై పోలీస్ శాఖ నమోదుచేయడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా లేదండీ అని గౌరవ హోం మంత్రి గారు సమాధానం చెప్పారు. అలాగే, నాల్గవ ప్రశ్నకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమని అడిగితే, ప్రశ్న ఉత్పన్నం కాదు అని మంత్రి గారు సమాధానమిచ్చారు. Contradiction నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే, రాష్ట్ర వ్యాప్తంగా 7,417 కేసులు నమోదు అయినప్పుడు చర్యలు ఎలా తీసుకోరు? వీటిపైన కచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి. పోలీసులు కూడా కఠినంగా బాధ్యులైన వారిపైన వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఎలాగూ మనం దిశ బిల్లును సభలో ఆమోదించాం కాబట్టి ప్రజల్లోకి బాగా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఇంకా చాలా మందికి ఆ చట్టానికి సంబంధించిన awareness లేదని నేను భావిస్తున్నాను. ఇంకా రాష్ట్రంలో అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. కాబట్టి ప్రజలకు దిశ చట్టంపైన బాగా అవగాహన కల్గించాలి. బాధ్యులపైన కఠినమైన చర్యలు కూడా తీసుకోవాలని నేను మీద్వారా గౌరవ హోం మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి): అధ్యక్షా, శాసనసభలో దిశ చట్టం ఆమోదించిన తర్వాత ఒక్కొక్క రాష్ట్రం మనం చేసిన చట్టం కాపీలు పంపించమని కోరుతున్నాయి, దీన్ని రోల్‌మాడల్‌గా ఆయా రాష్ట్రాలు తీసుకుంటాయని మీరు చెప్పారు. నిన్నే గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి రోజా గారు ప్రస్తావించారు, నిన్న మా నాయకుడు అన్నారు. దిశ చట్టం చేసినా సరే, ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో జరుగుతున్నాయని అంటే, చంద్రబాబు నాయుడు గారికి తెలియదు, శాసనసభ ఆమోదించింది, శాసనపరిషత్తు కూడా ఆమోదించాలి, లేకపోతే గవర్నర్ గారి వద్దకు వెళ్లాలి, రాష్ట్రపతి గారి వద్దకు బిల్లు ఆమోదానికి వెళ్లాలని చెప్పి మాకు నిన్న పాఠం చెప్పారు. కానీ, మాకు తెలుసు. అయితే, నేను అంటున్నదేమిటంటే, ఒకసారి హోం మంత్రి గారు, ప్రభుత్వం గమనించవల్సిన అంశం ఏమిటంటే, ఈ శాసనసభలో మనం కఠినమైనటువంటి చట్టం తీసుకువచ్చాం, తీసుకువచ్చినప్పుడు ఆ సందేశం ప్రతి ఒక్కరికి చేరి ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలనేది మన అందరి ఆశయం. కానీ చట్టం చేసినా కూడా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయంటే, ఎక్కడో దీనిలో కొంత లోపం ఉంది. దాన్ని సవరించమని మేం అడిగితే, వారు ప్రతిదానికి ఎదురుదాడి చేస్తున్నారు.

అధ్యక్షా, ఇప్పుడే గౌరవ హోం మంత్రి గారు చెప్పారు. సంఘటన స్థలానికి మేం వెళ్లామని వారు చెప్పారు. కానీ మేం చెబితే వారు వెళ్లడం కాదు, సంఘటన జరిగినప్పుడు అక్కడకు వెళ్లాల్సిన బాధ్యత వారికి ఉంది. నిన్ననే మా నాయకుడు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితురాలితో మాట్లాడారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, పొద్దు పొద్దునే సభకు రాగానే ఇంత అనుభవం ఉందని అంటున్నారు. ఏమన్నా వాళ్లు చెప్పేదాంట్లో అర్థం ఉందా? చట్టం చేసి, ఇంకా enactment జరుగుతోంది. ఇది ఇంకా అమలుకే నోచుకోలేదు. చట్టం అమలులోకి రాలేదు, అంతలోపే చట్టంలో లోపం ఉంది కాబట్టి ఏదో జరుగుతోందని వారు చెప్పడంలో ఏమైనా అర్థం ఉందా? కొంత అవగాహన ఉండాలి. ఏదో చట్టం గురించి తెలియని వాళ్లో, ఏదీ తెలియని వాళ్లో, మొదటిసారి అసెంబ్లీకి వచ్చిని వాళ్లు మాట్లాడుతున్నారంటే అర్థం ఉంది. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రతిపక్షనాయకుడు గారు అలాగే మంత్రిగా పనిచేసిన అచ్చెన్నాయుడు గారు ఇలా మాట్లాడటంలో అర్థం లేదు. అంటే, ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం మీద బురదజల్లాలనే ఉద్దేశమే తప్ప వేరే ఉద్దేశం వాళ్లకు లేదు. ఇంకా బిల్లుకు సంబంధించి enactment జరుగుతోంది, చట్టం అమలులోకి రాలేదు, అసలు సభలో ఒక చట్టాన్ని ప్రభుత్వం తయారుచేసిన తరువాత ఈరోజున చట్టం enactment జరిగితే మరుసటి రోజు ఉదయమే ఆ చట్టాన్ని అమలు చేస్తుందా? వారు మాట్లాడేదాంట్లో ఏమైనా అర్థం ఉందా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారు ఒక నిమిషం నేను చెప్పేది వినండి. ఏమిటంటే, గతంలో గానీ, ఇప్పుడు గానీ, ప్రభుత్వాలు ప్రజలకు మంచి జరగాలనే ఆలోచనతో మంచి చట్టాలను చేయడం జరుగుతుంది. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలన్నీ కూడా చట్టాలు లేకుండా జరుగుతున్నాయా? చట్టాన్ని enforcement చేసే పరిస్థితిలో మనం ఉండాల్సిన అవసరం ఉంది. మీరు చెప్పింది నిజమే. నిన్న గాక మొన్నే చట్టం అయింది, ఎందుకు మీరు కంగారు పడుతున్నారు?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): Please..... ఉంటారా....... నన్ను మాట్లాడనీయండి. It is not correct. మీరు కూర్చోవాలి. మీకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తానని అంటున్నాను కదా! ఏంటయ్యా అంత అత్యుత్సాహం? నేను చెప్పా మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): అచ్చెన్నాయుడు గారు ఎప్పుడూ ఏదో మాట్లాడాలని ఉత్సాహం చూపిస్తుంటాడు.

MR.SPEAKER: Please, don't give any across comments. ప్రభుత్వాలు మంచి ఉద్దేశంతోనే చట్టాలను తయారుచేస్తాయి. చట్టాలు ప్రజలకు చేరాల్సిన అవసరం ఉంది. అందుకు కొంత కాలవ్యవధి కావాలి. నాకు తెలిసి దిశ చట్టం ఇంకా enactment లోనే ఉంది. అది పూర్తి అయిన తరవాత ప్రభుత్వం దానికొక positive mechanism తో మిషనరీ అంతా కూడా ఎస్టాబ్లిష్ చేసుకుని ఎన్ఫోర్స్‌మెంట్‌ను ఏయే దశల్లో ఎలా అమలుచేయాలో వాళ్లు చర్చించి, సమీక్షించి చేస్తారు, అదొక ప్రక్రియ. సరే, ఇప్పుడు జరుగుతున్న సంఘటనల విషయమై మీరు చెబుతున్న దానికి సంబంధించి కూడా ప్రభుత్వానికి మీరు మంచి సూచనలివ్వండి. ప్రతిపక్ష పార్టీ సభ్యులు చెబుతున్నటువంటి అంశాలను నోట్ చేసుకుని, సత్వరమే చర్యలు తీసుకోమని నేను హోం మంత్రి గారికి సూచిస్తున్నాను.

అచ్చెన్నాయుడు గారూ, ఇప్పుడు చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, మేం చట్టాన్ని తప్పుపట్టడం లేదు. సీరియస్‌గా మనం ఒక చట్టాన్ని చేసిన తరవాత తప్పు చేయాలంటే భయం ప్రతి ఒక్కరిలో కల్గాలి. ఈ చట్టం చేసిన తరవాత కూడా సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి దాని మీద ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రెండవది దిశ చట్టం అమలులోకి వచ్చేంతవరకు మిగతా చట్టాలు అమలులో ఉన్నాయి. గతంలో కూడా చట్టాలు లేకుండా ఉండలేదు. ఒక దిశ చట్టం రాకముందు కూడా చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలను అమలుచేయాలి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): చట్టాలు ఉన్నాయి కాబట్టే నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి పోలీసులు బాధ్యులను గుర్తించి అరెస్ట్ చేశారు, తదుపరి సత్వరమే చర్యలు తీసుకున్నారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): చట్టం కఠినంగా అమలుకావల్సి ఉంది. రెండవది మహిళలపైన సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉంది. మొన్నే చిలకలూరిపేట నియోజకవర్గ గౌరవ శాసనసభ్యురాలి పైన జరిగింది. చాలా సంతోషించాం. సంఘటన జరిగిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకున్నారు. అదే విధంగానే సంఘటన జరిగిన వెంటనే సత్వరమే చర్యలు తీసుకోమని మేం కోరుతున్నాం.

అధ్యక్షా, ఇదే ప్రభావం అందరిపైన ఉండాలి. ఇంకొక ఉదాహరణ హోం మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మా పార్టీ ఎమ్మెల్సీ గారైన రాజేంద్రప్రసాద్ గారి కుటుంబ సభ్యుల మీద ప్రసార మాధ్యమాల్లో చాలా కామెంట్స్ చేయడం జరిగింది. బండ బూతులతో, అసహ్యంగా ఫోటోలు పెడితే డి.జి.పి.కి రిపోర్ట్ ఇచ్చామని చెప్పారు.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY) (శ్రీకాళహస్తి): సార్, వాళ్లు కూడా కామెంట్ చేసినప్పుడు లేదా! వాళ్లు మాట్లాడినప్పుడు ఏమి లేదా! వాళ్లు కూడా మాట్లాడారు కదా!

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మధుసూధన్ రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, నేనేమి తప్పు మాట్లాడటం లేదు. నేను ఒక పాయింట్ కూడా తప్పు మాట్లాడటం లేదు. మా ఎమ్మెల్సీ గారైన రాజేంద్రప్రసాద్ గారి మీద, వారి కుటుంబ సభ్యుల మీద చాలా వల్గర్‌గా కామెంట్స్ యూట్యూబ్ ఛానల్‌లో పోస్ట్ చేస్తే, ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో చెప్పమనండి. నేరాల సంఖ్య పెరిగిపోతోందని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారూ, దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారూ, చెప్పండమ్మా .....

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా, వారు చెబుతున్నట్టుగా నేరాల సంఖ్య పెరగలేదు గానీ నేరాల నమోదు సంఖ్య పెరిగింది. ఎందుకంటే, మా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ స్పందన కార్యక్రమాన్ని నిత్యం నిర్వహిస్తోన్న తరవాత ప్రజలు పెద్ద సంఖ్యలో వారికున్న సమస్యల మీద అర్జీలు పెట్టుకోవడం జరుగుతోంది. ఇప్పటి వరకు స్పందన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం దృష్టికి ప్రజల నుంచి వచ్చిన అర్జీల

సంఖ్య దాదాపుగా **48,663**. అందులో కూడా మహిళలకు సంబంధించి **7,388** కేసులు నమోదు చేయడం జరిగింది. మొత్తం కేసుల్లో **10,656** కేసులకు సంబంధించి ఎఫ్.ఐ.ఆర్. చేయడం కూడా జరిగింది. మహిళల రక్షణ పట్ల మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది కాబట్టే దిశ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దిశ చట్టం ఎప్పుడైతే అమలులోకి వస్తుందో అప్పుడు గౌరవ సభ్యురాలు ఆదిరెడ్డి భవాని గారు చెప్పినట్టుగా వారి కేసునే మొదటి కేసుగా నమోదు చేయించడం జరుగుతుంది. బాధ్యుల మీద దిశ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది. ఇప్పటికీ సోషల్ మీడియాలో జరిగే నేరాలకు సంబంధించి **Social Media Monitoring Cell** ఒకటి ఉంది. ప్రతి జిల్లాలో కూడా ఆ సెల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. అదే విధంగా సైబర్ క్రైమ్స్‌కు సంబంధించి, సైబర్ మిత్ర ట్రైనింగ్ ప్రొగ్రామ్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో ఎవరైనా యాక్టివ్‌గా ఉండదలచుకున్న సభ్యులుంటే, వారిని కూడా ఎన్‌రోల్‌మెంట్ చేస్తాం. ఆ విధంగా సోషల్ మీడియాతో కూడా కోఆర్డినేట్ చేసుకుంటూ ఫేస్‌బుక్, యూట్యూబ్, టిక్‌టాక్‌లో ఎవరైనా ఏదైనా, ఎవరిని ఉద్దేశించి అయినా అసభ్యకరమైన పోస్ట్‌లు పెడితే, అందుకు బాధ్యులైన వాళ్లను సత్వరమే గుర్తించి అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా ఐ.టి. యాక్ట్‌కు సంబంధించినటువంటి కేసులు కూడా వెంటనే నమోదు చేయించడం జరుగుతుంది. అంతే కాకుండా గౌరవ సభ్యురాలు భవాని గారు మరొక అంశం అడిగారు. ఏమిటంటే రాష్ట్రంలో సంభవిస్తోన్న సంఘటనలతో సంబంధం ఉన్నటువంటి కేసులను పోలీస్ శాఖ నమోదు చేయడం లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని వారు అడిగారు. కేసులు నమోదు చేయకపోతే కేసుల సంఖ్య ఇంతగా రాదు. కేసులను నమోదు చేయబట్టే ఏడు వేలకు పైగా నమోదు అయిన పరిస్థితి మనకు కనబడుతోంది. అంతేకాకుండా **Crime against Women** గురించి పోలీస్ అధికారులకు పోలీస్ అకాడమీలోనే ట్రైనింగ్ ఇస్తారు. దాని గురించి ప్రత్యేకమైన శిక్షణ ఉంటుంది. దానికి సంబంధించి ఏదైనా మహిళల పట్ల క్రైమ్ జరిగితే వెంటనే నమోదు చేయడం జరుగుతుంది. వారు చెప్పినటువంటి సంఘటనలన్నింటిలో కూడా వెంటనే ముద్దాయిలను అరెస్ట్ చేయడం కూడా జరిగింది. పోలీస్ శాఖ బాధ్యులను గుర్తించి సత్వరమే అరెస్ట్ చేసి ముద్దాయిలపైన ఛార్జ్‌షీట్ వేయించడం వరకు మా డిపార్ట్‌మెంట్ బాధ్యత ఉంటుంది. ఆ విధానం పూర్తి స్థాయిలో జరుగుతోంది. ఎక్కడ అన్యాయం జరిగినా గానీ సంబంధిత పోలీస్ అధికారులు ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేయడం కూడా జరుగుతోంది.

ఉ.9.50

ఫిల్టర్ బెడ్లకు మరమ్మత్తులు

ప్రశ్న నెం.395(63)

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు, ఎమ్మెల్యే

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఇసుక సరఫరా పై ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానం కారణంగా, త్రాగునీటి సరఫరా కోసం ఫిల్టర్ బెడ్లను మరమ్మత్తు చేయడానికి వీలుకాకపోవడం ఫలితంగా అవి పనిచేయని విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు ఫిల్టరు బెడ్లను మరమ్మత్తు చేయడానికి గ్రామాలలో తగురీతిగా త్రాగునీటి సరఫరా చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) (SRI PUPPALA SRINIVASA RAO)(VASU BABU)(ఉంగుటూరు):అధ్యక్షా ధన్యవాదాలు. మొట్టమొదటిసారిగా ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, ఈ సభలో అడుగుపెట్టడానికి సహకరించిన మా నాయకుడు రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారికి, మంచి మెజారిటీతో సభలో అడుగుపెట్టడానికి సహకరించిన మా ఉంగుటూరు నియోజకవర్గం ప్రజలకు, సహకరించిన మా కుటుంబ సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలను తెలియజేసుకుంటున్నాను. మా ఉంగుటూరు నియోజకవర్గం కొల్లేరుకు అనుసంధానమైన నియోజకవర్గం. మా ప్రాంత ప్రజల త్రాగునీటి సమస్యకు సంబంధించి కాలవల ద్వారా వచ్చే నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ద్వారా, ఫిల్టర్ బెడ్ల ద్వారా ఓహెచ్‌ఆర్ ద్వారా ఇంటికి సరఫరా చేయడం జరుగుతోంది. నోటిఫైడ్ నాన్–నోటిఫైడ్ పంచాయతీలు సుమారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. ఈ పంచాయతీల బాధ్యతలను గమనించినట్లయితే పారిశుధ్య కార్యక్రమం, త్రాగునీటి సమస్య, వీధి దీపాలు, బోర్లు, కార్యాలయ సిబ్బంది జీతభత్యాలు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, రిపేర్లు, ఇవన్నీ కూడా పంచాయతీలకు వచ్చే ఆదాయంలో సింహభాగం ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఈ రోజువారీ బాధ్యతలను చేపట్టడానికే పంచాయతీ ఆదాయం సరిపోవడం లేదు. మైనర్ పంచాయతీలలో చెరువుల్లో నీటిని ఫిల్టర్ బెడ్ల ద్వారా ఫిల్టర్ చేసి ఓహెచ్‌ఆర్ ద్వారా సరఫరా చేయడం జరుగుతోంది. ఈ ఫిల్టర్ బెడ్లలో ఇసుకను రీఛార్జ్ చేసి మళ్లీ మార్చడం జరుగుతోంది. ఈ ఫిల్టర్ బెడ్లన్నీ సుమారు 5 మీటర్ల డయా నుంచి 16 మీటర్ల డయా వరకు ఆయా గ్రామ పంచాయతీ సైజ్‌ను బట్టి ఆయా గ్రామాల జనాభాను బట్టి ఉంటాయి. ఒక్కసారి రీఛార్జ్ చేయడానికి రెండు లక్షల నుంచి ఆరేడు లక్షల వరకు ఖర్చవుతుంది. మాది ఎక్కువగా డెల్టా ప్రాంతం, కొల్లేరు ప్రాంతం కాబట్టి, చివరి ప్రాంతంలో ఉండటం వల్ల కలుషితమైన నీరు మాకు రావడం వల్ల ఫిల్టర్ బెడ్లు తరచుగా స్ట్రక్ట్ అయిపోయి ఇబ్బందులు పడటం జరుగుతోంది. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర సందర్భంలో మా ప్రాంతానికి వచ్చినప్పుడు, ప్రతి గ్రామం నుంచి వచ్చిన మహిళలు, పెద్దలు మంచి నీటి సమస్య గురించే ఎక్కువగా మాట్లాడటం జరిగింది. ఆయన కూడా ఆల్‌రెడీ వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని

మాట ఇవ్వడం జరిగింది. అయితే ఈ లోగా ఈ గ్రామాలలో మంచి నీటి సమస్యను తీర్చడం కోసం ఈ ప్రభుత్వం..

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : క్వశ్చన్‌కు రండి.

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) (SRI PUPPALA SRINIVASA RAO)(VASU BABU): తప్పనిసరిగా ఫిల్టర్ బెడ్లలో ఇసుకను మార్చడానికి మైనర్ పంచాయతీల ఆదాయం సరిపోవడం లేదు కాబట్టి డబ్బులను ప్రభుత్వమే గ్రామీణాభివృద్ధి శాఖా ద్వారా భరించి ఆ పంచాయతీలను ఆదుకోమని తమరి ద్వారా సంబంధిత శాఖామంత్రిగారిని కోరుతున్నాను. గత అయిదు సంవత్సరాల నుంచి ఫిల్టర్ బెడ్ల నిర్వహణ సక్రమంగా జరగకపోవడంతో మొక్కలతో పసరు నీళ్లతో ఈ రకమైన పరిస్థితులు ఉన్నాయి. తప్పనిసరిగా మా ప్రాంత ప్రజల మంచి నీటి అవసరాలను తీర్చడానికి తప్పనిసరిగా గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి గారి ద్వారా మా ఇబ్బందులను గుర్తు పెట్టుకుని, చిన్న చిన్న గ్రామ పంచాయితీలలో మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా మంచి నిర్ణయం తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ముదినూరి ప్రసాదరాజు (SRI MUDUNURI PRASADA RAJU)(నరసాపురం):అధ్యక్షా జిల్లాలో ఈ త్రాగునీటి పథకాలకు సంబంధించి రెండు రకాలుగా మెయిటింగ్ చేస్తున్నారు. గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ ట్యాంకులన్నీ పంచాయతీ మెయింటెనెన్స్‌లో ఉంటాయి. సిపిడబ్ల్యుఎస్ ట్యాంకులొచ్చి పదేసి గ్రామాలకు కలిపి ఒక్కొక్క ప్రాజెక్టుగా ఉండటం వల్ల అది ప్రభుత్వమే మెయింటెయిన్ చేస్తుంది. కానీ తీర ప్రాంతాలలో వాటర్ పొల్యూట్ కావడం వల్ల ఆ ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తులకు సరైన నిధులు ప్రభుత్వం నుంచి రాకపోవడం వల్ల ఆ ఫిల్లర్ బెడ్లు పాడైపోయి ఫిల్టర్ వాటర్‌ను గ్రామాల్లోని ప్రజలకు ఇవ్వలేకపోతున్నాము. ఎందుకంటే కొన్ని గ్రామాల్లో అయితే ఆర్‌డబ్ల్యుఎస్ ట్యాంకులు ఎక్కువగా ఉంటాయి. అదే తీర ప్రాంతంలో అయితే, నా నియోజకవర్గంలో మాకు ఉన్నదే ఆరు ట్యాంకులు ఆ ఆరు కూడా సిపిడబ్ల్యుఎస్ స్కీమ్స్ క్రింద ఉన్నాయి. ఆ సిపిడబ్ల్యుఎస్ స్కీమ్స్ ద్వారానే మొత్తం డ్రింకింగ్ వాటర్‌ను సరఫరా చేస్తున్నాము. దీనికి పర్మనెంట్ సొల్యూషన్‌గా గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును టేకప్ చేసి తీర ప్రాంత గ్రామాలన్నింటికీ వాటర్ ఇవ్వడం జరుగుతుందని ప్రకటించడం చాలా సంతోషం. ఈ లోపల ఈ సిపిడబ్ల్యుఎస్ స్కీముల మెయింటెనెన్స్‌కు ప్రభుత్వం నిధులను మంజూరు చేసి ఫిల్టరేషన్‌కు ఇబ్బంది లేకుండా గ్రామాల్లో స్వచ్ఛమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాపాక వర ప్రసాద రావు (SRI RAPAKA VARA PRASADA RAO)(రాజోలు):అధ్యక్షా ధన్యవాదాలు. ఫిల్టర్ బెడ్ల విషయానికి వచ్చేసరికి, రాజోలు నియోజకవర్గం సుమారు సముద్రం గోదావరి మధ్యలో ఉంది. అక్కడ పూర్తిగా ఉప్పునీరు ఉంది. ఈ ఫిల్టర్ బెడ్లలో మీటర్ ఇసుక ఉండాలి కానీ ఆ ఇసుక వరద టైమ్‌లో వర్షాల టైమ్‌లో పైన మేట కట్టడంతో అది తీసీతీసి మొత్తం అడుగుకంటే క్రిందకి

వెళ్లిపోయింది. నీరు ధవళేశ్వరం నుంచి అక్కడికి వచ్చేసరికి పందులు, కుక్కలు, ఏవి చనిపోయినా ఆ కాలువలోనే పడేస్తున్నారు. ఇది ఫిల్టర్ కావడం లేదు. అక్కడికి వచ్చేసరికి కొంత వాసనతో కూడిన వాటర్ రావడం జరుగుతోంది. అలాగే కొన్ని మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేసిన దగ్గర సరైన ప్యూరిఫికేషన్ జరగడం లేదు. వెంటనే నిధులు శాంక్షన్ చేసి ఫిల్టర్ బెడ్లలో ఇసుక నింపే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం): అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈ ప్రశ్నకు సంబంధించినంత వరకు మీది లాస్ట్ సప్లిమెంటరీ మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) : గౌరవ అధికారపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నను ఒక్కసారి చదివితే మంత్రిగారికి అర్థమై ఉంటుంది. ఇసుక సరఫరా విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పు విధానం కారణంగా త్రాగునీటి సరఫరా కోసం ఫిల్టర్ బెడ్లను మరమ్మత్తు చేయడానికి వీలుకాకపోవడం ఫలితంగా అవి పని చేయని విషయం వాస్తవమేనా అని అడిగారు. ఇసుక పాలసీ ఎంత దారుణంగా తయారయ్యిందో అధికార పక్షమే చెప్పింది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) :ఏదైనా తప్పు తప్పని చెప్పారు కదా! మీరు చెప్పినా వారు చెప్పినా తప్పు తప్పని యాక్సెప్ట్ చేశారు కదా!

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) : సార్ నన్ను మాట్లాడనివ్వండి సార్. నేను ఇవాళ ఎందుకు వచ్చానో తెలుసా అధ్యక్షా? రూల్స్ పుస్తకం పనికి రావడం లేదు, తమరికి వెనక్కు ఇద్దామని వచ్చాను. రూల్ ప్రకారం సభ నడిచే పరిస్థితి లేదు గనుక పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని చెయ్యి ఎత్తినా రూల్ పొజిషన్ గురించి చెప్పడానికి మీరు అవకాశం ఇవ్వడం లేదు గనుక, నా నిరసనను తెలియజేయడానికి ఈరోజు నల్ల చొక్కా వేసుకుని సభకు వచ్చాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మీరు ఏమి చేసుకోవడానికైనా సరే ఈ సభలో హక్కుంది, మీరు ప్రశ్నించండి.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY) : (మైకు లేకుండా) ఈ సభలో ఇక మీ ఆటలు సాగవు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) :మధుసూదనరెడ్డి గారూ ప్లీజ్.. బుచ్చయ్య చౌదరి గారూ మీరు చెప్పండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) : మా ఆటలు సాగుతాయో సాగవో కాలమే నిర్ణయిస్తుంది. ఇవాళ్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పంచాయితీల మీద భారం పడింది. ఇసుక పాలసీలో తప్పుడు విధానమని వారే ఒప్పుకున్నారు. ధర పెరిగిపోయింది. పంచాయతీలకు ఆదాయం లేదు. ఆరు నెలలుగా జీతభత్యాలను ఇచ్చే పరిస్థితిలో లేరు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వ పారిశుధ్య కార్యక్రమమైన వేస్ట్ మేనేజ్మెంటుకు డబ్బులు లేవు. వేస్ట్ మేనేజ్మెంటులో గ్రీన్ అంబాసిడర్లకు జీతాలను ఇవ్వడం లేదు. ఇది పంచాయతీలకు సంబంధించినది. మంచినీటి సరఫరా దెబ్బతిన్నది. గౌరవ సభ్యులు చెప్పినట్లు పంచాయతీలకు ఆదాయాలు లేవు.

ఉ.10.00

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గ్రామ పంచాయితీలకు ఆదాయం లేదు. పంచాయతీలు ఎలా నడవాలి? గ్రామ పంచాయతీలలో వాలంటీర్స్, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసుకున్నారు కాని వారు పంచాయిలకు అవసరమైన నిధులు ఇవ్వడం లేదు. పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదు, సీఎఫ్ఎంఎస్లో నిధులు ఆపుతున్నారని గతంలో కూడా నేను మంత్రిగారికి చెప్పాను. గ్రామ పంచాయితీలకు కనీస నిర్వహణకు అయినా సొమ్ము ఇవ్వడం లేదు, పారిశుధ్య పనులు కూడా జరగడం లేదు, గ్రామ నివాసాల మధ్య పారిశుధ్యం లోపించి వాసన వస్తున్నది. ఇదొక భారం కాగా, పంచాయతీలలో మంచినీటి పథకాలు సీపీడబ్ల్యు, ఆర్డబ్ల్యుఎస్, ఇంజనీరింగ్ పనులు కూడా జరగడం లేదు. ఈ భారాన్ని ఎవరు భరిస్తారు? గతంలో మా జిల్లాలోని కడియం మండలంలో రెండు యూనిట్ల ఇసుక లారీ రూ.1500/-లకు పంచాయితీలకు చేరుతుండగా అదే పంచాయతీల్లో ఫిల్టర్ బెడ్స్ క్లియర్ చేయాలంటే అదే ఇసుక లారీ ప్రస్తుతం రూ.8000/- అవుతుంది. ఆన్లైన్లో తెచ్చుకునేందుకు దొరకడం లేదు, మొత్తం నల్ల బజారుకు చేరిపోతుంది. ఒక వంతు ఆన్లైన్లో దొరికితే మూడు వంతుల ఇసుక నల్ల బజారుకు తరలిపోతుంది. ఈ సందర్భంలో ఎలా పంచాయతీలలో పనులు నిర్వహించబడతాయి అధ్యక్షా. పంచాయతీలకు నిధులు ఏవిధంగా ఇవ్వగలుగుతారో చెప్పాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY): అధ్యక్షా, గౌరవ సభ్యులు పనులు జరగడం లేదు, ఇబ్బందిగా ఉంది అని చెప్పడం జరిగింది. మన రాష్ట్రం మొత్తం మీద 2,314 ఫిల్టర్ బెడ్స్ ఉన్నాయి అధ్యక్షా, ఇందులో 1350 ఫిల్టర్ బెడ్స్ బాగానే పనిచేస్తుండగా 964 ఫిల్టర్ బెడ్స్ పాక్షికంగాను, పని చేయకుండా ఉన్నాయి. ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు మా దగ్గర ఉన్నాయి. అంటే పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు రాలేదు. అందుచేత ప్రభుత్వానికి రూ.52,34,20,000/-లతో నిధులు విడుదల చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదనలు పంపించింది, పరిపాలనా అనుమతి రావాల్సి ఉంది. అదేవిధంగా గౌరవ సభ్యులు సీపీడబ్ల్యు స్కీమ్స్ పనిచేయడం లేదన్నారు ముఖ్యంగా ఉభయగోదావరి

జిల్లాలలో నీటి కాలుష్యం కారణంగా రెండు, మూడు రోజుల సమయం తీసుకుని వడపోత కాబడుతుంటాయి. వడపోత అయిన తరవాత కూడా దానిమీద ఒక లేయర్ ఏర్పడుతుంది. ఆ లేయర్ తొలగించిన కారణంగా తరచూ ఇసుక పరిమాణం తగ్గిపోతుంది. దీనిని ప్రతి రెండు సంవత్సరాలకు మార్చే పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి ఇసుక ప్రకాశం జిల్లా చీరాల ప్రాంతంలో దొరుకుతుంది. ఆ ఇసుకను తీసుకువచ్చి ఈ ఫిల్టర్ బెడ్స్ మార్చడానికి ప్రతిపాదనలు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు వరప్రసాద్ గారు అడిగిన ప్రశ్నకు కూడా ఈ సమాధానమే వర్తిస్తుందని తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టిన ఇసుక విధానం వలన ఈ అనర్థం జరిగిందంటున్నారు. అది ఏ మాత్రం నిజం కాదు. నూతన ఇసుక విధానం వలన అయితే ఈ ఫొటోస్ చూడండి అధ్యక్షా,(మంత్రి గారు తమ చేతిలోని ఫొటోలను గౌరవ సభాపతి గారి వైపు చూపించారు) ఏ విధంగా పిచ్చిమొక్కలు, చెట్లు పెరిగి ఉన్నాయో చూడండి. ఇవన్నీ ఫిల్టర్ బెడ్స్ అధ్యక్షా, గతంలో ఇసుక ఉచితంగా ఇస్తున్నట్లు ప్రస్తుతం ఇసుక ధరలు విపరీతంగా పెరిగినట్లు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, మా ప్రభుత్వం వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా, నిలువలపై కేసులు నమోదుచేస్తున్నాం, రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష పడే విధంగా చట్టాలను మారుస్తున్నాం. నిఘా పెంచుతూ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు పనులు కూడా పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. ఇందుకోసం టాస్క్‌ఫోర్స్‌ను నియమించాం. ఇంత పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుంటే గతంలో మేము ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం బాగున్నది అంటున్నారు. మా సభ్యులు, మంత్రులు అందరూ దానితోనే కోటీశ్వరులు అయ్యారు, దానితోనే మా ప్రభుత్వం కిందికి వెళ్లిపోయింది, మాకు 23 సభ్య స్థానాలు మాత్రమే వచ్చాయి అంటున్నందుకు సంతోషంగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు తాగునీటి కోసం, అత్యవసర పనుల కోసం నియోజకవర్గానికి ఒక కోటి రూపాయలు చొప్పున ఇచ్చారు. ఆ సొమ్ముతో ఎక్కడైనా మరమ్మతులు అవసరం అయితే చేసుకోవాల్సిందిగా తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు ప్రసాద రాజు గారు వాటర్ గ్రిడ్ ప్రపోజల్స్ ఉన్నాయా అని అడిగారు శ్రీకాకుళంలో ఉద్దానం, పశ్చిమ గోదావరి వంటి కొన్ని ప్రాంతాలలో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా కలిపి రూ.46.00వేల కోట్లతో ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం, తూర్పు గోదావరి జిల్లాలతోబాటుగా అవనసరం అయిన అన్ని చోట్ల వాటర్ గ్రిడ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నకు సంబంధించి మాట్లాడకుండా ఏదో మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారు, గతంలో మాకు సొమ్ము వస్తుండేది ప్రస్తుతం ఆ సొమ్ము అందడం లేదని మాట్లాడుతున్నారు తప్ప మరేమి లేదు. పశ్చిమగోదావరిలో 818 ఫిల్టర్ బెడ్స్ ఉంటే 474 బెడ్స్ పనిచేస్తున్నాయి, మరో 344 పాక్షికంగా పనిచేస్తూ, పనిచేయకుండా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 60 ఫిల్టర్ బెడ్స్ ఉంటే 37 పనిచేస్తుండగా, మరో 23 బెడ్స్ పాక్షికంగా పనిచేయకుండా ఉన్నాయి. ఇందుకోసం తూర్పుగోదావరి జిల్లాలో రూ.4.85 కోట్లతో వెంటనే పనులు చేపట్టడం జరుగుతుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో 344 పనులకు గాను రూ.16,46,65,000/- ఖర్చు అవుతుంది. ఆ పనులు కూడా ఇంతకు మునుపు ఏదైతే ప్రతిపాదనలు పంపించామని చెప్పామో

ఆ మొత్తంలో ఈ ఖర్చులు కూడా కలిసి ఉన్నాయి, పరిపాలనా అనుమతి వచ్చిన పనులు చేపట్టడం జరుగుతుంది. ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా గౌరవ సభ్యులు లేవనెత్తిన ఇసుకకు సంబంధించి తమద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురావాలి. ఈ రాష్ట్రంలో ఇసుక వలన ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేవు. అధ్యక్షా, ఒక గౌరవ సభ్యులు మాట్లాడుతూ నేను ఆ సభ్యుని పేరు ఉచ్ఛరించ దలచుకోలేదు. ఒక Goldsmith చనిపోతే వారి ఇంటికి వెళ్లి వచ్చి బయట మీడియాతో ఇసుక వలనే ఈ Goldsmith చనిపోయారు, ఇసుక బాగా దొరికితే మేస్త్రీలంతా పనులు చేసి బంగారం కొని ఉండే వారు, కేజీల కొద్దీ బంగారం కొనలేదు కాబట్టే ఈ Goldsmith ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ఎవరు చనిపోయినా ఇసుకవలనే అని నిన్నటి దాకా చెప్పారు. ఇప్పుడు మరొకటి తీసుకు వస్తారు. ఇంతటి అధ్వానంగా ప్రతిపక్షం మాట్లాడుతున్నది. వారు ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదు. ఈ విధంగా ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమం చేయడం అన్యాయం, అది వారి విజ్ఞతకే వదలివేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ప్రశ్న నంబరు.537

రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

ప్రశ్న నంబరు.537(64)

సర్వశ్రీ అచ్చెన్నాయుడు కింజరాపు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వాసుపల్లి గణేశ్ కుమార్, అనగాని సత్యప్రసాద్, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో అనేక మంది కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందనే విషయం వాస్తవమేనా ః

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ః

ఇ) కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రతను కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరఫున వ్యవసాయ, సహకార శాఖ మంత్రి (శ్రీకురసాల కన్నబాబు) ః

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ప్రభుత్వం 10-07-2019 తేదీ గల ప్రధాన పరిపాలన (మంత్రి మండలి-1) శాఖ జి.ఒ ఆర్.టి నం.1567లో ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ విషయాన్ని, ఇతర సంబంధిత విషయాలను పరిశీలించడానికి మంత్రుల బృందం ఏర్పాటు అయింది. అంతేగాక, మంత్రుల బృందానికి సలహా ఇవ్వడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన, శాఖలలోని ఆరుమంది ముఖ్య కార్యదర్శులు, ఒక కార్యదర్శి మొత్తం ఏడుగురి వర్కింగ్

కమిటీని ఏర్పాటు చేసి ఆర్థిక ముఖ్య కార్యదర్శిని వర్కింగ్ కమిటీ కన్వీనర్‌గా 26-11-2019 తేదీ గల ప్రధాన పరిపాలన (మంత్రి మండలి-1) శాఖ జి.ఒ.ఆర్.టి. నం.2657 ద్వారా ఏర్పాటు చేయడమయింది. పై వర్కింగ్ కమిటీ 2020, జూన్ 30వ తేదీ నాటికి ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించడమవుతుంది/సలహా ఇవ్వడమవుతుంది.

ఉ.10.10

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు **(SRI KINJARAPU ATCHANNAIDU)**: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రమంతా తిరిగేటప్పుడు ప్రభుత్వంలో ఎవరైతే కాంట్రాక్టు ఉద్యోగులుగా, అవట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారో వీళ్లు ఎక్కడ కలిసినా సరే కొద్దిరోజులు ఆగండి, మా ప్రభుత్వం వస్తుంది, వచ్చిన తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేస్తాం, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా భద్రత కల్పిస్తామని చెప్పిన మాట ఒకసారి మీద్వారా సభకు, రాష్ట్రానికి తెలియజేస్తున్నాను. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ అయింది. ఉద్యోగులను క్రమబద్ధీకరించడం ఒకటి అయితే, రెండవది ఎవరైతే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఈ ఆరు నెలల్లో మొత్తం అస్తవ్యస్తం చేసి కాంట్రాక్టు ఉద్యోగస్తులకు అనేక నిబంధనలు పెట్టి ఉద్యోగాలన్నీ కూడా తీసేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

రెండవది, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు... (మైకు కట్ చేయబడింది)

(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆయనకు ఇంకో పనిలేదు, డబ్బా కొట్టుకోవడం తప్ప అని అన్నారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ **(SRI BUGGANA RAJENDRANATH)**: అధ్యక్షా, సభ ద్వారా తప్పుడు సమాచారం రాష్ట్రానికి పంపియ్యాలని ప్రయత్నం చేయడం చాలా తప్పు. అధ్యక్షా ఇది మా మేనిఫెస్టో. మేనిఫెస్టోలో చూడండి, ప్రభుత్వ ఉద్యోగులు అని ఒక సెపరేట్ బాక్స్‌లో ఉంది.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి 2600 వాగ్దానాలు పాదయాత్రలో చేశారని అన్నారు)

అధ్యక్షా, 600 వాగ్దానాలు వాళ్లు పెట్టి వాళ్ల మానిఫెస్టోను అసలు కనపడకుండా దాచిపెట్టేసి, మానిఫెస్టోను అసలు పూర్తిగా కంప్యూటర్‌లోంచి బయటకు తీసేసి వాళ్లు కూడా ఈరోజు మాట్లాడుతున్నారు అంటే ఇది భావ్యమా? మానిఫెస్టోలో ఏమని ఉంది అధ్యక్షా?

(గౌరవ ముఖ్యమంత్రి సభలోకి వచ్చారు)

“అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణలోకి తీసుకుని వీలైనంత ఎక్కువమందిని రెగ్యులరైజ్ చేస్తాము” అని. మళ్లీ మరొకసారి రిపీట్ చేస్తాను. “అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణలోకి తీసుకుని వీలైనంత ఎక్కువమందిని రెగ్యులరైజ్ చేస్తాము” అని. దానికి తగినట్లు ప్రభుత్వం వెంటనే ఒక Group of Ministers ను ఏర్పాటుచేసి అక్టోబరు, నవంబరు నెలల్లో రెండు సమావేశాలు పెట్టడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వం ఇంకా కరెక్టుగా, సాంకేతికపరంగా చేయాలని ప్రధానకార్యదర్శి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి, నాలుగు ముఖ్యమైన శాఖాధికారులతో ఒక కమిటీని వేసి Group of Ministers కు నివేదిక ఇవ్వాలని వాళ్లకు గడువు కూడా ఇవ్వడం జరిగింది. ఇంత చేసిన తర్వాత కూడా.. అంటే వాళ్ల ఉద్దేశం ఏమి? చట్టం enactment కాకముందే మరుచటి రోజు ఉదయాన్నే అమలుపరచాలంట. వాళ్లకు అసలు తెలిసి మాట్లాడుతున్నారా, తెలియక మాట్లాడుతున్నారా? మాకు ఒకటే అర్థమయింది. ఈ సభను వాడుకుని తప్పుడు సమాచారం రాష్ట్ర ప్రజల్లోకి పంపాలనేదే తప్ప వాళ్లకు వేరే అజెండానే లేకుండా అయిపోయింది.

ఇప్పుడు ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులు, this is a large ocean మాదిరి ఉంది. దీంట్లో సాంకేతికపరంగా, పద్ధతి ప్రకారం చేయాలని ఉంది. కానీ, వాళ్లకు అది లేదు. వాళ్లదగ్గర పద్ధతే లేదు కాబట్టే 600 హామీలు ఇస్తారు. 600 హామీలు ఇచ్చిన తర్వాత మానిఫెస్టోను కనపడకుండా చేసుకుంటారు. అట్లా పేపర్ మానిఫెస్టో కనపడదు, ఆన్‌లైన్‌లో కూడా మానిఫెస్టో లేకుండా చేస్తారు. అందరూ ఆవిధంగానే ఉంటారని వారు అనుకుంటారు. పద్ధతి ప్రకారం చేస్తాము అని (మానిఫెస్టోను సభకు చూపిస్తూ) దయచేసి గౌరవ సభ్యులను కోరుతున్నాను, ఏదన్నా గానీ సిస్టమేటిక్‌గా ఉండాలి. మనం మానిఫెస్టోను చూపించిన తర్వాతనే ఎన్నికలకు పోయాము. మేనిఫెస్టోను చూపించిన తర్వాత మానిఫెస్టోను బేస్ చేసుకుని మేనిఫెస్టో అనే ఫౌండేషన్ మీద ఎన్నికలకు వెళ్లడం జరిగింది. వాళ్లమాదిరి మానిఫెస్టో పెట్టి దాచిపెట్టుకునే అలవాటు మా ఇంటా వంటా లేదు. ప్రతి సభలో గౌరవ ముఖ్యమంత్రి, ప్రతి ఒక్కరూ కూడా, నాయకులందరూ కూడా మానిఫెస్టో ఆధారంగానే ఎన్నికలకు వెళ్లడం జరిగింది. ఈ తప్పుడు సమాచారాన్ని సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు పంపించే ప్రయత్న వద్దు అని మీద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : అచ్చెన్నాయుడుగారూ కంక్లూడ్ చేయండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): సార్, నేను మాట్లాడకముందే కంక్లూడ్ చేయమంటున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మాట్లాడమంటున్నాను కదా.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, మీరు కూడా చాలా రోజుల నుంచి సభలో ఉన్నారు. ఎవరైనా ప్రశ్న అడిగితే రాసుకుని తర్వాత సమాధానం చెబుతారు. కానీ ఈ శాసనసభలో రెండు మాటలు మాట్లాడేసరికి ఒక మంత్రి లేచి మాట్లాడడం కొత్త విధానం. అధ్యక్షా, నేను అడిగేదేమంటే, ఎవరైతే...

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : టైం వేస్ట్ చేయకండి, మాట్లాడండి.

(అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్నారు.

రెండవది, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ భద్రత కల్పించి సాలరీస్ ఇస్తామని చెప్పారు. వెలుగు యానిమేటర్స్‌ను తొలగిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మా జిల్లాలోనే గోపాలమిత్ర డాక్టర్లతో మాట్లాడినప్పుడు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులరైజ్ చేస్తానని చెప్పారు. ఈరోజు దానికి రివర్స్ అవుతోంది. ప్రతి రోజూ ఆర్థిక శాఖ నుంచి ఒక మెమో ఇవ్వడం, ఈ వివరాలు సేకరించండి, లేకపోతే వారిని తొలగిస్తామని ఇష్టానుసారంగా మొత్తం ఉద్యోగస్తులందరికీ అభద్రతాభావం కలిగిస్తున్నారు. దీనికితోడు ఈమధ్య కాలంలోనే ప్రభుత్వం ఒక కార్పోరేషన్ పెట్టి రాష్ట్రంలో ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా కార్పోరేషన్ ద్వారా ఎంప్లాయిమెంట్ చేయాలని అంటున్నందుకు సంతోషం. కానీ, ఇప్పుడున్న ఉద్యోగులందర్నీ తీసేసి ఇంచార్జ్ మంత్రికి అధికారం ఇచ్చి వారి మనుషులను వేసుకోవడం చాలా తప్పు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులచే అభ్యంతరం)

అందుకే వారు ఇచ్చిన మాట ప్రకారం...(మైకు కట్ చేయబడింది)

ఏంటి సార్ ఇది? ఆయన్ని రాసి ఇచ్చేయమనండి, దానినే చదివేస్తాను...

(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, మరొక్కసారి, అసలు అవుట్‌సోర్సింగ్‌కు నియమాలు పెట్టినట్లు, ఇన్‌ఛార్జ్ మంత్రికి ఇచ్చినట్లు వారు కల గంటున్నారు. అధ్యక్షా, ఇటువంటి తప్పుడు సమాచారం ఇచ్చారంటే కచ్చితంగా దీనిమీద ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయాల్సి వస్తుంది. ఇది తప్పు. ఈవిధంగా వాళ్లు చెప్పడం, సబ్జెక్టుకు సంబంధం లేనివి చెప్పడం, అవుట్‌సోర్సింగ్ కార్పోరేషన్ పెట్టినట్టు, ఆ అవుట్‌సోర్సింగ్ ఏదో మంత్రులకు ఇచ్చినట్లు, ఉన్నవాళ్లని తీసేసినట్లు ఏంటి అధ్యక్షా? అసలు లేనిది సృష్టించడం అన్యాయం, సభలో మనకు ఒక అవకాశం ఉంది

గదా, సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు రీచ్ కావచ్చు అని ఈవిధమైన సత్యదూరమైన మాటలు చెప్పడం చాలా తప్పు. ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయాల్సి వస్తుంది. ఎందుకంటే మా నుంచి నాలెడ్జ్ తెచ్చుకోండి, మా సూచనలు వినండి అని. సభలో సంప్రదాయాలు ప్రతిరోజు చెబుతారు కదా. ఇదేనా అధ్యక్షా సూచనలు? తప్పుడు సమాచారమంతా చెప్పడం ఒక సూచనా? ఇది పొరపాటు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)** : అచ్చెన్నాయుడుగారూ, మీరు కంక్లూడ్ చేయాలి, లేకపోతే మినిస్టరుగారు రిప్లై ఇస్తారు. కంక్లూజన్‌కు రండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు **(SRI KINJARAPU ATCHANNAIDU)** : అధ్యక్షా ఏంటి ఇది? ఆయన్ని రాసిచ్చేయమనండి నేను అలాగే చదివేస్తాను, ఈ బాధ మరి ఉండదు. ఏంటి సార్ ఇది? ఏది మాట్లాడినా ప్రివిలేజ్ మోషన్ అంటున్నారు. అధ్యక్షా, మొన్ననే... (మైకు కట్ చేయబడింది) ఏంటి సార్ ఇది ?

మిస్టర్ స్పీకర్**(MR.SPEAKER)** : మీకు ఇచ్చిన అవకాశాన్ని మీరు వినియోగించుకోవాలి. **I am sorry**. మాట్లాడండి. ఇందాకటి నుంచి కంక్లూడ్ చేయండి, తర్వాత మినిస్టరుగారు చెబుతారని చెప్పాను. ఆ తర్వాత మీరు అడగొచ్చు. **Yes, Minister for Agriculture.**

(అధికారపార్టీ సభ్యులు మాట్లాడుతూ వాళ్ల దగ్గర సబ్జెక్టు లేదు సార్ అని అన్నారు)

శ్రీ కురసాల కన్నబాబు **(SRI KURASALA KANNABABU)** : అధ్యక్షా, నిన్న కూడా చెప్పాను. తెలుగుదేశం పార్టీ ఒక అబద్ధాల ఫ్యాక్టరీని నడుపుతోంది. ఆ ఫ్యాక్టరీలో రోజుకొక సత్యదూరమైన మాటలను ప్రొడ్యూస్ చేసి జనంమీదకి వదులుతారు. అధ్యక్షా, ఇన్‌ఛార్జ్ మంత్రులకు ఇచ్చారనేది అవాస్తవం. ఇన్‌ఛార్జ్ మంత్రులకు అధికారాలు ఇచ్చారు, ఏదో తీసేశారు, వీళ్లదంతా కపట ప్రేమ. వీరి మాటల్లో ఏమాత్రం నిజాయతీ ఉండదు. అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్‌ను, కాంట్రాక్టు ఎంప్లాయీస్‌ను రోడ్డు మీద వదిలేసింది ఎవరు? ఇవాళ ఎందుకు అవుట్‌సోర్సింగ్ కార్పోరేషన్‌ని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకురావాలి అనుకున్నారు? ప్రభుత్వం తరఫున ఒక దళారీని మనమే పెట్టి, ఆ దళారీకి ఎంప్లాయీస్‌ను పెట్టుకునే అవకాశం ఇచ్చి ప్రభుత్వం రూ.10,000లో, రూ.20,000లో సాలరీ ఇస్తుంటే అతను ఎంప్లాయ్‌కి రూ.6,000లో రూ.5,000లో ఇచ్చి పని చేయించుకునే కార్యక్రమం. ఉద్యోగ భద్రత లేదు. EPF లేదు, వారికి ఎలాంటి సౌకర్యం లేని పరిస్థితి నడుస్తోన్నప్పుడు ఆ నియామకాలలో కూడా వాళ్లు అవినీతికి, అక్రమాలకు తెరదీసి వాళ్లకు ఇష్టమొచ్చినవాళ్లని డబ్బులు తీసుకుని వేసుకునే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరిగింది. అవన్నీ పాదయాత్రలో గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి వచ్చినప్పుడు వీటిని సరిచేయాలని నిర్ణయం తీసుకుని ఇవాళ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి ఒక విధానాన్ని

తీసుకురావడానికి ప్లాన్ చేశారు. ఫస్ట్ టైం, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ మహిళలకు కూడా ఈ అవుట్‌సోర్సింగ్... (మైకు కట్ చేయబడింది)

(గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

ఉ.10.20

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి **(SRI Y.S.JAGANMOHAN REDDY)** : అధ్యక్షా, సభలోకి వచ్చి వచ్చి సత్యదూరమైన మాటలు మాట్లాడే ఇటువంటి వ్యక్తులపై ప్రివిలేజ్ మోషన్‌ను ఇవ్వకపోతే ఏమిచేయాలి?

ఒక గొప్ప ఆలోచనతో **AP Corporation for Out Sourcing Services** అని ప్రవేశపెట్టాం.

(మీరు నిన్న రెస్ట్‌లో ఉన్నారు బుచ్చయ్య చౌదరి గారూ, నిన్న ప్రివిలేజెస్ మోషన్‌ను ఇచ్చాం అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

ప్రత్యేకంగా కార్పోరేషన్‌ను ఎందుకు పెట్టామంటే గత ప్రభుత్వంలో ఔట్‌సోర్సింగ్ పేరుతో లంచాలు తీసుకోవడం, ఉద్యోగం ఇస్తున్నామని లంచాలు, ఉద్యోగం ఇచ్చేదానికి లంచాలు, జీతాలు ఇచ్చేటప్పుడు, జీతాలు మంజూరు చేయాలంటే మాకు ఇంత లంచం ఇస్తేనే మీకు జీతాలు ఇస్తామని మొత్తం లంచాలే. ఇటువంటి పరిస్థితుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నష్టపోతున్నారు. ఔట్‌సోర్సింగ్ అన్న పేరుతో చివరికి గుడుల్లో క్లీనింగ్ చేసే శానిటేషన్ పనుల్లో కూడా లంచాలు చేపట్టారు. చంద్రబాబు నాయుడు గారి బంధువు భాస్కర్ నాయుడుకు ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఇచ్చిన ఏకైక గొప్ప ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు గారే.

చివరికి ఔట్‌సోర్సింగ్ పేరుతో వాళ్లకు సంబంధించిన వాళ్లను పెట్టుకోవడం, వాళ్లకు పూర్తిగా దోచిపెట్టే వ్యవస్థను చంద్రబాబు నాయుడు గారు నడిపితే ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి మా ప్రభుత్వం కృషిచేస్తోంది.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

కావాలంటే భాస్కర్ నాయుడుకు సంబంధించిన వివరాలు చెబుతాను, ఏయే గుళ్లల్లో కాంట్రాక్ట్ ఇచ్చారో, ఇంతకుముందు కాంట్రాక్ట్ విలువ ఎంతో, వారి హయాంలో కాంట్రాక్ట్ విలువ ఎంత పెంచారో, ఏయే గుళ్లల్లో ఎంత పెంచారో వివరాలు ఇస్తాం.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

భాస్కర్ నాయుడు గారు ఎవరు? భాస్కర్ నాయుడుకు ప్రతిపక్ష నాయకుడు గారికి ఏ రకంగా బంధువు అవుతారో వివరాలు చెబితే బాగుంటుంది.

(వాగ్వివాదం కొనసాగింపు)

ఈ వివరాల్లోపోతే ఎక్కడా ఎండ్ లేకుండా పోయే పరిస్థితులు ఉంటాయి.

(మైకులన్నీ మీకే, మీరు ఏవైనా మాట్లాడుతారు, మైక్ మాకు ఇవ్వండి, మేము సమాధానం చెబుతాం అని ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు అన్నారు)

ఇటువంటి వ్యవస్థలో పూర్తిగా మార్పు తీసుకొస్తూ ఉద్యోగులకు మాగ్జిమం బెనిఫిట్ అందేవిధంగా, వాళ్ల కోసం ప్రభుత్వమే **Outsourcing Agency** గా ఏర్పడి, వాళ్లకు **direct facilitate** చేసేందుకు, వాళ్ల జీతాలు ఏ మాత్రం దగ్గకుండా, పూర్తిగా వాళ్ల జీతాలు వాళ్లకే అందేటట్లుగా చూసేందుకు, ఎక్కడా కూడా లంచాలు అనేవి రాకుండా చూసేందుకు చేశాం.

ఈ కార్పోరేషన్ ప్రధాన ఉద్దేశం ఏమంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు యాభై శాతం ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ ఔట్‌సోర్సింగ్ కార్పోరేషన్‌ను చేపట్టాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపడితే అందులో కూడా ప్రతిపక్షం వాళ్లు బురదవేస్తున్నారు, రాజకీయాలు చేస్తున్నారు, దిక్కుమాలిక సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు.

మంత్రుల్ని పెట్టి ఉద్యోగులను తీసే కార్యక్రమాలు చేస్తున్నారని, మాకు కావలసిన వాళ్లను మేము పెట్టుకుంటున్నామని చంద్రబాబు నాయుడు గారు నీచమైన ఆరోపనలు చేశారు. దానిని నేను చదువుతాను. **This is supplementary note on APCOS No.537 dated.17-12-2019 Andhra Pradesh Corporation for Outsourcing Services. In this note, I reiterate point No.10 The Hon'ble in-charge Ministers of the district and the Minister of Department concerned in case of HoDs, Secretariat shall only oversee the implementation of reservations for SC, ST, BC, Minority and Women at district level, HoD / Secretariat level respectively,** ఇంతకన్నా పారదర్శకంగా, ఇంతకన్నా గొప్పగా ఎక్కడా కూడా ఉండదు. **The operational guidelines in circular Memo No.GAD01-SU0MISC/31/2019-SU-I, dated 20-11-2019 of APCOs as follows, the operation guidelines point No.10** ఇంత క్లియర్‌గా రాస్తే, ఎక్కడా లేని రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయాలు ఏ స్థాయికి దిగజారిపోయాయంటే ఒక్క చంద్రబాబు నాయుడు, ఆయన వెనకాల ఉన్న ఎమ్మెల్యేలు. వీళ్లందరూ కలిసి ఏ రకంగా భ్రష్టుపట్టిస్తున్నారో ఇంతకన్నా నిదర్శం అవసరం లేదు.

ఇన్ని సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు కనుక, దీన్ని కూడా పెట్టి ఇంకో Privilege Motion ఆయనపై మూవ్ చేస్తాం. అప్పటికైనా కనీసం ఈ సభలో సత్యదూరమైన మాటలు మానేస్తారు. దీన్ని కూడా యాడ్ చేసి ఇంకొక Privilege Motion మూవ్ చేస్తా అధ్యక్షా.

(మీకో దండం, మీ రూల్స్‌కో దండం అని ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు తన సీట్లో నుంచి లేచి వచ్చి శాసనసభా రూల్స్ బుక్‌ను తీసుకొచ్చి శాసనసభా కార్యదర్శి గారి టేబుల్‌పై పెట్టి తన సీట్లోకి వెళుతూ రాష్ట్రం నాశనం అయింది అని తన స్థానానికి వెళ్లి కూర్చున్నారు)

MR.SPEAKER: Question No. 548(65) is deemed to have been answered.

LOANS TO S.C, S.T & B.C

L.A.Q.No.548(65)

SRI GOLLA BABU RAO, MLA

Will the Minister for Social Welfare be pleased to State :

a) Whether it is a fact that sanctioning of loans to B.C, S.C. and S.Ts has been reduced in the State ;
b) If so, the steps to be taken by the Government in this regard ?

HON'BLE MINISTER FOR SOCIAL WELFARE (SRI PINIPE VISWARUPU) :

a) No Sir.
b) Does not arise.

MR.SPEAKER: Question No. 538.

రాష్ట్రంలో యస్ఆర్ఇజియస్ పథకం కింద కేటాయించిన నిధుల మళ్లింపు

ప్రశ్న నెం.538(66)

సర్వశ్రీ అచ్చెన్నాయుడు కింజారపు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా.నిమ్మల రామానాయుడు, కరణం బలరామ కృష్ణమూర్తి, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత;

ఆ) పూర్తి అయిన పనుల కోసం సదరు నిధులు చెల్లించకుండా ఇతర అవసరాల కోసం సదరు నిధులను ప్రభుత్వం మళ్లించడం జరిగిందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) పూర్తయిన పనుల కోసం కార్మికులకు ఎప్పటిలోగా మొత్తాలను చెల్లించడమవుతుంది?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి) :

అ) 20-11-2019 తేదీ నాటికి కేంద్ర వాటాగా జీతాల నిమిత్తం రూ. 4160.47 కోట్లను, పరికరాలు, పరిపాలక ఛార్జీల నిమిత్తం రూ. 1845.0561 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ)20-11-2019 నాటికి నైపుణ్యం లేని కార్మికులకు జీతాల మొత్తాలను చెల్లించడమయింది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, గత ఐదు సంవత్సరాల్లో జాతీయ ఉపాధి పథకానికి అనేక శాఖలను అనుసంధానం చేసి చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరిగాయన్న విషయం మాకు, ప్రజలకు, ఇక్కడున్న ప్రతిఒక్కరికీ తెలుసు.

(నీరు-చెట్టు కార్యక్రమంలో చాలా అవినీతి, దోపిడి చేశారు అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు వేశాం. దాదాపు రూ.6,500 కోట్లు ఖర్చు పెట్టి 26,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశాం.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఒక చరిత్ర, ప్రపంచంలో, దేశంలో ఎక్కడా లేదు. ఏ గ్రామానికి వెళ్లినాసరే సాక్ష్యాలతో సహా మనకు కనిపిస్తున్నాయి.

(మీరు వేసిన రోడ్లు మూడు నెలలకే పగిలిపోయాయి, రాజధానికే సరైన రోడ్లు లేవు, వాస్తవాలు చెప్పండి అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

గత ప్రభుత్వంలో చాలామంది సర్పంచులు, గ్రామాల్లో ప్రజలు ఈ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటే మా గ్రామాలు అభివృద్ధి అవుతాయని ఎక్కడాలేనివిధంగా పనులన్నీ చేశారు. అందరికీ తెలుసు, మన గ్రామాల్లో పనులు జరిగాయి, మనం ప్రతిరోజు చూస్తున్నాం, cement roads, drains, solid waste management అన్ని రంగాల్లో మా ప్రభుత్వం చేసింది.

ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1,845 కోట్లు రాష్ట్రంలో material component కింద పనులు జరిగాయో first come first serve కింద వెంటనే బిల్లులు చెల్లించాలని మూడు పర్యాయాలు ఇచ్చారు. 01-04-2019 తేదీన రూ.367 కోట్లు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది. 02-07-2019 తేదీన రూ.641 కోట్లు ఇచ్చింది. 03-08-2019 తేదీన రూ.836 కోట్లు ఇచ్చింది. Material component కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనుల వివరాలు రికార్డ్ అయ్యాయి. M books అయ్యాయి, అన్ని formalities complete అయి, Social Audit కూడా

జరిగింది. జరిగిన పనులకు రూ.1,845 కోట్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా దాన్ని పక్కదారి పట్టించారు. పనులు చేసిన వారిని ఇబ్బందిపెట్టాలని చేశారో తెలియదు ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

Council Members, సర్పంచులు రాజకీయాలకు అతీతంగా పనులు చేశాం, మాకు ఆత్మహత్యలే శరణ్యం, మొత్తం ఆస్తులన్నీ కూడా తనఖా పెట్టి న్యాయంగా, ధర్మంగా పనులు చేశాం. ప్రభుత్వాలు మారితే బిల్లులు ఆపేస్తారంటే మేము పనులే చేయకుండా ఉండేవాళ్లమని చాలామంది చెబుతున్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ, ముఖ్యమంత్రి గారు దయవుంచి దీనిపై దృష్టిపెట్టాలి, ఇంతకంటే ఇబ్బందికరమైన ఇష్యూ ఇంకొకటి లేదు. ఈ పనులు చేసింది తెలుగుదేశం పార్టీకి చెందినవారు కాదు, తెలుగుదేశం కార్యకర్తలు కాదు. (బెల్) ఎవరైతే ప్రెసిడెంట్లు, పౌరులు ఉన్నారో, ఈ పథకం ఉపయోగించుకుంటే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని పనులు చేశారు.

(ప్రెసిడెంట్లు లేరు, మీ జన్మభూమి కమిటీలు తప్ప అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

ఎంక్వైరీ వేశామని మంత్రి గారు అంటారు. ఎంక్వైరీ దేనికి? సోషల్ ఆడిట్ జరిగింది. గత ఐదు సంవత్సరాల్లో దేశంలోనే ఉపాధి హామీ పథకం బాగా అమలుచేస్తూ, ఎక్కువ నిధులు ఉపయోగించుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కేంద్రప్రభుత్వం వంద అవార్డులు ఇచ్చింది.

ఉ.10.30

కేంద్ర ప్రభుత్వం మూడురోజుల మన రాష్ట్రానికి మూడు అవార్డులు ఇచ్చింది. మన దేశంలోనే అన్ని జిల్లాలో మెటీరియల్ కాంపొనెంట్ పనులు బాగా చేసిన జిల్లాలో శ్రీకాకుళం జిల్లాకు దేశంలోనే మూడవ స్థానం వచ్చినందుకు మనం గర్వపడాలి. ఒకవేళ పని జరగకుండా రికార్డు చేస్తే, ఎక్కడైనా సరే అవినీతి జరిగితే, ఒకటో రెండింటిపైన ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలి గానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 1845కోట్ల రూపాయలు ఆరుమాసాలు నుంచి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెట్టుకొన్నది. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో 175నియోజకవర్గాలు ఉన్నాయి కానీ మూడు నియోజకవర్గాలకే ఈ నిధులు జారీ చేయమని మంత్రిగారు ఆదేశాలు ఇచ్చినట్టుగా తెలిసింది. పులివెందుల, పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలకే ఉపాధి హామీ నిధులు సెపరేటుగా ఇవ్వమని చెప్పారు. దయఉంచి మంత్రిగారు స్పష్టంగా .... (మైకు కట్‌చేయబడింది)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారూ సింగిల్ సప్లమెంటరీ మీరు క్లోజ్ చేయాలి.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY): అధ్యక్షా, మొగ్గుడ్ని కొట్టి మొగసాలకెక్కిందని చెబుతారు, తప్పుడు వార్తలు దిల్లీకి రాస్తారు. నిధులు డైవర్ట్ చేశారని అన్నారు. ఎవరు నిధులను డైవర్ట్ చేశారో డిటైయిల్స్ చూస్తే తెలుస్తుంది.

(నిన్న 11 గంటలకు ఐదుగురు సభ్యులకు ఇచ్చారు. ఇంత పక్షపాతం ఉంటే ఎట్లా సర్ అని ప్రతిపక్షపార్టీ సభ్యులు అన్నారు)

మొత్తంమీద ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కూలీ వేతనాల కోసం 4,162కోట్ల రూపాయలు రిలీజు చేసింది. 4,162కోట్ల రూపాయలు 26.11.19 దాకా పూర్తిగా చెల్లించాం. ఆ తరవాత 20రోజులకు గానూ 26-11-19 నుంచి 16.12.2019 దాకా 66కోట్ల39వేల రూపాయలు బకాయిలు ఉన్నాయి. కేంద్ర వాటా నిధులు రిలీజు చేస్తారని ఇందాక వాళ్లు చెప్పారు. కేంద్రం 1849.38కోట్ల రూపాయలు రిలీజు చేసింది. రాష్ట్రం వాటా రూ.574.8కోట్లు చెల్లించాం. కేంద్రం వాటా మొదటి విడత రూ.367.66కోట్లు, రెండవ విడత రూ.641.44కోట్లు, మూడవ విడత రూ.836కోట్లు, నాల్గవ విడత 4.32కోట్ల రూపాయలు మొత్తం 1849.38కోట్ల రూపాయలు. రాష్ట్రం వాటా మొదటి విడత రూ.80.88కోట్లు, రెండవ విడత 213.80కోట్ల రూపాయలు, మూడవ విడత 278.68 కోట్ల రూపాయలు, నాల్గవ విడత 1.44కోట్ల రూపాయలు మొత్తం కలిపి 574.8కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మొత్తం 2424.18కోట్ల రూపాయలు రావడం జరిగింది.

గతంలో రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 2015-16,2017-18లో అడ్వాన్స్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదానికన్నా అదనంగా 2643.34కోట్ల రూపాయలు అడ్వాన్సులు పోగా చెల్లింపులు దేనికి చేశారు? కేవలం ఉపాధి హామీ పనులను overlap చేసి, అవే పనులు నీరు- చెట్టు కింద బుక్ చేసి రూ.4వేల కోట్లు చెల్లించారు. ఇంకా కూడా రూ.1180కోట్లు బకాయిలు నీరు-చెట్టు కింద ఉన్నాయి. ఆ పనులు, ఈ పనులు వేరు కాదు. అందుచేత ఎంక్వైరీ వేశాం. మొత్తం రూ.2643.34కోట్ల రూపాయల్లో అడ్వాన్స్ రూ.2643.34కోట్ల రూపాయల్లో రూ.1500కోట్లు సర్దుకున్నారు. ఈ సంవత్సరం 2019-20 రిలీజు అయిన దాంట్లో 1143.34కోట్ల రూపాయలు adjust చేసుకొని మిగిలినవి మనం చెల్లించడం జరిగింది. తేది10.05.2019 మొత్తం రాష్ట్ర ప్రభుత్వం 490.02కోట్ల రూపాయలు, తేది 28.09.2019న 469కోట్ల రూపాయలు, 22.11.2019న 315.86కోట్ల రూపాయలు మొత్తం కలిపి 1275 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగింది. దీంట్లో ఇప్పటివరకు 706.83కోట్ల రూపాయలు చెల్లించాం. ఇంకా 336.05కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. 1275కోట్ల రూపాయలకు గానూ, 1042.98 కోట్ల రూపాయలు పోగా, బ్యాలెన్స్ 232.8కోట్ల రూపాయలు ఉంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సిఎఫ్ఎంఎస్‌కు కన్వర్ట్ చేసింది. గ్రీన్‌ఛానల్స్, పీడి అకౌంట్స్ విధానం వలన కొంత జాప్యం జరిగింది. గత ప్రభుత్వం రిలీజు చేసిన వాళ్లు నిధులు డైవర్ట్ చేశారు, మేము

చేయలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానికంటే, రెట్టింపు ఇక్కడ చెల్లించి, దాన్నంతా నీరు–చెట్టు కింద బిల్లులు చేసుకునే ప్రయత్నం వారు చేశారు. 4వేల కోట్ల రూపాయలు నీరు–చెట్టు కింద వృథా అయ్యింది. అదేవిధంగా ఈ అవకతవకలపైన విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతోంది. ఇందాక సోషల్ ఆడిట్ అయిపోతే మాకు చెల్లించలేదని వారు చెప్పారు. 2019–20కిగాను సోషల్ ఆడిట్ ఇప్పుడే ప్రారంభమైంది, ఇంకా పూర్తి కాలేదు. పదే పదే పులివెందులకు ఇచ్చారని చెబుతున్నారు. మేము పేమెంట్లు చేసిన వివరాలు చెబుతాను. వేతనాలు 125కోట్ల రూపాయలు. ఎస్టాబ్లిష్‌మెంట్‌కు 145.41కోట్ల రూపాయలు చెల్లించాం. పేదలందరికీ చెల్లించలేదు, పేదలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు, చిన్నచిన్న పేమెంట్లన్నీ మంత్రిగారు ఆపేశారు, పెద్ద పెద్ద వాటికి ముడుపులు తీసుకున్నారని స్వయంగా చంద్రబాబునాయుడుగారే బ్యానర్ పట్టుకొని వెళ్లి ఈటీవీలో చెప్పడం నేను చూశాను. నేను ఒకటే ఛాలెంజ్ చేస్తున్నాను. నేను తప్పుడు మాటలు చెపట్లేదు. గతంలో కానీ, ఇప్పుడు కానీ, నేను ముడుపులు తీసుకున్నానంటే, నేను శాసనసభకు, మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. అది ఆయన ప్రూవ్ చేయాలి. నేను అలాంటివాడిని కాదని ఆయన మనసుకు తెలుసు. మీడియాలో ఆవిధంగా మాట్లాడకూడదు. పదివేలలోపు వేతనం ఉన్న పేదలందరికి 96.7కోట్ల రూపాయలు చెల్లించాం. పులివెందుల నియోజకవర్గంలో 23.04కోట్ల రూపాయలు ఇచ్చాం. ముఖ్యమంత్రిగారి నియోజకవర్గమని కాదు. అక్కడ ఎక్కువ యురేనియం బాధితులు ఉన్నందున దాని కొరకు ఇచ్చాం. అదేవిధంగా పుంగనూరులో 14.30కోట్ల రూపాయలు ఉంటే కేవలం 2కోట్ల 90లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. మొత్తం మా జిల్లాలో 146.29కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. అదేవిధంగా కడపలో 168.96కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. అదేవిధంగా ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కు 26.92కోట్ల రూపాయలు, ట్రైబల్ వెల్ఫేర్‌కు 106.5కోట్ల రూపాయలు, స్కూల్ ఎడ్యుకేషన్‌కు 121.97కోట్ల రూపాయలు, ఐటిడిఏకి 8.18కోట్ల రూపాయలు, ఎస్టాబ్లిషమెంట్ చార్జీల కింద 1.42కోట్ల రూపాయలు. అదేవిధంగా ఎన్‌సిసి ఎస్టాబ్లిష్‌మెంట్‌కు రూ.4.02కోట్ల రూపాయలు, జిల్లా లెవల్‌లో డిసిసి ఎస్టాబ్లిష్‌మెంట్‌కి 2.01కోట్ల రూపాయలు, డ్వామాకు 2.01కోట్ల రూపాయలు, జీతాలు నవంబర్‌కు 40.39 కోట్ల రూపాయలు. ఇవన్నింటికి మొత్తం రూ.706.83కోట్ల రూపాయలు చెల్లించాం.

మెటీరియల్ కాంపొనెంట్‌కు 136.5కోట్ల రూపాయలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాం. దీంట్లో చాలా నియోజకవర్గాలు ఉన్నాయి. కల్యాణదుర్గం, రాజంపేట, రాజాం, రాయచోటి, కూడూరు, ఎమ్మిగనూరు, పెడన, జమ్మలమడుగు, ఈ విధంగా చాలా ఉన్నాయి. వీటన్నింటికి కలిపి రూ.336.5కోట్లు చెల్లించాం. తేది 01.04.2019 నుంచి 12.12.2019వరకు మొత్తం 2157.71 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి.

ఉ.10.40

అధ్యక్షా, మేము నిధులను మళ్లించలేదు. ఒక్క రూపాయి కూడా అనవసరంగా ఖర్చు చెయ్యలేదు. అన్నీ కూడా విజిలెన్స్ ఎంక్వైరీకి, సోషల్ ఆడిట్‌కి లోబడి క్లియర్ చేసి ఇస్తున్నాం. మేము నిధులను దారిమళ్లిస్తున్నామని, పనులన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వానికి చంద్రబాబునాయుడు గారు లేఖ రాశారు. వాళ్ల ఎంపీలు అందరూ కలిసి ఇంకొక లేఖ రాశారు. ఇలా ఎందుకు రాస్తారు? కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు రాకూడదు. రాష్ట్ర ప్రభుత్వం సరిగా పనిచెయ్యకూడదు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు రావాలి. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం దోచేస్తోందని కేంద్రప్రభుత్వానికి తెలియాలని రాశారు. ఆయన నేను 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి అని చెబుతాడు. అలాంటి వ్యక్తి ఇలాంటి లేఖలు రాస్తారు. వాళ్ల ఎంపీలు అంతా కూడా సంతకాలు పెట్టారు. వాళ్లు కూడా చాలా **derogative** పద్ధతిలో లెటర్ రాయడం జరిగింది. ఇంత అన్యాయంగా కేంద్రప్రభుత్వానికి లేఖ రాసి, అసెంబ్లీకి వచ్చి రాష్ట్రం అంతా కొట్టుకుపోతోంది, మేము రక్షిస్తాము అని అంటున్నారు. దానికి ప్రజలు ఏమనుకోవాలి? వాళ్ల పార్లమెంటు సభ్యులు అందరూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాశారు. ఇంత అధ్వాన్నంగా వారు ఈ రాష్ట్రం గురించి బయట ప్రపంచానికి, కేంద్రప్రభుత్వానికి తెలియజేస్తున్నారంటే వారు ఏవిధంగా ఈ రాష్ట్ర ప్రజలకు మంచి చెయ్యాలని ఆలోచిస్తున్నారని నేను ప్రతిపక్షసభ్యులందర్నీ, ముఖ్యంగా చంద్రబాబునాయుడు గారిని అడుగుతున్నాను.

(ప్రతిపక్షసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Minister for Irrigation.

సోమశిల హైలెవల్ కెనాల్

ప్రశ్న నెం 456(67)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే

గౌరవనీయులైన సాగునీటి (జల వనరులు) శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు నీటిని అందించే సోమశిల ఉన్నత స్థాయి కాలువ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి?

ఆ) ఒకటో దశ పనులను పూర్తి చేయడంలో జాప్యం ఉన్నప్పటికీ, సదరు ప్రాజెక్టు రెండో దశ పనులకు ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం వాస్తవమేనా?

ఇ) సోమశిల ఉన్నత స్థాయి కాలువ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన సాగునీటి(జల వనరులు) శాఖ మంత్రి (శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్)ః

అ) ప్రస్తుత సోమశిల ఉన్నత స్థాయి కాలువ ఒకటో దశ పనులు 57 శాతం మేరకు పూర్తయ్యాయి. పని పురోగతిలో ఉంది. 2021, నవంబరు నాటికి పూర్తి కావచ్చని ఆశించడమయింది.

ఆ) ఒకటో దశ పనులు పురోగతిలో ఉండగా, రెండో దశ పనులకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఇ) ఒకటో దశ పనులు పురోగతిలో ఉన్నాయి. (+) 4.799 శాతం టెండరు ప్రీమియంతో 2019, ఫిబ్రవరిలో ఒకే ఒక బిడ్ అందగా దానిని రద్దు చేయడమయింది. మరల 25-11-2019 తేదీన టెండర్లను ఆహ్వానించడమయింది. రివర్స్ బిడ్డింగ్ ప్రక్రియ పూర్తయిన తరువాత పనులకు అప్పగించడమవుతుంది.

(కొంతమంది ప్రతిపక్షసభ్యులు తమ నాయకుడికి మైకు ఇవ్వండి 'సమాధానం చెప్పాలి సార్ మైకు ఇవ్వండి, మైకు ఇవ్వండి సార్' అని అంటూ పోడియంను చుట్టుముట్టారు)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY)(వెంకటగిరి): అధ్యక్షా, సభ ఆర్డర్‌లో ఉంటే ఈ ప్రశ్న ద్వారా వెనుకబడిన ప్రాంతాలు, మెట్టప్రాంతాల ప్రజలకు న్యాయం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామనారాయణరెడ్డిగారూ మీరు సభలో అనేక సంవత్సరాలుగా ఉంటున్నారు. మొదటి గంట సమయంలో ప్రశ్న వేసిన తరవాత, మంత్రిగారు సమాధానం చెప్పిన తరవాత ప్రశ్న వేసిన సభ్యులంతా మాట్లాడతారు. తరవాత గంట సమయంలో సింగిల్ సప్లమెంటరీ అంటాం.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY) : అవును సార్.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారు మాట్లాడారు. వారికి మంత్రిగారు ఎలాబరేట్‌గా సమాధానం చెప్పారు. They have to satisfy or else they have their own procedure.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అంతేతప్ప ప్రతీసారీ ప్యాండిమోనియం చేసి మిగిలిన సభ్యుల హక్కులను హరిస్తే ఏమి చెయ్యమంటారో మీరు చెప్పండి?

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY) : అధ్యక్షా, జరిగే కార్యక్రమం మీద మీకు సమాధానం చెప్పాలి. తమరు సింగిల్ సప్లమెంటరీ అన్న తరవాత ఎవరి ప్రశ్న అయినా సరే అటు అధికారపక్షం కానీ, ప్రతిపక్షంకానీ సమాధానం వచ్చాక ఇక సప్లమెంటరీ అడగడం ఉండదు.

('ఉపాధి హామీ పథకం నిధులు ఇవ్వాలి, మైకు ఇవ్వకుండా పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్' అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY) : అధ్యక్షా, ఈరోజు ఉపాధి హామీకి సంబంధించి వాళ్లు చేస్తున్న నిరసన చూస్తుంటే నిజంగా బాధాకరం. నేను ఆధారాలతో కూడా చెప్పబోతున్నాను. వారు సిగ్గుతో తలదించుకోవాలి. తెలుగుదేశం ప్రభుత్వంలో ఉపాధి హామీ నిధులను దారి మళ్లించి వాళ్ల పార్టీ కార్యకర్తలకు వాడుకున్న పాపానికి 415మంది అధికారులు సస్పెండ్ అయ్యారు. 250మంది మీద క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. వీళ్లు చేసిన పాపాల వల్ల అధికారులు ఇళ్ల దగ్గర ఉన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను వారు టాయ్‌లెట్స్ కట్టడానికి వినియోగించారు. ఒక గ్రామంలో 190 ఇళ్లు ఉంటే 270మందికి బిల్లు చేశారు. చివరికి సోషల్ ఆడిట్ ఎంక్వైరీ జరిగితే కేవలం 80మందికే టాయ్‌లెట్స్ కట్టారని ఎమ్‌పిడిఓను సస్పెండ్ చేశారు.

(అంతరాయం కొనసాగింపు)

ఆ కాంట్రాక్టరు వీళ్ల పార్టీ మండల నాయకుడు. అతను పరారు అయిపోయాడు. పాత గుంతల్ని కొత్త గుంతలని బిల్లు చేసుకున్న ఆధారాలు సోషల్ ఆడిట్‌లో తేలాయి. సాలిడ్ వేస్ట్ ప్రోసెసింగ్ యూనిట్లు సెంటర్లని తీసుకెళ్లి అడవుల్లో పెట్టారు. ఊరిలో ఉన్న సాలిడ్ వేస్ట్‌ని అడవులకు తీసుకెళ్లి వెయ్యగలరా? అలా కూడా డబ్బులు డ్రా చేశారు.

(మైకు ఇవ్వకుండా పారిపోతున్న ప్రభుత్వం షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

వీళ్ల చెక్‌డ్యాంలు కట్టారు. ఆధారాలతో సహా ప్రూవ్ చేస్తాం. పాత చెక్‌డ్యాంలు ఉంటే వాటినే కొత్తగా కట్టినట్టు బిల్లులు చేసుకున్నారు. చెరువులలోని గుంతలు పక్కన పాత గుంతలు ఉంటాయి. ఆ పాత గుంతల మధ్య ఆ ప్యాచెస్ కొట్టేసి పెద్ద గుంతలు తవ్వామని డబ్బు డ్రా చేసుకున్నారు. వీళ్లు చేసిన దుర్మార్గాలతో ఇంకుడు గుంతలు కూడా ఉన్నాయి. ఇంకుడు గుంతలు మొత్తం మెషినరీతో చేసినట్లు మనం సోషల్ ఆడిట్ రిపోర్టులో కూడా చూశాం. ఇంకుడు గుంతలు మొత్తం మెషినరీలతో చేసి వాటికి బిల్లులు డ్రా చేసుకున్నారు. ఇవన్నీ గత ప్రభుత్వంలో జరిగాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత పనులు చేయకుండా చేశామని దొంగ బిల్లులు పెడితే వీళ్లకు డబ్బులు ఎవరిస్తారు? వీళ్లు ఈరోజు ఎన్‌ఆర్‌ఇజిఎస్ డబ్బులు చెల్లించమంటున్నారు. ఆరోజు బెదిరించి వాళ్లు ఎమ్ బుక్‌లు చేయించుకుని

ఆ డబ్బులు దోచేసి లోకల్‌బాడీస్ ఎన్నికల్లో ఖర్చుపెట్టుకోవచ్చనే దుర్మార్గపు ఆలోచన చేశారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో వీళ్లకి డబ్బులు ఇవ్వడమంటే దొంగకు డబ్బు ఇచ్చినట్టే.

(ఉపాధి హామీ పథకం నిధులు ఇవ్వాలి అని ప్రతిపక్షసభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

ఉ.10.50

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYABHANU) : అధ్యక్షా, ఉపాధి హామీ నిధులు సక్రమంగా వినియోగించాం కానీ ఆ నిధులు ఎక్కడా దారి మళ్లించలేదని పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సిమెంట్ రోడ్లు వేసిన రెండు సంవత్సరాలలో అదే రోడ్డుపై మరోసారి రోడ్డు వేశారు. ఆ నిధులను జేబు సంస్థగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దోచుకున్నారు. అందుకు ఆధారాలతో సహా మేం ప్రభుత్వానికి తెలియజేశాం. మంత్రిగారి ఛాలెంజ్‌కు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం వారికి లేదు. నరేగా నిధులు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పూర్తిగా దారిమళ్లాయి. కూలీల డబ్బులు కూడా చెల్లించకుండా వారి జేబు సంస్థలలోకి దారి మళ్లించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఎలా దారి మళ్లాయో మేం ఆధారాలతో సహా ఇచ్చాం. వాటిమీద విచారణ జరిపేందుకు సభాసంఘం వేయాలని మేం కోరుతున్నాం.

శ్రీ వెలగపల్లి వరప్రసాదరావు (SRI VELAGAPALLI VARAPRASAD RAO)(గూడూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. నేను 2014నుంచి 2019వరకు పార్లమెంటు సభ్యునిగా ఉన్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు నన్ను ఎంపీగా చేసిన తరవాత జరిగిన కొన్ని విషయాల గురించి చెప్పాలి.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగమయ్యాయో తెలియజేయాలనుకుంటున్నాను. నీరు–చెట్టు పథకం కింద, ఇంకుడు గుంటల కింద 2014 నుంచి 2019వరకు ఉపాధి హామీ నిధులను ఏవిధంగా దారిమళ్లాయో నేను పార్లమెంట్ సభ్యునిగా చూశాను గనుక ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాను. నరేగా పనులలో మెషినరీ పెట్టడానికి వారికి ఏవిధమైన హక్కు లేదు. అందులో దాదాపు 50శాతం వరకు వేతనాలు ఇవ్వవలసి ఉంది. మరో 50శాతల మెటీరియల్‌కు ఇవ్వాల్సి ఉండగా మొత్తం మెషినరీతో వేతనాలు ఇవ్వకుండా వారు నరేగా నిధులను దోచుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో దాదాపు 90శాతం వేతనాలు ఇచ్చారు. వీరు కనీసం ఒక్క రూపాయి కూడా వేతనం ఇవ్వకుండా వారు ఈరోజు ఈవిధంగా రాజకీయం చేస్తున్నారంటే ఎంత దుర్మార్గంగా తెలుగుదేశం ప్రభుత్వం పాలించిందో ఆలోచించాలని తెలియజేస్తున్నాను. గతంలో వారి దగ్గర నరేగా నిధులుంటే కనీసం ఒక్కరికైనా వేతనాలు ఇచ్చారేమో ఒకసారి అడగండి. గతంలో వైఎస్సార్‌గారు

90శాతం వేతనాలు ఇచ్చి పేదవారిని అన్ని విధాలుగా ఆదుకుంటే వీరి పరిపాలనా కాలంలో ఒక్క రూపాయి కూడా వేతనం చెల్లించలేదు. నీరు–చెట్టు పథకంలో ఏవిధంగా దోచుకున్నారో, అదే విధంగా ఒక్క ఇంటిలోనైనా ఒక్క ఇంకుడు గుంట కూడా తవ్వకుండా ఆ నిధులను కూడా దోచుకున్నారు. నరేగా నిధులను శ్మశానవాటికలకు మళ్లించి అక్కడ కూడా మెషినరీ పెట్టించి పేదవారికి వేతనాలు చెల్లించకుండా వారు ఆవిధంగా పనులు చేశారు. ఈవిధంగా ప్రయోజనకరమైన పని నరేగా కింద చేశారేమో వారిని అడగండి. కాబట్టి ఈరోజు వాటిగురించి ప్రస్తావించే నైతికహక్కు వారికి లేదు. కేవలం ప్రజలలో సానుభూతి కొరకు ఈవిధంగా రాజకీయం చేయడం సరికాదు. ఈరోజు ప్రజలు జగన్మోహన్‌రెడ్డిగారిని ఆదరించి 151 శాసనసభ్యులను అందించారు కాబట్టి ప్రభుత్వానికి మంచిపేరు వస్తున్నది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

(ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలని పోడియం వద్దనున్న ప్రధానప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ జోగి రమేశ్(SRI JOGI RAMESH)(పెడన): అధ్యక్షా, ఈరోజు ఉపాధి హామీ పథకం నిధులమీద మంత్రిగారు తన సమాధానంలో విజిలెన్స్ విచారణ జరుగుతున్నది, ఆ విచారణ పూర్తి అయిన తరవాత బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పారు. నరేగా నిధులు మొత్తాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మొతం ***తేనెను ఏవిధంగా నాకేస్తారో అదే విధంగా నరేగా నిధులన్నీ *** ఆనాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్‌గారి ఆధ్వర్యంలో నరేగా నిధులు పప్పుబెల్లాలలగా తెలుగుదేశం పార్టీ నాయకులు దోచుకున్న వైనం మనం చూశాం. రాష్ట్రంలోని పంచాయతీ మాజీ సర్పంచులందరితో మాట్లాడుకొని ఒక లీడర్ పది, పదిహేను శాతం కమీషన్ తీసుకొని మీకు డబ్బులు ఇప్పిస్తానని ఒక సొసైటీ ఏర్పాటుచేశారు. ఆ కాంట్రాక్టర్లను రింగ్‌గా ఏర్పాటుచేసి పంచాయతీరాజ్ ఛాంబర్స్ అధ్యక్షునిగా కొనసాగుతున్న ఒక ఎంఎల్‌సీ పదిశాతం, పదిహేనుశాతం మీరు డబ్బులిస్తే మేం ప్రభుత్వం మీద వత్తిడి తెస్తాం, మేం అసెంబ్లీలో ధర్నాచేసి మీకు డబ్బులిప్పిస్తామని వారి దగ్గరనుంచి డబ్బులు నొక్కేసే కార్యక్రమం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో వేసిన రోడ్లలో నాణ్యత లేదు. విజిలెన్స్ ఎంక్వైరీ చేస్తే అక్కడ రోడ్లే లేవు. ఎంక్వైరీ చేయించాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఉపాధి హామీ పథకం కింద వేసిన సిమెంట్ రోడ్లు అసలున్నాయా? ఆనాటి పంచాయంతీరాజ్ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నరేగా నిధులను పప్పుబెల్లాలలగా పంచిపెట్టిన దానిపై విచారణ జరిపించాలి. అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై కూడా విచారణ కూడా చేయాలని ఈ సభద్వారా డిమాండ్ చేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : నా రాజకీయ జీవితంలో చాలా ప్రభుత్వాల్లో ఉన్నాను, శాసనసభ్యునిగా ఉన్నాను. ఎన్టీ రామారావుగారి ప్రభుత్వంలో ఉన్నాను, చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వంలో ఉన్నాను. ఈ ప్రభుత్వంలో కూడా ఉన్నాను. నేను చెప్పేది వినండి.

(శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావునుంచి అంతరాయం)

(పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

నేను మాట్లాడుతున్నపుడు మీరు వినాలి. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను.

(ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలని పోడియం వద్దనున్న ప్రధానప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

గౌరవ సీనియర్ సభ్యులు ఆనం రామనారాయణరెడ్డిగారు ప్రశ్నలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అది సరైనది కాదు. ప్రభుత్వం ఉన్న సమాచారం మాత్రమే..........

(పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

సత్యప్రసాద్‌గారూ, ప్రభుత్వం వద్దనున్న సమాచారం మాత్రమే మీకు ఇస్తారు. ప్రభుత్వానికి ఒక పద్ధతి ఉంటుంది. దాని ప్రకారమే డీల్ చేస్తారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యతలుంటాయి. దాని ప్రకారం వారు నిర్ణయం తీసుకొని సమాధానాలు చెబుతారు. ఆ సమాధానంతో సంతృప్తి చెందాలి.

ఉ.11.00

(పోడియం వద్ద ఉన్న ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలి అని నినాదాలు చేయసాగారు)

రామానాయుడు గారూ, ఇది కరెక్టు కాదు, ఇది పద్ధతి కాదు. ప్రతిరోజూ మీరు ఈ విధంగా సభను ప్యాండిమోనియమ్ చేయడం సభ్యుడిగా మీకు ధర్మం కాదు. మిగిలిన సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి. సభ్యులు ఎంతో మంది ప్రశ్నలు వేశారు. కాబట్టే మీకు ఇచ్చాను. అచ్చెన్నాయుడు గారికి ఇచ్చాను. మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU) (విశాఖపట్నం తూర్పు): సార్, మా నాయకుడిని సమాధానం చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామకృష్ణబాబుగారూ, మీరు అత్యంత తెలివితేటలు ప్రదర్శించి మాట్లాడుతున్నారు. ఆగాలి. దయచేసి మీరు ఆపాలి. ఇది పద్ధతి కాదు. సభను స్టాల్ చేస్తూ

మేమే సభ్యులం, మిగిలిన వాళ్లు సభ్యులు కాదు, మేము అడిగిన దానికే సమాధానం చెప్పాలి అనుకోవడం పొరపాటు. **I am very sorry**. మీకు అవకాశం ఇచ్చాను. మీరు ఉపయోగించుకోలేకపోతున్నారు. రాజకీయాల మీద మీరు దృష్టి పెడుతున్నారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు **(SRI KINJARAPU ATCHANNAIDU)** (పోడియం నుంచి)ః ప్రతిపక్ష నాయకుడికి ఒక నిమిషం మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)** : ప్రతీ ప్రశ్నను పొలిటిసైజ్ చేసుకుంటూ అసలైన విషయాలు రానీయకుండా మీరు పొలిటికల్ టార్గెట్ చేయడం ఇక్కడ కుదరదు. **I am very sorry**. రామకృష్ణబాబు గారూ, మీరు ఆగాలి. ప్లీజ్... ఇది పద్ధతి కాదు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు **(SRI VELAGAPUDI RAMAKRISHNA BABU)** (పోడియం నుంచి)ః సార్, గ్రామ ప్రజలకు సంబంధించిన ఇష్యూ ఇది.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)** : మిగిలిన సభ్యుల ప్రివిలేజెస్ ఏమి కావాలి? సభ అంటే మీరే అనుకుంటున్నారా?

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు **(SRI KINJARAPU ATCHANNAIDU)** : సార్, ప్రతిపక్ష నాయకుడికి ఒక నిమిషం మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్**(MR.SPEAKER)** : నేను అందరికీ అవకాశం ఇచ్చాను. రామానాయుడు గారూ, నాకు అధికార పక్షమంటే గౌరవమూ ఉంది, ప్రతిపక్షం అంటే కూడా గౌరవం ఉంది. కాబట్టే మీకు ఇస్తున్నాను. కానీ మీరు ఈ విధంగా ప్యాండిమోనియం చేస్తే ఇస్తానా? పీకపోయినా ఈ విధంగా ఛాన్స్‌లు వస్తాయంటే నేను ఇవ్వను. **It would not be a bad precedent**. పోడియం వద్ద గొడవ చేస్తే మాకు అవకాశాలు వస్తాయనుకునే **bad precedent** ను నేను అనుమతించను. మీ ఇష్టం.

(ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలి అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.)

రామనారాయణ రెడ్డి గారిని మాట్లాడనీయండి. ఆయన ప్రశ్న వేశారు. మూడు రోజుల నుంచి ఆయన అలాగే ఉంటున్నారు. ఈ పద్ధతి ఏమిటి? ఇది పద్ధతి కాదు.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు**(SRI VELAGAPUDI RAMAKRISHNA BABU)** : మధ్యలో ఆపి ఐదుగురికి ఇచ్చారు సార్.

MR.SPEAKER: No, it's not correct. అంటే సభలో సభ్యతగా వాళ్లు కూర్చుని ఉంటే వాళ్లంతా పనికిమాలిన శాసనసభ్యులు అనుకుంటున్నారా? మీరే తెలివైన వాళ్లు, మీరే ౹పజా సమస్యల మీద పోరాడాము అనుకుంటున్నారా? సభను ప్యాండిమోనియమ్ చేయడం కరెక్టు కాదు. I am very sorry Ramakrishna Babu garu... ఈ attitude, ఈ tendency ని మీరు వదులుకోవాలి. ఇది కరెక్టు కాదు.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) : మైకు ఇవ్వకపోతే ఏమి చేయాలి సార్?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : రామనారాయణ రెడ్డి గారికి మాట్లాడటానికి అవకాశం రావడం లేదు. ఇది మూడవరోజు.

(ఉపాధి హామీ నిధులు విడుదల చేయాలనే నినాదాల కొనసాగింపు)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY): అధ్యక్షా, మేము నాన్‌డెల్టా ౹పాంతానికి ౹పతినిధులుగా రావడమే మా దురదృష్టం. మొన్నటికి మొన్న పరి౹శమల శాఖా మం౹తి గారిని ౹పశ్న అడిగినప్పుడు గౌతం రెడ్డి గారు సమాధానం చెబితే నేను మాట్లాడబోయేటప్పుడు ఇదే విధంగా అడ్డుకున్నారు. మా ౹పాంతం వర్షాధారమైనది. నీళ్లు లేవు, ౹పాజెక్టులు లేవు, యువతకు ఉపాధి లేదు. అక్కడ అభివృద్ధి లేదని ఈ సభ ద్వారా ౹పభుత్వానికి విజ్ఞప్తి చేసేందుకు మేము ౹పయత్నం చేస్తుంటే మెట్ట ౹పాంతాల్లో, వెనుకబడిన ౹పాంతాల్లో ౹పజలకు న్యాయం చేయాలని కోరే అవకాశం కూడా ఈ సభలో మాకు లేదని ఇవాళ జరుగుతున్న తీరు అర్థమవుతుంది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : (పోడియం వద్ద నుంచి): అధ్యక్షా, కేం౹ద ౹పభుత్వం విడుదల చేసిన ఉపాధి హామీ నిధులు కూడా పక్కదారి పట్టించే కార్య౹కమం చేసి కడుపు నింపుకున్న ఈ ౹పభుత్వ చర్యలకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : చెప్పండి రామనారాయణ రెడ్డి గారూ...

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY): అధ్యక్షా, గౌరవ ఇరిగేషన్ శాఖామం౹తివర్యులు ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్‌కు సంబంధించి మేము అడిగిన దానికి వారు చెప్పడం జరిగింది. దీనికి రెండు నిమిషాలు నాకు సమయం ఇవ్వవలసిన అవసరముంది. 2013లో ఉమ్మడి ఆం౹ధ౹పదేశ్‌లో ఈ ౹పాజెక్టు మంజూరైనప్పటికీ ఇది అప్పటి ముఖ్యమం౹తి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఉదయగిరి నియోజక వర్గానికి ఆరోగ్యశ్రీ పథకం

(పారంభించడానికి వచ్చినప్పుడు ఆనాడు అక్కడ శాసనసభ్యులు మేకపాటి చం(దశేఖర్ రెడ్డి గారు, చాలా మంది పెద్దలు మేమంతా వెనుకబడిన (పాంతాల వాళ్లం మాకు సాగునీరు లేదు, (తాగునీరు లేదని, 46 మండలాలలో 46వ మండలంగా మ(రిపాడు మండలం ఉదయగిరి నియోజకవర్గంలో ఉంది. దీనికి అసలు వర్షాధారం లేదని, సాగునీటి (పాజెక్టులు లేవని చెప్పి ఆనాడు రాజశేఖర్‌రెడ్డి గారితో చెప్పాం. తరువాత ఆయన ముఖ్యమం(తిగా ఆదేశాలు ఇచ్చారు. అధికారులంతా ఇన్వెస్టిగేషన్ చేయడం, సర్వే చేయడం జరిగాయి. ఆ తరవాత మా దురదృష్టం ఆయన కాలం చేయడం, తరవాత ఉన్న (ప్రభుత్వంలో దీని (ప్రస్తావన మరలా తీసుకురావడంతో 2013లో ఈ (పాజెక్టును మంజూరు చేశారు. సోమశిల (పాజెక్టు నుంచి 5 టీఎంసీల నీటిని ఎత్తిపోతల ద్వారా తీసుకుని, 5000 క్యూసెక్కులు వచ్చే విధంగా కాలువలు, పైపులైన్లు డిజైన్ చేయాలని ఆనాడు నిర్ణయించారు. ఆనాడు ఆత్మకూరు నియోజకవర్గంలో కొన్ని మండలాలు, ఉదయగిరి నియోజకవర్గంలో కొన్ని మండలాలకు కలిపి (పధానంగా నాలుగు మండలాలకు ఈ (పాజెక్టు నీరు రైతాంగానికి చేరాలని తయారు చేయడం జరిగింది. ఇందులో అనంతసాగరం మండలం అత్యంత ముఖ్యమైనది. (పధానమైనది మ(రిపాడు మండలం. తరువాత దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి మండలాలకు కూడా తీసుకుని కొంతమేర (పయత్నం చేసి అప్పుడు మంజూరైన ఆ (పాజెక్టులో ఫేజ్. I కింద రూ.830 కోట్లతో పనులు పిలిచారు. అది ఇప్పుడు మం(తిగారు చెప్పారు. దాదాపుగా 57 శాతం పనులు జరిగాయి. ఇంకా జరుగుతున్నాయి. (పోగ్రెస్‌లో ఉంది. ఇది వాస్తవం. దీనిలో ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య ఎక్కువగా ఉంది. ఫారెస్టు సమస్య కన్నా ఆ (గామాల్లో భూసేకరణలో జాప్యం జరగడం వలన ఈ (పాజెక్టు ఆలస్యమవుతోంది. 2013లో మొదలైన (పాజెక్టు టెండరు (పాసెస్ మొదలై 2014లో ఈ (పాజెక్టు మొదలైతే ఇవాళ 2019 కి కూడా పూర్తి కాలేదు. 15 రోజుల్లో 2020కి పోబోతున్నాము. ఇన్ని సంవత్సరాలైనా ఫేజు. I లోనే 57 శాతం పనులు జరిగాయి. ఈ (పాజెక్టు పూర్తైతే దాదాపుగా 90,000 ఎకరాలకు సాగునీరు వస్తుంది. రెండున్నర లక్షల మంది (పజల దాహార్తి తీరుతుంది. ఇవి మెట్ట (పాంతాలు. మాకు వర్షాధారం కూడా లేదు. ఎందుకంటే మాన్‌సూన్ మాకు రాదు. ఆ (పాంతాలు కొండ (పాంతాలు. అటు ఉదయగిరి నియోజక వర్గంలో భాగంగానీ, ఇటు ఆత్మకూరు నియోజక వర్గంలో భాగంగానీ ఈ మండలాల్లో వర్షాలు కూడా సరిగా కురవని పరిస్థితి. ఇటువంటి ఎత్తిపోతల పథకాల ద్వారానే ఆ (పాంతాల్లో రైతులు పంటలు పండించుకోవాలి. (తాగునీరు కూడా వాళ్లు దీనిలోనే తీసుకోవలసిన అవసరం ఉంది. కానీ ఈ (పాజెక్టులు ఆలస్యమవుతున్నాయి. ఈ (పాజెక్టులో ముఖ్యంగా ఐదు రిజర్వాయర్‌లు రావలసి ఉంటే మొదటి ఫేజ్‌లో పొంగూరు, ఇసుకపల్లి, పడమటినాయుడుపల్లి, పెగళ్లపాడు రిజర్వాయర్లు నిర్మాణం చేయవలసి ఉంది.

ఉ.11.10

దీనిలో ఒక్క పొంగూరు రిజర్వాయర్ కోసం భూసేకరణ పూర్తయి దాదాపు 80 నుండి 85 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. ఇక పడమటినాయుడిపల్లి, ఇసుకపల్లి, పెగళ్లపాడులలో భూసేకరణ జాప్యం వల్లనే రిజర్వాయర్ పనులు చేయలేకపోతున్నారు. అలాగే ఎక్కడైతే ఈ పంపింగ్

స్కీమ్స్‌ని పెడుతున్నారో, ఎక్కడైతే ఈ పంపింగ్ సిస్టం వస్తుందో ఆ సిస్టంలో పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. కాబట్టి దాని మీద విచారణ జరిపి పనులు నాసిరకంగా జరగకుండా వాటిని క్రమపద్ధతిలో చేయించే ప్రయత్నం చేయాలని అధికారులకు ఆదేశాలను ఇవ్వాలని మంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు వల్ల దాదాపు నాలుగైదు మండలాల్లో 90 వేల ఎకరాలకు సాగు నీటిని ఇస్తూ రెండున్నర లక్షల మందికి, 54 రెవెన్యూ గ్రామాలకు త్రాగునీటిని ఇవ్వాలి. కానీ ఇది జాప్యమవుతోంది. మంత్రిగారు ఫేజ్-I ప్రాజెక్టులో 57 శాతం పనులు పూర్తయ్యాయి అన్నారు. గత ప్రభుత్వంలో కేవలం రాజకీయాల కోసం, ఎన్నికల కోసం 2019 జనవరిలో ఫేజ్-IIకు టెండర్లను పిలిచారు. ఫేజ్-I ఇప్పుడు 57 శాతమే పూర్తయ్యిందని మంత్రిగారు చెబుతుంటే, ఫేజ్-IIకు టెండర్లను పిలిచారు. మంచిదే అధ్యక్షా ఒకవేళ ఈ పనులు పూర్తయ్యే లోపల ఫేజ్-II పనులను కూడా మొదలుపెట్టి పూర్తి చేస్తామనే ఆలోచన చేయడం సరైన విధానమే, కానీ మార్చిలో ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందంటే జనవరిలో టెండర్లను పిలిచారు. కేవలం రాజకీయమే లక్ష్యంగా ప్రాజెక్టులను టేకప్ చేస్తే ఈ ప్రాజెక్టుల ప్రయోజనం ప్రజలకు చెందదు. అందుకనే నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే ఆనం సంజీవరెడ్డి సోమశిల హై-లెవల్ కెనాల్ మెట్టప్రాంత ప్రజల ప్రయోజనాలకు ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో ఉన్న ప్రజల ప్రయోజనాలకు, రైతాంగం ప్రయోజనాల కొరకు ఆనాడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు సంకల్పించారు, ఆనాడు శ్రీకారం చుట్టిన ఈ ప్రాజెక్టును కనీసం మన ప్రభుత్వంలోనైనా త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి నాణ్యమైన విధానంలో ప్రాజెక్టును పూర్తి చేసి ఎత్తిపోతల ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించడానికి త్వరితగతిన పనులను చేయించాలని కోరుతున్నాను. అదేవిధంగా నాసిరకమైన పనులు ఇప్పటికే కొన్ని జరుగుతున్నాయి, ఈ పనులను సరిచేసే విధంగా అధికారులను ఆదేశించి పనులను వెనువెంటనే చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, ఆ విధంగా మంత్రిగారు స్పష్టమైన హామీని ఈ సభ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి **(SRI MEKAPATI CHANDRASEKHAR REDDY)** **(ఉదయగిరి)**: ధన్యవాదాలు అధ్యక్షా మా ఉదయగిరి నియోజకవర్గం నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో వెనుకబడిన నియోజకవర్గం. ఆనాడు మహానుభావుడు డా.వైఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మేమందరం కలిసి గౌరవ సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి గారు చెప్పినట్లు, ఉదయగిరికి దాదాపు రెండు మూడు సార్లు ముఖ్యమంత్రిగారు రావడం జరిగింది. అక్కడే లక్ష మందితో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఆ సందర్భంగా సోమశిల హైలెవెల్ కెనాల్‌కు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి అక్కడ భూమి పూజ చేయడం జరిగింది. మహానుభావుడు ఆ రోజు ఆయన కాలంలో ఏమి పనులు జరిగినాయో అవి మాత్రమే ఉన్నాయి తప్ప, వారు చనిపోయిన తర్వాత అధికారంలోకి వచ్చిన మంత్రులు, ముఖ్యమంత్రులు ఆ ప్రాంతాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. మా నియోజకవర్గం చాలా వెనుకబడిన నియోజకవర్గం, కొండల్లో ఉండే

నియోజకవర్గం, కొంత వరకు గిరిజనులు కూడా ఉన్న నియోజకవర్గం. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మహానుభావుడు ఆనాడు డా.వైఎస్.రాజశేఖరరెడ్డిగారు ఉత్తరపు కాలువను అడగగానే శాంక్షన్ చేసి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి పనులు మొదలుపెట్టిన విషయం అందరికీ తెలుసు. ఇప్పటివరకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్టును మా ప్రాంతానికి ఇవ్వలేదు. ఒక్క కాలువను త్రవ్వలేదు. ఇరిగేషన్‌కు సంబంధించిన ఎలాంటి పనులు చేసిన దాఖలాలు లేవు. ఆనాడు మహానుభావుడు డా.వైఎస్. రాజశేఖరరెడ్డి గారు ఇచ్చిన ప్రాజెక్టులను ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు మొదట విడతలోనే దానిని పూర్తి చేస్తామని మొన్న ముఖ్యమంత్రి గారు నెల్లూరుకు వచ్చినప్పుడు మేము అడగగానే చెప్పడం జరిగింది. మా జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో అయిదారు మండలాలు ఉంటే, నా నియోజకవర్గంలో 8 మండలాలు ఉన్నాయి. ఆ ఎనిమిది మండలాలు కడప జిల్లా సరిహద్దు నుంచి దాదాపు సముద్రం వరకు ఉన్న నియోజకవర్గం మాది. మన రాష్ట్రంలోనే పెద్ద నియోజకవర్గమని నేను అనుకుంటున్నాను. అందులోనూ వెనుకబడిన ప్రాంతం గనుక దీనిని ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారు పరిగణనలోకి తీసుకోవాలి. అట్లాగే ఈ కాలంలో వచ్చే పారుదలకు కొన్ని గ్రామాలకు నీరు సరఫరా కావడం లేదు. అవి కూడా కలిపి ఆ ప్రాంతాలకు కూడా నీటి వసతిని కల్పించి త్రాగునీరు సాగునీటి సమస్యను తీరుస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి (SRI RAMIREDDY PRATAP KUMAR REDDY)(కావలి): అధ్యక్షా ముఖ్యంగా ఉత్తర కాలువ ద్వారా మా కావలి నియోజకవర్గానికి కూడా నీళ్లొచ్చే అవకాశం ఉంది. కాకపోతే కావలి నియోజకవర్గంలో దగదర్తి మండలంలో అయిదు పంచాయతీలలోని చెరువులకు ఈ కాలువ ద్వారా నీళ్లు రావాలి కానీ ఇంతవరకు రావడం లేదు. ఆ ప్రాంతంలో వేరే అవకాశమే లేదు. వర్షాలు పడి చెరువులకు నీళ్లొస్తే తప్ప అక్కడ పంటలు పండే అవకాశం లేదు. గత ఏడు సంవత్సరాలుగా వర్షాలు లేక బీడు భూములుగా మారిపోయాయి. ఈ మధ్య ఎలక్షన్లకు ముందు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా మా ప్రాంతానికి వస్తున్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం మా ప్రాంత ప్రజలను మభ్యపెట్టడానికి అప్పటికప్పుడు ఒక కాలువను త్రవ్వి అక్కడి చెరువులకు నీళ్లిచ్చారు. ఆ తర్వాత మళ్లీ దానిని పట్టించుకోలేదు. ఇప్పటికీ అక్కడ వాటర్ రావడం లేదు. కాబట్టి ఆ ఉత్తర కాలువ ద్వారా వెంటనే ఆ పనులన్నీ మన ముఖ్యమంత్రి గారి హయాంలో పూర్తవుతాయని ఆశిస్తున్నాము. అంతేకాకుండా మా కావలి నియెజకవర్గంలో మరొక సమస్య ఉంది. మాకు రుద్రకోట పంచాయతీ ఒకటి ఉంది. జగన్‌మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వర్షాలు బాగా కురిసాయి, డ్యామ్‌లన్నీ నిండాయి, నీళ్లు ఉన్నాయి కాకపోతే అక్కడ ఆ గ్రామాల క్రింద ఏడు చెరువులు ఉన్నాయి. వాటికి నీళ్లు పోవాలంటే ఒక 2.5 హెక్టార్ల అటవీ ప్రాంతంలో కాలువలను త్రవ్వితే ఆయా గ్రామాల చెరువులన్నింటికీ నీళ్లు వచ్చే అవకాశం ఉంది. కానీ ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు వాళ్లు చాలా అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఆల్‌రెడీ అటవీశాఖ మంత్రి గారి దృష్టికి, ఇరిగేషన్‌శాఖ మంత్రిగారి దృష్టికి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది. కానీ

ఇప్పటికీ కూడా ఆయా గ్రామాలలోని చెరువులకు నీళ్లు రాక అక్కడ పంటలను పండించుకోలేని పరిస్థితి ఉంది. అదే కాకుండా మా కావలి కాలువకు నీళ్లొస్తున్నాయి. మాకైతే సఫిషియంట్ క్వాంటిటీ నీళ్లిస్తున్నారు. 12 టీఎంసీల నీటిని అలాట్ చేస్తున్నారు. కానీ మాకు రావాల్సిన నీళ్లు మాకు రాకుండా కలికిరి కెనాల్ ఎత్తితే అది ఒక మీటర్ డౌన్‌లో ఉంది. అందుకని మాకు రావాల్సిన వాటర్ అంతా డౌన్‌కి వెళ్లిపోయి మాకు అన్యాయం జరుగుతోంది. అందుకే మొన్న నెల్లూరు జిల్లాకు ముఖ్యమంత్రిగారు వస్తే ఆ రోజు విన్నవించాము. మాకు డైరెక్ట్‌గా సంగం బ్యారేజీని కడతామన్నారు. దాని నుంచి సపరేట్ స్లూయిస్ గేటు ద్వారా కావలి కాలువకు నీళ్లిస్తే తప్పకుండా మాకు రావాల్సిన నీళ్లు మాకు వస్తాయి. అవి వస్తే మా కావలి చెరువుకు బైపాస్ కెనాల్ శాంక్షనై ఉంది. ఆ బైపాస్ కెనాల్ ద్వారా మా కావలి చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేసుకుంటే మా క్రింది గ్రామాలన్నింటికీ నీళ్లను పంపించుకునే దానికి అవకాశం ఉంటుంది కాబట్టి తప్పకుండా ముఖ్యమంత్రిగారి హయాంలోనే మాకు అవన్నీ చేయాలని కోరుతున్నాము.

శ్రీ పోలుబోయిన అనీల్‌కుమార్ **(SRI POLUBOINA ANIL KUMAR)** : అధ్యక్షా, పెద్దలు ఆనం రామనారాయణన్న చెప్పినట్లు సోమశిల హై-లెవెల్ కెనాల్ లిఫ్ట్‌కు సంబంధించి 2013లో రూ.1500 కోట్లకు అప్పట్లో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. తర్వాత ఫేజ్-Iలో ఈ ప్రాజెక్టు ద్వారా 5 టీఎంసీ వాటర్‌ని తీసుకుని 90 వేల ఎకరాలకు సాగునీరు దాదాపు 58 రెవెన్యూ గ్రామాలలోని 2 లక్షల 36 వేల మంది జనాభాకు త్రాగునీరు ఇవ్వవచ్చు. మర్రిపాడు, ఆత్మకూరు, అనంతసాగరం, వింజమూరు, దుత్తలూరు ఆరు మండలాలు, రెండు నియోజకవర్గాలలో అప్‌ల్యాండ్ ఏరియాకు సంబంధించిన సమస్య. ఈ రెండు నియోజకవర్గాల్లో ఎక్కువగా అప్‌ల్యాండ్ ఏరియాస్ ఉన్నాయి. ఫస్ట్ ఫేజ్ క్రింద దాదాపు రూ.840 కోట్లతో పనులను ప్రారంభించడం జరిగింది. అయితే దాంట్లో దాదాపు 57 పర్సెంట్ పనులు జరిగాయి. పెద్దలు చెప్పినట్లు 5,323 ఎకరాల ల్యాండ్ కావాల్సి వస్తే అందులో 2697 ఎకరాలను ఇప్పటికే ఎక్వైర్ చేయడం జరిగింది.

ఉ.11.20

ఇంకా కూడా 2,600 ఎకరాల భూమిని అక్విజిషన్ చేయాల్సి ఉంది. పడమటినాయునిపల్లి మరియు ఇసుకపల్లికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ విషయంలో కూడా ఇప్పటికే ఒక గ్రామానికి నోటిఫికేషన్ ప్రభుత్వపరంగా ఇవ్వడం జరిగింది. ఇందాక పెద్దలు చెప్పినట్టుగా ఎన్నికలకు ముందు అంటే నాలుగు నెలలకు ముందు సోమశిల హైలెవెల్ కెనాల్ ఫేజ్ –II క్రింద పనులకు టెండర్లు పిలవడం జరిగింది.

ఆనాడు జలయజ్ఞం క్రింద దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు మొదలుపెట్టిన సాగు, తాగునీటి ప్రాజెక్టులు దాదాపు పది, పదహేను సంవత్సరాలైనప్పటికీ కూడా నిర్మాణపనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎందుకంటే రాజశేఖరరెడ్డి గారి మరణానంతరం ప్రాజెక్టు నిర్మాణాలపైన పాలకులు దృష్టి సారించకపోవడం వల్ల అనుకున్న ప్రయోజనం చేకూరలేదు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు

అధికారం చేపట్టగానే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. అటువంటి ప్రాజెక్టుల నిర్మాణాలను సత్వరమే చేపట్టాలనే ఉద్దేశంతో అధికారులతో రివ్యూలు పెట్టి పెండింగ్ ప్రాజెక్టులను రాబోయే రెండు సంవత్సరాల్లో పూర్తిచేయాలని, ఆయా ప్రాజెక్టుల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టవల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, అదే కాకుండా రైతు భరోసా పథకం ప్రారంభ సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు నెల్లూరు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రాధాన్యతాక్రమంలో తీసుకుని త్వరితగతిన పూర్తిచేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు మాతో చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా ముందుకు వెళుతోంది. ఈ చర్చ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సభలో ఉండి ఉంటే బాగుండేది. రివర్స్ టెండరింగ్‌ను రిజర్వ్ టెండరింగ్ అని చెబుతూ నానా రకాలుగా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. ఈరోజున వాళ్లు సభలో ఉండి ఉంటే బాగా తెలిసేది. సోమశిల హైలెవెల్ కెనాల్ ఫేజ్ –II కు సంబంధించి కేవలం ఐదు మాసాల ముందు ఎన్నికల స్టంట్ కోసం టెండర్లు పిలిచారు. గత ఐదు సంవత్సరాల వారి ప్రభుత్వ హయాంలో సోమశిల హైలెవెల్ కెనాల్ ఫేజ్ –I క్రింద నిర్మాణ పనులు పూర్తిచేసిన తరువాత ఫేజ్ –II పనుల నిమిత్తం టెండర్లు పిలిచి ఉండినట్లైతే దాదాపు ఐదు టీ.ఎం.సి.ల నీరు ప్రాజెక్టు నందు ఉండేది, తద్వారా కొన్ని వేల ఎకరాలకు నీరు అందేది. కానీ ఆ పనులు నత్తనడకన సాగించడం వల్లే పరిస్థితి ఈ విధంగా తయారైంది. గత ఐదేళ్లలో ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ గురించి పాలకులు పట్టించుకున్న దాఖలాలే లేవు. కేవలం కొన్ని నిర్మాణ పనుల మీదే దృష్టి సారించారు. ఎక్కడ డబ్బులు వస్తాయో అక్కడే పనులు నిర్వహించారు.

అధ్యక్షా, సోమశిల హైలెవెల్ కెనాల్ ఫేజ్ –II కు సంబంధించి రివర్స్ టెండరింగ్ నిన్న జరిగింది. కొన్ని నిర్మాణ పనులను మేం చేపట్టడం జరుగుతోందని మేం గర్వంగా కూడా చెబుతాం. మా పార్టీకి చెందిన, ముఖ్యంగా మా జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి గారికి గతంలో ఈ నిర్మాణ పనులు వచ్చాయి. నిజంగానే వాళ్లు ఆరోపించినట్టుగా మేం రిజర్వ్ చేసుకునే వాళ్లమే అయితే మాకు అనుకూలంగా ఉన్న వాళ్లకు మేం పనులను అప్పగించుకునే వాళ్లమే అయితే ఈరోజు ఈ పనులను క్యాన్సిల్ చేసి ఉండే వాళ్లం కాదు. ఈరోజున మేం ట్రాన్స్‌పరెంట్‌గా రివర్స్ టెండరింగ్ విధానానికి వెళ్లుతున్నాం, ఈ పనులు క్యాన్సిల్ చేసి ముందుకు వెళ్తాం, పనులను మొదలుపెట్టండి, ఎక్సెస్ కోట్ చేసిన టెండర్లన్నీ పోతాయని చెప్పి మేం ముందుకు పోవడం జరిగింది. నిన్నటికి నిన్న దాదాపు 13 శాతం తక్కువకు కోట్ చేసినందున రూ.68.00 కోట్లు ప్రభుత్వం సొమ్మును ఆదా చేయడం జరిగింది. మా పార్టీ పార్లమెంట్ సభ్యుడికి సంబంధించిన పనైనా సరే, ఎవరైనాసరే దీనికి అతీతులుకారని మా ముఖ్యమంత్రి గారు ట్రాన్స్‌పరెంట్‌గా రివర్స్ టెండరింగ్ విధానంలో ముందుకు వెళ్లుతున్నారని చెప్పడానికి ఇంతకన్నా చక్కటి నిదర్శనం మరొకటిలేదని నేను మీ ద్వారా గౌరవ

సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఈ పనులు చేపట్టే నిమిత్తం రివర్స్ టెండరింగ్‌లో ఏ.పి.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ కూడా పాల్గొని, బి.వి.ఎస్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ దాదాపు 13.50 శాతం తక్కువకు ఈ నిర్మాణ పనులను చేజిక్కించుకుని రూ.68.00 కోట్ల ప్రజా ధనం ప్రభుత్వానికి ఆదా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌లో ట్రాన్స్‌పరెంట్‌గా ముందుకుపోతుందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. చివరకు మా పార్టీ ఎం.పి. గారి వర్క్స్ అయినా సరే, ఎవరివైనా సరే వాటిని క్యాన్సిల్ చేసి రివర్స్ టెండరింగ్‌లో ట్రాన్స్‌పరెంట్ విధానంలో ప్రభుత్వం ముందుకుపోవడం జరుగుతోంది. ఈరోజున ఒక విషయం చెబుతున్నాను. నిజంగానే డబ్బు సొమ్ము చేసుకోవాలనుకుంటే రూ.65.00 కోట్లు మా ఎం.పి. గారికి మిగిలి ఉండేది. అయినా అలా కాదు, ఒక పద్ధతిలో ఈరోజున ప్రభుత్వం నడుస్తోంది, ట్రాన్స్‌పరెంట్‌గా ఈ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ విధానంలో నడుస్తోంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రశేఖరన్న గారు చెప్పినట్టుగా కొన్ని గ్రామాలను, చేపల రిజర్వాయర్‌ను కూడా సోమశిల హైలెవెల్ కెనాల్ నిర్మాణ పనుల నుంచి మినహాయించడం జరిగింది. వాటిని మరో ఫేజ్ క్రిందకు చేర్చి వాటిని కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రిందకు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా ఇందాక ప్రతాప్ కుమార్ రెడ్డి అన్న గారు చెప్పినట్టుగా వారు ప్రస్తావించిన అంశం సపరేట్ ఛానల్‌కు సంబంధించినది. దానికి సంబంధించిన పనులన్నింటినీ సత్వరమే చేపడతాం. సంగం బ్యారేజీ నుంచి వాళ్లకు సపరేట్‌గా ఉండేట్టు అందుకు సంబంధించిన ఫీజిబిలిటీని తప్పనిసరిగా మా అధికారులందరూ పరిశీలించి ఆ ప్రాంతానికి కూడా న్యాయం చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డి అన్న గారు క్వాలిటీ గురించి మాట్లాడినారు. కచ్చితంగా ఇప్పటికే చాలా నిర్మాణ పనుల మీద మేం విజిలెన్స్ ఎంక్వైరీ వేయడం జరిగింది. చాలా నిర్మాణ పనులకు సంబంధించి కూడా మేం రివ్యూ చేస్తున్నాం. కచ్చితంగా క్వాలిటీ లేకుండా నిర్మాణ పనులు జరిగినాయో అన్నింటిపైన రివ్యూ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి కూడా త్వరతిగతిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. కేవలం 4.70 హెక్టార్ల భూమికి సంబంధించి very small component aforestation land alienation పెండింగ్‌లో ఉంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద నిర్వాసితులకు త్వరితగతిన సొమ్ము చెల్లించి ఆ రెండు ప్రాంతాలకు సంబంధించి 2024లో జరగబోయే ఎన్నికలకు ముందుగానే కచ్చితంగా రెండో ఫేజ్ నిర్మాణ పనులను పూర్తిచేసి, మెట్ట ప్రాంతంలో 90 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు, 58 గ్రామాలలోని 2,36,000 మంది జనాభాకు తాగునీరు అందించి అందరికీ న్యాయం చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాజశేఖరరెడ్డి గారు మొదలుపెట్టిన సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలే కాకుండా మరిన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా మా ప్రభుత్వం చేపట్టబోతోంది. ఎందుకు ట్రాన్స్‌పరెంట్‌గా ప్రభుత్వం ముందుకుపోతుందంటే, **works components** గా తీసుకుని దాంట్లో 4 **percent excess commission** తీసుకునే పద్ధతుల్లో ఈ ప్రభుత్వం నడవడం లేదు. ఇరిగేషన్‌కు సంబంధించి నిన్న జరిగిన రివర్స్ టెండరింగ్ విధానంలోనే దాదాపు రూ. 1,100.00 కోట్ల ప్రజా

ధనాన్ని ఈ ప్రభుత్వం ఆదా చేయడం జరిగింది. మరో నాలుగైదు పనులున్నాయి, వాటిలో కూడా మరో రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు రివర్స్ టెండరింగ్ విధానంలో ప్రభుత్వానికి ఆదా అవుతుందని మేం భావిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న మా నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడు వారు చెప్పినట్టుగానే నెల్లూరు జిల్లాకు సంబంధించిన అన్ని సాగు, తాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలను రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని మరొకసారి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (SRI ANAM RAMANARAYANA REDDY): సార్, గౌరవ మంత్రి గారు అన్ని విషయాలు సవివరంగా చెప్పడం జరిగింది. కాకుంటే సోమశిల హైలెవెల్ కెనాల్ ప్రాధాన్యతను కూడా గుర్తించుకోవల్సిన అవసరం ఉంది. ఇప్పుడు సోదర శాసనసభ్యులు చంద్రశేఖరరెడ్డి గారు చెబుతూ ఎనిమిది మండలాలతో కూడుకున్న అతి పెద్ద నియోజకవర్గమని కూడా చెప్పడం జరిగింది. వైశాల్యంలో మండలాల లెక్కన చూస్తే పెద్ద నియోజకవర్గం. కానీ జనాభా చూస్తే అక్కడ ఉన్న వారందరూ మైగ్రేట్ అయిపోయారు. మా ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల ప్రజలు ఎక్కడ ఉంటారంటే ఎక్కడెక్కడకో వలసలపై వెళ్లి కూలీ పనులు చేయడమో, రోడ్లు ఊడ్చే పనులు చేయడమో, ఇంకా స్కావెంజర్లుగా పనిచేయడం కోసం చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు పోవడం జరుగుతోంది. రకరకాలుగా వివిధ పనులు వెతుక్కుని వాళ్లందరూ ఊర్లు వదిలివేసి దూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. అక్కడ చాలా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా ఉదయగిరి, ఆత్మకూరు, మైపాడు మండలాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఆయా నియోజకవర్గాల్లోని **upland belt** అంతా ఇంచుమించుగా అలాగే ఉంది. అందుకే మొన్న సభలో జరిగిన పరిశ్రమలకు సంబంధించిన ప్రశ్నలో కూడా వెంకటగిరి నియోజకవర్గాన్ని ప్రస్తావించాను. దీనిలో నేను ఇప్పుడు మంత్రి గారిని కోరేదేమిటంటే, అసలు ఉపాధి లేనటువంటి ప్రాంతాలు ఈ నియోజకవర్గాలు. కేవలం ఆయా మండలాల్లో, నియోజకవర్గాల్లో ఉన్నటువంటి యువతకు ఉపాధి అవకాశాలు కావాలంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు ఒక్కటే మార్గం తప్ప వేరొకటి కాదు. దీనిలో ఇవాళ ఎ.ఎస్.ఆర్. సోమశిల హైలెవెల్ కెనాల్ గురించి మాట్లాడాం. అలాగే మంత్రి గారు ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవల నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడు జిల్లాకు సంబంధించిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలిచ్చారని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో పాటే గతంలో డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండి స్వయంగా ఆయన చేతులతో శంకుస్థాపన చేసిన మరో ప్రాజెక్టు సోమశిల - స్వర్ణముఖి లింక్ కెనాల్. సోమశిల - స్వర్ణముఖి లింక్ కెనాల్ వెంకటగిరి నియోజకవర్గం నుంచి ప్రారంభమై శ్రీకాళహస్తి నియోజకవర్గం దగ్గర **end** అవుతుంది. సోదరుడు మధుసూధన్ రెడ్డి గారు కూడా ఇప్పుడు ప్రస్తావన చేయడం జరిగింది. సోమశిల - స్వర్ణముఖి లింక్ కెనాల్ కూడా హైలెవెల్ కెనాల్. దీనికి కూడా సోమశిల హైలెవెల్ కెనాల్ నుంచే నీటిని తరలించాల్సిన

అవసరం ఉంది. మూడు ప్యాకేజీల క్రింద నిర్మాణ పనుల నిమిత్తం టెండర్లు పిలిస్తే మూడు ప్యాకేజీల్లో ఒక ప్యాకేజీయే దాదాపు 85 శాతం పనులు పూర్తి అయినాయి. మిగతా రెండు ప్యాకేజీలకు సంబంధించిన పనులు క్యాన్సిల్ చేశారు. నేను ఇప్పటికిప్పుడే మంత్రి గారిని సమాధానం ఇవ్వమని అడగను గానీ ఈ అంశం కూడా ప్రధానమైన ప్రశ్నకు అనుబంధంగానే నేను తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేసేది వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు అత్యంత ప్రధానమైనటువంటి కాలువ సోమశిల - స్వర్ణముఖి లింక్ కాలువ. దీన్ని సోమశిల ప్రాజెక్టు దగ్గర టన్నెల్ బేస్‌గా తీసుకుని సోమశిల - స్వర్ణముఖి లింక్ కాలువ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారు నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడు సోమశిల, కండలేరు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను ఇంకా వెడల్పు చేస్తే, ఇప్పుడు 12 వేలు క్యూసెక్కుల నీరు ప్రవహించే విధంగా ఉంది, దాన్ని 24 వేలు గానీ, 30 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచే విధంగా నిర్మాణ పనులు చేపట్టినట్లైతే 50 రోజుల వ్యవధిలోనే నీటిని కండలేరు కాలువ ద్వారా తెలుగుగంగ ప్రాజెక్టుకు తరలించవచ్చు అని వారు ఒక సూచన చేయడం జరిగింది. కండలేరు కాలువ 44 కిలోమీటర్ల దూరం పొడవున ఉంది.

ఉ.11.30

సోమశిల, స్వర్ణముఖి కాలువను 13 కిలో మీటర్ల టన్నెల్ ద్వారా మిగిలిన 2 కిలో మీటర్లు ఓపెన్ కెనాల్ ద్వారా చేస్తే 13 కిలో మీటర్లలో భూసమీకరణ ఖర్చు తగ్గుతుంది. అటవీ సమస్య కూడా తప్పిపోతుంది. కండలేరు కాలువ ద్వారా నేరుగా 12, 13వేల క్యూసెక్కుల నీరు పోతే మిగిలిన నీరు వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నేర్లపాక చెరువుకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తమద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. ఈ ప్రాజెక్టు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దివంగత నేత గౌరవ రాజశేఖరరెడ్డి గారిచే రూ.400 కోట్లతో ప్రారంభించబడిన సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్ ప్రాధాన్యతను కూడా గుర్తించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ప్రస్తుతం యువతకు ఉపాధి అవకాశాలు దొరకాలంటే ఈ ప్రాజెక్టులే మా ప్రాంతంలో ప్రధానమైనటువంటివని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHEEDHAR REDDY): అధ్యక్షా, సోమశిల నుండి ఉత్తర కాలువ ద్వారా కందుకూరు నియోజకవర్గం రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ఇవ్వడానికి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పటికి 10 సంవత్సరాలు అయింది. రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ఇవ్వడానికి మంత్రి గారు ఇటీవల సహృదయంతో అంగీకరించారు. న్యాయపరమైన హక్కు ద్వారా రావాల్సిన 1.05 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు అంగీకరించారు. అధ్యక్షా, దురదృష్టమేమో కాని మంత్రి గారు హామీ ఇచ్చినా అధికారులు ఆ నీటిని విడుదల చేసేందుకు ఇప్పటి వరకు సంపూర్ణంగా చర్యలు తీసుకోలేదు. ఇందుకు గల కారణాలు ఏమిటి, ఎప్పటి లోగా హక్కు ద్వారా న్యాయపరంగా అందాల్సిన నీటిని విడుదల చేస్తారని గౌరవ మంత్రి గారిని తమద్వారా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు జలవనరుల శాఖ మంత్రి గారికి వర్షాభావ

పరిస్థితుల్లో ఉండే కందుకూరు ప్రాంతాన్ని ఆదుకోవాలి, ఆ ప్రాంతానికి న్యాయపరంగా రావాల్సిన 1.05 నీటిని విడుదల చేయాల్సిందిగా సూచించారు. ఇప్పటి వరకు అక్కడ రైతాంగం ఆరుతడి పంటలు వేసుకోవాలా, వద్దా ? అని చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నాము. ఈ వచ్చిన కొద్దిపాటి నీటిని కూడా వెనుకబడిన ప్రాంతం అని చెప్పుకుంటున్న ఉదయగిరి ప్రాంత వాసులకు హక్కు లేనప్పటికీ ఎక్కడికక్కడ ఆ నీటిని చౌర్యం చేస్తున్నప్పటికీ దీనిపై సంబంధిత మంత్రి గారు ఆదేశాలు జారీచేసి, మాకు రావాల్సిన నీటిని వెంటనే విడుదల చేయించవలసినదిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ పోలుబోయిన అనీల్‌కుమార్ (SRI POLUBOINA ANIL KUMAR) : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామనారాయణ రెడ్డి గారు చెప్పినట్లుగా సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్ 15, 16, 17 మూడు ప్యాకేజీల కింద పిలవడం అయింది. మొదటి రెండు ప్యాకేజీలు అటవీ భూమి పరిధిలో ఉండగా, మొదటి ప్యాకేజ్‌లో సుమారు 102 హెక్టార్లు రెండవ ప్యాకెజ్‌లో 336 హెక్టార్లు కలిపి సుమారు 500 హెక్టార్ల భూమి అంటే సుమారు 1200 ఎకరాలు భూమి అటవీ శాఖ పరిధిలో ఉంది. ఆ కారణంగా మొదటి రెండు ప్యాకెజీల పనులు ఆలస్యం అయ్యాయి. మూడవ ప్యాకెజీలో దాదాపు 85 శాతం పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. ఆ కారణంగా సోమశిల మూడవ లింక్ కెనాల్ నేర్లపాక వరకు తీసుకుంటున్నాము. గౌరవ పెద్దలు చెప్పినట్లుగా ఆ పనులపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఎందుకంటే గ్రావిటీ ద్వారా నీటిని తీసుకోడానికి ఎక్కడైతే అవకాశం ఉంటుందో, అటవీ భూమిని తీసుకోవడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. వరదలు వచ్చే 50రోజుల కాలంలోనే సరిపడ్డా నీటిని తీసుకోవలన్న గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనను అనుసరించి సోమశిల నుండి కండలేరుకు నీటిని తీసుకోగలుతున్నాం. రెట్టింపు నీటిని తీసుకునేందుకు ప్రయత్నించాల్సిందిగా సూచించిన దరిమిలా పదకొండవ కిలోమీటరు వరకు కాలువలు వెడల్పుతో ఏర్పాటు చేసుకుని తరవాత భూ సమీకరణ ద్వారా మరికొంత దూరంతో కండలేరుకు నింపుకోవచ్చన్న అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. గౌరవ సభ్యులు చెప్పినట్లు అటవీ భూమిని సమకూర్చుకునేందుకు ఖర్చుతో కూడకుని ఉండటంతోపాటు జాప్యం కూడా జరుగుతున్నందున ఆ సమస్యను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ కందుకూరు శాసన సభ్యులు చెప్పిన మాట వాస్తవమే అధ్యల. ఆ ప్రాంతంలో ఉన్న నీటి ఇబ్బందుల కారణంగా కొంత నీటి చౌర్యం జరుగుతున్నందున ఆ చౌర్యాన్ని కట్టడి చేయవల్సిందిగా అధికారులను ఆదేశించడమైనది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు సోమశిల నుండి రాళ్లపాడు వరకు ఉన్న కాలువను రెట్టింపు చేసేందుకు కావల్సిన డిటైల్డ్ రిపోర్టును తయారు చేస్తున్నాం, త్వరలో ఆ పనులు పూర్తి చేస్తాం. రాయలసీమ ప్రాంతంలో నీటిపారుదల శాఖ పరిధిలో పనులు పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజానీకానికి నీటిని అందించగలం. అలాగే వెలిగొండ ప్రాజెక్టు పనులు కూడా పూర్తి చేసి ఉదయగిరి లాంటి మెట్ట ప్రాంతాలకు కూడా నీటిని అందిస్తాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ప్రశ్న నెం. 708.

రాజోలు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు

ప్రశ్న నెం. 708(68)

శ్రీ రాపాక వర ప్రసాదరావు, ఎమ్మెల్యే

గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాజోలు నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి రోడ్లు అధ్వానంగా ఉన్నాయా :

ఆ) అయితే, సదరు రోడ్లను మళ్లీ వేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ ధర్మాన కృష్ణదాస్) :

అ) అవునండీ, కొన్ని రోడ్డు మార్గాలకు మరమ్మతులు, పునరుద్ధరణ అవసరం. అయితే రోడ్లను ట్రాఫిక్‌కు అనువైన స్థితిలో ఉంచడమవుతున్నది.

ఆ) i. రాజోలు నియోజకవర్గంలో 288 కి.మీ పొడవు గల రోడ్లు నిర్వహణ నిమిత్తం 2019-20 సంవత్సరానికి వార్షిక నిర్వహణ పనులకు రూ.115.00 లక్షలు మంజూరు చేయడమయింది.

ii. రూ.9.00 కోట్ల మేరకు గల 3 పనులు ఎండిఆర్ ప్రణాళిక కింద పురోగతిలో ఉన్నాయి.

iii. రూ.27.45 కోట్ల మేరకు గల నాబార్డు మరియు గ్రామీణ రోడ్ల (ప్రణాళిక) పనులు (6) పురోగతిలో ఉన్నాయి.

iv. కేంద్ర రోడ్డు నిధి పథకం కింద రూ.29.20 కోట్లకు రెండు పనులను మంజూరు చేయడమయింది.

vi. అందువలన, రాజోలు నియోజకవర్గంలో మొత్తం రూ.85.00 కోట్ల విలువ గల పనులు పురోగతిలో ఉన్నాయి.

శ్రీ రాపాక వరప్రసాద రావు (SRI RAPAKA VARA PRASADA RAO) : అధ్యక్షా, ఈ సమావేశాలలో నావి రెండు ప్రశ్నలు మాత్రమే రావడం జరిగింది. ఒక ప్రశ్న ప్రతిపక్ష సభ్యుల అంతరాయాల మధ్యన లేచిపోయింది. ఈ ప్రశ్న కూడా అలాగే అవుతుందేమోనని మీతో చెప్పుకోవడం జరిగింది. సరైన కారాణలు లేకుండా ప్రతిపక్షం చేస్తున్న అల్లరి చాలా దారుణం. మా నియోజకవర్గానికి బయటనుండి వచ్చి 2014 నుండి శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు శాసనసభ్యులుగా పనిచేశారు. అప్పటివరకు ఆ నియోజకవర్గంలో అవినీతి మచ్చ లేదు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఆ మహానుభావుడు *** అధ్యక్షా. ఆయనకు కావల్సిన కళాశాలలు, ఆయనకు కావాల్సిన భూములు విపరీతంగా కొన్నారు. రూ.15కోట్ల ఖరీదు కలిగిన కళాశాలను అక్కడ నిర్మించుకోవడం జరిగింది. గతంలో అటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి గెలిపించి ఈ రోజు సభలో గొడవ చేస్తున్నారు. 2014లో రాజోలు నియోజకవర్గంలో విపరీతమైన అవినీతి జరిగింది. కాబట్టి మా ప్రశ్నలు ఉన్నప్పుడు మాకు అవకాశం

*** Expunged as ordered by the Chair

ఇచ్చి ప్రతిపక్ష సభ్యులకు సంబంధించిన ప్రశ్నలు చివరగా చేపట్టండి. వారు మాట్లాడితే మాట్లాడుతారు, లేకపోతే లేదు. మా ప్రశ్నను కూడా జరగనీయకుండా అడ్డుపడుతున్నారు. సభ దృష్టికి తీసుకురావల్సిన ప్రజాసమస్యలపై వారు అడ్డు తగులుతున్నారు. వారిని అదుపు చేయాల్సిందిగా తెలియజేసుకుంటున్నాను. రాజోలు నియోజకవర్గంలో 288 కి.మీ పొడవు గల రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. సాధారణంగానే మా ప్రాంతంలో కాలువల పక్కనే రహదారులు ఉన్న కారణంగా రహదారులు తెగిపోతున్నాయి. పల్లపు ప్రాంతం కారణంగా, అధిక వర్షం కారణంగా రహదారులన్నీ పాడయ్యాయి. మా ప్రాంతంపై ప్రత్యేకమైన దృష్టి సారించాల్సి ఉంది. మంత్రి గారికి కూడా విన్నపం ఇచ్చాము. మంత్రి గారు మా ప్రాంతంపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, రాజోలు నియోజకవర్గంలోని రహదారులను బాగు చేయమని కోరుతున్నాను. అలాగే గతంలో మంజూరైన రహదారులను రద్దు చేయడం జరిగింది. కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. పల్లపు ప్రాంతం, జిల్లా శివారు నియోజకవర్గం అయిన మా రాజోలు నియోజకవర్గంపై గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించాలని తమ ద్వారా కోరుకుంటున్నాను.

ఉ.11.40

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)** : వరప్రసాద రావు గారు మీ భావనలు అర్థం చేసుకున్నాను. ప్రశ్నలన్నీ ప్రతిసారీ **delete** అయిపోతున్నాయి అంటున్నారు. సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు సిద్ధమై వస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు ఈ విధంగా ప్రశ్నోత్తరాలు నెట్టుకుపోవడం వలన వారు కూడా ఫీల్ అవుతున్నారు. **Why don't you come forward with a private resolution?** అటువంటి సందర్భంలో సభ్యుల హక్కులను హరిస్తున్నారు, చర్యలు తీసుకోవాలంటూ మీరు రిజల్యూషన్ మూవ్ చేయండి. ప్రతిసారీ ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు. ప్రస్తుత సమయం ఉ.11.41అయింది 12.00గంటల వరకు ప్రశ్నోత్తరాలు జరగడం లోగడ చూశామా? ఉ.10.30, 11.00 కంతా ముగిసేవి. వీటిపై ఒక ప్రొసీజర్‌ను మనం ఏర్పరచుకోకుంటే ఇబ్బంది పడుతాం. మీరే కాదు చాలా మంది సభ్యులు చెప్పారు, అందుకే చెప్పాల్సి వచ్చింది.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ **(SRI DHARMANA KRISHNADAS)** (నరసన్నపేట)**:** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయంపై మొత్తం 288 కి.మీలకు గాను 32 కిలో మీటర్లు ప్రధాన జిల్లా రహదారులు ఉన్నాయి. 256 కిలో మీటర్లు వాహనాల రద్దీ, నిలుపుదల ఏర్పడని స్థితిలో రహదారులను ఉంచే పనులు ఇప్పటికే పారంభించడం జిల్లా ప్రధాన రహదారుల కోసం రూ.9.00 కోట్లతో ఎండీఆర్ ప్లాన్ కింద మూడు పనులు పురోగతిలో ఉన్నాయి. నాబార్డ్ కింద రూ.27.45 కోట్ల పనులు ఆరు పనులు ఎస్‌డీబీ ఫేజ్–1 కింద రూ.17.34 కోట్లతో రెండు పనులు చేయబడుతున్నాయి. సెంట్రల్ రోడ్ ఫండ్ కింద రూ.29.20 కోట్లతో రెండు పనులు మంజూరు చేయబడ్డాయి. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రహదారుల పనులు పూర్తి చేయగలం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.705

అనంతపురం జిల్లాలో బిటిపి కాలువ పనులు

ప్రశ్న నం.705(69)

శ్రీమతి కె.వి. ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) అనంతపురము జిల్లాలో బైరవాని తిప్ప (బిటిపి) కాలువ పనుల నిర్మాణానికై ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ః

ఆ) అయితే, సదరు పనులను ఎప్పటిలోగా మొదలు పెట్టడమవుతుందిఃఐ

ఇ) అయితే, ఆ వివరాలేమిటి ?

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి (శ్రీ పి. అనిల్ కుమార్):

అ) అవునండీ, హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు జీడిపల్లి రిజర్వాయరు నుండి హెచ్ఎన్ఎస్ఎస్ నీటితో బైరవాని తిప్ప ప్రాజెక్టుకు అదనంగా నీటిని అందించాలని ప్రతిపాదించడమయింది.

ఆ మరియు ఇ

i. 24-1-2018 తేది గల జి.ఒ.ఆర్.టి నం.60 ద్వారా రూ.968 కోట్లకు జీడిపల్లి రిజర్వాయరు నుండి బైరవానితిప్ప ప్రాజెక్టుకు పరిపాలక మంజూరు ఇవ్వడమయింది.

ii. రూ.358.20 కోట్లకు 30-06-2018 తేది గల నెం.13/2018-2019 ఒప్పందం ద్వారా మెస్సర్స్ ఎస్ఆర్ కన్‌స్ట్రక్సన్స్ లిమిటెడ్ వారికి సివిల్ కాంపొనెంట్ పనులను అప్పగించడమైనది.

iii. 183.55 కోట్లకు 19-10-2018 తేది గల నం19/2018-19 ఒప్పందం ద్వారా మెస్సర్స్ బిఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా లిమిటెడ్, బెంగళూరు వారికి ఎలక్ట్రో మెకానికల్ పనులను అప్పగించడమైనది.

29-05-2019 తేది నాటికి సివిల్ మరియు ఎలక్ట్రో మెకానికల్ కాంపొనెంట్ల పురోగతి వరుసగా 9.22 శాతం, 13.53 శాతంగా (25 శాతం కన్నా తక్కువ) ఉంది. ప్రభుత్వ సమీక్ష తరువాత తదుపరి చర్యను ప్రారంభించడమవుతుంది.

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN)(కళ్యాణదుర్గం): గౌరవ అధ్యక్షా, బైరవానితిప్ప ప్రాజెక్టు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి జీవనాడి. నిత్యజీవితంలో వలస, పేదరికం, నిరుద్యోగం వంటివి చాలా చూస్తున్నాం. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా పేర్కొన్నారు. అందులో అధిక భాగం కళ్యాణదుర్గం నుండే హార్టికల్చర్ ఉత్పత్తవుతుంటాయి. కర్బూజా, పుచ్చకాయలు ఢిల్లీలోని

న్యూ ఆజాద్‌పుర మార్కెట్‌లో ఈరోజుకు కూడా డిమాండ్ ఉంది కళ్యాణదుర్గంలో టమోటాలు కోలార్ , సిఎంఆర్, ఎకెఎస్ మండీలలో డిమాండ్ ఉంది. ఈ పంటలన్నీ నీటి ఆధారిత పంటలే. మున్ముందు రోజుల్లో కళ్యాణదుర్గం లోని 114 చెరువులకు భైరవానితిప్ప ప్రాజెక్టు ద్వారా నీరు ఇచ్చి ఆదుకోవాలి. అక్కడ రైతులంతా వారి ఉత్పత్తులను జాతీయ స్థాయి మార్కెట్‌కు అందించే స్థాయిలో ఉన్నారు. ఆ భూములకు నీరు ఇవ్వడంద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు కూడా ఆ ఉత్పత్తులను అందించేందుకు కచ్చితంగా పోటీ పడగలరు. నేను బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో దిగి వస్తుండగా అక్కడున్న రైతును పలకరించగా, నాకు కళ్యాణదుర్గంలో పది ఎకరాలు పొలం ఉన్నా నీరు లేదు కాబట్టి నా అనే వారు లేని ఇక్కడకు వచ్చి కూలీపని చేసుకుంటున్నాను అంటూ చాలా బాధపడ్డారు. నా మనస్సు చలించి పోయింది. ఎందుకంటే భైరవానితిప్ప ప్రాజెక్టుతో నీరు తప్ప ఇతర ఎటువంటి నీరు లభ్యత అక్కడ లేదు. ఇటువంటి నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి. కళ్యాణదుర్గం నుండి 20 నుండి 30వేల మంది బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలకు కూలీ పనులకు వెళ్లి అక్కడ చిన్నచిన్న పనులు చేసుకుంటు కాలం గడుపుతున్నారు. వారందరికీ స్థానికంగా ఉపాధి కల్పించడం ద్వారా తిరిగి కళ్యాణదుర్గానికి తీసుకువచ్చే బాధ్యత శాసనసభ్యులుగా నామీద ఉంది. భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తి చేసి కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని బ్రహ్మసముద్రం మండలం, కంబదూర్, కళ్యాణదుర్గం, సెట్టూర్, కుందుర్పి ఐదు మండలాల్లోని 114 చెరువులు నింపి ఆ ప్రాంత వాసులను ఆదుకోవాలని తమద్వారా గౌరవ ముఖ్యమంత్రి కోరుతున్నాను. జీడిపల్లి ప్రాజెక్టు నుంచి కళ్యాణదుర్గం కేవలం 10 నుండి 15 కి.మీ.ల దూరంలో ఉన్నా కూడా ఒక్క బొట్టు నీటిని కూడా ఉపయోగించుకోవడం లేదు. దయచేసి కళ్యాణదుర్గం ప్రజలు, రైతులందరి తరఫున కోరేదేమంటే నా నియోకవర్గంలోని చెరువులకు నీరందించి ఆదుకోవాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా పాదాభివందనం చేసి కోరుతున్నాను, ఆదుకుంటారని బలంగా నమ్ముతున్నాను.

శ్రీ కాపు రామచంద్రా రెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY): అధ్యక్షా, భైరవానితిప్ప ప్రాజెక్టు రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్నది. అధ్యక్షా, ఆ ప్రాజెక్టుకు నీరు వస్తే కళ్యాణదుర్గం, రాయదుర్గం రెండు నియోజకవర్గాలకు వస్తాయి. నేను పుట్టినప్పటి నుండి, నాకు తెలిసి, కళ్యాణదుర్గం రాయదుర్గం నియోజకవర్గంలోనే ఉండేది. భైరవానితిప్ప ప్రాజెక్టు ఇది రాజశేఖరరెడ్డి గారి కల. 2009లో శాసనసభ్యునిగా గెలిపొంది వారి దగ్గరకు పోతే, రామచంద్రా పరిస్థితి బాగులేదు, సంవత్సరం వదలిపెట్టు, సంవత్సరం తరవాత తప్పకుండా చేస్తామని చెప్పారు, మాట ఇచ్చారు. ఆ మహానుభావుడు లేకపోవడంతో మా పరిస్థితి ఇంత దీన స్థితికి చేరింది. కాని వారి తనయుడు జగన్మోహన్ రెడ్డి గారు ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తారనే నమ్మకం వచ్చింది. అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రజలు ఏమి పాపం చేశారో తెలియదు. జిల్లాలోని అన్ని చెరువులు నింపేందుకు జలవనరుల శాఖ పథకాలు ఉన్నాయి కానీ రాయదుర్గంలో చెరువులు నింపేందుకు ఏ పథకం లేదు. భైరవాని తిప్ప ప్రాజెక్టు వచ్చినా ఆ ప్రాజెక్టు రాయదుర్గంలో ఉన్నా మేము చూస్తూ ఉండాలి. అధ్యక్షా, రాయదుర్గం నియోజకవర్గంలో ఉండే 60 చెరువులకు నీరు నింపాలని

కోరుకుంటున్నాము. 2014 ఎన్నికల్లో గౌరవ చంద్రబాబు నాయుడు గారు వచ్చి తెలుగుదేశం పార్టీని గెలిపించండి, గెలిచిన తక్షణమే భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. 2016 ఆగస్ట్ 31న మళ్లీ వచ్చారు.

ఉ.11.50

వచ్చిన వెంటనే ఇక్కడ బిటిపి ప్రాజెక్టును ప్రారంభం చేస్తామని చెప్పి రెయిన్‌గన్స్ పెట్టిన కథ ఇంతకుముందు చెప్పాను. రైతు గాని రైతుతో పొగిడించుకుని మళ్లీ రెయిన్‌గన్స్ అని చెప్పి వెళ్లిపోయారు. మళ్లీ తిరిగి జులై 9, 2017న ఏరువాక పౌర్ణమి అని వచ్చారు. నాగలి పట్టి దున్నారు. సాయంకాలానికి ఆ ఎద్దు చనిపోయింది. ఆ తర్వాత బిటిపి ప్రాజెక్టు రాలేదు, ఏమీ రాలేదు. ఆ తర్వాత అక్టోబరు 10, 2018న మళ్లీ వచ్చాడు ఆ పెద్దమనిషి. రూ.40లక్షలు ఖర్చుపెట్టి భైరవానితిప్ప ప్రాజెక్టుకు పసుపు రంగు వేశారు. రూ.40లక్షలు ఖర్చు పెట్టి నీళ్లు లేకుండా భైరవానితిప్పకు ఎల్లో పెయింట్ కొట్టించారు.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

ఆ తర్వాత ఇరిగేషన్ వాళ్లు చెబుతారు ఏమో చేశామని. రూ.2కోట్లు ఖర్చుపెట్టి పైలాన్ పెట్టి ఎన్‌టిఆర్ బొమ్మ పెట్టారు. ఒక గెస్ట్‌హౌస్ కట్టారు. మాకు ఏమీ చేయలేదు. తప్పు అయిపోయిందీ, ఎలక్షన్స్ ముందు చెప్పాను, చేయలేదు, 2016లో చెప్పాను చేయలేదు, 2017లో చెప్పాను, చేయలేదు, ఇప్పుడు 2018, అక్టోబరు 10న మాట ఇస్తున్నా, 2019 సంక్రాంతికి నీళ్లు వచ్చి తీరుతాయని మాట ఇచ్చారు. సంక్రాంతి పోయింది, ఉగాది పోయింది, ఎలక్షన్స్ వచ్చాయి, ఈరోజుకు కూడా ఏంటి అధ్యక్షా ఇది? అలాంటి వారు మమ్మల్ని దగా, మోసం చేశారు. సభ్యులు ఉషశ్రీచరణ్‌గారు చెప్పినట్టు కల్యాణదుర్గం, రాయదుర్గం ప్రజలు ఈరోజుకీ జోగినీ, దేవదాసీ, మాతంగులుగా అక్కడి ఆడవారు బ్రతుకుతున్నారు. అక్కడ పుట్టి పెరిగాము కాబట్టి విపరీతమైన వలసల పరిస్థితి చూస్తూ ఉంటే మా కళ్లల్లో నీళ్లు వస్తాయి. దయచేసి ఇరిగేషన్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, ఆ మహానుభావుడు రాజశేఖరరెడ్డిగారి కల అది.

ఇందిరమ్మ స్కీమ్‌ను రాయదుర్గంలోనే ప్రారంభించారు. ఆరోజే మాకు మాట ఇచ్చారు. కాబట్టి దయచేసి ఈ ప్రాజెక్టును మేము కాపాడుకోవాలి. పైన వాణీవిలాస్ సాగర్ అని ఒక ప్రాజెక్టు ఉంది అధ్యక్షా. అప్పర్ మధుర. బచావత్ ట్రైబ్యునల్ అవార్డులో భైరవానితిప్ప ప్రాజెక్టుకు 4.9టీఎంసీల వాటర్ అలొకేషన్ ఉంది. కానీ చుక్క నీరు లేదు. ఇంకొక్క విషయం చెబుతున్నాను. (బెల్)

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ మాకైతే సింగిల్ సప్లిమెంటరీ అంటారు, వారికైతే ఇద్దరు, ముగ్గురికి మాట్లాడటానికి అవకాశం ఇస్తున్నారని, ఇదేం న్యాయం అని అన్నారు)

బిటిపి కింద పొలాలకు ఇరవై ఏండ్లుగా నీళ్లు లేవు. అడంగల్‌లో, రెవెన్యూ రికార్డుల్లో మాగాణి అని రాశారు. 20ఏండ్లుగా నీళ్లు లేవు. 1–బి అడంగల్‌లో మాగాణి అని ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, ఏమీ రాదు. ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, మెట్టకు మాత్రమే ఇస్తారు. మాకు 1–బి అడంగల్‌లో మాగాణి అని ఉంది. కాబట్టి మమ్మల్ని ఆదుకోవాలని చెప్పి ముఖ్యమంత్రిగారిని, ఇరిగేషన్ మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR) : అధ్యక్షా, సభ్యులు రామచంద్రారెడ్డిగారు, అలాగే ఉపశ్రీచరణ్‌గారు చెప్పినట్లుగా కరెక్టుగా ఎన్నికలకు 5నెలల ముందు శంకుస్థాపన చేశారు. నాలుగు సంవత్సరాల ఆరు నెలలు కామ్‌గా ఉన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్టులను రెవ్యూ చేసినప్పుడు వాటిని ఫైనల్ చేయటం జరిగింది. అలాగే గౌరవ శాసనసభ్యులు ముఖ్యమంత్రిగారిని కోరిన తర్వాత ఈ రెండు ప్రాజెక్టులను కూడా అలాగే కొనసాగించి స్టార్ట్ చేస్తున్నాము. అలాగే, సభ్యులు రామచంద్రారెడ్డిగారు చెప్పినట్టు 2టీఎంసీల వాటర్ భైరవానితిప్ప ప్రాజెక్టుతోపాటు 114ట్యాంకులను నింపేందుకు, 3.70టీఎంసీల వాటర్‌ను హెచ్‌ఎన్ఎస్ఎస్ ద్వారా తీసుకునేదానికి, 125రోజుల పాటు ఫ్లడ్ ఉన్నప్పుడు మనకు 4.9టీఎంసీల వాటర్ అలొకేషన్ నుంచి 3.7టీఎంసీలు తీసుకునేదానికి ఈ ప్రాజెక్టు డిజైన్ చేయడం జరిగింది. పెద్దలు చెప్పినట్లు వాళ్లకు అలొకేషన్ దాదాపు 4.9టీఎంసీలు ఉన్న మాట వాస్తవమే. సభ్యులు రామచంద్రారెడ్డిగారు చెప్పినట్టు రాయదుర్గంలో కూడా 60ట్యాంకులు నింపేదానికి కచ్చితంగా దానికి కూడా ఒక ప్రణాళిక రూపొందిస్తాము. కచ్చితంగా రాయదుర్గానికి కూడా నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తామని మా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరుకు సంబంధించి పూర్తిగా అన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు ప్రణాళికలన్నీ రూపొందించుకోవడం జరిగింది. దివంగతనేత రాజశేఖరరెడ్డిగారు చేపట్టిన ప్రాజెక్టు హెచ్‌ఎన్ఎస్ఎస్. ఈరోజు హెచ్‌ఎన్ఎస్ఎస్ వల్ల అనంతపురంకు దాదాపు 40టీఎంసీల అలకేషన్ ఉంది, దాదాపు 30టీఎంసీలు మనం తీసుకెళ్లేదానికి అవకాశం ఉంది. దానిని కూడా ఇప్పుడున్న కాలువ సెపాసిటీని 3,800 నుంచి 6,000 క్యూసెక్కులకు పెంచి ఎక్కువ వాటర్‌ను అనంతపురానికి 50రోజుల్లో తీసుకెళ్లే కార్యక్రమం కూడా జరుగుతుంది. ఎందుకంటే 250రోజులు పంప్ చేసినా కూడా అనంతపురానికి దాదాపు 25 టీఎంసీలను కూడా తీసుకెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. అలా కాకుండా రెండు రోజుల్లోనే ఒక టీఎంసీ వాటర్‌ను అనంతపురానికి తీసుకెళ్లే కార్యక్రమం, యాభై రోజుల ఫ్లడ్‌లోనే దాదాపు మొత్తం అనంతపురం చెరువులను అనంతపురం హెచ్‌ఎన్ఎస్ఎస్ ద్వారా కూడా నింపుకునే కార్యక్రమం ప్రభుత్వం ఇంకో నెల, రెండు నెలలపాటు చేపట్టబోతుంది.

ఇదేగాక, రాయలసీమ ప్రాంతానికి సంబంధించి అన్ని ప్రాంతాలకు కేవలం యాభై రోజుల ఫ్లడ్ లోపలే అన్ని రిజర్వాయర్లను నింపుకునే కార్యక్రమం కూడా చేస్తున్నాం. ఇప్పుడు మన ముఖ్యమంత్రి

జగన్మోహన్‌రెడ్డిగారి తండ్రి ఒక్క అడుగు వేస్తే రెండు అడుగులు వేస్తామని చెప్పారు, అలా కాకుండా రెండు అడుగులు కాదు, వంద అడుగులు వేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మనకు ఉన్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కచ్చితంగా రాయలసీమ ప్రాంతాన్ని, ఇప్పటికే భగవంతుని దయవల్ల రాయలసీమలో ఏ ప్రాంతానికి పోయినా కూడా వర్షాలు పడ్డాయి. అనంతపురంలో కూడా భగవంతుని దయవల్ల వర్షాలు పడి దాదాపు 780చెరువులకు నీళ్లు కూడా రావడం జరిగింది. 20సంవత్సరాలు, 30సంవత్సరాలుగా నీళ్లు రాని చెరువులు కూడా ఈరోజు నిండటం జరిగింది. కాబట్టి ఇంకా లీన్ పీరియడ్‌లో కూడా వాటర్ నింపుకునే కార్యక్రమం కూడా తొందర్లోనే చేపట్టబోతున్నామని, భైరవానితిప్ప ప్రాజెక్టును కూడా యథావిధిగా కొనసాగించే కార్యక్రమం కూడా ఈ నాలుగు సంవత్సరాల లోపలే పూర్తి చేసి రాయదుర్గం నియోజకవర్గంలో 60 ట్యాంకులను నింపే కార్యక్రమం కూడా చేస్తామని చెప్పి ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.485

రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

ప్రశ్న నెం. 485(70)

సర్వశ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు కింజరపు, పయ్యావుల కేశవ్, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఇంధన, పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు కష్టాలను ఎదుర్కొంటున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఇంధన, పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి(శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు)ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): అధ్యక్షా, దేశంలో ఆర్థికమాంద్యం ప్రభావం కనపడుతోందని చెప్పుకుంటున్నారు. చాలా పరిశ్రమలు, వ్యాపారాలు కుంటుపడ్డాయని కూడా బహుశా తమరి దృష్టికి వచ్చిందని అనుకుంటున్నాను. కాకపోతే

ఈమధ్య రాష్ట్రంలో రెండు, మూడు వ్యాపారాలు బాగున్నాయని చెప్పారు. ఏ వ్యాపారం బాగుంది అని నేను అడిగాను. క్యాండిల్స్, ఇన్వర్టర్లు, జనరేటర్ల వ్యాపారం బ్రహ్మాండంగా రాష్ట్రంలో ఉందని చెప్పారు. ఎందుకంటే ఇది వరకు లేదు. ఐదేళ్లు మరిచిపోయారు. ఇన్వర్టర్లు అక్కర్లేదు, జనరేటర్లు అక్కర్లేదు. మరి ఆ వ్యాపారాలు బ్రహ్మాండంగా ఉన్నాయంట. ఎందుకో ఒకసారి అర్థంచేసుకోండి. గతంలో 2014కు ముందు కరెంటు కోతలు ఉండేవి. ఆనాడు చంద్రబాబునాయుడుగారు పీయుష్ గోయల్‌తో ఒక అగ్రిమెంట్ చేసుకున్న తరవాత ఆ లోటుపాట్లు సరిదిద్దుకుంటూ సెప్టెంబరు 16, 2014న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఒక అగ్రిమెంట్ చేసుకున్నాయి. దానిప్రకారం పవర్ సప్లై పెంచుకుంటూ దాదాపు 22మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని మిగులుకు తెచ్చుకుని అక్టోబరు 2, 2014 నుండి కోతలు లేని విద్యుత్‌ను సప్లై చేసుకుంటూ వచ్చాము. మరలా ఇప్పుడు నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆ కోతలు మొదలయ్యాయి. కారణాలను ఒక్కసారి ఆలోచించుకోమని నేను కోరుతున్నాను. ఎందువల్ల? అటు రైతులకు, నిత్య జీవితంలో, గ్రామాల్లో, పట్టణాల్లో గంటలగంటలు కరెంట్ పోతోంది. అదేమంటే మెయింటెనెన్స్ అంటారు. మెయింటెనెన్స్ అంటే ఒక రోజు పోతుంది. రోజుల తరబడి ఎందుకు పోతుందో ఒకసారి ఆలోచన చేయాలి. మిగులు రాష్ట్రంగా వచ్చిన రాష్ట్రం, మరి మన కరెంటే ఇతర రాష్ట్రాలకు అమ్ముతాము అని చెప్పిన ప్రభుత్వం ఇవాళ ఎందువల్ల అప్రకటిత కోతలు ప్రకటిస్తుందో తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఒకవైపు ఎప్పుడైతే కరెంటు కోతలు పడ్డాయో పరిశ్రమలు మూతపడుతున్నాయి. పరిశ్రమలు పెట్టేవాళ్లు కూడా వెనక్కిపోయే పరిస్థితి వస్తోంది. పవర్ కన్‌సెషన్లు ఇచ్చి పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన పరిస్థితుల నుంచి పవర్ ఉంటుందో, లేదో మనకెందుకు అని పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు ముఖ్యంగా హైదరాబాదు, మా మిత్రుడు జగన్మోహన్‌రెడ్డిగారి క్లోజ్ ఫ్రెండ్, వారి మెంటార్ కేసీఆర్ గారికి ఈ రాష్ట్రంలోని పరిశ్రమలు అన్నీ వెళ్లిపోతున్నాయి.

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ ఒక్క ఫ్యాక్టరీ అయినా పోయిందా చెప్పాలన్నారు)

అసలు ఒక్క ఫ్యాక్టరీ అయినా వస్తే కదా! అసలు రాష్ట్రంలో వచ్చే పరిస్థితి ఉంటేనే కదా! పెట్టుబడులన్నీ పోతున్నాయి. దీనివల్ల రాష్ట్రం నష్టపోతుంది. ఉపాధి కోల్పోయినప్పుడు రాష్ట్రం నష్టపోతుంది. ఇవాళ ఆరు నెలల రెవెన్యూ ఎక్స్‌పెండిచరు, కాగ్ నివేదికను ఒకసారి చూసుకోమనండి. బహుశా మా మిత్రులు కొత్తగా వచ్చారు, చదువుకోవాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా దిగజారుతుందో ఆ కాగ్ రిపోర్టే చెబుతోంది.

మ.12.00

సంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించడం కోసం జాతీయ స్థాయి, ప్రపంచస్థాయి విధానాలను మనం అమలుచేసుకున్నాం. సప్లై ఉంది, వెనుకబడ్డ ప్రాంతాల్లో Solar Wind Power వస్తోంది. వాటిని తీసుకొని సక్రమంగా ఎందుకు వినియోగించలేకపోతున్నారు?

ఈ సంవత్సరం వర్షాలు వచ్చాయి. జల విద్యుత్ ఉత్పత్తి అయినా కూడా కరెంట్ కోతలు ఉన్నాయి. వర్షాకాలంలో కరెంట్ కోతలు ఏమిటో నాకు అర్థం కాలేదు, ఎండాకాలంలో కరెంట్ కోతలు అంటే అర్థం ఉంది. సవినయంతో అర్థం చేసుకోవాలి . రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే చక్కని విధానాలు అవలంబించాల్సిన అవసరం ఉంది. మమ్మలను విమర్శిస్తే కాదు, మాపై దాడి చేస్తే కాదు అధికారపక్షం సరిచేసుకోకపోతే రాష్ట్రం నష్టపోతుంది, తెలుగు ప్రజలు నష్టపోతారు. దయచేసి అర్థం చేసుకోమనండి. కరెంట్ వినియోగం పెరగాల్సిన అవసరం ఉంది. పేపర్ ఇండస్ట్రీ వెనుకబడిపోతోంది. ఎందుకంటే నిత్యవసర వస్తువులలాగా per capita paper consumption, Electricity per capita consumption పెరగాల్సిన అవసరం ఉంది. మనం వాడే విద్యుత్ చాలా తక్కువ. When compared with European, American and Gulf countries, our consumption is very low. అవసరాలు, విద్యుత్ ఉపకరణాలు పెరుగుతున్నాయి. సామాన్యుడు ఒక ఏసీనో, కూలరో పెట్టుకుంటున్నాడు. ఆ దృష్ట్యా ముందు చూపుతో నిర్ణయం చేయమనండి, ముందు చూపుతో ఆలోచన చేయమనండి. రాబోయే ఐదు, పది సంవత్సరాలు ప్రణాళికలు చేసుకోండి. తాత్కాలిక ఆనందం కోసం మాపై బురద చల్లే కార్యక్రమాలు పెట్టుకుంటే లాభం లేదు.

(బెల్)

నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారో మంత్రి గారు చెప్పాలి, ఏమీ తీసుకోలేదంటే కాదు. విద్యుత్ కోతలు ఎందుకు వస్తున్నాయో చెప్పాలి. దాన్ని ఏవిధంగా అధిగమిస్తారు, దానికి తీసుకున్న చర్యలు ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU) : అధ్యక్షా, గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ వారి ప్రభుత్వంలో మిగులు విద్యుత్ తీసుకొచ్చారని మాట్లాడుతున్నారు.

(Single supplementary అని మాకన్నా ముందు నలుగురు అధికారపక్ష సభ్యులకు మైక్ ఇచ్చి మాట్లాడిచ్చారు అధ్యక్షా, వాళ్లకు మైక్ ఇస్తారు, మాకు ఇవ్వరు. ప్రతిపక్ష సభ్యులు సిగ్నేటరీస్‌గా ఎంతమంది ఉన్నా single supplementary ఇస్తామని రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా, ఈ సభలో మేము సభ్యులం కాదా! మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని డా. నిమ్మల రామానాయుడు గారు మరియు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

2014-15 విభజన నాటికే ఈ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉంది. ఆరోజు విభజన జరిగేటప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారే అన్నారు.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

రాష్ట్రం విభజిస్తే విద్యుత్, నీళ్ల సమస్యలు వస్తాయని ఆనాడు చెప్పారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది)

ఇవి వాస్తవ పరిస్థితులు, రాష్ట్ర విభజన అయ్యేనాటికే మిగులు విద్యుత్ ఉంది. గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదు.

ఎన్నికల ముందు రుతుపవనాల కారణంగా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ఫిబ్రవరి, మార్చినెలలో ఇన్స్పెక్షన్స్ జరుగుతాయి. ఎన్నికలు వస్తున్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వస్తే ప్రజల్లో నిరాశలు వస్తాయనే ఉద్దేశంతో వాళ్లు ఇన్స్పెక్షన్స్ చేయలేదు.

(వాగ్వివాదం కొనసాగింపు)

ఎన్నికలు అయిన తరవాత ఇన్స్పెక్షన్స్ వల్ల కొంత అంతరాయాలు ఏర్పాడ్డాయి. దానివల్ల కొంత కరెంట్ కోతలు వచ్చాయి తప్ప వేరేది ఏమీ లేదు. 2018లో **3,60,000 11kV Feeder** లో అంతరాయాలు ఉన్నాయి. ఈ సంవత్సరం కేవలం **2,30,000 11kV Feeder** లో మాత్రమే అంతరాయాలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఎక్కువగా అంతరాయాలు ఉన్నాయని మాట్లాడుతున్నారు. విద్యుత్ సంస్థలకు అన్యాయం చేశారని, అప్పులపాలు అయ్యాయని మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వంలో రూ.70 వేల కోట్లు అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని అప్పటి ప్రభుత్వం అన్యాయం చేసింది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఈ విషయంలో నేను ముఖ్యమంత్రి గారిని అడిగాను, సార్ రూ.70 వేల కోట్లు అప్పులు ఉన్న ఈ శాఖను నాకు ఎందుకు ఇచ్చారు, నాపై కోసం ఉందా అని అడిగాను. అటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉంది, రాబోయే ఐదు సంవత్సరాల్లో విద్యుత్‌ను ఏర్పాటుచేసుకుంటున్నాం. 1600 మెగావాట్ల కొత్త బొగ్గు కర్మాగారాలు, 2021వ సంవత్సరంలో అందుబాటులోకి వస్తాయి. ఇప్పడు ఎక్కడా కూడా విద్యుత్ అంతరాయాలు లేవు. ముఖ్యమంత్రి గారు పర్యవేక్షిస్తున్నారు. ఎటువంటి పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం కలగరాదని మాకు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. కచ్చితంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ విద్యుత్ రంగాన్ని ముందుకు తీసుకువెళతామని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (**SRI Y.S.JAGANMOHAN REDDY**) : అధ్యక్షా, విద్యుత్ అంతరాయాల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పతిపక్షానికి అలవాటు అయిపోయింది. ఏప్రిల్ 2018 నుంచి ప్రతి నెల వివరాలు చెబుతాను. This is all the available data. ముందుగా 11కేవీ ఫీడర్స్‌ల్లో ఏర్పడిన అంతరాయాల గురించి చెబుతాను. మన రాష్ట్రంలో మొత్తం ఫీడర్లు 12,358 ఉన్నాయి. 2018 ఏప్రిల్ మాసంలో 17,320 గంటలు...

(ముఖ్యమం౹తి గారికి, డేటా ఇచ్చిన అధికారులకు కూడా అంతరాయం ఉంది అని ౹పతిపక్ష సభ్యులు అన్నారు)

మేము కనీసం డేటా అయినా చూపిస్తున్నాం..

(౹పతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అధికారుల నుంచి డేటా తెప్పించుకొని చూపిస్తున్నాం. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి తేడా ఏముంది? గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం బెటర్‌గా ఉందా లేదా, అని అధికారులను అడిగి డేటాను తీసుకుంటున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

అధికారులు డేటా ఇస్తున్నారు, వారు ౹పిపేర్డ్‌గా ఉన్నారు. ౹పిపేర్డ్‌గా ఉన్నారని తెలుసుకొనే ౹పయత్నం చేయవచ్చు కదా! విద్యుత్ శాఖకు సంబంధించిన మం౹తిని నేను కాదు. సంబంధిత మం౹తిని నేను కాకపోయినా కూడా ౹పతిపక్షం చెబుతున్న సత్యదూరమైన మాటలు చూడలేక డేటాను ఇమ్మని అధికారులను అడిగి డేటాను తీసుకుంటున్నాను.

(౹పతిపక్ష సభ్యులచే సభకు తీ౹వ అంతరాయం)

నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు, సభలో కూర్చుంటే సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. రామానాయుడు గారూ, మీకు కాస్తో కూస్తో బు౹ర ఉంటుందని అనుకుంటాను, కానీ నీకు ఆ బు౹ర కూడా లేదు. నేను ముఖ్యమం౹తిని, శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి గారు సంబంధిత మం౹తి, పక్కా వివరాలు ఆయనకు తెలిసివుంటాయా లేదా నాకు తెలిసివుంటాయా?

(సభకు అంతరాయం కొనసాగింపు)

అయినా అధికారులతో డేటాను తెప్పించుకొని, మీరు చెబుతున్న సత్యదూరమైన మాటలను చూడలేక మధ్యలో జోక్యం చేసుకొని మాట్లాడుతున్నాను. గత ౹పభుత్వంలో విద్యుత్ అంతరాయాలు ఎన్నిసార్లు జరిగాయి, ఇప్పుడు అంతరాయాలు ఎన్నిసార్లు జరుగుతున్నాయో డేటాను ౹పజలకు చూపించి మీ (౹పతిపక్షం) సత్యదూరమైన మాటలను బహిర్గతం చేయడం కోసం మం౹తి గారిని మాట్లాడమంటున్నాను. ౹పశ్న ముగించకుండా ఇంత దారుణంగా సభలో సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. ఏదైనా విషయాన్ని తీసుకుంటే వాటి గురించి సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు

(౹పతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మీ వయసుకున్న జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు.

మ.12.10

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU): అధ్యక్షా,

వివరాలు	2018 ఫీడర్ల సంఖ్య	2018లో అంతరాయం జరిగిన గంటలు	2019 ఫీడర్ల సంఖ్య	2019లో అంతరాయం జరిగిన గంటలు
ఏప్రిల్	53016	17320	44406	14085
మే	62898	21978	57867	20638
జూన్	67767	21125	64283	21729
జూలై	72477	11260	69603	23293
ఆగస్టు	61337	19269	54354	23413
సెప్టెంబర్	75436	31750	18259	11468
అక్టోబర్	44184	19925	15392	10334
నవంబర్	34984	118230	8131	44566

(ఆ ఒక్కనెల్లోనే తగ్గిందని ప్రతిపక్ష పార్టీ సభ్యులు అన్నారు)

ఆ ఒక్కనెలే సర్. మిగతావి కూడా వారి వల్లే జరిగింది. వాళ్లు ఇన్ని మాటలు మాట్లాడుతున్నారు. 2018కు 2019కు ఎంత వ్యత్యాసం ఉందో ఒకసారి చూసుకోవాల్సిన అవసరముంది. మా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గారు దీనిమీద ప్రతి వారం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి విషయంలో చొరవ తీసుకొని కరెంటును సర్‌ప్లస్‌కి తీసుకువచ్చే కార్యక్రమం చేస్తున్నారు. కొత్తగా కూడా ఏర్పాటు చేసే కార్య క్రమాన్ని చేస్తున్నారు.

MR.SPEAKER: Question over is over. Now, Short Notice Questions. Question No. 70-B.

ఉమా చిట్‌ఫండ్ కంపెనీ, విజయవాడ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.106 (70–బి)
శ్రీ మల్లాది విష్ణు, ఎమ్మెల్యే.
గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) విజయవాడ నగరంలోని ఉమా చిట్‌ఫండ్ కంపెనీ తమ కస్టమర్లకు బకాయిలను చెల్లించలేదనే విషయం వాస్తవమేనా?

(ఆ) కస్టమర్లకు బకాయిలను చెల్లించడానికి సదరు చిట్‌ఫండ్ కంపెనీ ఆస్తులను అమ్మడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

(ఇ) కస్టమర్లకు నగదు చెల్లించడానికి కేసును త్వరగా పరిష్కరించడం కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయడం జరిగిందా?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీమతి మేకతోటి సుచరిత):

(అ) అవునండీ

(ఆ) ఆస్తులను జప్తుచేయడం కోసం (65 వేర్వేరు ఆస్తుల జప్తు) 07-08-2010 తేదీ గల హోం శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.205, 20-04-2011 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 94 ద్వారా ప్రభుత్వం తాత్కాలిక మధ్యంతరం ఉత్తరువులను జారీ చేసింది. జప్తు ఉత్తరువులను "సంపూర్ణం" చేయడం కోసం విజయవాడ, VIII అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి ప్రత్యేక న్యాయస్థానం సమక్షంలో క్రిమినల్ ఎం.పి.నెం.1185/2010, క్రిమినల్ ఎం.పి.నెం. 600/2010 దాఖలు చేయడమయింది. 07-05-2012 తేదీన ప్రత్యేక న్యాయస్థానం ఉత్తరువులో దీనిని "సంపూర్ణం" చేయడమయింది. జప్తు చేసిన ఆస్తులను వేలం వేయడానికి, బాధితులకు వేలం అమ్మకపు రాబడుల మొత్తాన్ని పంపిణీ చేయడం కోసం 07-09-2012 తేదీన క్రిమినల్ ఎం.పి.నెం.1569/2012 దాఖలు చేయడం జరిగింది. తనఖాదారులు, కొనుగోలుదారులు, ప్రతివాదుల అభ్యంతరాలను లేవనెత్తినందున మరియు గౌరవ న్యాయస్థాన సమక్షంలో పిటిషన్‌లను దాఖలు చేసినందున, ఈ విషయం పెండింగులో ఉన్నది. 27-12-2019 తేదీకి కేసు పోస్టు చేయబడింది.

(ఇ) విజయవాడలోని మెస్సర్స్ సాయి ఉమా చిట్‌ఫండ్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్, ఇతర చిట్‌ఫండ్ కంపెనీలపై దాఖలైన కేసులను విచారించి మరియు పరిష్కరించడం కోసం 04-08-2015 తేదీగల హోం (న్యాయస్థానాలు.ఎ) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.119 ద్వారా విజయవాడలోని VIII అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానాన్ని ప్రత్యేక న్యాయస్థానంగా ప్రభుత్వం నియమించింది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా) : మా వాయిదా తీర్మానం గురించి మీరు మరచిపోతున్నారు. మాకాగితాలన్నీ పక్కన పెట్టేస్తున్నారు.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, విజయవాడ నగరంలో ఉమా చిట్‌ఫండ్ కంపెనీ 2009వ సంవత్సరంలో 3వేల మంది డిపాజిట్‌దారులకు 100కోట్ల రూపాయలు చెల్లించకుండా వారిని పూర్తిగా మోసం చేసింది. ఈ కంపెనీలో ఉన్న డిపాజిట్‌దారులందరూ కూడా వృద్ధులు, పెన్షనర్లు వడ్డీ పైన ఆశపడి డబ్బులు డిపాజిట్ చేసినవారే. పది సంవత్సరాల నుంచి తీవ్రమైన జాప్యం జరుగుతోంది. అక్కడ కొంతకాలం

జడ్జిగారు లేరని, కొంత కాలం పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేరని ఇట్లా రకరకాలుగా జరిగింది. డిపాజిట్‌దారులలో మూడు వందల మంది చనిపోయారు. ఆ కంపెనీలో పనిచేస్తున్న అతను కూడా చని పోయారు. అప్పట్లో రెండు జీవోలను విడుదల చేయడం జరిగింది. బహిరంగ వేలం ద్వారా ఆస్తులను అమ్మి ఆ డిపాజిటర్లకు డబ్బులు అందజేయాలి కానీ పది సంవత్సరాలు అయినా ఇప్పటికి ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. ఎవ్వరూ కూడా బయటికి వచ్చి గట్టిగా మాట్లాడలేని పరిస్థితి. దీన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, Protection of Depositors of Finance Establishment Act 1999. పూర్తి స్థాయిలో అమలు జరగడంలేదు. పోలీసు యంత్రాంగం గత ఐదు సంవత్సరాల్లో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఈ చిట్ ఫండ్ కంపెనీకి సంబంధించి ఇవన్నీ పరిష్కరించాలంటే ప్రత్యేక కోర్టులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాల్సిన అవసరముంది. ఎందుకంటే పోలింగ్ జరుగుతున్న రోజున తెలుగుదేశం ప్రభుత్వం ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నియమించింది. ఆయన డిపాజిట్‌దారుల తరఫున మాట్లాడవలసింది పోయి ఎవరైతే ఎగ్గొట్టారో వారి తరఫున మాట్లాడుతూ, దానిని ఇంకా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు ఈ సమస్యను పరిష్కరిస్తారని మూడువేల మంది డిపాజిట్‌దార్లు చాలా ఆశతో ఉన్నారు. హైలెవల్ ఆఫీసర్‌తో ఒక కమిటీ వేసి ఇమ్మిడియట్‌గా ఆ సమస్యను పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT.MEKATHOTI SUCHARITHA): అధ్యక్షా, విజయవాడకు చెందిన కందూరి ఉమామహేశ్వరుడు అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి 1997వ సంవత్సరంలో ఉమా ఫైనాన్స్ పేరుతో విజయవాడలో ఒక చిట్ ఫండ్ కంపెనీని ప్రారంభించారు. వారు 2002 సంవత్సరంలో చిట్ ఫండ్ యాక్టు ప్రకారం రెండు కంపెనీలను రిజిస్టర్ చేయించారు. 2006లో కూడా ఒక కంపెనీని రిజిస్టర్ చేయించడం జరిగింది. ఈ కంపెనీ ద్వారా వ్యాపారం చేస్తూ చిట్టీల రూపంలో 2150మంది నుంచి 74,85,113 రూపాయలు వసూలు చేయడం జరిగింది. కంపెనీ తిరిగి డిపాజిట్‌దారులకు చెల్లించకపోవడంతో 2010వ సంవత్సరంలో అతనిపైన విజయవాడ సిటీలోని సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగింది.

మ. 12.20

ఆ కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి దర్యాప్తు చేసి రూ.5,57,41,972 విలువ చేసే ఆస్తులను గుర్తించి జతపరచడమైనది. ఆ ఆస్తులను వేలం వెయ్యడానికి పోలీసులు సంబంధిత కోర్టులో పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. కోర్టు నుండి ఉత్తర్వులు రాగానే ఆ ఆస్తులను వేలం వేసి ఆ డబ్బులను నష్టపోయిన సభ్యులకు పంపిణీ చెయ్యడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో భాగంగా కోర్టు దీనిని ఈ నెల 27వ తారీఖుకు వాయిదా వేసింది.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU): అధ్యక్షా, 10 సంవత్సరాల నుంచి కేసు జరుగుతుంది. దీనిపై రెండు జీవోలు ఇవ్వడం జరిగింది. ఈ ఐదు సంవత్సరాలు దీని గురించి పట్టించుకోలేదు. జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరవాత దీనిని కొద్దిగా సీరియస్‌గా తీసుకోమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే దాంట్లో డబ్బులు కట్టినవారంతా 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దాదాపుగా వారిలో 300 మంది చనిపోవడం జరిగింది. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. ఈ ఇష్యూని మనం సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కొత్త పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నియమించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఈ ప్రభుత్వం తొలగిస్తే, వాళ్లు హైకోర్టుకు వెళ్లి మేమే కంటిన్యూ అవ్వాలని చెబుతున్నారు. ఎవరైతే డబ్బులు ఎగ్గొట్టారో వాళ్లతో కొల్యూడ్ అయిపోతున్నారు. కాబట్టి ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి. చిట్‌ఫండ్ కంపెనీ నుంచి, పోలీసు శాఖనుంచి, ప్రభుత్వం నుంచి సీనియర్ ఆఫీసర్లతో కమిటీ వేయ్యాలని నా విజ్ఞప్తి. ఎందుకంటే ఇది రూ.100కోట్ల స్కామ్. 3000మంది డిపాజిటర్లు ఉన్నారు. పది సంవత్సరాలు అయిపోయింది. రెండు జీవోలు ఇచ్చినప్పటికీ కూడా ఒక్కడుగు కూడా ముందుకు పడడం లేదు. దీనిని కొంచెం సీరియస్‌గా తీసుకుని వాళ్లందరినీ కూడా రక్షించాలని మీ ద్వారా హోంమంత్రిగారిని కోరుతున్నాను. దానిని కొంతమంది కావాలని ముందుకు రాకుండా గత ప్రభుత్వ హయాంలో అయితే ఒక మంత్రిగారు దానిని కొట్టేయ్యాలని కూడా చూశారు. వివరాలలోకి నేను వెళ్లడం లేదు. కానీ సమస్యను సానుకూలంగా పరిష్కరించవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది కాబట్టి హోంమంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకుని ఒక కమిటీ వేసి దానిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి వారి ఆస్తులను బహిరంగ వేలం వేసి డిపాజిటర్లకు అందివ్వాలని కోరుతున్నాను. కొంతమంది అడ్డుకోవడానికి కోర్టులకు వెళుతున్నారు. ప్రత్యేక న్యాయస్థానంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించి వెంటనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA): సభ్యులు చెప్పిన సలహాలు స్వీకరించి ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నియమించి సత్వరం ఈ కేసు పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలాగా చూస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాం.

MR.SPEAKER: Short Notice Question no.105(70-A) is deemed to have been answered.

SNQ.No.105 (70-A)

SRI KATASANI RAMABHUPAL REDDY, MLA.

WILL THE MINISTER FOR IRRIGATION (WATER RESOURCES DEPARTMENT) BE PLEASED TO STATE:

a). Whether any jobs have been provide to the persons who lost their lands for the construction of Srisailam Project:

b). If not, the reasons therefore; and

c). Whether there is any proposal to regularize the service of those persons who have been provided with temporary jobs for loosing their lands for Srisailam Project?

HON'BLE MINISTER FOR WATER RESOURCES (P.ANIL KUMAR)

a). Yes Sir.

50% of vacancies meant for direct recruitment in the cadre of Junior Assistant / Typists and the cadre below are beieng filled with eligible displaced persons /their dependents in terms of G.O.Ms.NO.98, Irrigation I &CAD (Project Wing), Department dated:15.04.1986 and G.O.MS.No.735, Irrigation & CAD (PW-R&R-A2) Department , dated 20.12.2011

b). Does not arise.

c). No such proposals.

MR.SPEAKER: Paper included in the agenda is deemed to have been laid on the Table of the House.

PAPER LAID

"A copy of the Statement on Quarterly Review of the Trends in receipts and expenditure in relation to the budget at the end of the second quarter of Financial Year 2019-20 as required under Section 11(1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005."

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, సభ ప్రారంభం నుంచి మనం రోజు చూస్తున్నాం. ప్రతిరోజు ప్రతిపక్షం వారు సభను తప్పుదోవ పట్టించడం, తప్పుడు డేటా ఇవ్వడంతో మేము ఈరోజు ప్రివిలేజ్ మోషన్ మూవ్ చెయ్యాలనుకుంటున్నాం. Sir, under Rule 169 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I would like to give a notice of privilege against Sri K. Atchannaidu, MLA for misconduct and contempt of the House. While speaking on the Floor of the House on 16.12.2019 Sri K. Atchannaidu, MLA has again and again quoted wrong figures thereby attempted to mislead the House which amounts to contempt of the House. The speeches of Sri K. Atchannaidu are inconsistent with the dignity of the House. I therefore, request you to refer the matter to the Committee of Privileges.

MR.SPEAKER: I am referring this matter to the Committee of Privileges.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) : అధ్యక్షా, బయట జరిగిన అంశాలపై కూడా తమరిని అడిగాం. Is it referred to Ethics Committee?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): శ్రీకాంత్‌రెడ్డిగారూ, దానిపై చర్చ జరుగుతున్నప్పుడే I have announced that it is going to be referred to Ethics Committee. మళ్లీ మీరు అడిగారు. నేను

అదే చెబుతున్నాను. గేటు దగ్గర జరిగిన మొత్తం ఎపిసోడ్‌కి సంబంధించి that has been referred to the Ethics Committee.

వాయిదా తీర్మానం

పోలవరం సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం చెయ్యాలని, గోదావరి, పెన్నా నదుల అనుసంధానం గురించి ఏలూరి సాంబశివరావుగారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించమైనది.

Now, Tea break for 15minutes.

(Then the House adjourned at 12.25 P.M.)

మ.1.20

(THE HOUSE RE-ASSEMBLED AT 1-20PM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

MR.SPEAKER: Now Zero Hour. Jaradoddi Sudhakar. జీరో అవర్ తరవాత కేపిటల్ మీద లఘు చర్చ ఉంది కాబట్టి తొందరగా పూర్తి చేయాలి.

శ్రీ జరదొడ్డి సుధాకర్ (SRI JARADODDI SUDHAKAR)(కోడుమూరు): అధ్యక్షా, నా పేరు డా.జరదొడ్డి సుధాకర్. మొట్టమొదటగా నాకు ఈ సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నన్ను చూడకుండానే నన్ను కోడుమూరు నుంచి పోటీ చేపించి గెలిపించిన మా జగనన్నగారికి, మా కోడుమూరు ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా కోడుమూరు నియోజకవర్గంలో దాదాపు 20సంవత్సరాలనుంచి అభివృద్ధి అసలు జరగలేదు. మా కోడుమూరు నియోజకవర్గంలో వర్గపోరు చాలా ఎక్కువగా ఉండడంవలన మా నియోజకవర్గంలో అభివృద్ధి చాలా కుంటుపడుతున్నది. మా నియోజకవర్గం కర్నూలుకు బాగా దగ్గరగా ఉన్నా కూడా అభివృద్ధి జరగలేదు. మా నియోజకవర్గంలో ఐటిఐ కాలేజి, డిగ్రీ కాలేజీ కూడా లేదు. మా నియోజకవర్గం చుట్టూ నీరున్నా కూడా మాకు తాగడానికి నీరు లేదు. సుంకేశుల డ్యామ్, గాజులదిన్నె ప్రాజెక్టు ఉన్నా, హంద్రీ, తుంగభద్ర నదులున్నా కూడా మా నియోజకవర్గంలో తాగడానికి నీరు లేదు. కానీ జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరవాత కర్నూలు జిల్లాలో రూ.750కోట్లతో వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి అందరికీ తాగునీరు ఇస్తున్నారు. ఈ అవకాశం కల్పించిన మీకు, జగనన్నగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పాముల పుష్పశ్రీవాణి (SMT.PAMULA PUSHPA SREEVANI): అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి (నాని) (SRI GANGULA BRIJENDRA REDDY)(NANI)(ఆళ్ళగడ్డ): అధ్యక్షా, మొట్టమొదటగా ఈ శాసనసభలో మాట్లాడేందుకు అవకాశం

కల్పించిన మీకు, ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆళ్లగడ్డ నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయంమీద ఆధారపడిన ప్రాంతం. ఒకపక్క తెలుగుగంగ కెనాల్ మరోపక్క కెసి కెనాల్ మీద నియోజకవర్గ ప్రజలు ఆధాపడి జీవిస్తున్నారు. ఒక్క పరిశ్రమ కూడా మా నియోజకవర్గంలో లేదు. మా నియోజకవర్గానికి ఒకపక్క రిజర్వ్ ఫారెస్ట్ ఉంది. నియోజకవర్గంలోని ప్రజలందరికీ వ్యవసాయమే జీవనాధారం. గత అయిదు సంవత్సరాలుగా వర్షాలు కురవక మా ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులుపడ్డారు. కానీ ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిశాయి. మా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ కెనాల్ కింద 75వేల ఎకరాలు ఆయకట్టు, కెసి కెనాల్ కింద 67వేల ఎకరాల ఆయకట్టు ఉంది. తెలుగుగంగ కాలువల సామర్థ్యం 5000క్యూసెక్యులు కాగా కేవలం 3000 క్యూసెక్యులు మాత్రమే ప్రవహిస్తుంది. గతంలో కాంట్రాక్టు తీసుకున్న సంస్థ 80శాతం పని మాత్రమే పూర్తి చేసి 20శాతం పనులు వదలివేసినది. ఇప్పటికి కూడా ఆ కాంట్రాక్టు క్లోజ్ చేయకపోవడంతో ఆ మిగిలిన పనులు పూర్తి చేయడానికి కొత్త కాంట్రాక్టరు రావడంలేదు. మీద్వారా ఈసభ దృష్టికి తీసుకువస్తున్నందున రాబోయే కాలంలో వెంటనే సంబంధిత కాంట్రాక్టరుపై తగిన చర్యలు తీసుకొని ఆ కాంట్రాక్టును క్లోజ్ చేసి మిగిలిన లైనింగ్ పనులకు కూడా టెండర్ పిలిచి పూర్తి చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాముల పుష్పశ్రీవాణి(SMT.PAMULA PUSHPA SREEVANI): అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ జ్యోతుల చంటిబాబు (SRI JYOTHULA CHANTI BABU)(జగ్గంపేట):అధ్యక్షా, మా జగ్గంపేట నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతమని గత సభలో కూడా చెప్పాను. ఏలేరు రైట్ మెయిన్ కెనాల్ గురించి గతంలో కూడా ప్రస్తావించాను. ఏలేరు కుడి కాలువను తవ్వడంద్వారా తక్కువ ఖర్చుతో గ్రావిటీద్వారా సుమారుగా 15వేల నుంచి 18వేల ఎకరాలు సాగయ్యే పరిస్థితి ఉంటుందని మీద్వారా గౌరవ నీటిపారుదల శాఖ మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఏలేరు ప్రాజెక్టులో రెండో దశలో ఆధునీకరణ పనులు చేపట్టనందువలన అక్కడి రైతాంగం నష్టపోయే పరిస్థితులున్నాయి. జగ్గంపేట నియోజకవర్గంలో 16వ జాతీయ రహదారి 25 కి.మీ. దూరం నాలుగు మండలాలను కవర్ చేస్తున్నది. జాతీయ రహదారి 16కు ఆనుకొని ఉన్న ప్రాంతం. తూర్పుగోదావరి జిల్లా కేంద్రానికి అదే విధంగా ఏజెన్సీ ప్రాంతానికి సుమారు 150కి.మీ. దూరంలో ఉన్నది జగ్గంపేట. అదే విధంగా రాజమండ్రి-తుని మధ్య కూడా అంతే దూరం ఉంటుంది. ఈ నాలుగు ప్రదేశాలకు మధ్య ఉండే జగ్గంపేటలో ఏరియా ఆసుపత్రిని మంజూరు చేయాలని మీద్వారా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. వ్యాధిగ్రస్తులు ఆసుపత్రులకు వెళ్లడానికి, రహదారి ప్రమాదాలలో గాయాలపడినవారికి సత్వర చికిత్స అందించడానికి జగ్గంపేటలో ఏరియా ఆసుపత్రిని మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే నేను వైద్య ఆరోగ్య శాఖ ఉపముఖ్యమంత్రిగారికి, సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఏరియా ఆసుపత్రిని జగ్గంపేటలో

ఏర్పాటుచేయవలసిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, వైద్య ఆరోగ్య శాఖ ఉపముఖ్యమంత్రిగారిని మీద్వారా మరోసారి కోరుతున్నాను.

శ్రీ పాముల పుష్పశ్రీవాణి (SMT.PAMULA PUSHPA SREEVANI) : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

(గౌరవసభాపతి అలజంగి జోగారావుగారిని పిలవగా వారు సభలో లేరు)

శ్రీ కొక్కిలిగడ్డ రక్షణ నిధి (SRI KOKKILIGADDA RAKSHANA NIDHI)(తిరువూరు): అధ్యక్షా, మా తిరువూరు నియోజకవర్గం గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నేను ఈసభకు రెండోసారి ఎన్నికయ్యాను. గత అయిదు సంవత్సరాలలో అప్పటి అధికారపక్షం కనీసం నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మా నియోజకవర్గంలోని నూతిపాడులో 2006లో రైతులకోసం ఎత్తిపోతల పథకం ప్రారంభించి విస్సన్నపేట మండలంలోని రైతులందరికీ నీరందించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారికే దక్కింది. కానీ నూతిపాడు ఎత్తిపోతల పథకం మూతపడడంతో గతంలో కూడా ఇదే సభలో రెండు మూడు సార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది. కానీ గత ప్రభుత్వం వాటి గురించి ఎపుడూ పట్టించుకోలేదు.

మ.1.30

అధ్యక్షా, మీద్వారా నేను గౌరవ మంత్రి గారిని, గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఆరోజున రాజశేఖర్ రెడ్డి గారు పెట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాబట్టి మరలా నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. 2006లో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా తెల్లదేవరపల్లి పైలట్ ప్రాజెక్టు కట్టడం జరిగింది. 150 ఎకరాలు వాటర్ స్టోరేజీ కింద తీసుకుని పైపులైన్లు, ట్యాంకు కట్టడం జరిగింది. అది నిరుపయోగంగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. అక్కడున్న ప్రజలకు కూడా హామీ ఇచ్చారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు మళ్లీ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా వస్తారు తప్పకుండా ఈ పైలట్ ప్రాజెక్టును పూర్తి చేసి దానిద్వారా స్టోరేజీ చేసి నీళ్లిస్తామని ఆరోజు చెప్పడం జరిగింది.

అధ్యక్షా, 2007లో తుపాన్లు వచ్చినప్పుడు గంపలగూడెం మండలంలో కట్లేరు అనే వాగుమీద బ్రిడ్జి వర్షానికి కొట్టుకుపోయింది. అది కొట్టుకుపోగానే ఆనాటి నీటిపారుదల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గారు అక్కడకు రావడం కూడా జరిగింది. అప్పుడు మేము కూడా వెళ్లాము. ఆ దారి గంపలగూడెం మండలానికి మెయిన్ దారి. అప్పట్లో ఆరేడు సార్లు నేను కలిసి అర్జీలు ఇవ్వడం జరిగింది. కానీ ఆ బ్రిడ్జిని ఇంత వరకూ పట్టించుకోలేదు. నేను కోరేది ఒకటే. ఆ మండలం వెళ్లాలంటే అది హెడ్‌క్వార్టర్‌కు దారి కాబట్టి తప్పకుండా ఆ బ్రిడ్జిని మంజూరు చేయాలని గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, మా మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశాము. 80

శాతం మంది రైతులందరూ ఆ కేంద్రానికి పత్తిని తీసుకొస్తున్నారు. కానీ చిన్న సమస్య ఏమిటంటే అక్కడ ఇ-క్రాప్‌లో నమోదైనటు వంటి రైతుల పేర్లు అగ్రికల్చర్ ఆఫీసు లిస్టులో ఉన్నాయి. కానీ మార్కెట్ యార్డులో ఆ లిస్టులో పేర్లు కొన్ని రావడం లేదు. రైతులు కొద్దిగా ఇబ్బందిపడుతున్నారు. ఎందుకంటే రైతులందరికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా మంచి రేటు ఇస్తున్నది. రూ.5550 గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది. కాబట్టి అందరూ ఎక్కువ తీసుకు వస్తున్నారు. కొద్దిమంది రైతులు ఇ-క్రాప్ నమోదు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారు. దానిని సరిచేయాలని మీద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ (SRI PONNADA VENKATA SATISH KUMAR): ధన్యవాదాలు అధ్యక్షా . కోనసీమలో ఉన్న కొబ్బరి రైతాంగానికి సంబంధించి చెబుతున్నాను. కొబ్బరి పరిశ్రమ మీద ఆధారపడిన కార్మికులు సుమారు కోనసీమలో 50,000 మంది ఉన్నారు. మన ప్రభుత్వం, మన ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు అన్ని వర్గాలకు మేలు చేసే గొప్ప కార్యక్రమాలను చేస్తున్నారు. అందులో భాగంగానే చేతివృత్తుల వాళ్లకు మన ప్రభుత్వం చేనేత కార్మికులకు, మత్స్యకారులకు, కల్లుగీత కార్మికులకు, 50 సంవత్సరాలకే వాళ్లకు పింఛను ఇవ్వడం జరుగుతుంది. మీద్వారా నేను తెలియచేసేది ఏమిటంటే సుమారు 50,000 మంది కొబ్బరి పరిశ్రమ మీద ఆధారపడిన ఒలుపు కార్మికులు, కొబ్బరి దింపు కార్మికులకు 50 సంవత్సరాలు వచ్చేసరికే అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దయవుంచి మన ప్రియతమ ముఖ్యమంత్రి పెద్ద మనసు చేసుకుని చేతివృత్తుల వాళ్లకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, మత్స్యకారులకు ఏరకంగా అయితే 50 సంవత్సరాలకే పింఛను ఇస్తున్నారో ఆ రకంగానే కొబ్బరి పరిశ్రమ మీద ఆధారపడిన కార్మికులకు కూడా పింఛను ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి(SMT.PAMULA PUSHPA SRIVANI): సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

డా. సతి సూర్యనారాయణ రెడ్డి(DR. SATHI SURYANARAYANA REDDY)(అనపర్తి): అధ్యక్షా, ఈరోజున మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, మా ముఖ్యమంత్రి గారికి, మా అనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలను తెలియచేస్తున్నాను. ముఖ్యంగా రాజమండ్రి నుంచి కాకినాడ వెళ్లే ప్రధాన రహదారిలో జిల్లాలోనే అతి ముఖ్యమైన రహదారి కెనాల్ రోడ్డు. ఆ రోడ్డు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వ్యక్తి

ఆధ్వర్యంలో నడిచే ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వడం సుమారు రూ.230 కోట్ల వ్యయంతో ఆరోడ్డు నిర్మించడానికి వాళ్లకు అవకాశం ఇచ్చినా రూ.30 కోట్లు వాళ్లు డ్రా చేసుకున్నా ఆ పనులు అర్థాంతరంగా నిలిపివేయడం జరిగింది. ప్రజలు అనేక కష్టాలు పడుతుంటే గతంలో వేలాదిమందితో మేము సుమారు 14 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగింది. అప్పుడు మా ఆందోళన వలన తెలుగుదేశం పార్టీ ప్యాచ్ వర్క్ మాత్రమే చేసింది. కానీ ఈరోజుకు కూడా నిర్మాణం పూర్తి కాలేదు కాబట్టి మీద్వారా ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. తక్షణమే దానికి నిధులు కేటాయించి ఆ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. ఇది సుమారు ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు, మూడు పార్లమెంటు నియోజక వర్గాలకు కనెక్టింగ్ రోడ్డు కాబట్టి తక్షణమే దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని నిర్మాణానికి సహకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

శ్రీ అన్నంరెడ్డి అదీప్‌రాజ్(SRI ANNAMREDDY ADEEP RAJ) (పెందుర్తి): ధన్యవాదాలు అధ్యక్షా. నిజంగా ఈరోజు ఇప్పటికైనా అవకాశం వచ్చింది చాలా సంతోషం. ఎందుకంటే రోజూ మీ టేబుల్ మీద చూసుకుంటే నావే ఎక్కువ స్లిప్స్ ఉంటాయి. రోజూ అవకాశం కల్పించమని అడగడం, రోజూ వీళ్ల గోల వలన ఏరోజూ జీరో అవర్ జరిగిన పరిస్థితి లేదు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

గోల చేసిందెవరో అందరికీ తెలుసండీ. అందరూ చూస్తున్నారు.

అధ్యక్షా, మొన్న చూశాను. ఉల్లిపాయల రేట్లు పెరిగాయని ఉల్లిపాయల దండలు, ఇసుక రేట్లు పెరిగితే ఇసుక దండలు వేసుకు వచ్చారు. వీళైతే ఒకసారి నేను జగన్మోహన్ రెడ్డి గారిని చెప్పుల ధరలు పెంచమని కోరుతున్నాను. పెట్రోల్ ధరలు, చెప్పుల ధరలు పెంచితే అవి కూడా వేసుకు వస్తారేమో ఒకసారి చూద్దాం.

(ఏవైనా వేసుకుంటాము అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

వేసుకుంటారు వారికేమీ లేదు. అధ్యక్షా, అచ్చెన్నాయుడు గారు నిన్న మద్యం మీద మాట్లాడారు. వాళ్ల వియ్యంకులు గారి అబ్బాయి బండారు సత్యనారాయణమూర్తి గారి కొడుకు పొట్టిశ్రీరాములు గారికి ఎవరూ ఇవ్వలేనంత ఘనమైన నివాళి ఇచ్చారు. తప్పతాగి అర్ధరాత్రి రెండున్నర గంటలకు కారుతో డివైడర్‌ను ఢీకొట్టి, ఒక బైకుని ఢీకొట్టి నేరుగా పొట్టిశ్రీరాములు గారి విగ్రహాన్ని ఢీకొట్టినంత గొప్ప నివాళి ఎవరూ ఇవ్వరు. అటువంటి వ్యక్తులు మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం గురించి ఈరోజు నేను మాట్లాడదలచుకున్నాను. దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డి గారు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అనే ఒక మహత్తరమైన ప్రాజెక్టుకు

తేది.21.02.2009న సబ్బవరంలో శంకుస్థాపన చేయడం జరిగింది. పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలంలో అయ్యన్నపాలెం గ్రామంలో భూదేవి చెరువుని ఒక రిజర్వాయర్‌గా చేసి కొన్ని లక్షల ఎకరాలకు, తాగునీరు, సాగునీరు అందించే కార్యక్రమం చేశారు. ముఖ్యంగా దీని వలన విశాఖపట్టణం జిల్లాలో 3,21,000 ఎకరాలకు, విజయనగరం జిల్లాలో 3,94,000 ఎకరాలకు, శ్రీకాకుళం జిల్లాలో 85 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలి. అంతేకుండా సుమారు 1200 గ్రామాలకు తాగునీరు అందించాలి. పరిశ్రమలకు ఒక శాతం నీరు అందించాలన్న ఉద్దేశంతో ఒక మంచి కార్యక్రమానికి ఆవేళ శంకుస్థాపన చేయడం జరిగింది. అంతేకాదు, ఆరోజు రూ.7214 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. కానీ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మరణించిన తరవాత పూర్తిగా ఆ కార్యక్రమాన్ని పక్కనబెట్టి పబ్లిసిటీ కోసం చంద్రబాబు నాయుడు గారు అదే ప్రాజెక్టుని ఈసారి సబ్బవరంలో కాకుండా చోడవరంలో శంకుస్థాపన చేయడం జరిగింది. పోయినసారి ఒక ఉదాహరణ చెప్పాను. గతంలో కూడా ఒక ఉదాహరణ చెప్పాను. యమలీల సినిమాలో ఒక డైలాగుంది. చెల్లికి జరగాలి పెళ్లి మళ్లీ మళ్లీ అని అంటారు. అదేవిధంగా ఎన్నిసార్లు ఒకే ప్రాజెక్టును పబ్లిసిటీ కోసం, మీడియా కోసం శంకుస్థాపన చేస్తారో నాకైతే తెలియదు. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరేది ఒకటే. ఇది ఒక పెద్ద ప్రాజెక్టు. కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు, కొన్ని గ్రామాలకు తాగునీరు అందించే కార్యక్రమం. దీనిని చేపట్టడం ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు కలగా భావించారు. ఈ ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

మ. 1.40

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALA NAIDU)(బొబ్బిలి): ధన్యవాదాలు అధ్యక్షా చాలా ప్రధానమైన రెండు సమస్యలను తమరి ద్వారా సభ దృష్టికి తీసుకొస్తాను. అందులో దివంగతనేత కీర్తిశేషులు శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు తోటపల్లి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశారు. అది తమరి జిల్లాకు కూడా వస్తుంది మీకు తెలుసు. గత అయిదు సంవత్సరాల కాలంలో ఉన్న 10 శాతం పనులలో పిల్ల కాలువలను కూడా పూర్తి చేయలేదు. అందులో నా నియోజకవర్గంలో ఒక్క పిల్ల కాలువకు సంబంధించిన పనులను కూడా చేపట్టలేదు. సత్వరమే ఇరిగేషన్‌శాఖ మంత్రి గారు మా నియోజకవర్గంలో ఉన్న 10 శాతం పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీటిని అందించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రెండో విషయమేమంటే మా బొబ్బిలిలో ఎన్‌సిఎస్ ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ నడుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.21 కోట్లు బాకీ ఉంది. ఈ సమస్యను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన తర్వాత వారు జిల్లా కలెక్టర్‌ని ఆదేశించిన తర్వాత ఆ ఫ్యాక్టరీకి ఉన్న ఆస్తులను వేలం వేసైనా

సరే ఆర్ఆర్ యాక్ట్ క్రింద ఆ డబ్బులన్నీ రైతాంగానికి ఇప్పించమని చెప్పారు. రేపు 23, 24 తేదీల్లో ఫ్యాక్టరీ భూములను వేలం వేస్తున్నారు. సత్వరమే ఆ కార్యక్రమాన్ని ఏ విధమైన జాప్యం లేకుండా రైతాంగానికి పాత బకాయిలను ఇప్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా) (SRI DADISETTI RAMALINGESWA RAO) (RAJA)(తుని): ధన్యవాదాలు అధ్యక్షా ఈ రోజు తూర్పు గోదావరి జిల్లా తుని నియోజకవర్గానికి నేను రిప్రజెంట్ చేస్తున్నాను. మా నియోజకవర్గం పేరు గొప్ప ఊరు దిబ్బలాగా ఉంటుంది. 35 సంవత్సరాల నుంచి ఒక అహంభావి చేతుల్లోపడి ఆ నియోజకవర్గం పూర్తిగా నలిగిపోయింది. రోడ్లు గానీ, ప్రజలకు కనీస వసతులు గానీ ఏమి లేకుండా 35 సంవత్సరాల పాటు ఆయన రిప్రజెంట్ చేయడం జరిగింది. ప్రతి మూడు నాలుగేళ్లకొకసారి తుని నియోజకవర్గాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. వరద వచ్చినప్పుడల్లా తాండవనది పొంగడంతో తుని పట్టణంలోని వ్యాపారులు, ప్రజలు రెండు వందల యాభైకోట్ల నుంచి మూడు వందల కోట్ల రూపాయల నష్టపోతున్నారు. రూ.30 కోట్లు ఖర్చు పెట్టి కనీసం రిటైనింగ్ వాల్‌ని కట్టించాలనే ధ్యాస కూడా లేకుండా ఇన్నాళ్లు పరిపాలన చేశారు. ఆ రిటైనింగ్ వాల్‌ని శాంక్షన్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అదే విధంగా తుని కోఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీకి పేమెంట్స్ ఇచ్చి సంవత్సరం అవుతుంది. ఆ పెండింగ్ పేమెంట్స్‌ని ఇప్పించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి(SMT.PAMULA PUSHPA SRIVANI): సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ గద్దె రామమోహన్ (SRI GADDE RAMA MOHAN) (విజయవాడ తూర్పు): అధ్యక్షా నేను ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం విజయవాడ తూర్పు నియోజకవర్గం. ఈ నియోజకవర్గం మొత్తం కూడా కృష్ణానది ఒడ్డున ఉంటుంది. మనందరికీ తెలుసు. గత నెలలో నాలుగుసార్లు వరదలు రావడం జరిగింది. అక్కడ సుమారు 25 వేల కుటుంబాలు నీట మునిగి సుమారు నెల రోజుల పాటు ఉపాధిని కోల్పోయాయి. ఆ నీళ్లలో మునిగినప్పుడు ఆ ఒంట్రుమట్టంతా ఇళ్లలో పట్టేసి అందులో వాళ్లకున్న వస్తువులన్నీ ఎందుకు పనికిరాకుండాపోవడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వమైనా ఇలాంటి వరదలు వచ్చినప్పుడు ఒక అయిదారు రోజుల లోపల వారికి నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగేది. ఈసారి ఫస్ట్ టైమ్ ఇంతవరకు వారికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. వారికి ఒక్కొక్కళ్లకు డెబ్బైవేలు, ఎనబైవేలు ఖర్చయ్యాయి. అటువంటప్పుడు కనీసం పదిహేను, ఇరవై వేలైనా నష్టపరిహారాన్ని వారికి అందించి వారిని ఆదుకోవాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనేక సార్లు రిప్రజెంట్ చేశాం, డిమాండ్ చేశాం. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్

చేస్తున్నాను. ఆ పాతికవేల కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాము.

శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD) (మైలవరం): అధ్యక్షా నాగార్జున సాగర్ ఎడమ కాలువ మీద తెలంగాణాలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని దాటి మన ఆంధ్రాకు నీళ్లు రావాలి, మైలవరం, తిరువూరు, నూజివీడు నియోజకవర్గాలకు ఆ కాలువ కెపాసిటీ 3500 క్యూసెక్కులు. కానీ సత్తుపల్లి నియోజకవర్గంలో కాలువ మధ్యలో ఆరు అడుగుల ఎత్తున నాలుగు అడ్డు గోడలను కట్టినందువల్ల నీటి ప్రవాహం ముందుకు రావడం లేదు. రెండు వేల క్యూసెక్కులకు మించి ప్రవాహాన్ని ఒదిలితే కాలవలు పొంగిపోతున్నాయి. కాబట్టి 1500 క్యూసెక్కుల నీళ్లే వదులుతున్నారు. దానివల్ల 20 రోజులు, నెల రోజుల్లో ఈ మూడు నియోజకవర్గాలకు నీళ్లొచ్చి చెరువులను నింపాల్సిన పరిస్థితుల్లో రెండు నెలలు వచ్చినా కూడా నిండని పరిస్థితి ఉంది. అదీ కాకుండా వచ్చిన ప్రెజర్ వల్ల ఏ నియోజకవర్గానికి సరిగ్గా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. ఇది ప్రశ్న రూపంలో సభ ముందుకు పంపించినా దురదృష్టవశాత్తు నా ప్రశ్న సభ ముందుకు రాలేదు. అందుకని జీరో అవర్‌లోనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను. అది అతి ముఖ్యమైన విషయం. కృష్ణా రివర్ మేనేజ్‌మెంటు బోర్డు దృష్టికి తీసుకెళ్లాలి. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న దేవినేని ఉమామహేశ్వరరావు శ్రద్ధపెట్టి ఉంటే ఆ సమస్య పరిష్కారమయ్యేది. మా మూడు నియోజకవర్గాలకు నీళ్లొచ్చేవి. కానీ దురదృష్టవశాత్తు ఆయన ఏ దశలో కూడా ప్రయత్నించలేదు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ సభ ద్వారా తీసుకొస్తున్నాను ధన్యవాదాలు.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి(SMT.PAMULA PUSHPA SRIVANI): సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ బెందాళం అశోక్ (SRI BENDALAM ASHOK)(ఇచ్ఛాపురం): అధ్యక్షా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం ఉద్దానం ప్రాంతంగా ప్రసిద్ధికెక్కిన ప్రాంతం. పచ్చని కొబ్బరి తోటలతో ఉన్న ఈ ప్రాంతం చాలా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి మీకందరికీ బాగా తెలిసిన విషయమే. నిత్యం తుపాన్లతో బాధపడుతున్న ఈ ప్రాంతం కొత్తగా ఈ రూగోస్ అనే ఒక వైరస్ వల్ల, ఒక తెల్ల దోమ అనే వైరస్ వల్ల మొత్తం జీడి మామిడిని, కొబ్బరిని కూడా పూర్తిగా నష్టం చేస్తున్న పరిస్థితి ఉంది. అసలే కిడ్నీ వ్యాధులతో నిత్యం తుపాన్లతో బాధపడుతున్న ఈ ప్రాంతానికి ఈ రోగం వల్ల విపరీతమైన తీరని నష్టం కలుగుతున్న పరిస్థితి ఉంది. కనుక దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

వార్‌ఫుటింగ్ బేసిస్‌లో గనుక చేయకపోతే తీరని నష్టం కలుగుతుంది. కాబట్టి త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

MR.SPEAKER: Now, Let us take up Short Discussion on Construction of Capital. Now, Minister for Municipal Administration will make a statement on Construction of Capital.

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా క్యాపిటల్‌కి సంబంధించి ఒక బ్రీఫ్‌నోట్‌ని తమరి ద్వారా సభ ముందు ఉంచడం జరిగింది. దయచేసి సభ్యులు దానిని పరిగణనలోకి తీసుకుని వారి అభిప్రాయాలను తెలియజేసిన తరవాత దాని మీద రెస్పాండ్ కావడం జరుగుతుంది.

మ.1.50

రాజధాని నగరం నిర్మాణంపై స్వల్ప వ్యవధి చర్చకు సంబంధించిన వివరణ

1. భూ సేకరణ, ప్రణాళిక

- రాజధాని నగరంలో 217.23 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో 25 గ్రామాలు, 29 జనావాసాలను కలిగివుంది.
- 28,518 మంది రైతుల నుండి దాదాపు 34,385 ఎకరాల భూమిని సమీకరించడమయింది.
- 2016, ఫిబ్రవరి 23వ తేదీన రాజధాని నగరం కోసం బృహత్తర ప్రణాళికను ప్రకటించడమయింది.
- 64,710 ప్లాట్లను తిరిగి ఇచ్చి వేయడం జరిగింది, ఇందులో 39,299 ప్లాట్లు రిజిస్టరు చేయబడ్డాయి.
- ఇప్పటి వరకు, 5 సంవత్సరాల కోసం అన్యూటీగా రూ.790.13 కోట్లను చెల్లించడమయింది మరియు భూమిలేని నిరుపేదలకు కుటుంబ పింఛనుగా రూ.286.45 కోట్లను చెల్లించడమయింది.

2. పనులు

- పనుల ప్రస్తుత స్థితి ఈ క్రింది విధంగా ఉంది :

	కేటగిరి	ప్రాజెక్టుల సంఖ్య	కాంట్రాక్టు విలువ (రూ. కోట్లలో)	వ్యయం (కోట్లలో)	భౌతిక పురోగతి శాతం
	వరద నిర్వహణ పనులతో పాటుగా ట్రంక్ ఇన్ ఫ్రా పనులు (320 కి.మీ రోడ్లు, సంబంధిత వినియోగాలు – నీరు, వరద నీరు, మురుగుపారుదల,	27	17372	2761	దాదాపు 14 %

	విద్యుత్తు, ఐసిటి)				
	లేఅవుట్లలో ఎల్‌పిఎస్ మౌలిక సదుపాయాలు (42,156 ఎకరాలు *)	14	14942	449	దాదాపు 2.66%
	ఎజిసి – ప్రభుత్వ భవనాలు (10 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్థలం, 9.4 మిలియన్ చదరపు అడుగుల నైవాసిక స్థలం)	11	7510	1695	దాదాపు 17.30%
	ఎజిసి – మౌలిక సదుపాయాలు (1571 ఎకరాలు) మరియు బిఆర్‌టిఎస్	2	1318	34	దాదాపు 2.67%
	ఉప మొత్తం	54	41,142	4,939	
	ఐజిసి, సచివాలయ పనులు, జ్యుడిషియల్ కాంప్లెక్స్, ఎపిసిఆర్‌డిఎ ప్రాజెక్టు కార్యాలయం, ఆధారిత మౌలిక సదుపాయాలు వంటి ఇతర పనులు	8	1028	736	ప్రాజెక్టు కార్యాలయ (~36%) జ్యుడిషియల్ కాంప్లెక్స్ (~78%) మినహాయించి పూర్తి చేయడం జరిగింది
	వెరశి మొత్తం	62	42,170	5,674	

3. **ప్రాజెక్టు ఫైనాన్సింగ్ :**

- హడ్కో నుండి రూ.1275 కోట్లు, బ్యాంకుల కన్సార్టియం నుండి రూ.2060 కోట్లు, అమరావతి బాండ్స్ నుండి రూ.2000 కోట్లు అంటే, రూ.5335 కోట్ల మొత్తాన్ని రుణాల రూపంలో సమీకరించడమయింది. అంతేగాక, 2014, ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా రూ.1500 కోట్ల గ్రాంటును కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది.

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిధులను సేకరించడానికి పూచీని ఇచ్చింది. ఎల్‌పిఎస్ పార్టిసిపెంట్లకు మరియు భూమిలేని నిరుపేద కుటుంబాలకు అన్యూటీలను మరియు పింఛన్లను చెల్లించింది.

4. భూ కేటాయింపులు :

- ప్రభుత్వ, ప్రైవేటు, ఆధ్యాత్మిక, క్రీడా, విద్యా సంస్థలతో కలుపుకొని 130 సంస్థలకు 1293 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడమయింది.
- ప్రభుత్వ పిఎస్‌యులకు రూ.4 కోట్లు, హోటళ్లకు రూ.1.5 కోట్లు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు రూ.1 కోటి, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు రూ.50 లక్షలు, ఆధ్యాత్మిక సంస్థలకు రూ.10 లక్షల వరకూ వేర్వేరు సంస్థలకు వేర్వేరు ధరలకు భూమిని కేటాయించడమయింది.
- సింగపూర్ కన్సార్టియంతో భాగస్వామ్య పద్ధతిలో 1691 ఎకరాలలో స్టార్ట్‌అప్ ఏరియా అభివృద్ధి ప్రాజెక్టు పురోగతి లేనందున పరస్పర సమ్మతి పద్ధతిపై నిలిపివేయడమయింది మరియు వర్తించే చట్టాల ప్రకారం ఎడిపి (అమరావతి అభివృద్ధి ప్రాజెక్టు) మూసివేసే ప్రక్రియ పురోగతిలో ఉంది.

5. పనులపై నిపుణుల కమిటీ :

ఇంజనీరింగ్ శాఖలో పనులు / ప్రాజెక్టుల యొక్క అమలు మరియు ప్రారంభించే కార్య విధానాన్ని పరిశీలించి, సమీక్షించడానికి ప్రభుత్వం 14-06-2019 తేదీగల జల వనరుల (సంస్కరణలు) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.295 ద్వారా నిపుణుల కమిటీని నియమించడమయింది.

6. అభివృద్ధి ప్రణాళికపై నిపుణుల కమిటీ :

ఇప్పటి వరకూ ప్రారంభించిన అభివృద్ధి ప్రణాళికల సమీక్షను చేపట్టడానికి మరియు రాజధానితో పాటు మొత్తం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం సమగ్ర అభివృద్ధి వ్యూహాలను సూచించడానికి, తదుపరి చర్యలు తీసుకోవడానికి కమిటీ మొదటి సమావేశ తేదీ నుండి ఆరు వారాలలోగా తన నివేదికను సమర్పించాలని కోరుతూ ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 13-09-2019 తేదీ గల పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (సిఆర్‌డిఏ.2) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.585 ను జారీ చేయడమయింది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADA RAO) (శ్రీకాకుళం): అధ్యక్షా, భారత రాజ్యాంగం ముఖ్యంగా కీలకమైనటువంటి నిర్ణయాలు చేసినప్పుడు ఈ దేశంలో ఆ నిర్ణయాలు ఏ ప్రాతిపదికన ఉండాలి అనే దాని గురించి Preamble లో చెబుతారు. మనది wonderful Constitution. తదుపరి పొరపాట్లు చేయడం వల్ల ఒక ప్రాంతానికి అన్యాయం చేయడమో, ఒక వర్గానికి అన్యాయం జరగడమో, కొంత మంది వ్యక్తులకు అన్యాయం జరగడమో, ఒక జాతికి ప్రమాదాలు, జరగకుండా ఉండటానికే కొన్ని మౌలిక సూత్రాలను వాళ్లు మొట్టమొదటిగానే Preamble లో చెప్పారు. మన రాజ్యాంగం చూస్తే Justice, Social, Economic and Political ముఖ్యంగా Equality of status and opportunity. ఇవి కులాలకు, మతాలకు, వర్గాలకు వీటన్నింటికి భిన్నంగా న్యాయం జరగాల్సిన అవసరం ఉంది. క్రొత్త రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో రాజధాని నిర్మాణం చేసుకుంటామన్నప్పుడు రాజ్యాంగంలో సూచించినటువంటి varying principles ని ignore చేయడానికి వీలు లేదు. రాజధాని అనేది ఒక ముఖ్యమైనటువంటి నిర్ణయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత మనం ఒక క్రొత్త రాజధాని నిర్మాణం కోసం ఏమి చేయాలనే ప్రయత్నం సరిగ్గా జరగనందున రాష్ట్ర ప్రజలందరిలో అసంతృప్తి, ఆవేదన ఉంది. రాజకీయ పార్టీలో మేధావులతో బాటు అన్ని వర్గాల ప్రజల్లో ఆవేదనకు దారి తీసింది. ఇవాళ రాజధాని నిర్మాణానికి సంబంధించి ఒక సమగ్రమైన చర్చకు అవకాశం దొరికింది. నాకు కూడా ఒక పౌరుడిగా, ఇప్పుడొక రాజకీయ పార్టీకి ప్రతినిధిగా, ఒక సీనియర్ లెజిస్లేటర్‌గా అవకాశం దొరికింది. నాకు కూడా అనేక అంశాల మీద చాలా ఆవేదన ఉండేది. అది ఎక్కడ వ్యక్తం చేయాలి, ఎలా చెప్పాలి, ఎవరికి చెప్పాలి? కానీ ఎప్పుడూ చెప్పడానికి అవకాశం లభించలేదు. ఎప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రపంచంలోనే గొప్ప రాజధాని అయిపోతుందని ప్రతిపక్షనాయకుడు అనుకుంటాడే తప్ప చెప్పుకోవడానికి అసలు అవకాశమే ఎవరికీ ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ ఉంది, బి.జె.పి. ఉంది, అదేదో క్రొత్తగా జనసేన అనే రాజకీయ పార్టీ క్రొత్తగా వచ్చింది. ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు ఈ దేశంలో చాలా కాలంగా ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉండేది. ఎప్పుడైనా వాళ్లను పిలిచి మాట్లాడటం కూడా జరగలేదు. అసెంబ్లీలో ఆయా పార్టీలకు రెప్రజెంటేషన్ లేకపోవచ్చు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలతో, పౌరులతో, కార్యకర్తలతో, అనేక అభిప్రాయాలతో, భావజాలలతో ఉన్నటువంటి రాజకీయ పార్టీలను ఏనాడైనా

పిలిచారా అంటే పిలువలేదు. అందుకే మాలాంటి వాళ్లకు అవకాశం రాలేదు. శాసనసభలో ఎప్పుడైనా చర్చించారా అంటే లేదు. కానీ ఎందుకిలా జరిగిందని ఆలోచించినప్పుడు ఏదో పెద్ద ప్రమాదానికి దారితీయబోతోందని నాలాంటి వాళ్లు భావించారు. ఇక అప్పటినుంచి జరుగుతున్నటువంటి **connectivity** ఉన్నటువంటి **events** ను చూసినప్పుడు నాకు అప్పుడే స్పష్టమైన ఒక అవగాహన వచ్చింది. ఇదొక పెద్ద ప్రమాదం, దోపిడీకి రంగం సిద్ధం చేయబడ్డది అనిపించింది. దీంట్లో ఎన్ని చట్టాలు అడ్డు వచ్చినా, ఎన్ని ఎదురొచ్చినా, ఎన్ని వ్యవస్థలనైనా మార్పు చేయడానికి సిద్ధపడతారు అని అప్పుడే నాకు తెలిసింది. అయితే ఎవరు వింటారు. వారం రోజులకొకసారి ఒక బొమ్మ చూపిస్తారు. టి.వి.లో కనబడుతుంది బొమ్మ. రాజధాని నగరంలో **150** అంతస్తుల భవన కట్టడాలు జరిగినట్టుగా, లేళ్లు పరుగెడుతున్నట్టుగా, హంసలు నీటిలో ఈదుతున్నట్టుగా, ప్రపంచంలో ఇదంతా ఇక్కడే ఉన్నట్టుగా టి.వి.ల్లో బొమ్మలు చూపించారు. దాని వల్ల ఏమవుతుందంటే, ఎవరైనా మాట్లాడితే వీడు రాజధానికి వ్యతిరేకం, దుర్మార్గుడిలాగా ఉన్నాడని ఎవరైనా అనుకుంటారేమోననే భయపడేవాళ్లు కొంత మంది ఉన్నారు. రాజధాని నగరం వచ్చేసింది, వచ్చిందని అనుకునేవాళ్లు కొంతమంది. ఏదీ లేకుండానే కాలం జరిగింది. పది సంవత్సరాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ఉంది. **Reorganization Act** లో ఉమ్మడి రాజధాని నగరంగా హైదరాబాద్ నగరాన్ని పెట్టారు. ఉమ్మడి రాజధాని ఉండగా మనం వదిలేసి వచ్చాం. కానీ ఎందుకు వచ్చాం? నేనెవరినీ తప్పు పట్టను గానీ ఏదో ఒక కారణం వలన వచ్చేశాం. వస్తే పది సంవత్సరాలు ఉపయోగించుకోవల్సిన క్యాపిటల్ సిటీని ఉపయోగించుకోలేదు. ఇక్కడకు వస్తే అమరావతి అనే ఒక బూచిని చూపించారు. కానీ ఎక్కడో అమరావతి అనేది తెలియటం లేదు. చివరకు ఏమైంది, రాష్ట్రం విడిపోయి ఆరు సంవత్సరాలైనప్పటికీ కూడా రాజధాని నగరమనేదేది లేకుండానే కాలక్షేపం చేయడం జరుగుతోంది. **Literal** గా చెప్పాలంటే ఇవాళ్టి వరకు రాజధాని అనేదే ఈ రాష్ట్రానికి లేదు. విజ్ఞతతో కూడిన నిర్ణయం జరగలేదు. అది తప్పే కదా! ఏ ప్రయోజనం కోసం వారు ఇలా వచ్చారు? వారి ఒక్కరిదా ఈ నిర్ణయం? ఇది తప్పు కాదా? సమగ్రమైన క్యాపిటల్ నిర్మాణం చేసుకోవడానికి పది సంవత్సరాల సమయం ఉంది. ప్రజలతో మాట్లాడి, భాగస్వాములందరితో మాట్లాడి ఒక నిర్ణయాన్ని సరిగ్గా తీసుకుని అమలుచేయడంలో తప్పేముంది? అందులో తప్పేమి కనబడింది? అది ఎవరిని ఇబ్బంది పెట్టే చర్య? అటువంటి నిర్ణయం తీసుకున్నటువంటి గౌరవ ఆనాటి ముఖ్యమంత్రి గారు అనుభవం ఉన్నవారే, దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా చేశారు, ప్రతిపక్ష నాయకుడిగా చేశారు, రాజకీయ పార్టీని నడిపారు. వారు విజ్ఞతతో చేసుకున్న నిర్ణయంలాగా ఇది అనిపిస్తుందా? దబాయించారు. సరే, వారికున్నటువంటి సపోర్ట్‌తో వారు దబాయించారు గానీ అది తప్పుకాదా? నాలాంటోడు వస్తే ఎక్కడుండాలి? ఎక్కడ ఏ ప్రభుత్వ కార్యాలయం ఉందో తెలియదు. ఐదు సంవత్సరాల కాలం ఇలాగే సమయం గడిచిపోయింది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంది. నేనొక మూడు లక్షల మంది ప్రజలకు రెప్రజెంటేటివ్‌గా వస్తే ఏ కాగితం ఎక్కడ ఇవ్వాలో తెలియనటువంటి పరిస్థితుల్లో రాజధాని ఉందే, ఇది అవసరమా? రాజధాని వ్యవహారం ఐదు సంవత్సరాలకు తెగే వ్యవహారమని మీరు అనుకున్నారా? అలా జరగదే. వారి నిర్ణయం తప్పుకాదా? వారికి విజ్ఞత

ఎక్కడుందని నేను అంటున్నాను. విజ్ఞతతో చేసినట్టుగా ప్రచారం చేశారు తప్ప విజ్ఞత లేదు. అది విజ్ఞతతో చేసిన నిర్ణయం కాదు. ఏ డైరెక్టరేట్ ఎక్కడుందో, ఏ కమీషనరేట్ ఎక్కడుందో ఈ రోజు వరకు నాకు తెలియదు. ఏ ప్రభుత్వ కార్యాలయం ఏ ప్రాంతంలో ఉందనే విషయం నాకు ఇప్పటికీ తెలియదు. చెల్లాచెదురుగా పడిన ప్రభుత్వ కార్యాలయాలను కనుక్కుని వెళ్లి ప్రజల తరఫున ఏదైనా చేద్దామంటే చేయలేని పరిస్థితిలో నేనున్నాను. వారిది కరెక్టు నిర్ణయం కాదు. కానీ నిర్ణయం చేశారు. అయితే దీన్ని రివైజ్ చేయడం కోసం చాలా అంశాలను నేను స్టడీ చేసినప్పుడు పునర్విభజన చట్టంలో చాలా ఎక్స్‌పర్ట్స్‌తో కమిటీని ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్ర ప్రజలందరూ ఈ డిబేట్ ద్వారా తెలుసుకోవల్సిన అవసరం ఉంది. పరిపాలకుడు ఎప్పుడైనా ఆలోచించాల్సింది ఒకటే. ఏమి అక్కర్లేదు. తను అప్లై చేయనక్కర్లేదు. మేధావులతో ఇస్తున్నటువంటి సలహాలను, ఆ కమిటీ ఇచ్చిన సూచనలను ఫాలో అయితే సక్సెస్‌ఫుల్‌గా జరిగిపోతుంది. దానికి పెద్ద ప్రచారం అక్కర్లేదు. ఆరు మాసాల్లో రాజధాని ఏర్పాటు విషయమై ఒక రిపోర్ట్ ఇవ్వమని శివరామకృష్ణన్ కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆ కమిటీలో ఎవరున్నారు? Sri K.C. Sivaramakrishnan, Retd. IAS, Former Secretary, Urban Development and Chairman of the Centre for Policy Research, New Delhi అనుభవజ్ఞులను కమిటీలో నియమించారు. K.T. Ravindran garu, Former Dean, School of Planning and Architecture, New Delhi, Aromar Revi, Director, Indian Institute of Human Settlements; Rathin Roy, Director, National Institute of Public Finance and Policy; Jagan Shah, Director, National Institute of Urban Affairs.

Beautiful Committee Experts Committee అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ దేశంలో అనేకమైన రాజధాని నగరాలు ఏర్పడ్డాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశంలో మన పాలకులు వచ్చిన తరువాత రకరకాల రాజధాని నగరాలు వచ్చాయి. వచ్చినప్పుడు అనుభవంతో చక్కగానే ఒక కమిటీని అందు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అసలు ఆ కమిటీని వారు పనిచేయనిస్తే కదా! కమిటీకి ఇచ్చిన ఆరు మాసాల సమయం కూడా వారు ఆగలేకపోయారు. వారు రిపోర్టు ఇచ్చేదాక కూడా వారు ఆగలేదు. ఆ కమిటీకి వారు సహకరించలేదు. అడిగినటువంటి వాటికి సరైన పద్ధతిలో వారు సమాధానం చెప్పే ప్రయత్నం చేయలేదు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును మీరు ఫాలో అయి ఉంటే, ఈ రాష్ట్రానికి ఇంత నష్టం జరిగి ఉండేది కాదు. ఇంత ప్రమాదం, ఇంత డబ్బు దుర్వినియోగం అయ్యేది కాదు. ఇంత తప్పుడు నిర్ణయాలు జరిగి ఉండేవి కావు. కమిటీలో ఉన్నవాళ్లు ఒక రాజకీయ పార్టీకి చెందిన వాళ్లు కాదు కదా! వారు ఆనాడు జతకట్టిన కేంద్ర ప్రభుత్వమే కదా ఈ కమిటీని నియమించింది. ఎందుకు వారు రిపోర్టు వచ్చే వరకు ఆగలేదు? ఆగకపోవడానికి కారణం ఏమని చెప్పగలరు? ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఇచ్చిన రెకమెండేషన్స్‌ను ఎందుకు వారు ఆనాడు పాటించలేదు? ఇది ప్రజలను మోసం చేయడం కాదా? అవహేళన చేయడం కాదా? అయితే ఇంకొకటి కూడా నేను చూశాను. Terms of reference లో కూడా సరైనవే ఇచ్చారు. ఇలాంటి సందర్భాల్లో నిపుణుల సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోండి అని చెప్పడం జరిగింది.

అవి ఏమిటంటే 1) సాగులో ఉన్న వ్యవసాయ భూములకు అతి తక్కువ భంగం కల్గించడం; 2) ప్రాంతీయ పర్యావరణాన్ని పరిరక్షించడం; 3) వాతావరణంరీత్యా, పరిసరాలరీత్యా అభివృద్ధిని స్థిరంగా కొనసాగే సూచనలు చేయడం; 4) ప్రకృతి వైపరీత్యాలను, ప్రమాదాలను అంచనా వేయడం; 5) నిర్మాణ వ్యయాన్ని కనీస స్థాయిలో ఉండేటట్టు చేయడం. మంచి రెఫరెన్స్‌తో కేంద్ర ప్రభుత్వం కమిటీకి సూచించింది. వాళ్లు చాలా మంచి రెకమెండేషన్స్ ఇచ్చారు. ఆ కమిటీ అంటే నిర్లక్ష్యం గత ప్రభుత్వానికి ఉంది.

మ. 2.00

అప్పటికే వారు నిర్ణయం తీసుకోవడంతో కమిటీకి ఎప్పుడు సహకరించ లేదు, వాళ్లు అడిగిన సమాచారం ఇవ్వలేదు. ఒక చోట రాజధాని నిర్మాణం చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. అందువలన వారిని దగ్గరకు చేరనీయలేదు. వారికి సహకరించ లేదు, వారు అడిగిన సమాచారం ఇవ్వలేదు. ఇచ్చి ఉండి ఉంటే ఇన్ని పొరపాట్లు జరిగి ఉండేవి కాదు. ఈ రోజు అవే ప్రధానమైన అంశాలుగా ఉన్నాయి. వారి లక్ష్యానికి అనుగుణంగా ఇలాంటి వన్నీ నెట్టుకుని పోవచ్చని అనుకున్నారు. ఈ రోజు వారు ఇచ్చిన సిఫార్స్ నంబరు 3లో 2-1 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి ఒక ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలన్న అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేశారు. ఈ దిశగా ప్రపంచ స్థాయి రాజధాని నగర నిర్మాణానికి అనువైన డిజైన్ల ఎంపికకు పురపాలక శాఖ మంత్రి అధ్యక్షత కమిటీని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పట్టణాలు, ప్రాంతాల మధ్య ప్రస్తుతం ఉన్న, భవిష్యత్‌లో రాబోయే రైలు, రహదారి అనుసంధానం దృష్ట్యా ఒకేచోట ఉండి పని చేయడానికి ఒక మహానగరం నిర్మాణం అంత ఆవశ్యకం కాదు, పైగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్‌లలో అగ్రగామిగా ఉంది. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థలు ఒకదానితో మరొకటి అనుసంధానించబడి ప్రాంతీయ దూరాభారాన్ని అధిగమించింది. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యాలయాలు వివిధ ప్రదేశాల్లో నెలకొల్పడానికి దూరం అడ్డంకి రాకూడదు. దీనికి వ్యతిరేకంగా ఒక ప్రిన్సిపుల్‌ను తీసుకున్నారు. కమిటీ వద్దన్నదాన్నే తీసుకున్నారు. అటూ, ఇటూ అన్నీ ప్రాంతాలకు దగ్గర అని చెప్పారు. ఇంకొక రికమండేషన్ ఏమంటే ఈ కమిటీ రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలను నెలకొల్పుటకు అనువైన స్థలాన్ని సూచించ వలసినదిగా కోరితే దురదృష్టవశాత్తు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కూడా లేదని చెప్పారు, పది ఎకరాలు కంటే ఎక్కువ ఎక్కడా చూపించలేదట. ఇది దురుద్దేశంతో చేసిన పనులు. ఆ ప్రాంతాలకు వెళ్లకూడదని తెలివిగా ఆ కమిటీ ఏమి చేయలేని నిస్సహాయ పరిస్థితి తెచ్చారు. ఒక ముఖ్యమంత్రిగా అలా చేయవచ్చా? అప్పటికే ఆవేదనతో ఉన్నటువంటి మాలాంటి ఉత్తరాంధ్ర ప్రాంతం వారు, అనేక మంది రాయలసీమ ప్రాంతాల వారు 70 సంవత్సరాలు గడచినా మాకేమి లేదని ఆవేదన చెందుతున్న వారు పొరపాటున మన పెద్దలందరూ ఒక ప్రాంతానికే పెట్టుబడి పెట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే వదలి రావాల్సి వచ్చిందే **అనే** ఆవేదనతో ఉన్నాం. అనుభవం ఉన్న వారు, జీవితంలో సగకాలం రాజకీయాల్లో ఉన్న వ్యక్తిగా మళ్లా వారు ఇటువంటి పనిని చేయవచ్చా? ఇది ధర్మమేనా? నేను ఒక పార్టీకి చెందిన వాడిగా కాకుండా ఒక ప్రాంతపు వ్యక్తిగా అడుగుతున్నాను.

అభివృద్ధి చేసిన ప్రాంతం తెలంగాణాను విడగొట్టడం ద్వారా పోయిందో ఏ ఆవేదన అయితే మమ్మల్ని కుమ్మేసిందో మళ్లా అదేపని చేశారు. వారు ఎందుకు అలా చేయాల్సి వచ్చిందో కారణం తరవాత చెబుతాను. అప్పట్లో మన వాళ్లు ఆ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా పెట్టుబడి పెట్టారు. కట్టుబట్టలతో రావాల్సి వచ్చింది. అలా రావడం ఈ రాష్ట్ర ప్రజలు ఎవరికి ఇష్టం లేదు. 1969లో తెలంగాణ ఉద్యమం ఎందుకు వచ్చింది? బలమైన, మెజారిటీ సంఖ్య కలిగిన ప్రాంతంతో కలుపుతున్నారు, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను లాగుకునే ప్రమాదం వీరితో మేము కలిసి ఉండటం వలన కలుగుతుందని తెలంగాణలో ఉద్యమం వచ్చింది. తెలంగాణాను సెపరేట్ చేయాలని డిమాండ్ చేశారు. అదృష్టవశాత్తు అవే ప్రిన్సిపల్స్‌తో వారికి నచ్చజెప్పారు, సమైక్యాంధ్రప్రదేశ్‌గా ఉన్నాం. మళ్లా 30సంవత్సరాల తరవాత 2000 సంవత్సరంలో మరో ఉద్యమం వచ్చింది. మనం ఇటువంటివి ఆహ్వానించకూడదు. 2000 సంవత్సరంలో వచ్చిన ఉద్యమానికి మొదటి ఉద్యమానికి ఉన్న తేడా ఏమిటంటే 50 సంవత్సరాలుగా పెట్టుబడులు ఒక ప్రాంతానికి వచ్చాయి, అక్కడకు కొన్ని రకాల సంస్థలు వచ్చాయి, అక్కడ జీవన ప్రమాణాలు పెరిగాయి ఆంధ్రా ప్రాంతం వారు ఇక్కడ నుండి వదలి వెళ్లిపోతే తమకే ఈ ప్రయోజనాలు దక్కుతాయన్న స్వార్థంతో వచ్చింది. మొదటి సారికి రెండవ సారికి ఉన్న తేడా అది. మొదటి సారి వారు బలమైన వారు, మన ప్రయోజనాలు దెబ్బ తింటాయని నాయకులు మాత్రమే నమ్మారు. కానీ 2000 సంవత్సరంలో వచ్చిన ఉద్యమం చాలా బలమైనది. వారంతా వదలి వెళ్లిపోతే మన జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలంగాణ ప్రజలు నమ్మారు. రెండవ సారి వచ్చిన ఉద్యమం చాలా బలమైనది, ప్రజలంతా కలిశారు, నమ్మారు. పార్టీలతో సంబంధం లేకుండా వదిలేసి వెళ్లిపోండి ఇక్కడుండే ప్రయోజనాలు మాకే దక్కుతాయని, ఈ అభివృద్ధిని మనం ఎంజాయ్ చేయవచ్చనే నమ్మకం వచ్చింది, అందులోనూ నాకు వాటా వస్తుందని వారిలో నమ్మకం వచ్చింది. ఆ బలమైన ఉద్యమాన్ని ఆపే బలమైన నాయకులు, ఆలోచనాపరులు రాష్ట్రంలో లేకపోయారు. అదే గత 70 సంవత్సరాలుగా అన్నీ ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేసి ఉంటే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం లేదా రాయలసీమ ప్రాంతంలో అన్ని వైపులా అభివృద్ధి వ్యాపించి ఉంటే ఈ ఉద్యమం వచ్చి ఉండేదా? ఒక వేళ ఉద్యమం వచ్చి విడిపోయి ఉన్నా కూడా మనకు ఈ ఆవేదన ఉండేదా? భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో ఏ నాయకుడు అయినా ఆలోచించాల్సిన గొప్ప విషయాలని నేను ఒక సీనియర్ సభ్యునిగా భావిస్తున్నాను. తిరిగి మరో ప్రాంతాన్ని మోసం, దగా చేయడానికో, విప్లవానికి బీజం పడే పని ఈ ప్రభుత్వాలు చేయవచ్చా, చేస్తే చేశారేమో కానీ ఇక ఒప్పుకునే పని లేదు. దేనికి తెగించి అయినా ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉంటారు. పాలకులు అటువంటివి చేయకూడదు. ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం అనేది విఫలం అయింది, తప్పు లేదు కానీ మోసగించబడ్డాం. అది అనేకమైన విద్వేషాలకు దారి తీసింది. కొన్ని ప్రాంతాలు ఒకరి ప్రయోజనాలను దెబ్బ కొట్టాయి. అదే కదా మనకు తెలంగాణ నేర్పింది. ఈరోజు మళ్లా అదేపని చేయడానికి పూనుకుంటుంటే ఆవేదన రాదా? మరో 70 సంవత్సరాల తరువాత ఉద్యమం వచ్చి అభివృద్ధి చెందిన ఈ ప్రాంతాన్ని వదలివేసి వెళ్లాలంటే ఏమవుతుంది? అదే కదా వారు ఇప్పుడు చేసింది. కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు ఆగ్రహం కలగదు? విడిపోయిన తెలంగాణా

రాష్ట్రంలోనే వివిధ రకాల సంస్థలన్నీ ఉండిపోయాయని, మనకు లేవని 23సంస్థలు గత ఐదు సంవత్సరాలుగా వచ్చాయి. శ్రీకాకుళం జిల్లాకు 23విద్యాసంస్థలలో ఒక సంస్థను కూడా ఏర్పాటు చేయలేదు.

మ.2.10

23 ఇనిస్టిట్యూషన్స్ పేర్లను చదువుతాను. Indian Institute of Management (IIM), MSM Technology Centre, Indian Institute of Petroleum, Indian Institute of Technology, Indian Culinary Institute, Indian Institute of Information Technology, Indian Institute of Science & Education Research Centre, National Institute of Technology, Indian Institute of Technology & Design, Central University, National Academy of Customs & Excise, Agriculture University, Indian Institute of Medical Sciences, Tribal University, National Council of Education Research & Training, Institute of Hotel Management & Tourism, National Kamadhenu Breeding Centre, National Institute for Open technology, Indian Institute of Packaging, Indian Institute of Foreign Trade, Scholl of Planning & Architecture, Central Institute of Plastic Engineering & Technology, National Disaster Management Authority. ఈ 23 ఇనిస్టిట్యూషన్లు వచ్చాయి. వారికి ఇన్నిసార్లు అధికారం కట్టబెట్టడానికి కారణం వహించిన, గొప్ప పాత్ర వహించిన శ్రీకాకుళానికి వీటిలో ఒక్కటైనా పెట్టారా అని గౌరవ చంద్రబాబునాయుడుగారిని అడుగుతున్నాను.?

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

అంటే 13 జిల్లాలు కలిగిన రాష్ట్రంలో శ్రీకాకుళం ఒక్కటి కూడా నోచుకోడానికి దిక్కులేదా? వారు ముఖ్యమంత్రిగా 5సంవత్సరాలు నడిపిన నాటికి శ్రీకాకుళం స్టేటస్ ఏంటి? వారు ముఖ్యమంత్రిగా కాకముందు నేషనల్ స్టాటస్టిక్స్ ఏమి చెబుతున్నాయి? జాతీయ స్థాయిలో జరిగిన శాస్త్రీయ అధ్యయనం ప్రకారం ఈ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అత్యంత తక్కువ జీవన ప్రమాణాలు కలిగిన జిల్లాల్లో అడుగున ఉన్నది శ్రీకాకుళం కాదా! అంతకుముందు ఈ రాష్ట్రాన్ని విడదీయడానికి, అధ్యయనం చేయడానికి జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని నియమించారు. శ్రీకాకుళం లాంటి ప్రాంతాలు, రాయలసీమ లాంటి ప్రాంతాల గురించి ఆ రిపోర్టులో ఏమి చెప్పిందో మీకు తెలియదా? కేపిటల్ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం శివరామకృష్ణన్ కమిషన్‌ను నియమించింది. మీకు ఇవే కదా అందుబాటులో ఉన్న రిపోర్టులు. ఇలాంటి రిపోర్టులు చూసిన తర్వాత కూడా శ్రీకాకుళం జిల్లాలోని నిర్భాగ్యులకు, దౌర్భాగ్యులకు ఇన్ని దశాబ్ధాలుగా ఆకలితో, కన్నీటితో, ఆవేదనతో బతుకుతున్న వారికి ఒక్క నిర్ణయం చేయలేకపోయారు. జిల్లాకు రెండు ఇన్‌స్టిట్యూషన్లు ఇస్తే అన్ని జిల్లాలకు వచ్చినట్టు వస్తాయి. వారు దీనికి ఏమి సమాధానం చెబుతారు? ఆనాటి మంత్రివర్గంలో ఉన్న సభ్యులు ఏమయ్యారు? శ్రీకాకుళం నుంచి ఎంపికైన వారి పార్లమెంట్ సభ్యులు ఏమయ్యారు? ఎవరికీ చెప్పలేని, ఎవరూ చెప్పుకోలేని స్థితిలో ఆ ప్రాంత ప్రజల ఆవేదనలు, ఆక్రందనలు గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మీరు ఇప్పుడు ఎక్కడైనా, హైదరాబాదులో అయినా చూడండి. కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అందరూ శ్రీకాకుళం జిల్లా వాళ్లే. చెన్నైలో కూడా శ్రీకాకుళం జిల్లా వాళ్లే

ఉంటారు. అక్కడికి వెళితే కొన్నిసార్లు చెబుతుంటారు వీళ్లంతా మీవాళ్లేనయ్యా అని. దానికి గర్వపడాలా? లేకపోతే బాధపడాలా? స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాల తర్వాత కూడా వాళ్లందరూ పొట్టచేతపట్టుకుని ఆ మురికి ప్రాంతాల్లో బ్రతకడానికి పరుగులు తీస్తుంటారు. శ్రీకాకుళం జిల్లా నుంచే రెండు లక్షల మంది ఇతర ప్రాంతాల్లో ఉంటారు. ఇదేనా అట్లాంటి ప్రాంతానికి వారు తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన ప్రాధాన్యత? అందుకోసమే నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. మొన్న మొదటసారిగా శ్రీకాకుళం జిల్లాకు వచ్చినప్పుడు ఒక మంచి ఇన్‌స్టిట్యూట్‌కు పునాదిరాయి వేశారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

పలాస ప్రాంతంలో తుపాకీ పట్టుకోవడాన్ని నేను సమర్థించను. పార్లమెంటరీ డెమోక్రసీ నమ్మనివాళ్లని ప్రజాస్వామ్యంలోనే ఏ వాదీ నమ్మడు. కానీ వాళ్లు తుపాకీ పట్టుకోడానికి ఉన్న కారణాలను, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేసే ప్రభుత్వాలు కావాలి. పదుల సంఖ్యలో, వందల సంఖ్యలో కిడ్నీ వ్యాధితో చనిపోతూ ఉంటే ప్రభుత్వం నుంచి కనీసం ఒక ప్రయత్నం జరగకపోతే ఎలా? అందుకే కదా వాళ్లు తుపాకీ పట్టుకున్నది. సుమారు రెండు లక్షల మంది మాగ్జిమమ్ శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, శ్రీకాకుళం, రాజాం, సీతంపేట ఇట్లాంటి ప్రాంతాల నుంచి వెళ్లిన పేదలు వాళ్లు. మొట్టమొదట శ్రీకాకుళం జిల్లాకు వచ్చినప్పుడు ఒక ఇన్‌స్టిట్యూట్‌కు, ఒక ఫిషర్‌మెన్ ఒక జెట్టీకి, డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌కు శంకుస్థాపన చేశారు. అది కరెక్ట్ అప్రోచ్.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

తాగేందుకు నీరు లేకపోతే, చేసేందుకు పనిలేకపోతే, అక్కడి నీళ్లు తాగి వారు చచ్చిపోతూ ఉంటే, ప్రభుత్వాలకు వారి గోడు వినిపించకపోతే ఎట్లా? ఇది మా ఆవేదనతో మాట్లాడిన మాటలు, నిరంతరం మేము ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎక్కడ చెప్పాలి ఎవరితో చెప్పాలి? మీ నాయకత్వంలో ఇది కొనసాగకూడదని, మీరు కొనసాగనివ్వరని ఆశిస్తున్నాను. పదవులు ఉంటే ఉంటాయి పోతే పోతాయి. ఐదు సంవత్సరాల తర్వాత అధికారంలో ఉంటే ఉంటాం పోతే పోతాం. కానీ అట్లాంటి కన్నీరు కారుస్తున్న వారి తరఫున, ఆవేదన ఉన్నవారి తరఫున, తుపాకీ పట్టుకోకుండా మేము ఉన్నామనే నమ్మకం గౌరవ ముఖ్యమంత్రిగారు చేయాలని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దానికి పెద్ద ప్రశంసలు ఉండకపోవచ్చు. ఆ ప్రశంసలు మనకు పత్రికల్లోనూ, బోర్డుల్లోనూ కనిపించకపోచ్చు. కానీ పేదవాళ్ల హృదయాల్లో శాశ్వతంగా ఉంటారనే మాట ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ ఆవేదనకు ఫుల్‌స్టాప్ పడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రణాళికాబద్ధమైన కేపిటల్‌ను నిర్మాణం చేయడానికి వారు ఏం చేశారు? ప్రపంచంలో గొప్ప రాజధాని అని అనేస్తే సరిపోతుందా? కొన్ని వారు స్టడీ చేయాలి కదా! ఈదేశంలోనే ఉన్నాయి. చత్తీస్‌గడ్‌లో నయారాయపూర్‌లో 226 స్క్వేర్ కిలోమీటర్లలో రాజధానిని కట్టారు. జార్ఖండ్‌లో జంషెడ్‌పూర్‌లో 224 స్క్వేర్ కిలోమీటర్లలో కట్టారు. మన ప్రభుత్వాలు వచ్చిన తర్వాత కొత్త రాజధానులుగా ఏర్పడినవి ఇవి. ఒడిశా – భువనేశ్వర్ (న్యూ) పేరుతో 422 స్క్వేర్ కిలోమీటర్లు, గుజరాత్ – గాంధీనగర్‌లో 177 స్క్వేర్ కిలోమీటర్లు, పంజాబ్–హరియాణ, చండీగడ్ రెండు రాష్ట్రాలకు కలిపి కట్టింది 114 స్క్వేర్ కిలోమీటర్లు, పాత నగరాలను పరిశీలిస్తే, హైదరాబాద్ 650 స్క్వేర్ కిలోమీటర్లు, బెంగళూరు 709 స్క్వేర్ కిలోమీటర్లు, కల్‌కత్తా 205 స్క్వేర్ కిలోమీటర్లు, చెన్నై 426 స్క్వేర్ కిలోమీటర్లు, సుల్తాన్‌లు ఏర్పాటుచేసిన టైం నుంచీ అంతా కలిసి దిల్లీ 1484 స్క్వేర్ కిలోమీటర్లు. ముంబై 600 స్క్వేర్ కిలోమీటర్లు, మరి అమరావతి 8,603స్క్వేర్ కిలోమీటర్లు.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని, సుమారు టెన్ టైమ్స్ ఎక్కువ అన్నారు)

ఏమిటి ఇది? ఇది చూస్తే ఎవరైనా ఏమనుకుంటారు? నాలాంటివాడే కాదు, సామాన్యుడు కూడా ఇందులో ఏదో ప్లాన్ ఉందని అనుకుంటాడు కదా! ఇదేదో మోసపూరితమైన ఎత్తుగడ దీంట్లో ఉందని తెలిసిపోతుంది. ఇది రియల్‌ఎస్టేస్ వ్యాపారంకోసం మాజీ ముఖ్యమంత్రిగారు ప్లాన్ చేశారనే మాట చాలాసార్లు పత్రికల్లోనూ, ప్రసంగాల్లోనూ కూడా నేను ముందే చెప్పాను. దానికి అనుగుణంగా స్టెప్స్ అన్నీ పడ్డాయి. 8,603స్క్వేర్ కిలోమీటర్లు. ప్రపంచంలో ఎక్కడా కూడా లేదు. వేలకు వేల ఎకరాలు తీసుకుని రైతుల నోట్లో మట్టి కొట్టి చేసే పని ఎక్కడా జరగలేదు. పోనీ తీసుకున్నారు, ఇది కంటిన్యూస్ ప్రాసెస్ కదా! ఎన్ని సంవత్సరాల్లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగలరో చెప్పండి? వారికి అధికారం వచ్చి 5సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. గొప్పగా అప్పులు చేసే అవకాశం కూడా వచ్చింది, కొత్తగా వచ్చిన రాష్ట్రం గనుక అప్పులు చేశారు. కేంద్రప్రభుత్వంతో కలిసి ఉన్నారు. వాళ్లతో కలిసి పోటీ చేశారు, కలిసి ఉన్నారు, వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వారు ఏమి ఖర్చుపెట్టారు? ఈ 53,000ఎకరాల్లో కేపిటల్ కోసం ఇంత తాపత్రయం పడి ఖర్చు పెట్టింది ఎంత? కేవలం రూ.5,000కోట్లు. వారు తయారుచేయించిన డిపిఆర్‌లో ఉన్న మొత్తం ఎంత? అది కూడా మీకు తెలుస్తుంది కదా! ప్రతి ఎకరానికి మౌలికవసతుల కల్పన కొరకు రూ.2కోట్లు అవసరం అని వారు తయారుచేసిన డీపీఆర్‌లోనే ఉంది. 50,000ఎకరాలు అంటే సుమారు లక్ష కోట్ల రూపాయలు కావాలి కదా! ఐదు సంవత్సరాల్లో మీరు రూ.5,000కోట్లే పెట్టగలుగుతున్నారంటే, అంటే ఎన్ని సంవత్సరాల్లో ఇలాంటిదానికి పెట్టుబడి పెడతారు? అది కేవలం మౌలికవసతులకే. అంటే 10, 15 ప్రభుత్వాలు చేయాల్సిన పని. ఒక లక్ష కోట్ల అప్పు మనం సంవత్సరాల తరబడి పెడితే దానికి వడ్డీ ఎంత, ఎలా కట్టాలనేది అసాధ్యం అని తెలిసిపోతుంది కదా! అంటే అసాధ్యం అని తెలిసినా కూడా ప్రజలకు ఒకటి చెబుతూ, రాజకీయపార్టీలకు ఒకటి చెబుతూ, ఇంటర్నల్‌గా ఒకటి నడిపారన్నది స్పష్టమవుతోంది. ఎవరికైనా ఇంతకంటే ఏం కావాలి? డబ్బులు చూడలేదు, ఎలా వస్తుందో, ఎంత అవుతుందో తెలియదని

మేము అనలేం కదా! వారికి నివేదికలన్నీ వచ్చాయి కదా. అందరూ తయారుచేసి ఇచ్చినవే కదా! వారు ఎంత పెట్టారో చూశారు కదా. అంటే ప్రాక్టికల్‌గా సాధ్యం కాని అంశాలను నమ్మించే ప్రయత్నం చేశారు. ఇది కాదని వారు చెప్పగలరా? మరి రాష్ట్రంలో ఈ ప్రాంతంలోనే డబ్బంతా పెట్టేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏంటి? మేము కేపిటల్ కడతాము, మరో యాభై సంవత్సరాలు ఆగండ్రా అని శ్రీకాకుళం జిల్లాలో చదువుకోడానికి స్కూల్ లేని పిల్లలకు చెబుదామా? కృష్ణా నదిలో వెళ్లిపోతున్న నీరు పోనీలే మనం రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లలేము ఒక 50సంవత్సరాలు ఆగండి అని వాళ్లకు చెబుదామా? ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ప్రాజెక్టు నుంచి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలకు పరిశ్రమలకు అవసరమైన నీరు వస్తుందని ఎదురుచూస్తున్నాము. దానికి డబ్బేమీ లేదు, ఇంకో 50సంవత్సరాలు ఆగండి అని వారికి చెబుదామా? వారి అప్రోచ్ ఏంటి? ఈ ఒక్క ప్రాంతంలో చేసి, ఇక్కడేదైనా ప్రయోజనం దొరికితే అది మేము తీసుకుంటామనే అభిప్రాయం తప్ప దీంట్లో ఏముంది? దీనికి మేము బల్లలు చరచాలా? దీనికి మేం జై అనాలా?

మ. 2.20

ఎత్తుగడల కోసం పనులు ప్రారంభించారు. ప్రపంచ రాజధాని అని ఎందుకు చెప్పారు? మిగతా వాళ్ల నోరు మూయించడానికి ప్రపంచ రాజధాని అని అన్నారు. ప్రపంచ రాజధాని అని అంటే మిగతా వాళ్లందరూ నోరు మూస్తారు. అమరావతి ప్రపంచ రాజధాని అయ్యేది కాదు, అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదని మీకు క్లారిటీ ఉంది. ఎందుకంటే ప్రతిపక్ష నాయకుడు నిన్నా మొన్న వచ్చిన రాజకీయ నాయకుడు కాదు. వారు ఇలాంటి అంశాలన్నీ చూశారు, **business model** గా చేయాలని వారు అనుకున్నారు. చెప్పడానికి నేనేమి సిగ్గుపడను. మాలాంటి వెనుకబడిన ప్రాంత ప్రయోజనాలు దెబ్బతింటున్నప్పుడు ఊరుకోవడం కంటే రాజకీయాల్లోనుంచి వెళ్లిపోవడం మంచిది. వారికి ఆ ప్లాన్స్ ఉన్నాయి, అన్ని గమ్మత్తులు చేశారు. ఎన్నో వ్యవస్థలను మార్చారు. సీఆర్‌డీఏ చట్టం ఏమిటి?

ఎప్పుడైన పాలనలో **checks and balances** ఉండాలి. ఒక తప్పు ఒక సంస్థలో జరిగిపోతే సపోర్ట్‌గా ఇంకొక సంస్థ ఉంటుంది. ఇక్కడ చూడండి, ఇక్కడ శాసనసభ, శాసన పరిషత్ ఉన్నాయి. ఇక్కడ చేసిన తప్పులు ఉంటే అక్కడ చెక్ చేసుకోవచ్చు, అక్కడ చేసిన తప్పులు ఇక్కడ చెక్ చేయవచ్చు. అలాగే పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ. అప్పటి ముఖ్యమంత్రి తెచ్చిన సీఆర్‌డీఏ చట్టం ప్రకారం దీనికి అధ్యక్షులు వారే, కేబినెట్‌కు వారే అధ్యక్షులు. కేబినెట్‌లో వారే నిర్ణయం చేస్తారు. ఎవరు చెక్ చేస్తారు? ఇవి వారికి అనుకూలంగా చేసిన అరాచకాలకు, అక్రమాలకు, అవినీతి కార్యక్రమాలకు ఊతంగా చేసిన పనులు కావా?

సీఆర్‌డీఏకు అధ్యక్షుడిగా ముఖ్యమంత్రా! ఇవే నిర్ణయాలు తీసుకొని కేబినెట్‌లో పెడతారు, అందులో హెడ్ ముఖ్యమంత్రి గారే. వారు చేసిన నిర్ణయాలకు ఎవరైనా కేబినెట్‌లో వ్యతిరేకంగా చెప్పగలరా? ఇవన్నీ బాగా తెలిసిపోయింది, సఫా చేసేసుకున్నారని నాకు అప్పుడే అర్థం అయింది.

Core Capital construction కు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు చెప్పింది Swiss Challenge System అనేది ఆమోదయోగ్యం కాదని చెప్పింది. ఆ కోర్ట్ తీర్పులోని చిన్న చిన్న అవకాశాలను తీసుకొని చెప్పడం ఒక సీనియర్ ప్రజా నాయకుడిగా అవసరమా? కాకపోతే విశాలమైన ప్రయోజనాల కోసం ఆలోచిస్తూ ఉండడం అవసరమా? ఏదో చిన్న కోణం దొరికితే దానిని పట్టుకొని ఆ పద్ధతికి వెళ్లడం. Swiss Challenge System తీసుకున్నప్పటికే కొన్ని కంపెనీలతో సెట్టింగ్ చేసుకున్నారని తెలిసిపోయింది. రాజకీయ పార్టీలు, మేధావులు, పత్రికలు అందరూ Swiss Challenge System వద్దని అంటున్నా అప్పటి ముఖ్యమంత్రి అన్నీ దాటి వెళ్లిపోయారు. Swiss Challenge System ను మీరు అనుసరించిన సమయంలో ఏ రాష్ట్రం ప్రభుత్వమైనా Swiss Challenge System ద్వారా ఒక టెండర్ ఖరారు చేసిన పద్ధతి ఉందా! మీరు ఒక్కరే ఉన్నారు. మిగతా వారందరూ ఆ పద్ధతిలో పోవడానికి భయపడ్డారు, మీరు భయపడలేదు. Swiss Challenge System ని అనుసరించి ఒక సింగపూర్ కంపెనీని తెచ్చారు. వారికి అనుకూలంగా ఉన్న పత్రికలల్లో వేయించి G2G అని చెప్పారు, అంటే Government to Government Construction అంటా!

(సభలో నవ్వులు)

ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి గారు ఏమైనా చెప్పారా మాకు! Government to Government కాదు, Private Company to Private Company అని, ప్రైవేటు కంపెనీలతో వెళుతున్నామని చెప్పారా? సింగపూర్ వాడిని పట్టుకొని పత్రికలు నిలదీస్తే తప్ప అప్పుడు ఆయన చెప్పాడు, ప్రైవేట్ కంపెనీలు అని, సింగపూర్ దేశం మాకు మద్దతు ఉందని చెప్పారు. ఏ దేశ కంపెనీలకు ఆ దేశం మద్దతు ఇస్తుంది. G2G Agreement కాదు అది ప్రభుత్వం అంటే ఏమీ ఉండదు అన్న అభిప్రాయం క్రియేట్ చేశారు. ముఖ్యమంత్రిగా సీఆర్డీయేకు వారే అధ్యక్షులు, కేబినెట్‌లో కూడా మీరే అధ్యక్షులు. ఇతర కంపెనీలు పాల్గొనకుండా సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కన పెట్టి Swiss Challenge System అనుసరించారు. ఈ పద్ధతి ఏమి చెబుతుంది, ఎటు తీసుకువెళుతుంది?

మాట్లాడితే సింగపూర్ నుంచి ఈశ్వరన్‌ను ఒక బూచిగా చూపించారు. అతను ఒక కంపెనీలో Managing Director అయివుండవచ్చు, సింగపూర్ కంపెనీకి ప్రయోజనం చేయడానికి వస్తుంటాడు. తరవాత మంత్రి అయ్యాడు. అంతకు ముందు కొన్ని కంపెనీలకు సీఈఓగా పనిచేసిన వ్యాపారవేత్త.

(ఇప్పుడూ కూడా మంత్రిగా ఉన్నాడు, ఏదిపడితే అది మాట్లాడవద్దండి అని ప్రతిపక్ష ఉపనేత అచ్చెన్నాయుడు గారు అన్నారు)

ఆయన గత చరిత్రను ఒకసారి చూడండి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది)

MR.SPEAKER: Let him express his opinion.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADA RAO) : తెచ్చిన కంపెనీలు ఏవో చెప్పండి.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(ఈశ్వరన్‌కు ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయని సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER) : ఆయన అభిప్రాయాలు ఆయన చెబుతున్నారు, మీకు (ప్రతిపక్షం) అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

MR.SPEAKER: How can you deviate when a Minister is on his legs?

శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADA RAO) : ఈ వ్యవహారం ఎవరికీ తెలియనీయకుండా, ఎవరికీ దొరక్కుండా చేశారు. నిర్ణయాలను ఎక్కడా ప్రస్తావించకుండా ఉండడానికి కారణం, అంతర్గతంగా ఉండే ఒక ప్లాన్, స్కీం, ఒక స్కాంను ఎవరికీ తెలియకుండా చేసే ఎత్తుగడే ఇది. ఆ ఎత్తుగడల్లోనే ఇవన్నీకూడా, ఆ ఒక్కట్లో ఏదైనా ఉంటే ఇన్ని తప్పులు జరిగివుండేవి కావు, ఇంత మందిని దబాయించడానికి అవకాశం ఉండేది కాదు.

దీన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలి, వారి వాళ్లకు అందుబాటులో ఉండాలి. ఇంకొకర్ని రాజధానిలో అడుగుపెట్టకుండా చేయాలి. రాజధాని అంటే పౌరుడికి ఒక అభిప్రాయం ఉంటుంది, సాధారణంగా పౌరుడి భావన రాజధానిలో తనకు ఒక ఇల్లు ఉండకపోవచ్చు, ఒక ఎకరం భూమి ఉండకపోవచ్చు, పని ఉండకపోవచ్చు, తాను పుట్టిన గ్రామాన్ని ఎలా భావిస్తాడో మా రాజధాని అనేది ఫీలింగ్ ఉంటుంది, ఒక భావోద్వేగం ఉంటుంది, ఒక అటాచ్‌మెంట్ ఉంటుంది. వాడికి సంబంధించి అక్కడ ఏమీ ఉండదు, కానీ మా రాజధాని.. మా రాజధాని అని అంటాడు. అలాంటి ప్రజలకు అవకాశం లేకుండా రాజధాని రూపకల్పన చేశారు, అలాంటి ఒప్పందాలు చేశారు. ఇప్పటికే మా ప్రభుత్వం చాలా నిర్ణయాలు తీసుకునేందుకు నేను అభినందిస్తున్నాను. సింగపూర్ కంపెనీ పారిపోయింది. ఎప్పుడైతే క్లోజ్ చేస్తామన్నామో పారిపోయింది, పారిపోయింది అలాంటి కంపెనీలను ఉంచుతామా, పట్టుకుని సఫా చేస్తాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

In order to develop the Core Capital, infrastructure అంతా మనం పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానిది వేల కోట్ల రూపాయలు, 1600 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానిది. 1600 ఎకరాల భూమి ఎంత కాస్ట్ ఉంటుంది, రూ.4 కోట్ల ప్రకారం లెక్కవేసినా, లేదా కోర్ కేపిటల్ కనుక ఎకరం రూ.10 కోట్లు

లెక్కవేసినా ఎన్ని కోట్లు అవుతాయి? రూ.16 వేల కోట్లు అవుతాయి. దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మన ప్రభుత్వం నుంచే పెట్టాలి. ఆ కంపెనీకి 58 శాతం, మనకు 42 శాతమా! దేశంలో ఇంత చౌకబేరం ఎక్కడైనా దొరకుతుందా!

(అదంతా ప్యాకేజ్ అని ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా షేక్ బేపారి గారు అన్నారు)

దీనిని ఎవరైనా అనుమానించకుండా ప్రశ్నించకుండా ఉండగలరా? వారి పెంకితనమా! అంత బరితెగించి చేసే పనులు ప్రజాస్వామ్యంలో సాగుతాయనుకున్నారు.

Prohibition of Transfers (PoT) Act 1977 దేనికిచ్చారు? 1952 నుంచి ప్రభుత్వాలు రాష్ట్రంలో పేదవాళ్లకు భూమి పంపిణీ చేసి వాళ్లల్లో నమ్మకాన్ని కల్గించడానికి తీసుకొస్తే, ఆ భూమి మళ్లీ పెద్దలకు వెళ్లిపోతుంది. ఆ గ్రామాల్లో ఉండే పెత్తందార్ల అఘాయిత్యాలకు తట్టుకోలేకపోతున్నారు. ఇలా ఎన్ని లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసినా ఈ రాష్ట్రంలో బీదవాళ్ల దగ్గర భూమి ఉండదు 1977లో మన పెద్దలు ఒక చట్టం తీసుకొచ్చారు. ఒకసారి ఒకరికి అసైన్డ్ చేసిన భూమి that is not transferable. It is clearly explained in Section 1. అందుకోసమే ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమి బీదల దగ్గర ఉంటుంది. మిగిలింది 65 లక్షల ఎకరాల భూమి పేదల దగ్గర ఉంటుంది, అందుకే నేను రైతు అన్న భావన వాడికి కలిగింది, ఒక ధైర్యం వచ్చింది. మొన్న ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంలో వాడికి కూడా డబ్బు అందింది. నేను రైతు అన్న భావన వాడిలో ఆత్మ విశ్వాసాన్ని నింపింది.

మ.2.30

ఇలా కాపాడితే మొన్న రాజధానిలో పిఓటి యాక్ట్‌ను కూడా ఉల్లంఘించారు. పేదలకు ఇచ్చిన భూమి ఏకంగా తెలుగుదేశం నాయకులకు చేరిపోయింది. మినిస్టరుగారు చెప్పినప్పుడు నేను విన్నాను దీంట్లో ఎవరికి ఇచ్చారో కూడా ఆయన చాలా క్లియర్‌గా చెప్పారు. మళ్లీ నేను అవన్నీ చెప్పక్కర్లేదు. వారు ఎవరికి ఇచ్చారు ఆ పట్టాలు? ఏ నిర్ణయంలో కూడా వారు ఎవర్నీ రానియ్యరా? ఏంటి ఈ అన్యాయం? అసైన్డ్ చేసిన భూములను కేపిటల్ సిటీకి కూడా తీసుకున్నారు. ఆ భూమి కూడా పేదలకు లేకుండా చేశారు. రాజధాని ప్రాంతాన్ని అంతటా మీ శాసనసభ్యులు కూడా నమ్మారు కదా. గొప్ప రాజధానిగా డెవలప్ చేశాం, చేస్తున్నాం, అందరూ సంతోషంగా ఉన్నారని వారు నమ్మారు కదా. ఆ కేపిటల్ సిటీలో ఎన్నికల్లో ప్రజలు ఏం తీర్పు ఇచ్చారు? ఒకదగ్గర ఒక కేపిటల్ పెడితే మిగతా ప్రాంతాలవారందరికీ ఆ ప్రాంతం మీద అసూయ ఉంటుంది. వాళ్లు వ్యతిరేకంగా వ్యవహరించారంటారు. మా దగ్గర కేపిటల్ వచ్చిందని ఇక్కడ సంతోషించేవాళ్లు ఎవరైనా ఉన్నారా? ఈ ప్రాంతంలో ఒక్క సీటు అయినా గెలిచారా? చివరికి వారి కుమారుడు పోటీ చేసినా ఓడించారు. ఏమి ఇండికేషన్ ఇచ్చారో ఆలోచించాలి. వారు చేస్తున్నది ఎవరి రాజధాని ఇది, ఎవరికి సంబంధించింది, ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ప్రమాణాలను

అది పెంచుతుంది? నేను దిగజారి మాట్లాడను గానీ వారు ఆలోచించుకోవాలి. ఎక్కడికి పట్టికెల్దామని ఇవన్నీ చేశారు? వారు ఇవాళ చేసిన పాపాల్ని రెక్టిఫై చేయాలి. లోక కల్యాణమో లోకేశ్ కల్యాణమో మాకు తెలియదు .

(సభలో నవ్వులు)

వారు దివ్యాత్మ, అదీ ఇదీ అన్నారు. దివ్యాత్మ కాదు ఇది, ప్రేతాత్మలాగా ఇక్కడ పాపాలు అన్నీ వెంటాడుతూ ఉంటాయి. ప్రేతాత్మ అని ఎందుకు అంటున్నానంటే, చేసిన పాపాలు ఏవైనా ఉండుంటే ఆ ప్రేతాత్మ వెంటాడి రోజూ హింసిస్తూ ఉంటుందట. అలాగే వారు ఈ రాజధానిలో చేసిన ఈ పాపాలు ప్రేతాత్మల్లా వెంటాడే ప్రమాదం ఉంది. రెక్టిఫై చేయకపోతే ఇది చాలా ప్రమాదమైన పరిస్థితి ఇది. తెలంగాణ నుంచి విడిపోయిన తర్వాత వచ్చిన అనుభవాల తర్వాత ఏ ప్రభుత్వాలు కూడా ఇటువంటి తప్పులు చేయకూడదు. అభివృద్ధి అన్ని ప్రాంతాలకు డిస్ట్రిబ్యూట్ కావాలి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి అలాగే రాయలసీమ. రాయలసీమ వాళ్లు ఇంకా అన్యాయమైన పరిస్థితిలో ఉన్నారు. వాళ్లకు అభివృద్ధి వద్దా? మన చుట్టూ ఉన్న సహచరులను బట్టే మన నిర్ణయాలు ఉంటాయి. ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో రాజధానిని పెడదామని ఒక నిర్ణయం తీసుకున్నారు. ఎందుకు పెడతారు సార్ అని అనుయాయులు అడిగితే బాగా వెనుకబడిన ప్రాంతం కదా, రాజధాని పెడితే ఇక్కడ డెవలప్ అవుతుందని చెప్పారు. పాపం కులమో, కాకపోతే డబ్బుల ఆశో, ఇంకొకటో తెలియనటువంటి మహానుభావుడు ఆయన. వాళ్లు ఏ మర్మం, మాయ లేని ప్రజల దృక్పథంలో ఆలోచించే వాళ్లు. అలాంటి ప్రకాశం పంతుల గారి నిర్ణయాన్ని కూడా అవహేళన చేశారు. అసెంబ్లీ డిబేట్‌లో చూశాను. ఆయనేదో ఇంట్లో ఉండి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అది తప్పు. ఆయన తీసుకున్న నిర్ణయంలో స్వార్థం లేదు. వెనుకబడిన ప్రాంతానికి ఒక నిర్ణయం ద్వారా ప్రయోజనం జరగాలన్న రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అతని నిర్ణయం ఉంది. మన నిర్ణయాలు అలా లేవు. ఇది తప్పు పట్టాలని కాదు. వారు తీసుకున్న నిర్ణయం ఎవ్వరికీ తెలియదు. రాజధానిని ఇంకా కన్ఫ్యూజ్ చేసి ఇక్కడ పెడతాము, అక్కడ పెడతాము అని కన్ఫ్యూజ్ చేసి ఇక్కడ అన్ని భూములను అందరిచేత కొనిపించేసి, ఇష్టమొచ్చినట్లు బౌండరీస్ దఫదఫాలుగా మార్చారు. కోర్టుల్లో దొరక్కుండా ఉండేందుకు కొన్ని చేశారు. అవి తెలివితేటలు అనగలం గానీ నైతికత అనలేము. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం కోర్టులో ప్రశ్నించడానికి అవకాశం లేదు గదా. వారి కేబినెట్ ఏంటి, అందులో ఉన్న డప్పులు వాయించే బృందం చేసినవి నిర్ణయాలా? నైతికత అంటే మీకు తెలుసు, రాష్ట్ర ప్రజలకు తెలుసు. కానీ న్యాయపరంగా దొరక్కుండా ఉండడానికి చేసిన పనులు అవి. ఆనాడు ప్రకాశం పంతులగారితో ఎలాంటి సహచరులు ఉన్నారంటే సర్దార్ గౌతు లచ్చన్న, ఎన్.జి.రంగా, తెన్నేటి విశ్వనాథం, తరిమెళ్ల నాగిరెడ్డి, సంజీవరెడ్డి లాంటి లీడర్స్ ఉన్నారు. మనచుట్టూ ఉన్న సలహాదారులు ఎవరుంటారో వాళ్లను బట్టే ఆలోచనలు వస్తాయి. మరి వారి చుట్టూ ఎవరున్నారు?

(సభలో నవ్వులు)

ఎవర్ని వారు పెట్టుకున్నారు? ఎందుకు అంత మంచి సలహా ఇస్తారు వాళ్లు? దాని చుట్టూ ఉన్నది కార్పొరేట్ కంపెనీలు.. సహచరులు ఎవరుంటే వారికి తగ్గ ఆలోచనలు వస్తాయి. ఎప్పుడో ఉన్న హైదరాబాద్‌ను నిర్మించిన నవాబ్. హైదరాబాదు కేపిటల్‌కు...

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నాలుగైదు వందల సంవత్సరాల క్రితం హైదరాబాదులో నవాబ్‌గారు హైదరాబాదు నగరానికి ఫౌండేషన్ స్టోన్ వేస్తూ అన్నారట. నేను పునాదిరాయి వేస్తున్న ఈ పట్టణం అన్ని వర్గాలు, అన్ని కులాలు, అందరూ ఈ ప్రాంతానికి చేరి ఒక చెరువులో నిండా చేపలు ఎలా కళకళలాడుతూ ఉంటాయో, ఈ నగరం అలా కళకళలాడాలని అతను ఆరోజు ఓహ్ అల్లా అని ప్రార్థన చేశాడట. మనం ఏం ప్రార్థన చేశాం? బడ్జెట్ హోటళ్లు, ఎప్పుడూ ఇవే ఎంతసేపూ. స్టార్ హోటళ్లు, రియల్‌ఎస్టేట్లు, రకరకాల కంపెనీలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఇతరులకు ఎవరికీ లేకుండా మన బంధువులు మనమే అంతా కేపిటల్. మరెవ్వరూ లోపలికి అడుగుపెట్టడానికి వీళ్లేకుండా కేపిటల్. తప్పు కాదా ఇది? స్వాతంత్ర్యం వచ్చి 80సంవత్సరాల తర్వాత ఇలాంటి నిర్ణయం చేస్తే మిగతా ప్రజలు ఏమైనట్టు? విజనరీ అని వారు నమ్మించి చాలామంది ఇంకా రాష్ట్రంలో భ్రమల్లో ఈ కేపిటల్ సిటీకి సంబంధించి ఇన్ని ప్రమాదాలు ఉన్నాయి కనుక ఈ ప్రభుత్వం ఇలా ఆలస్యం చేస్తోంది, ఆలోచన చేస్తుందని అనుకున్నారు. ఇంత ఆవేదన, ఇంత మోసం ఉంది.

(రద్దు చేసేయండి మరెందుకు అని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు అన్నారు)

అది వేరే విషయం. ప్రభుత్వం ఆలోచిస్తుంది. వివిధ ప్రాంతాల అభిప్రాయాలు చెబుతారు. రద్దు చేయాలో, ఏమి చేయాలో ప్రభుత్వానికి ఒక సభ్యునిగా నేను చెబుతాను.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దమ్ము, ధైర్యం ఉంటే అమరావతిని రద్దు చేస్తున్నామని చెప్పండి, ఈ సోదంతా ఎందుకు అని అన్నారు)

(అధికార పార్టీ సభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, ఆనాడు బ్రహ్మాండంగా వెలుగొందింది. అన్నివర్గాల ప్రజలు ఉన్నారు. వారు వేసిన ప్లాన్ ఎంత అన్యాయం?

(వాస్తవాలు చెబితే ప్రతిపక్షం వారికి వినడానికి కష్టంగా ఉందని అధికారపార్టీ సభ్యులు అన్నారు)

అధ్యక్షా, ఈ ప్రభుత్వాన్ని నేను ఒకటే కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో దగాచేయబడ్డ ప్రాంతాలు, సాధారణ ప్రజలు కోరుకునే రాజధాని, పరిపాలన రావాలి. పరిపాలన అంతా ఏదో ఒకదగ్గరే కేంద్రీకృతమైపోవడం ఎందుకు?

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎవరో ఈవిధంగా మాట్లాడితే బాగుండేది, కానీ ధర్మాన ప్రసాదరావు గారే ఇలా మాట్లాడటం బాధగా ఉంది, ఏమి చేస్తాం అన్నారు)

విశాఖపట్టణం లాంటి ప్రాంతం ఉంది. ఒక ఇన్‌స్టిట్యూట్‌ను తీసుకెళ్లండి. రాయలసీమలోని కర్నూలు వంటి కొన్ని ప్రాంతాలకు తీసుకెళ్లండి. అన్నీ ఒకదగ్గరే పెట్టడం ఎందుకు? లేకపోతే గతంలో హైదరాబాదులో జరిగిన అనుభవమే మళ్లీ ఎదురవుతుంది. మళ్లీ విద్వేషాలు వచ్చే ప్రమాదం ఉంది. నేను ఒక సభ్యునిగా అడుగుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే అభ్యంతరం)

ఇలాంటి పొరపాట్లు మళ్లీ చేయకండి. మళ్లీ మోసం జరిగితే ఇక భరించలేము. వెనుకబడిన అన్ని ప్రాంతాలకు పరిపాలన అందించండి. ఎగ్జిక్యూటివ్ ఒకదగ్గర, లెజిస్లేషన్ ఒకదగ్గర, జుడీషియరీ ఒకదగ్గర, అన్నీ వేర్వేరు దగ్గర పెట్టండి. అందరికీ రానివ్వండి. ఇప్పుడు ఇక్కడ పెట్టి ఏం చేయాలని? అన్నీ ఇక్కడ పెట్టి కొద్ది రోజులు పోయిన తర్వాత మళ్లీ అమరావతిని వదిలి పారిపోండి అంటే, మిగతావాళ్లు ఊరుకునే ప్రశ్నే రాదు. ఆ పొరపాట్లే జరగకూడదు. గౌరవ ముఖ్యమంత్రిగారు, కొత్త తరానికి నాయకులు. ఈ రాష్ట్రంలో అధికారాన్ని కొనసాగించాల్సిన వారు. తప్పకుండా ఈ ఫలాలు అందరికీ వెళ్లాలి. రాజధాని మాది, మాది, మాది, మాది అని అన్ని ప్రాంతాల వాళ్లూ, అందరూ అనుకునేవిధంగా..

(ఆయన మాట్లాడిన తరవాత మాకు మాట్లాడటానికి అవకాశమివ్వండని ప్రతిపక్ష పార్టీ సభ్యులు అన్నారు)

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: ఒక్క నిమిషం ప్రసాదరావుగారూ, (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీ ప్రాబ్లం ఏంటి, **when he is expressing his opinion deliberately, what is your problem? Why are you disturbing him?** కూర్చోండి, ఆయన మాట్లాడతారు. ఆయన్ని మాట్లాడనివ్వండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీ అభిప్రాయాన్ని చెప్పండి... **No... I don't allow to talk.** ఆయనను ఫ్రీగా మాట్లాడనివ్వండి.

(ప్రతిపక్షసభ్యులు వారి వారి స్థానాల్లో నిలుచొని మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదనేదే మా బాధ అని అన్నారు)

చంద్రబాబునాయుడు గారూ, దయచేసి కూర్చోండి. ఇది కరెక్టు కాదు. ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు **interrupt** చేయడం కరెక్టు కాదు. మీకు మాట్లాడే అవకాశమిస్తాం.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : (మైకు లేకుండా) అధ్యక్షా, పూర్తిగా చర్చ జరగాలి. 13జిల్లాలకు 13 Head of the Departments పెట్టాలి.

మ.2.40

శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADA RAO): ఈ రాజధాని చుట్టూ భూములు కొన్న వాళ్లు ఏమి చేశారు? రాజధాని ఇక్కడ ఉంటుంది. బోర్డర్లు ఇవి, ఆ దరిదాపుల్లో కొనండి అని ఆర్థిక స్తోమత కలిగిన, వారికి కావలసిన కొంతమందికి ఇన్‌డైరెక్ట్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారు. అప్పుడు తెలంగాణా వాళ్ల ఆవేదన కూడా అదే కదా! వారికి హైటెక్ సిటీలో ఒక అవకాశం వస్తే సేమ్ రియల్‌ఎస్టేట్ బిజినెస్ అక్కడ చేశారు. సేమ్ ఎక్స్‌పీరియన్స్‌తో ఇంకా పెద్దఎత్తున రియల్‌ఎస్టేట్ బిజినెస్ ఇక్కడ స్టార్ట్ చేశారు. రాజధాని చుట్టూ భూములు ఎవరు కొన్నారు? ఇక్కడ రాజధాని వస్తుందని తెలిస్తే రైతులు ధరలు ఎక్కువ పెంచేస్తారేమోనని, రైతులకు తెలియకుండా తెలివిగా ఇంకొక ప్రాంతంలో రాజధాని వస్తుందని భ్రమ పెట్టి అమాయకులందర్నీ అటు పంపించి ఇక్కడ అవకాశవాదులతో ఈ బోర్డరు చుట్టూ భూములు కొనిపించారు. వారికి కావలసిన బంధువుకు ఏపిఐఐసి ల్యాండ్ ఇప్పించారు. ఇప్పించి అది మళ్లీ రాజధానిలోకి వచ్చేట్టుగా బౌండరీలు మార్పించారు. ఎంత తప్పు ఇది. వారు ఇవన్నీ ఎవరు ప్రశ్నించరనుకున్నారా?

(ప్రివిలేజ్ మోషన్ ఇప్పుడు ఇవ్వాలి సార్ నిజం చెప్పాలంటే అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

చాలా సమాధానాలు ఆయన చెప్పాల్సినవి ఉన్నాయి. చెప్పాల్సి వచ్చినపుడు చెప్పండి. ఇది ఎందుకు చెయ్యాల్సి వచ్చిందో చెప్పండి. ఏపిఐఐసి ద్వారా లక్ష రూపాయలకు భూమి ఇప్పించి రాజధాని ప్రాంతంలోని వందల ఎకరాలు అలా చేస్తే ఎలా? అది తప్పు కాదా. అన్నిసార్లు బోర్డర్లు ఎందుకు మార్చాల్సి వచ్చింది?

(మీ రెవిన్యూ మంత్రిగారు ఉన్నప్పుడు ఇచ్చారు అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

అది ఎవరు ఇచ్చినా తప్పు. వారు బోర్డర్స్ ఎందుకు మార్చారు?

(ఆ భూమి ఈయన రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చాడు సార్ అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

G.O.Ms.No.269, dated 15-07-2015 క్లియర్‌గా మీ ప్రభుత్వం ఇచ్చినది. ఇలాంటి సమాధానాలు చెప్పాల్సి వస్తుంది.

(ముందు మొత్తం జీవో చదవండి అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

ఏది ఏమైనా టెక్నికాలిటీ కావాలి. రాష్ట్రం విడిపోయి కట్టుబట్టలతో వచ్చామని చెప్పారు. వారు చేసిన నిర్ణయాలకు రాజధాని నిర్మాణానికి ఎక్కడైనా పొంతన ఉందా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, కట్టుబట్టలతో వచ్చామని వారు చెప్పారు. ఐదు సంవత్సరాలలో ఐదు వేల కోట్లు పెట్టిన అనుభవం ఉంది కదా ! వీటన్నింటి మధ్యన వారు అనుకున్న రాజధాని ఎన్ని దశాబ్దాలలో జరుగుతుంది? అసాధ్యమని తెలిసిపోతోంది కదా! గ్రాఫిక్స్ చూపించారు. ఇక్కడ ఉన్న ఆశాభవనాలన్నింటికి కంచెలు పెట్టించారు. గ్రాఫిక్స్‌ని టీవీల్లో చూపించారు. ఇది అంతా పక్కా మోసం. నా లెక్కప్రకారం ఇప్పటి ప్రభుత్వానికి చాలా బాధ్యత ఉంది. అసైన్డ్‌ల్యాండ్‌ను తిరిగి పేదవాళ్లకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు, నిలబడ్డారు. సింగపూర్ కంపెనీ తీసేయడం సరైన నిర్ణయం. ఇలా చెయ్యకపోతే ఎవరు ఇష్టం వచ్చినట్టు వాళ్లు దోచుకుపోతుంటే, ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్లు కొల్లగొట్టేస్తుంటే ఏమిటిది? ఒక రాజ్యాంగంలో పనిచేస్తున్నట్టా? ఈ రాష్ట్రంలో కోర్టులు ఏమైనట్టు? రాజ్యాంగ వ్యవస్థలు ఏమైనట్టు? ఇది అన్యాయం కాదా?

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ఎక్కడో ఒకచోట బ్రేక్ పడాలి. బ్రేక్ పడింది. సరైన నిర్ణయం తీసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మేము వెనుకబడిన ప్రాంతాలకు చెందినవాళ్లం. అన్ని ప్రాంతాలకు విస్తరించే రాజధానిని ఇవ్వండి. ఇంకొకసారి మళ్లీ ఒక ప్రాంతం వారు మా ప్రాంతం విడిచిపెట్టి పొండి అనే మాట అనకూడదు. రాజధానిలో అందరం పాల్గొన్నామనే భావన కలగాలి. ఆ అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలివిగా ఆలోచించి ప్రజల అందరి తరఫున నిలబడండి. కొద్దిమంది ధనవంతులు, కొద్దిమంది బంధువుల వైపున కాదు. కోట్లాదిమంది ప్రజల తరఫున నిలబడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాంటి నిర్ణయాలు చెయ్యండి. దానికోసం నిపుణులను, రాజకీయపార్టీలను పిలవండి ఇక్కడ సభ్యత్వం లేని రాజకీయ పార్టీలను కూడా ఆహ్వానించండి. వారి సలహాలు ఏమిటో కనుకోవడంలో తప్పు ఏమీ లేదు. వారు ఈ ఐదు సంవత్సరాలు ఏమి చూపించారు? శివరామకృష్ణన్ కమిటీని కాదని నారాయణగారితో కమిటీ వేశారు. అది అపహాస్యం కాదా? వారు చెప్పినది తప్ప ఇంకొక మాటైనా నారాయణగారు మాట్లాడతారా? వారికి చాలా అభిమానస్తుడు. అతనితో కమిటీ వేసి శివరామకృష్ణన్ కమిటీని అవమానించారు. వారి సలహాదారులు ఎవరంటే సినిమా డైరక్టర్ రాజమౌళి. కొన్ని రోజులు మాకు అతని బొమ్మలు చూపించారు. బోయపాటి శ్రీను. వీళ్లందరూ రాజధాని సలహాదారులు. ఏమిటండీ అన్యాయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులైతే ఇంత మోసం చేస్తారా? మరొకసారి మోసపోవడానికి పునాదులు వెయ్యొద్దండీ, దయచేసి ఈ ప్రాంతాల ఆవేదనని పరిగణలోకి తీసుకోమని ఈ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. చిరకాలం గుర్తు పెట్టుకుంటారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజలు ఇంకొకసారి అన్యాయానికి గురి కాకుండా ఈ ప్రభుత్వం నిలబడుతుందనే మాట చెప్పాలి. ఇంకా అనేక విషయాలు ఉన్నాయి. వాటి జోలికి నేను పోదలచుకోలేదు. ప్రభుత్వం నుంచి మాకు సరైన హామీ రావాలని కోరుతున్నాను. అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ గుడివాడ అమర్‌నాథ్ (SRI GUDIVADA AMARNATH)(అనకాపల్లి): అధ్యక్షా, రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజానీకానికి సంబంధించి ఒక ప్రధానమైన అంశంపైన చర్చ జరుగుతుంది. 2014లో ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి, వాళ్ల మనోభావాలకు వ్యతిరేకంగా ఆంధ్రరాష్ట్ర విభజన జరిగినది. ఆంధ్రరాష్ట్ర ప్రజల్ని ఏ రకంగా ఇబ్బందులకు గురి చేసిందో, రాష్ట్ర ప్రజల మనోభావాలు ఏవిధంగా దెబ్బతిన్నాయో, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఏరకంగా రోడ్లు ఎక్కి పోరాటాలు చేశారో మనందరం చూశాం. కేంద్రప్రభుత్వం ఆరోజు విభజనపై నిర్ణయం తీసుకోవడం, దానికి కొన్ని రాజకీయ పార్టీలు సహకరించడం వలన విభజన జరిగింది. రాష్ట్ర విభజన ఒక ఎత్తైతే, దేశంలోనే అత్యున్నతమైన నగరంగా తయారైన హైదరాబాద్ లాంటి నగరాన్ని పది సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఆరోజు విభజన చట్టంలో దానిని ప్రవేశపెట్టడం జరిగింది.

మ.2.50

హైదరాబాదు లాంటి నగరం పోయిన తరవాత ఆంధ్ర రాష్ట్రం ఏరకంగా ముందుకు వెళ్తుంది, ఈ రాష్ట్రం ఏరకంగా అభివృద్ధి చెందుతుందనే పరిస్థితులలో 2014 ఎన్నికలు వచ్చాయి. 2014 ఎన్నికల సమయంలో అప్పటి రాజకీయ పరిస్థితులు, అప్పటి ప్రజల ఆలోచనలు, రాష్ట్రం ఏవిధంగా ముందుకు వెళ్లాలనే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు తీసుకున్న నిర్ణయం వచ్చిన ఫలితాలు మనం చూశాం. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తరవాత వారు తమ నిర్ణయాలను సమర్థించుకోవలసిన అవసరముంది. ప్రజాస్వామ్యంలో ఒకసారి అధికారంలోకి వచ్చిన తరవాత వారిని అయిదు సంవత్సరాలు భరించాల్సిన అవసరం కూడా ఉంది. ఈరోజు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఒక విషయాన్ని చెప్పాల్సిన అవసరముంది. విభజన చట్టంలో హైదరాబాదును పది సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా పెట్టినా విభజన తరవాత సంవత్సర కాలంలోనే హైదరాబాదులాంటి నగరాన్ని విడచిపెట్టి విజయవాడకు ఎందుకు రావల్సి వచ్చిందో కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఆ విషయం రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలుసు.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

అందుకు గల కారణాలు, బ్యాక్‌గ్రౌండ్ గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అనేక సందర్భాలల్లో ఇదే సభలో మాట్లాడుకున్నాం. వారి వ్యక్తిగత కారణాలవలన ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాదును వదలిపెట్టి వచ్చి అదేదో రాష్ట్రప్రజలకోసం త్యాగం చేసినట్లుగా నేను బస్సులో పడుకున్నాను, చెట్టుకింద ఉన్నాను, పుట్ట కింద ఉన్నానని చెప్పి ప్రజలను మభ్యపెట్టి రాష్ట్ర ప్రజల అవసరాలకోసమే నేను హైదరాబాదు నుంచి వచ్చేశానని చెప్పిన సందర్భాలు కూడా మనం చూశాం. ప్రస్తుత చర్చ అమరావతి రాజధానిపై జరుగుతున్నది. అమరావతి రాజధాని నిర్మాణం గురించి గత ప్రభుత్వం ఏమి చెప్పినా భారతదేశ చరిత్రలో అమరావతి ఒక పెద్ద కుంభకోణమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దానికి వారు సమాధానం చెబుతారో, ఏవిధంగా సమర్థించుకుంటారో తరవాత

చూద్దాం. అందులో జరిగిన అవకతవకలు, చాలా రుజువులు బయటపడుతున్నాయి. ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ గురించి గతవారంలో జరిగిన కేబినెట్ సమావేశంలో దానిని రద్దుచేయడం జరిగింది. అసైన్డ్ భూముల యజమానుల నుంచి తమకు అనుకూలమైన వారు తెల్ల కాగితాలపైన రాయించుకొని వారి పేర్ల మీద బదలాయించుకొన్న ప్రక్రియలను కూడా మనం చూశాం. అటువంటివాటిని రద్దుచేయడాన్ని కూడా మనం చూశాం.

కోర్ కేపిటల్ ఏరియాలో మొత్తం 217చ..కి.మీ. అంటే అందులో భూసమీకణద్వారా సమీకరించినది 33వేల ఎకరాలు కాగా ప్రభుత్వ భూమి కలుపుకొని మొత్తం 53వేల ఎకరాలు సమీకరించారు. సీఆర్డీయే పరిధిలో 8600 చ.కి.మీ.లలో మొత్తం దాదాపు 20లక్షల ఎకరాలను తీసుకొచ్చి వారికి కావలసినవారికి భూములు కేటాయించారు. హెరిటేజ్ సంస్థకు 14ఎకరాలు, వారికి కావలసినవారికి, అనుయాయులకు కూడా భూమి కేటాయించారు. దానిని అభివృద్ధి చేయడానికి, నాలుగైదు వేల ఎకరాలను అభివృద్ధి చేసుకోవడానికి చేసిన అతి పెద్ద కుంభకోణంగా రాష్ట్ర ప్రజలందరూ దీనిని చూస్తున్నారు. వాగు పోరంబోకులో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయాన్ని నిర్మించారు. వారు రాజధాని నిర్మాణంకోసం చెప్పిన పాలసీలలో అన్ని విభాగాలకు సంబంధించి అభివృద్ధి చేస్తామని nine in one అనే ఒక పాలసీ తీసుకొచ్చారు. Nine in one policy అని చెప్పిన all in oneగా వారు అభివృద్ధి చెందారు తప్ప ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడా కనపడడంలేదు. గత అయిదు సంవత్సరాల కాలంలో అప్పటి ముఖ్యమంత్రిగారు అనేక దేశాలు తిరిగారు. సింగపూర్ అన్నారు, మలేసియా అన్నారు, బీజింగ్, దావోస్, అమెరికా అన్నారు. ఆయా దేశాలు తిరిగివచ్చిన తరవాత పత్రికా సమావేశం పెట్టి ఈ ప్రాంతాన్ని సింగపూర్‌లా, కౌలాలంపూర్‌లా మారుస్తానన్నారు. ఆయా దేశాలకు వెళ్లి వచ్చినపుడల్లా ఆయా దేశాలలాగా మారుస్తానని చెప్పారు. ఈరోజు పేదలకు మంచి చేయాలన్నా, సంక్షేమ కార్యక్రమం అమలుచేయాలన్నా, పేదలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలన్నా కావలసినది ఒక మంచి రాజధాని కాదు, ఒక మంచి మనసు ఉండాలి. అలాటి మంచి మనస్సు ముఖ్యమంత్రిగారికి ఉంది.

మన ఇంజనీర్లకు ప్లాన్ అప్పగించి నిర్మాణం చేయమంటే మురికివాడలు కడతారని గత ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు గుర్తుచేస్తున్నాను. కన్సల్టెంట్ ఫీజుగా సుమారు రూ.850కోట్లు ఖర్చుపెట్టారు. దానిలో రూ.350 కోట్లు, లేదా రూ.400కోట్లు బిల్లింగ్ చేశారు. మిగిలినదంతా కూడా ఈ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తున్నది. మన రాష్ట్రంలోని, దేశంలోని మేధావులను వదలివేసి విదేశాలనుంచి మేధావులను తీసుకొచ్చి మన ముందు వారిని పొగడడాన్ని కూడా మనం చూశాం. వారికి విదేశీయుల మీద ప్రేమ తప్ప మనరాష్ట్రంలోని, మనదేశంలోని వారిని పైకి తీసుకొద్దామనే ఆలోచన లేదు. ప్రపంచ దేశాలలో ఎన్నో బహుళ జాతి కంపెనీలకు మన దేశీయులే సీఈవోలుగా ఉన్నారు. ఇందులో పెద్ద మార్కెటింగ్ స్కిల్స్ అంటూ కొత్తగా పెట్టారు. దేశంలోని అన్ని నదులనుంచి నీరు తీసుకురావడం, అన్ని ప్రాంతాల నుంచి మట్టి తీసుకురావడం అందరినీ మట్టి పంపించమనడం చేశారు. అప్పటి

ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో ప్రయాణిస్తూ చెంబులోనుంచి నీరు తీసి భూమిపై చల్లారు. రాజధాని నిర్మాణం ఎలాగూ జరగలేదు, మూడు పంటలు పండే భూములు కూడా నీరు నీరు చల్లారో, యాసిడ్ పోశారో గానీ, ఏమి పోశారో తెలియదు కానీ కనీసం పండాల్సిన పంటలు కూడా పండడంలేదు. ఈరకమైన మార్కెటింగ్ స్కిల్స్ చేసి రాష్ట్రంలోని ప్రజల మనోభావాలను దెబ్బకొట్టారు. నేను తిరుపతిలో హుండీలు చూశాను గానీ సచివాలయంలో ఎక్కడా హుండీలు చూడలేదు. వారికి సంబంధించిన కొన్ని పత్రికలు ప్రజలనుంచి విరాళాలు ఆహ్వానిస్తూ పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం లాంటివి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మార్కెటింగ్ స్కిల్స్ కింద వస్తాయి. అందులో వారు దిట్ట కావున వారు అలాంటి కార్యక్రమాలు చాలా చేశారు. (మాకీ అసోసియేట్స్ వారు రాసిన లేఖ చూపిస్తూ) మాకీ అసోసియేట్స్ వారు రాసిన లేఖ ఇది. గతంలో ఇలాంటివి చాలా చూశాం. ఆంధ్రప్రదేశ్‌లో చెత్త పాలన, ఆంధ్రప్రదేశ్ కంటే బిహార్ బాగుందనే అనే మాటలు జపాన్‌కు చెందిన మాకీ అసోసియేట్స్ తెలియజేసింది. వచ్చే ఒలంపిక్స్ అమరావతి రాజధానిలో నిర్వహిస్తామని చెప్పారు. వారు చెప్పిన మాటలను నేను మరొకసారి ఈ రాష్ట్ర ప్రజలకు గుర్తుచేస్తున్నాను. మనం వస్తున్న ఈ రహదారిలో ఎక్కడైనా మండలస్థాయి పోటీలు నిర్వహించడానికి అసలు అవకాశముందా? కానీ వచ్చే ఒలంపిక్స్ అమరావతిలో నిర్వహిస్తామని అప్పటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. చిన్నప్పుడు మా పెద్దలు చెప్పేవారు.

మ.3.00

అధ్యక్షా, నా చిన్నప్పుడు మా పెద్దలు విఠలాచార్య అనే పెద్ద డైరెక్టర్ పెద్ద పెద్ద సెట్టింగులు వేస్తుంటారు అని చెప్పేవారు. విఠలాచార్య సెట్టింగులన్నీ ఈరోజు అమరావతిలో కనబడుతున్నాయని చెప్పడం జరిగింది. అటువంటివన్నీ మనం చూశాం. పోనీ తాత్కాలికంగా కట్టిన భవనాలు బాగున్నాయా, ఉన్నవాటిలో ఏదో తలదాచుకుందాం, ఈరోజు అసెంబ్లీకి రోజూ వచ్చి దాదాపుగా 10, 12 గంటల సమయాన్ని వెచ్చిస్తున్నాం నిర్మాణాలైనా బాగా జరిగాయా అంటే అసెంబ్లీకి వచ్చేటప్పుడు మా ఆవిడ నా బ్యాగులో రోజూ రెయిన్ కోట్ పెడుతోంది. ఎప్పుడు వర్షం వస్తుందో, వర్షం వస్తే ఎప్పుడు కారిపోతుందో, మీరు ఎక్కడ తడిసిపోతారో, బట్టలు తడిసిపోతే మరలా 30 కిలోమీటర్లు విజయవాడ వెళ్లి ఎక్కడ బట్టలు మార్చుకొస్తావు కాబట్టి ఒక రెయిన్‌కోట్ పెట్టుకొని వెళ్లు అని చెబుతున్నారు. ఈరకమైన పరిస్థితుల్లో ఇక్కడ భవన నిర్మాణాలు ఉన్నాయి.

అధ్యక్షా, ఇందాక పెద్దలు చెప్పారు. ఈ రాజధాని నిర్మాణానికి కొంత మంది సినిమా యాక్టర్లను తెచ్చారని చెప్పారు. రాజధాని నిర్మాణానికి రాజమౌళిని, చంద్రయాన్‌ను ఎగరేయాలంటే చంద్రమోహన్‌ను కాదు తీసుకురావలసింది. సరైన మంచి వ్యవస్థను, మంచి సలహాదారులను ఈ ప్రాంతానికి ఏమి మేలు జరుగుతుందో ఆలోచన చేసే వ్యక్తులను తీసుకువచ్చి అటువంటి నిర్ణయాలు తీసుకోవాలి. కేవలం మనం బాగుండాలి. మనతో ఉన్న మనుషులు బాగుండాలని హైదరాబాద్‌లాంటి భాగ్యనగరాన్ని వదిలేసి మనం ఇక్కడ సొంత భాగ్యనగరాన్ని నిర్మాణం చేసుకుందామనే స్వప్రయోజనాల

కోసం చేసిన ఆలోచన తప్ప మరొకటి కాదు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి. అనేక రాజధానులు కలిగిన దేశాలున్నాయి. మల్టిపుల్ కేపిటల్స్ కలిగిన దేశాలున్నాయి. ఉదాహరణకు సౌత్ ఆఫ్రికాకు మూడు రాజధానులున్నాయి. ఒక లెజిస్లేటివ్ కేపిటల్ ఉంది. ఒక ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ఉంది. ఒక జ్యుడిషియల్ కేపిటల్ ఉంది. ప్రపంచ దేశాల్లో అనేక దేశాలకు మల్టిపుల్ కేపిటల్ నగరాలున్నాయి. ఈరోజు అటువంటి పరిస్థితులను గతంలో జరిగిన తప్పిదాలు, గతంలో మన రాష్ట్రానికి జరిగిన నష్టం... హైదరాబాద్ నగరాన్ని మనం వదులుకోవలసిన పరిస్థితులు వచ్చాయి. మన ప్రాంత ప్రజలు, మన రాష్ట్రంలో ఉన్న ప్రజలు నష్టపోయారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని వెనుకబడిన జిల్లాల్లో రాయలసీమ నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు ఈ ఏడు జిల్లాలకు సంబంధించిన సంవత్సరానికి బ్యాక్‌వర్డ్ రీజియన్ డెవలప్‌మెంటు ఫండ్ దాదాపుగా రూ.350 కోట్లు వచ్చేది. ఆ రూ.350 కోట్లు కూడా ఈ పెద్ద మనిషి తీసుకుని వచ్చి వీళ్ల అవసరాల కోసం ఇక్కడ ఖర్చు చేసిన సందర్భాలున్నాయి. పూర్తిగా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే కార్యక్రమాలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నాను. ఈరోజు 52,000 ఎకరాలు ఎకరానికి రెండు కోట్ల రూపాయల చొప్పున ఖర్చు చేయాలనే ఒక ఆలోచన చేయడం అంటే దాదాపుగా 50,000 ఎకరాలకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని వాళ్ల ఆలోచన చేశారు. కానీ ఐదు సంవత్సరాల్లో ఖర్చు పెట్టింది రూ.5000 కోట్లు. దానికి సంవత్సరానికి పడే వడ్డీ దాదాపుగా రూ.600 కోట్లు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి అక్కడ నిర్మాణాలు చేస్తే రేపు రాయలసీమకు నీరందించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆలోచన చేస్తున్న ప్రాజెక్టులు, దాదాపు రూ.60,000 కోట్లు, రూ.70,000 కోట్లు ఖర్చవుతుంటే దానికి ఖర్చు పెట్టాలా, లేకపోతే ఉత్తరాంధ్ర ప్రాంతానికి మూడు జిల్లాలకు నీరందించడం కోసం ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఆలోచన చేసిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.16,000 కోట్లు ఖర్చు పెట్టాలా లేకపోతే మొన్న అంత వర్షాలు పడినా రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు నీరందడం లేదని కనీసం ప్రాజెక్టులోని కెనాల్స్ వైడెన్ చేసి ఆ ప్రాంతానికి నీరందించే కార్యక్రమాలకు రూ.20,000 కోట్లు ఖర్చు పెట్టే కార్యక్రమానికి డబ్బు ఖర్చుపెట్టాలా? లేకపోతే నాడు-నేడు కార్యక్రమం క్రింద ఈ రాష్ట్రంలో ఉన్న 45,000 పాఠశాలల నిర్మాణం కోసం, ఆధునీకరణ కోసం, వాటి అభివృద్ధి కోసం రూ.15,000 కోట్లు ఖర్చు పెట్టాలా? అలాగే రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రుల అభివృద్ధి కోసం రూ.15,000 కోట్లో, రూ.20,000 కోట్లో అవసరం, దానికోసం ఖర్చు పెట్టాలా? లక్ష కోట్ల రూపాయలు తీసుకుని వచ్చి వారు పేరు పెట్టిన అమరావతికి ఇంత డబ్బు ఖర్చు పెట్టి చేస్తే ఈరోజు రాష్ట్రంలో ఎంతో మంది పేదవారు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి సంక్షేమ కార్యక్రమాలను అందించి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. ఈ రాష్ట్రంలో ప్రధానంగా విద్య, ఆరోగ్యం అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, వాస్తవానికి ఆరోజు శివరామకృష్ణన్ కమిటీ వచ్చినప్పుడు వారు సరైన నిర్ణయాలు చెబుతారు, మన ప్రాంతం బాగుండాలనో, లేక రాష్ట్రం బాగుండాలనో మంచి నిర్ణయాలు తీసుకుంటారని

ఆలోచన చేసి ఆరోజు ఎవరమూ మాట్లాడలేదు. ఆరోజు వారి నిర్ణయాలేవో వారు తీసుకుని, వారు సూచనలు చేస్తే వారు అక్కడ భూములు కొన్నారని వారి మీద కూడా లేనిపోని ఆరోపణలు చేశారు. వాస్తవానికి ఆరోజు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు 2004 నుంచి 2009 వరకు హైదరాబాద్‌తో పోటీగా విశాఖపట్టణం లాంటి నగరాన్ని అభివృద్ధి చేయాలని అనేకరకాలైన ప్రాజెక్టులు విశాఖపట్టణానికి తీసుకురావడం జరిగింది. ఈరోజు రాష్ట్ర విభజన జరిగిన తరవాత హైదరాబాద్‌తో కనీసం పోటీపడే ఏకైక నగరం ఏదైనా ఉందంటే మన రాష్ట్రంలో విశాఖపట్టణం ఒకటి. రెండు పోర్టులున్నాయి. బ్రహ్మాండమైన రైల్వే కనెక్టివిటీ ఉంది, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంది. కావలసిన ఇండస్ట్రీలున్నాయి. కావలసిన ల్యాండ్ ఉంది. ఈరోజు అన్నిరకాలుగా సరైన వాతావరణం ఉంది. ఈరోజున విశాఖపట్టణంలో రాజధాని పెడితే కనీసం ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది, ఉత్తరాంధ్రతోబాటు రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని మా మనసులో విశాఖపట్టణాన్ని రాజధాని చేస్తే బాగుంటుందని మాకు అనిపించినప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్రం బాగుండాలని రాష్ట్ర ప్రజలందరికీ అనుకూలంగా ఆలోచన చేస్తారని మేము ఆశతో ఎదురుచూసినప్పటికీ మా ఆశల మీద నీరుజల్లే కార్యక్రమం చేశారు. ఈరోజు అటువంటి విశాఖపట్టణాన్ని తప్పకుండా జగన్మోహన్ రెడ్డి గారు అభివృద్ధి చేస్తారని భావిస్తున్నాను. ఇందాక నేను చెప్పినట్లుగా ఏదైతే మల్టిపుల్ కేపిటల్స్ ఉన్నాయో ఆ లైనులోకి తీసుకుని వచ్చి లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యుడిషియల్ ఆయా ప్రాంతాలలో పెట్టి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తారన్న నమ్మకం ఉంది. ఏదేమైనప్పటికీ ఆఖరుగా ఇప్పుడే వార్తల్లో చూశాను. పాకిస్తాన్‌కు దేశద్రోహం చేసిన ముషారఫ్‌కు మరణశిక్ష వేశారు. మరి ఈ ఐదు సంవత్సరాల కాలంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో కొత్తగా ఆయనను ముఖ్యమంత్రిని చేసి ఈ రాష్ట్ర భవిష్యత్తును ఆయన చేతిలో పెట్టి ఆయనేదో మంచి చేస్తాడని అనుకుంటే ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ద్రోహం చేసిన ఈ వ్యక్తిని ఏమి చేయాలో ఈ రాష్ట్ర ప్రజలే నిర్ణయిస్తారని ఈ సందర్భంగా తెలియచేసుకుంటూ అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.జె.ఆర్.సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, ఇంత గొప్ప చరిత్రాత్మకమైన చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, సభా నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మీద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇప్పటి వరకూ పెద్దలు ధర్మాన ప్రసాదరావు గారు, మా సోదరులు ఇద్దరు ఇచ్చిన సుదీర్ఘమైన ప్రసంగాలలో రాజధానిపేరుతో జరిగిన కుంభకోణాన్ని ఈ సభలో ఉంచడానికి వారు చేసిన ప్రయత్నానికి కొనసాగింపుగా నేను కూడా కొన్ని విషయాలు ఈ సభ దృష్టికి మీద్వారా తీసుకురావడానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్నాను. రాష్ట్ర విభజన జరిగినప్పుడు, ఆ విభజన సమయంలో ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరుతో మనకు ఒక రాజధాని ఉండాలి అని ఆ

రాజధానిలో అందరికీ స్థానం ఉండాలని ఆ రాజధానిలో మాకంటూ ఒక స్థానం ఉండాలని సామాన్యులు, దళితులు, బలహీన వర్గాలు, మైనారిటీలు భావించారు. అత్యంత బాధాకరమైన సందర్భంలో రాష్ట్ర విభజన జరిగినప్పుడు జనాభా నిష్పత్తి ప్రకారం కొత్తగా నిర్మించబోయే రాజధానిలో మాకూ స్థానం ఉంటుందని అత్యధిక జనాభా కలిగిన ఈ రాష్ట్రంలోని ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు భావించారు.

మ.3.10

కానీ దురదృష్టవశాత్తు సహజసిద్ధమైన ధోరణి నుండి నేను మారానని, నేను మారిన మనిషినని ఇక నుంచి కొత్తగా నన్ను చూస్తారని 2014లో గౌరవ ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారు ఊరు వాడా తిరిగి ప్రచారం చేసుకున్నారు. నేను మాత్రమే రాజధానిని కట్టగలనని, నాకు సుధీర్ఘమైన అనుభవం ఉందన్నారు. వారి అనుభవాన్నంతా రంగరించి నూతన రాజధానిని నిర్మించడానికి వారు నెరవేరుస్తానన్న హామీలను నమ్మిన ప్రజానీకం 1.5 శాతం అధిక ఓట్లతో వారికి విజయాన్ని అందించారు. చదువుకున్న వాళ్లు, మేధావులు ప్రపంచంలో నివసించే తెలుగువారు చంద్రబాబు నాయుడు గారు నిర్మించబోయే ఆ అమరావతి నగరం భ్రమరావతిగా మిగిలిపోతుందని ఊహించలేకపోయారు. అంచెలంచెలుగా సమయానుకూలంగా వారి మాయమాటలతో గ్రాఫిక్ జిమ్మిక్కులతో ప్రచార ఆర్భాటాలతో ఆంధ్రరాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుత్రోవ పట్టించడమే కాకుండా 33 వేల ఎకరాలను మనం కూర్చున్న ఈ తుళ్లూరు మండలంలోని పరిసర ప్రాంతాల్లోని రైతాంగాన్ని నమ్మించారు. రైతులకు సంబంధించిన వ్యవసాయ భూమి 33 వేల ఎకరాలను తీసుకున్నారు. మొత్తం మీద 54 వేల ఎకరాల పైచిలుకు భూమినంతటినీ తీసుకుని వారు కట్టించే రాజధానిలో మాకు స్థానం ఉంటుందని ఆశపడిన ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు తీవ్రమైన అవమానం జరిగిందని ఈ సభ ముందు ఉంచడానికి చాలా బాధపడుతున్నాను. ఎందుకు చెబుతున్నామో తెలుసా అధ్యక్షా? ఇది ఒక గేటెడ్ కమ్యూనిటీగా మారిపోయింది. ఈ రాజధానిలోకి ప్రవేశించాలంటే, ఈ రాజధానిలో ఒక సెంటు భూమిని కొనుక్కోవాలంటే, ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు కనీసం ఊహలకు కూడా అందని స్థాయిలోకి ఈ ప్రాంతాన్ని తీసుకెళ్లారు. అందాక కాకపోయిన చాలా బాధాతప్త హృదయంతో మీ ముందుకు తీసుకొస్తున్నాము. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా సవినయంగా మనవి చేస్తున్నాము. ఎందుకంటే వినే నాయకుడు, ఉన్నానని చెప్పే నాయకుడు, నేను చేస్తానని చెప్పిన తదుపరి తప్పనిసరిగా చేసే నాయకుడు ఈ సభకు నాయకత్వం వహించే ఈ శుభ సందర్భంలో మాకు జరిగిన అవమానాలు, మాకు జరిగిన అన్యాయాలు, మమ్ములను పదేపదే హింసించిన కోణాలన్నింటినీ తమరి ద్వారా ఈ సభ ముందుకు తీసుకొస్తున్నాము. అధ్యక్షా మనం నివసించే ఈ ప్రాంతం వ్యవసాయాధారిత ప్రాంతం. ఈ ప్రాంతానికి కరకట్ట ఉంది. కరకట్టకు అవతల నది ఉంది. ఆ నదికి ఇవతల ప్రాంతంలో జీవించే వాళ్లు వ్యవసాయం చేసుకుంటున్న వాళ్లందరూ దళితులు, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వాళ్లే అత్యధిక శాతం. 99 శాతం మంది మాదిగలు, మాలలు, ఎరుకుల, యానాది కులస్తులు ఉన్నారు. వాళ్ల దగ్గరే భూములున్నాయి. కానీ

అవన్నీ అసైన్డ్ భూములుగా ఉన్నాయి. లేదా నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్నాయి. అనుభవంలో ఉన్న భూములుగా ఉన్నాయి. అవి రికార్డుల్లో కూడా ఉన్నాయి. నిన్న జరిగిన ప్లాట్ల కేటాయింపుల్లో ఎంత దారుణమైన మోసం జరిగిందో తెలుసా అధ్యక్షా? సామాజిక కోణంలో.. ఈరోజు ఈ సభలో మీ అందరి మధ్యలో నిండు సభలో హృదయపూర్వకంగా మేము అడుగుతున్నాము. మా భూములకు ఎందుకు వెల తగ్గించారు? ఎస్సీలకు సంబంధించిన అసైన్డ్ భూముల ధరలను ఎందుకు తగ్గించాడో ఆనాటి ముఖ్యమంత్రైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ సభకు సమాధానం చెప్పి తీరాల్సిందేనని మేము అడుగుతున్నాం ఈ రోజున అసైన్డ్ భూముల వంద గజాలు వాణిజ్య స్థలం ఇచ్చారు. 800 గజాలు ఇంటి స్థలాలకు ఇచ్చారు. అదే పట్టా భూమి అయితే వెబ్ ల్యాండ్‌లో ఉన్న భూములైతే ఇంటి స్థలం 1000 గజాలు ఇచ్చారు. 250 గజాలు పట్టా భూములకు ఇచ్చారు. 450 గజాలేమో వెబ్‌ల్యాండ్ భూములకు ఇచ్చారు. ఎందుకు అసైన్డ్ భూములకు కూడా ఇతరులతో సమానంగా 450 గజాల వాణిజ్య భూమిని ఎందుకు ఇవ్వలేకపోయారో ఆనాటి ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన నారా చంద్రబాబు నాయుడుగారు ఈ సభకు సమాధానం చెప్పాలి. ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభాగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వారు సమాధానం చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. అందాక ఎందుకు వారు కేటాయించిన ఇళ్ల స్థలాలలో, చాలా మంది నా తోటి మిత్రులకు తెలుసో తెలియదో, తమరి ద్వారా ఈ నిండు సభను వీక్షిస్తున్న ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి తెలుసో తెలియదో, ఈ రోజు ఈ నిండు సభలో బహిర్గతం చేస్తున్నాను. ఈ నూతన రాజధాని అమరావతిలో ఖచ్చితంగా అంటరానితనం జరిగింది. కావాలంటే మీరు రికార్డులను చూడండి. సంబంధితశాఖ మంత్రి గారిని మీరు ఆదేశించండి. గౌరవ ముఖ్యమంత్రిగారిని మేము అభ్యర్థిస్తున్నాం. జరిగిన భూకేటాయింపులలో మాకిచ్చిన ఇళ్ల స్థలాలను, ఎస్సీలందరికీ ఒక చోట కేటాయించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలందరికీ వాణిజ్య ప్లాట్లు ఒక చోట కేటాయించారు. కొన్ని కులాలకు ఒక చోట కేటాయించారు. దీనిని ఏమంటారు అధ్యక్షా? దీనిని ఖచ్చితంగా అంటరానితనం అంటారా, లేదా అని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని తమరి ద్వారా అడుగుతున్నాం. వారి ఒంటి నిండా కుళ్లు కుతంత్రాలతోబాటు అణువణువునా దళిత వ్యతిరేక వాదం వారి మనస్సులో ఉంది. కాబట్టి వారి వాదాన్ని ఆనాటి నారాయణకు అందించారు. ఆ నారాయణ అధికారులకు అందించాడు వారందరు కలిసి ఈ నూతన రాజధానిలో అంటరానితనాన్ని వెలుగెత్తి ప్రపంచానికి చాటారు. ఇది నేను చెప్పిన సామాన్యమైన మాట కాదు. మీరు దయచేసి రికార్డులను చూడండి. ఆ రికార్డులలో ఇళ్ల స్థలాల్లో ఎస్సీలకు ప్రత్యేకమైన స్థలాలు కేటాయించబడ్డాయో, లేదో చూడమని కోరుతున్నాను. అలాగే వారు చెప్పారు నేను ప్రపంచాన్ని తలదన్నే రాజధానిని కడతానన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని వారు నిర్మించి ఉంటే ఈరోజున ఈ నిండు సభలో తమరి ద్వారా తోటి సభ్యులందర్నీ అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ 23 సీట్లను ఎందుకు గెలిచిందో తెలుసా అధ్యక్షా? ఇక్కడ కుల వివక్షత జరిగింది. కులపరమైన ఏర్పాట్లు జరిగాయి. కులాల వారీగా పంపిణీలు జరిగాయి. లీకేజీలు జరిగాయి. ఈ సీఆర్‌డీఏ పరిధిలో 20 ఎమ్మెల్యే టికెట్లు ఉంటే దాంట్లో వైఎస్ఆర్‌సీపీ – వైఎస్

జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో 17 అసెంబ్లీ సీట్లను గెలిచింది, నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కేవలం మూడు సీట్లను మాత్రమే గెలిచింది. ఇదే ప్రజలు వారికిచ్చిన తీర్పు అని చెబుతున్నాము. చిట్టచివరకు తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీనే గెలిచింది. ఇక్కడ అత్యధిక జనాభా వారిని వ్యతిరేకించారు. అత్యధిక జనాభాకు వారు తీవ్రంగా అన్యాయం చేశారు, అవమానాలు చేశారు, అవహేళన చేశారు. ఈ ప్రపంచాన్ని తలదన్నే ఈ రాజధాని ప్రాంతంలో ఎందుకు 144 సెక్షన్ పెట్టాల్సిన ఆవశ్యకత ఎందుకు వచ్చింది? ఎందుకు రాత్రుల్లో ఇళ్ల మీదపడి రైతులను బెదిరించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారో ఈ సభకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఢిల్లీ నుంచి పిలిచారు, ప్రపంచంలో ఉన్న బంధువులందర్నీ పిలుచుకున్నారు. ఇదొక కుటుంబ వ్యవహారంలాగా చేశారు. స్వయానా మోదీ గారిని తీసుకొచ్చి ఉద్ధండరాయునిపాలెంలో జరిగిన ఆ ఫౌండేషన్ కార్యక్రమానికి వందల కోట్ల రూపాయలను వెచ్చించారు. కానీ ఆ ఫౌండేషన్ రాయి ఎక్కడ ఉందో తెలుసా అధ్యక్షా? దయచేసి ఈ సభా ముఖంగా మిమ్మల్ని తమరి ద్వారా సభ్యులందర్నీ, సంబంధిత మంత్రివర్యులను అడుగుతున్నాను. దయచేసి అక్కడ శుభ్రం చేయించండి. భారత ప్రధాని వచ్చి ఫౌండేషన్ వేసిన ఆ ఫౌండేషన్ స్టోన్ చుట్టూరా పిచ్చి చెట్లు మొలిచాయి. వారు అక్కడే నిన్న బోర్లా పడి దణ్ణం పెట్టుకున్నారు. అయినా గానీ వారికి పాప క్షమాపణ జరగదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే నదీ పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలకు ఈరోజు అడుగుతున్నాను. వారు నిన్న కేవలం రోడ్ల కోసం కేంద్ర ప్రభుత్వం పంపించే నిధుల నుండి సుమారు రూ.3,210 కోట్లను ఖర్చు పెట్టారు. ఈ నిండు సభలో ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం తరఫున, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల తరఫున, పన్నులు కట్టిన సామాన్య ప్రజానీకం తరఫున అడుగుతున్నాను. ఈ రాజధానికి రావడానికి మనకు కనీసం 40 అడుగుల వెడల్పు కలిగిన రోడ్డు ఉందా, లేదు కానీ ఆయన చెబుతున్నారు ప్రపంచాన్ని తలదన్నే రాజధానిని కట్టానన్నారు. ఇలా అవమానకరమైన మాటలు చెబుతూ, ఈ ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలు ఊళ్ల మీద పడి రోడ్లను ఆక్రమించుకున్నారు, స్మశానాలను ఆక్రమించుకున్నారు, ఆలయ భూములను ఆక్రమించుకున్నారు. చెరువులను, కుంటలను ఆక్రమించుకున్నారు. అడ్డుగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను రాత్రికిరాత్రే అరెస్టులు చేసి జైల్లో పెట్టించారు. ఎక్కడైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవాలని చూస్తే మారణ హోమం సృష్టించాలని చూశారు. స్వయానా ఈ నిండు సభలో తమరి ద్వారా ఒకే ఒక్క సంఘటనను గుర్తు చేస్తున్నాను. మీరందరూ యూట్యూబ్‌లో కూడా చూసుంటారు. ఈ రాజధాని ప్రాంతానికి సంబంధించిన ఉద్ధండరాయునిపాలెం మాదిగ పల్లెకు చెందిన శ్రీ నందిగం సురేష్‌ను ఆ రోజున పొలాలను తగులబెట్టారన్న ఒక ఫాల్స్ కేసులో మా సోదరుడ్ని సీఐ ద్వారా డీఎస్పీ ద్వారా తీసుకెళ్లి అవమానాలు చేశారు.

మ.3.20

వారు అవమానాలు చేస్తే ఈరోజున మా నందిగం సురేశ్‌ను మా అన్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు స్వయాన దిల్లీలో కూర్చోబెట్టారు. అదీ జగన్మోహన్ రెడ్డి గారంటే. వారికి భయపెట్టడం, అవమానపర్చడం, దళితులను అవమానం చేయడం, దళితులను ఊచకోత కోయడం తెలుసు. వారు దళిత వ్యతిరేకవాది అని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మేము నూతన రాజధాని నిర్మించే సమయంలో ఇది ప్రజా రాజధానిగా ఉండాలని కోరుకున్నాం. ఆశించాం, ప్రజలందరికి అందుబాటులో ఉండే రాజధానిగా ఉండాలని కోరుకున్నాం. ప్రజలందరూ ఇది మా రాజధాని అని చెప్పుకోవాలని కోరుకున్నాం. కానీ మాకు ఎక్కడుంది స్థానం? మాకు స్థానం ఉందా? ఈరోజున ఈ నిండు సభలో మీ ద్వారా అతి వేదనాకరమైన ఒక సంఘటన గురించి చెబుతున్నాను.

అధ్యక్షా, 33 వేల ఎకరాల వ్యవసాయ భూమి రాజధాని నిర్మాణం కోసం తీసుకున్నారు. 33 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఆరోజున గత ప్రభుత్వం సమీకరించింది. 33 వేల ఎకరాల వ్యవసాయ భూమి వరకే నేను లెక్క చెబుతాను. దయచేసి గౌరవ ముఖ్యమంత్రివర్యులు, సంబంధిత మంత్రివర్యులు, ఆర్థిక శాఖ మంత్రివర్యులు కోణాలు చూడాలని చెప్పి అడుగుతున్నాను. ఎందుకంటే మనసున్న నాయకుడు కాబట్టి, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి కుమారుడు కాబట్టి, మంచి మనస్సుతో పరిపాలిస్తున్నాడు కాబట్టి ఈ మాదిగలు, మాలలు, ఎరుకల, యానాది కులాలు బాధపడే విధానం వారికి అర్థమవుతుంది ఆ పెద్ద మనిషికి నారా చంద్రబాబు నాయుడు గారికి అర్థం కాలేదు కాబట్టి మీద్వారా తెలియపరుస్తున్నాం. రాజధాని నిర్మాణం నిమిత్తం 33 వేల ఎకరాల వ్యవసాయ భూమిని తీసుకున్నారు. అందరం రైతుల గురించే మాట్లాడుకుంటున్నాం. రైతులకు జరిగిన నష్టం గురించే మాట్లాడుకుంటున్నాం. కానీ రైతు కూలీలు ఉన్నారు. ఆ రైతు కూలీల ఒక ఎకరం భూమి సాగుచేయడానికి ఒక సీజన్‌లో వంద పనిదినాలు ఖర్చు అయితే, ఆ లెక్కన 33 వేల ఎకరాలకు 33 లక్షల పనిదినాలు కోల్పోయారు. 33 లక్షల పనిదినాలు ఐదు సంవత్సరాల పాటు గత ప్రభుత్వ హయంలో కోల్పోతే 1 కోటి 65 లక్షల పని దినాలు కోల్పోయారు. 1 కోటి 65 లక్షల పని దినాలు X రూ. 500/- ల చొప్పున సాలీనా ప్రతి రోజు వ్యవసాయ కూలీలు సంపాదిస్తారు. ఎందుకంటే మూడు సీజన్లు పనికి వెళ్తారు. మూడు పంటలు పండించేఈ ప్రాంతంలో సుమారుగా రూ. 825.00 కోట్లు రైతు కూలీలకు జరిగిన నష్టం. రైతు కూలీలు ఎవరు? గ్రామంలో నివసించే సన్న, చిన్నకారు చిన్న కుటుంబాలు, దళితులు, బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలు, మా మాదిగలు, మాలలు, ఎరుకల, యానాది, కమ్మరి కులాలు ఈరోజున పని లేకుండా ఇంట్లో కూర్చున్నారు. వాళ్లు ఆరోజున రైతులకు ఏమని చెప్పారు. పొలాలు తీసుకున్న రైతులకైతే ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు, ఇండ్లు ఇస్తామన్నారు, వాణిజ్య భూములిస్తామన్నారు. కానీ రైతు కూలీలకు వారు ఏమని చెప్పారు? Skill Development Centres ఏర్పాటుచేస్తామని చెప్పారు. Skill Development Centres ద్వారా ట్రైనింగ్ ఇచ్చి మీ అందరికీ ఉద్యోగాలిచ్చే ఏర్పాటుచేస్తామన్నారు. ఎక్కడ ఆ ఉద్యోగాలు వచ్చినాయి? చిట్టచివరకు ఈ తాత్కాలిక

భవనాల నిర్మాణాలకు కూడా ఎక్కడో బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి కూలీలను తెచ్చుకున్నారు. ప్రక్కనే ఉన్న మా తుళ్లూరులో గానీ, ఉద్దండరాయునిపాలెంలో ఎక్కడ కూడా ఏ ఒక్కరిని కూడా కూలీకి ఉపయోగించుకున్న దాఖలాలు లేని ఈ దురదృష్టకరమైన సంఘటనల్లో మా బతుకులు నాశనమైపోయాయని చెప్పడానికి బాధేస్తోంది.

అధ్యక్షా, ఇది ఒక్క సుధాకర్ బాబు గొంతుక కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న సామాన్యులు రాజధాని నగరమనేది ఎక్కడ ఉండాలో ఈ శాసనసభ నిర్ణయమైనప్పటికీ కూడా ఆ రాజధానిలో మాకంటూ స్థానం ఉండాలని, మమ్మల్ని గౌరవించాలని, మేము కూడా మనుషులమేనని, మమ్మల్ని గురించి ఆలోచించమని కోరుతున్నాను, వారు గేటెడ్ కమ్యూనిటీలు కట్టుకుంటే, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలనుకుంటే వారి సంస్థల ద్వారా చేసుకోవాలే గానీ ప్రజలతో నిర్మించబడే ప్రజా రాజధాని అందరికీ సంబంధించినదై ఉండాల్సిందేనని చెబుతూ మాకైతే సంపూర్ణమైన ఆశ ఉంది. ఇప్పుడు పరిపాలించేవారు మనస్సున్నవారు, ఎస్సీలకు, ఎస్టీలకు, బి.సి.లకు, మైనారిటీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాధికారంలో సమానమైనటువంటి నిష్పత్తిని ఇస్తున్నటువంటి వారు స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి కుమారుడు పరిపాలించే ఈ క్రమంలో మాకు న్యాయం జరుగుతుందని పరిపూర్ణమైన నమ్మకం ఉంది, మేమంతా పూర్తిగా నమ్ముతున్నాం. అంతదాకా ఎందుకు, వారు చెప్పిన ఈ రాజధానిలో 150 అడుగుల అంబేడ్కర్ గారి విగ్రహ నిర్మాణం ఏమైంది? ఆ విషయం నారా చంద్రబాబు నాయుడు గారికే తెలియాలి, అప్పటి ప్రభుత్వానికే తెలియాలి. ఈరోజు వరకు దాని గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. అంబేడ్కర్ గారన్నా, అంబేడ్కర్ గారి సిద్ధాంతమన్నా, ఆశయాలన్నా వారికి లెక్కలేదు కాబట్టి మేం సవినయంగా మా నాయకుడిని అడుగుతున్నాం. మీరు రాజధాని నగరాన్ని ఎక్కడ పెట్టినా, ఆ రాజధానిలో జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీలకు, ఎస్టీలకు, బి.సి.లకు, మైనారిటీలకు ఇది మా రాజధాని, మన రాజధాని అనుకునే స్వభావాన్ని కల్పించమని సవినయంగా మీద్వారా తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఈరోజు రాజధానిపైన, అమరావతి పైన చర్చకు ప్రభుత్వమే ముందుకువచ్చి ఒక నోట్ కూడా పెట్టడం జరిగింది. ఇందులో ఏ విధంగా ల్యాండ్ పూలింగ్ చేశామనే పూర్తి వివరాలను ఇచ్చారు. అదే విధంగా నిర్మాణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, Project financing ఏ విధంగా చేశాం, land allotments ఎవరెవరికి ఇచ్చాం, అదే మాదిరిగా ఇప్పుడు వీళ్లు అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ ఎందుకు వేశారో కూడా చెప్పారు. కొంత మంది మిత్రులు మాట్లాడినప్పుడు హైదరాబాద్ డెవెలప్‌మెంట్ చేయడం, హైటెక్ సిటీని నిర్మించడం అవి కూడా నా స్వార్థం కోసమేననే రీతిలో మాట్లాడారు. దానికంటే ముఖ్యంగా మనం ఆలోచించవల్సింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. స్వాతంత్ర్యం రాకముునుపు మనం మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉన్నాం. అక్కడ నుంచి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పొట్టి శ్రీరాములు గారి త్యాగ ఫలితంగా మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటం తరువాత

తెలుగు భాష మాట్లాడే ప్రతి ఒక్కరు కూడా కాదు మనమందరం కలిసి ఉండాలని అటు హైదరాబాద్ రాష్ట్రం ఇటు ఆంధ్ర రాష్ట్రం రెండూ కలిపి ఆరోజున పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హైదరాబాద్ హెడ్‌క్వార్టర్‌గా ఏర్పడినది. అక్కడి నుంచి **60-70** సంవత్సరాల పాటు హైదరాబాద్‌లో ఉండి మనం అన్ని విధాల నగరాన్ని అభివృద్ధి చేశాం. ఆ తరువాత మళ్లీ మనం ఇక్కడికి వచ్చాం. ఇక్కడ వచ్చినప్పుడు మూడు సంఘటనలు జరిగాయి. ఇంతకు మునుపే ధర్మాన ప్రసాదరావు గారు చెప్పారు. ఆరోజున **1) Telangana agitation; 2) Andhra Pradesh agitation; and 3) again Telangana agitation.** ఈ మూడు కూడా సమ దృష్టితో మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని కూడా నేను భావిస్తున్నాను.

మనం **historical** గా చూసినా లేదంటే **literal meaning** లో చూసినా క్యాపిటల్ అనేది, **''A history owes is a symbol of unity''**. ఇది ల్యాటిన్ వర్డ్. ల్యాటిన్ వర్డ్ క్యాపిటల్ అనేది ఒక హెడ్. హెడ్ లేకుండా మొండెంతో మనమేమీ చేయలేము. అలాంటప్పుడు ప్రతి ఒక్కరికి ఒక బలమైన ప్రగాఢమైన కోరిక ఉంటుంది. ఏమిటంటే మనకు కూడా ఒక రాజధాని ఉండాలి అని మనం విడిపోయినప్పుడు పెద్దగా బాధపడ్డామంటే, రాజధానిలో, హైదరాబాద్‌లో బాగా అభివృద్ధి జరిగింది, దాని వల్ల మనం నష్టపోయామనే ప్రగాఢంగా అందరం బాధపడే పరిస్థితి వచ్చింది. ఈరోజున ఒక విషయం మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ప్రజా రాజధాని, అమరావతి. ఇక్కడేదో ఏ కొంత మందికో లేకుంటే కొన్ని వర్గాలకో రాజధాని నిర్మాణం చేస్తున్నారనేది వాస్తవం కాదు. ఉపాధి కల్పన, ఉద్యోగాలు పెద్దయెత్తున రావాలని ఆశిస్తున్నాం. ఎందుకంటే ఇక్కడ స్థానికంగా ఉండే వాళ్లే కాకుండా రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరు కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేను నదుల అనుసంధానం విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు కూడా నేను ఒక మాట చెప్పాను. ఇప్పుడు కూడా మరోసారి ఆ విషయమే చెబుతున్నాను. వారికి నచ్చితే, ఆలోచించి, లోతైన విశ్లేషణ చేసి నేను చెప్పేది కూడా ఉపయోగపడుతుందని అనుకుంటే వారు దీన్ని కూడా ఆలోచించి నిర్ణయం చేస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను. ఇది ప్రజా రాజధాని. ప్రజల కోసం నిర్మిస్తోన్న రాజధాని. అందుకే అమరావతి అని నామకరణం చేశాం. అమరావతి అనే పదానికి ఒక చరిత్ర ఉంది. శాతవాహనుల సమయంలో అమరావతి రాజధానిగా ఈరోజున ఇండియాలో ప్రాంతమే కాకుండా విదేశాల్లో ఉండే ప్రాంతాలను కూడా ఇక్కడ నుంచే పరిపాలించిన చరిత్ర ఈ అమరావతికి ఉంది. ఇప్పుడు కూడా బ్రిటిష్ మ్యూజియానికి వెళ్లితే అక్కడ ఉండే కోహినూర్ డైమెండ్ కూడా ఇక్కడ నుంచే వచ్చిందని చెబుతుంటారు. అది **controversy** లో ఉంది. హైదరాబాద్ నగరంలో ఆరోజున నవాబు గారి దగ్గర ఉన్నా నిజాం బ్రిటిష్ వాళ్లకు ఇచ్చినా కోహినూర్ డైమెండ్ వచ్చింది ఇక్కడ ఉన్న గుంటూరు, కృష్ణా జిల్లాల్లోనుంచి వచ్చిందని చెప్పి మొత్తం ప్రతీతి. అందుకే ఎప్పుడు ఆ కోహినూర్ డైమెండ్ విషయం చర్చకు వచ్చినప్పుడు మనం క్లైమ్ చేస్తామని ఏ విధంగానైతే బ్రిటన్ గవర్నమెంట్ భయపడుతుందో, అక్కడున్న అమరావతి గ్యాలరీని నేను కూడా చూశాను. ఎంత ప్రాజెక్ట్ చేశారంటే అంత ప్రాజెక్ట్ చేసి

భవిష్యత్తులో అది మనం క్లయిమ్ చేస్తామని కూడా వాళ్లు భయపడే పరిస్థితికి వచ్చారంటే అమరావతికి అంతటి విశిష్టత ఉంది. ఇదొక చరిత్ర. ఇది ఎవరూ తీసివేయలేరని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ అమరావతి అంటే ఏదో నాలుగు బిల్డింగులు నిర్మించుకోవడం కాదు. ఇది ఉపాధి కల్పనకు కేంద్రంగా ఉండాలి. మన పిల్లల ఆశలకు, వాళ్ల కెరీర్‌కు సంబంధించిన కేంద్రంగా అమరావతి తయారు కావాలి.

మ.3.30

వాళ్లు ఎప్పుడైనా సరే మేము బాగా పైకి రావాలంటే గతంలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబైలకు వెళ్లాల్సి వచ్చేది. ఎందుకంటే అక్కడ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వెళతారు. ఆ అవకాశాలను ఉపయోగించుకుని వాళ్ల ప్రతిభ చాటుకుంటూ ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో అక్కడకు వెళ్లే పరిస్థితి వస్తోంది. అందుకనే అమరావతి భావి తరాలకు ఒక డ్రీమ్ క్యాపిటల్‌గా ఉండాలి. ఇక్కడకు వస్తే నా భవిష్యత్ బాగుంటుంది, నేను కూడా పైకి వస్తాననే ఆశ కల్పించే నగరంగా, ఉపాధి కల్పించే నగరంగా ఈ అమరావతి ఉండాల్సిన అవసరం ఉంది. ఈ అమరావతి ఇంకొక పక్క సంపద సృష్టించాలి. సంపద సృష్టించక పోతే ఆదాయాలు రావు. ప్రభుత్వానికి ఆదాయం రాదు. సంపద సృష్టి వలనే ఆదాయం వస్తుంది, ఆ ఆదాయం వలనే పేదరిక నిర్మూలన జరుగుతుంది. మనం ఖర్చుపెట్టే డబ్బులతో సంక్షేమ పథకాలు కావాలంటే నిధులు ఉండాలి, ఉంటేనే సంక్షేమ పథకాలకు ఖర్చు చేయగలుగుతాము, పేద వారిని ఆదుకోగలుగుతాము. అసలు డబ్బులే లేకపోతే పేదరిక నిర్మూలన సాధ్యం కాదు. అందుకే అధ్యక్షా, అమరావతి 13 జిల్లాల అభివృద్ధికి ఆదాయవనరు మన అమరావతి. 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి అమరావతి. ప్రతి పంచాయతీ సంక్షేమానికి నిక్షేపం మన రాజధాని అమరావతి. ప్రతి తెలుగుబిడ్డ గర్వించే ప్రపంచ స్థాయి నగరం కావాలేది నా ఆకాంక్ష అధ్యక్షా. నేను ఎవరినీ ఇక్కడ తప్పు పట్టడం లేదు. ఆనాటి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు హైదరాబాద్ అసెంబ్లీలో ఆరోజు సెప్టెంబర్ 4 2014న హైదరాబాద్‌లో చెప్పింది విజయవాడలో రాజధాని నగరం పెట్టడం గురించి నేను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. కారణమేమంటే మన రాష్ట్రం ఇప్పటికే 13 జిల్లాల చిన్న రాష్ట్రం అయిపోయింది. 13 జిల్లాల ఈ చిన్న రాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరొక ప్రాంతానికి మధ్య చిచ్చు పెట్టడం ఇష్టం లేక మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం. అధ్యక్షా, మొట్టమొదటి నుండి కూడా చెబుతున్నది ఒకటే, కేపిటల్ సిటీని మీరు ఎక్కడన్నా పెట్టండి కాని అలా పెట్టే చోట కనీసం 30వేల ఎకరాలు అయినా ఉండాలని మేము మొదటి నుండి చెబుతున్నాము అని సాక్షాత్తూ జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన స్టేట్‌మెంట్. ఇక్కడకు వచ్చినప్పుడు ప్రభుత్వ భూములా, ప్రైవేట్ భూములా కాకుండా ల్యాండ్ పూలింగ్‌లో స్వచ్ఛందంగా భారతదేశంలో 33వేల ఎకరాల భూమిని ఇచ్చిన ఏకైక ప్రాంతం ఈ అమరావతి.

(సభ్యులు శ్రీ బియ్యపు మధుసూధన్ రెడ్డి తమ స్థానం నుండి మాట్లాడుతూ అందుకే ఓడించింది అన్నారు)

అధ్యక్షా, కొంత మంది ఎందుకు ఓడిపోయాను అంటారు, హైదరాబాద్‌ను నేను అభివృద్ధి చేస్తే ఖైరతాబాద్ నియోజకవర్గంలో 2004వ సంవత్సరంలో కూడా ఓడిపోయాము అధ్యక్షా, నేను ఓడి పోతానని భయపడి అభివృద్ధి చేయడం మానుకోలేదు. నేను చేసిన, సృష్టించిన చరిత్ర ఈ రోజే కాదు అధ్యక్షా, హైదరాబాదులో వంద కాదు, వెయ్యి సంవత్సరాలు అయినా కూడా నా ప్రగాఢ ముద్ర ఉంటుంది. దానిని ఎవరూ తీసివేయలేరని కూడా తెలియజేసుకుంటున్నాను. ఆ విషయం మీరు గుర్తుంచుకోవాలి. నన్ను చాలా మంది అడుగుతున్నారు. నన్ను వారు విమర్శిస్తూ, హైటెక్ సిటీ నిర్మించారు, హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు అందుకే రాష్ట్రం విడిపోయింది, ఈ సమస్య వచ్చిందని మాట్లాడారు. హైదరాబాద్ సిటీని నాకోసం నిర్మించలేదు అధ్యక్షా, ఆ ఎయిర్ పోర్టు నిర్మాణానికి నాకు తెలిసి ప్రధానమంత్రితో 32 మీటింగ్‌లు పెట్టుకుని ఒక గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ హైదరాబాద్‌లో నిర్మించినందుకు నాకు చాలా సంతృప్తి. హైదరాబాద్‌కు 165కి.మీల అవుటర్ రింగ్ రోడ్ ఎనిమిది వరుసల రహదారి నిర్మాణానికి ఆలోచించానంటే అదే నాకు ఉన్న విజన్. కొంతమంది అన్నారు మీకు విజన్ ఉంది...(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) **(SRI KODALI SRI VENKATESWARA RAO) (NANI)** : అధ్యక్షా, ఆయన ఒక సత్యదూరమైన మాటను పదేపదే చెబితే అది నిజం అవుతుందని ఫీల్ అవుతున్నారు. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్ కానీ, ఎయిర్ పోర్టు కానీ, ఎక్స్‌ప్రెస్‌వే కానీ చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేసినట్లు ఆయన నిరూపిస్తే నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను. లేకపోతే ఆయన ఏమి చేస్తారు? ఈ సభలో కూడా ఆయన సత్యదూరమైన మాటలు చెబుతారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ నగరాలు ఈయన పుట్టక ముందు నుండే అవి మహానగరాలు. మిగిలిన నగరాలన్నీ కూడా ఆ మహానగరాలతోపాటు ఎందుకు అభివృద్ధి చెయ్యలేదు? రూ.2.00 లక్షల కోట్లు తెచ్చి ఇక్కడ పెట్టుబడి పెడితే అప్పుడు ఏ రూ.50వేలు లేదా 25వేల కోట్లతో సంవత్సరాల వారీగా అభివృద్ధి చెయ్యవచ్చంటారు. అన్నీ పనికిమాలిన మాటలు చెబుతారు. కాబట్టి ఆయనకు కొద్ది సమయం కేటాయించి మాకు విముక్తి కలిగించండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)**: అధ్యక్షా, ఎన్ని అన్నా కూడా బాధలేదు, ఈరోజున హైదరాబాద్‌లో హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలు ఉంటే బిల్ క్లింటన్ వచ్చినప్పుడు సైబరాబాద్ నగరం అని నామకరణం చేపించింది కూడా తెలుగుదేశం పార్టీనే. చరిత్రను నేను వక్రీకరించడం లేదు. నేనేదో గొప్పలు చెప్పుకుంటే అవి నాకేదో ఇప్పుడు ఉపయోగపడేది లేదు. హైదరాబాద్ వలన ఏవిధంగా తెలంగాణాకు ఆదాయం వస్తుంది, అభివృద్ధి అవుతుంది అన్నది కొంత వరకైనా ఇక్కడుండే సభ్యులు, సభ గుర్తుపెట్టుకుంటుందని బాధ్యతగా ఆలోచిస్తారన్న ఉద్దేశ్యంతో

ఆ విషయం చెప్పాను, మీరు గుర్తుంచుకోవాలి. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్ట్ గురించి ఒక సభ్యులు మాట్లాడారు. ఇందులో 4728 మంది వివరాలన్నీ సేకరిస్తే విజయవాడ, గుంటూరు ప్రాంతంలో 2,181 మంది అంటే ఎక్కువ చెప్పిన వారు గుంటూరు, విజయవాడ అమరావతి ప్రాంతం అని వారి అభిప్రాయాన్ని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మనకున్న 13 జిల్లాలకు, జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన దాని ప్రకారం సెంట్రల్ ప్లేస్ విజయవాడ అన్నారు. చిన్న రాష్ట్రం మళ్లా మనకు విభేదాలు వద్దు కాబట్టి నేను కూడా సపోర్టు చేస్తామని ఆరోజు చెప్పారు. అందుకనే అధ్యక్షా, 7 జిల్లాలు దక్షిణ భాగంలో 6 జిల్లాలు ఉత్తరంలో రెండింటికీ సెంట్రల్‌గా అమరావతి ఉండేది జనాభా కూడా విజయవాడ, గుంటూరు రెండు ప్రాంతాలలో పెద్దఎత్తున జనసాంద్రత ఏర్పడుతుంది. సిటీకి జనాభా ఉండాలి. ఆ సిటీకి బయట ప్రాంతాల వారు వచ్చి చేరితే అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఒక సెంట్రల్ ప్లేస్‌లో రాజధాని పెట్టుకోవడం జరిగింది. అధ్యక్షా, ఈ రోజు ఒక పేపర్ పెట్టాం, నేను ఎవరినీ విమర్శించడం లేదు, అందరూ ఆలోచించుకోవాలి. **Statement on quarterly revenue, review of the trends in receipts and expenditure in relation to the Budget at the end of the 2nd quarter financial year 2019-20.** ఇది గవర్నమెంట్ పెట్టింది. ఎందుకంటే ఎఫ్ఆర్‌బీఎం ప్రకారం ఉంచాలి కాబట్టి పెట్టారు. ఈనాటికి మన ఆదాయం గత ఆరు నెలలుగా మన ఆదాయం 33శాతం. వారు అనుకున్న రిసీప్ట్స్‌లో 33శాతమే వచ్చింది. అంటే గణనీయంగా ఆదాయం తగ్గిపోయింది.

మ.3.40

దీనికి కారణం ఇంటర్నేషనల్ ఎకనమిక్ క్రైసిస్ ఒకపక్క ఉంది, రెండోపక్క మనం తీసుకున్న నిర్ణయాలు కూడా ఉన్నాయి. అన్నీ కలిపి ఆదాయం బాగా తగ్గిపోయి చివరకు “నాడు-నేడు” ఎడ్యుకేషన్ గురించి నిన్న కూడా మాట్లాడారు. ఆరు నెలల్లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ ఒక్క శాతమే పెట్టారు. హెల్త్ గురించి కేపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు రెండు శాతమే పెట్టారు. నేను వారిని విమర్శించడం లేదు. వారికి ఆదాయం లేకపోతే వారే చేయలేరు. ఈ విషయం వారు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు ప్రజా రాజధానికి ఎక్కడ డబ్బులున్నాయని చాలామంది అన్నారు. వేరే ప్రాంతాలు అభివృద్ధి చేయాలి కదా అని అడిగారు. అందుకనే మొట్టమొదటిసారిగా సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులు పెట్టినప్పుడు ఆరోజు హైదరాబాదులో కూడా ఇదేమారుగా నన్ను విమర్శించారు. రాష్ట్రంలో పెట్టవలసిన డబ్బులు హైదరాబాదులో పెడుతున్నారని అన్నారు. నేను ఆరోజు కూడా ఒకటే చెప్పాను. నేను ఒక్క పైసా కూడా పెట్టడం లేదు. ఇక్కడ భూమి ఉంది, నీళ్లు ఇస్తున్నాము, కరెంటు ఇస్తున్నాము, ఒకే స్టాండర్డ్ రేటు పెట్టి ప్రపంచంలో ఉండే కంపెనీలకు ఇస్తున్నామని చెప్పాము. మార్కెటింగ్ చేశాం, కంపెనీలు వచ్చాయి. అభివృద్ధి జరిగింది, దానివలన ఆదాయం వచ్చింది. ఎప్పుడైనా సరే, ఎకానమీలో మనం ఒక్క విషయం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. మనం ఖర్చుపెట్టే పనుల్లో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మనం కన్‌స్ట్రక్షన్ చేస్తే దాంట్లో కూడా 18నుంచి 20శాతం ఆదాయం తిరిగి మనకు వస్తుంది. మనకు జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్‌కంట్యాక్స్, సర్వీసు ట్యాక్సుల రూపేణా మనకు వస్తుంది. మనం ఖర్చు పెట్టే

డబ్బుల మీద ప్రైవేటు పెట్టుబడులు వస్తాయి. వాళ్లు పెట్టుబడులు పెడితే దానిమీద ఆదాయం వస్తుంది. అది మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడ 33,000ఎకరాలు కూడా ల్యాండ్ పూలింగ్‌లో తీసుకున్నాం. తిరిగి వాళ్లకు కూడా ల్యాండ్ మళ్లీ ఇస్తున్నాం. వాళ్లకు ల్యాండ్ ఇచ్చిన తర్వాత, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మనం అభివృద్ధి చేసుకున్న తర్వాత కూడా కనీసం ఒక 10,000ఎకరాలు మిగిలే అవకాశం ఉంది. ఈ 10,000ఎకరాలు మనం అభివృద్ధి చేసుకుంటే, ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా పూర్తిగా ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేసుకోడానికి ఈ ప్రాజెక్టులోనే డబ్బు వస్తుంది తప్ప ప్రభుత్వ డబ్బులు ఒక్క పైసా అవసరం లేదు. నన్ను ప్రూవ్ చేయమంటే చేస్తా. వారికి వినే ఓపిక ఉంటే చర్చిద్దాం. వారిని కూడా ఆలోచించమనండి. ఒక్క విషయం మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మనం శాశ్వతం కాదు, సమాజం శాశ్వతం.

(అధికార పార్టీ సభ్యులు అబ్బబ్బా అన్నారు)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శాశ్వతం. వారు ఎన్ని మాట్లాడినా కూడా ఆవిషయం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ఉండొచ్చు, నిన్న నేను ఉండొచ్చు, రేపు ఇంకొకరు రావచ్చు. కానీ ప్రజానీకం శాశ్వతం. భావితరాల భవిష్యత్తు ముఖ్యం. ఆ విషయం వారు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, ఈరోజు పశ్చిమబంగ రాష్ట్రంలో ఆదాయం 76శాతం కోల్‌కత నుండి వస్తుంది. హైదరాబాదు ఆదాయం తెలంగాణకు 60శాతం వస్తోంది, ముంబై ఆదాయం 57శాతం మహారాష్ట్రకు వస్తుంది. భువనేశ్వర్ 56శాతం. ఇట్లా ఏ నగరం చూసినా ఆ రాష్ట్రానికి ఒక ఆదాయవనరుగా ఉంటుంది తప్ప ఇంకొకటి కాదు అనే విషయం మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. ఇంకొకపక్కన ఈరోజే నేను కొన్ని విషయాలు కూడా చెప్పాను. ఇక్కడ ముంపుకు గురవుతోందని ధర్మాన ప్రసాదరావుగారు కొన్ని విషయాలు కూడా మాట్లాడారు. వారు మాట్లాడిన విషయాల్లో చూస్తే, ఇక్కడి ఎన్విరాన్‌మెంట్ గురించి, ల్యాండ్ గురించి, సస్టైనబిలిటీ గురించి, నాచురల్ కలామటీస్ గురించి, కన్‌స్ట్రక్షన్ కాస్ట్ గురించి మాట్లాడారు. అందుకే IIT Chennai, చెన్నై నగరం, హైదరాబాదు నగరం, అమరావతి, ఈ మూడూ చూసిన తరవాత ఆ రెండు నగరాల కంటే అమరావతి నగరంలో తక్కువ కాస్ట్‌లో కన్‌స్ట్రక్షన్ చేయొచ్చని చాలా స్పష్టంగా రిపోర్టు ఇచ్చారు.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ సత్యదూరమైన మాటలు చెబుతున్నారన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మధుసూధన్‌రెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, చెన్నైలో ఫౌండేషన్ వేయాలంటే చాలా ఎక్కువ కాస్ట్ అవుతుంది. హైదరాబాదులో రాక్ ఎక్కువగా ఉంటుంది. దానిని బ్రేక్ చేయాలంటే కూడా కాస్ట్ ఎక్కువ అవుతుంది. ఇవన్నీ చూసిన తర్వాత ఫౌండేషన్

కాస్ట్ తక్కువ సిటీ ఏదైనా ఉందీ అంటే, అదేమాదిరిగా ల్యాండ్ కెపాసిటీ బేరింగ్, ఫౌండేషన్ తక్కువ అయ్యేది మన అమరావతి అనే విషయం మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది.

(అధికారపార్టీ సభ్యులు సత్యదూరమైన మాటలు చెప్పొద్దన్నారు)

ఇంకొకపక్కన, ఈ ల్యాండ్ అంతా ముంపుకు గురవుతుందని ఇక్కడ కొంతమంది ఆర్గ్యుమెంట్ చేస్తున్నారు. ఇందులో కూడా వాస్తవం లేదు. ఎందుకు అంటున్నానంటే, 2008లో రాజధాని దీనిపైన ఒకసారి చూస్తే, గ్రీన్ ట్రైబ్యునల్ పైకి వెళ్లినప్పుడు వాళ్లంతా ఎగ్జామిన్ చేసి ఆర్గ్యుమెంట్స్ విన్నారు. వాళ్ల ఆర్గ్యుమెంట్స్ విని 1953లో, 2009లో కృష్ణాలో అతి పెద్ద వరదలు వచ్చాయి. ఈ రెండుసార్లు ఎక్కడా కూడా ఈ ల్యాండ్ ముంపుకు గురికాలేదు, కరకట్టలున్నాయి, గట్లు ఉన్నాయి కాబట్టి ఏమాత్రం కూడా ముంపుకు గురికాదని చాలా స్పష్టంగా చెప్పారు. దీనిమీద మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు కూడా ఆగస్టు 12, 2016లో ఆ వ్యాజ్యాన్ని కొట్టేస్తూ, వారి వాదన కరెక్ట్ కాదని చాలా స్పష్టంగా చెప్పారు. గ్రీన్ ట్రైబ్యునల్ కూడా నవంబరు 17, 2017లో చాలా స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఇంకోపక్కన, ఈరోజు ఏదైతే మిత్రులందరూ మాట్లాడినప్పుడు ఇంకా కొన్ని విషయాలు ఈ సభ దృష్టికి తీసుకొచ్చారు.

Decentralization of development గురించి ఇదే సభలో నేను ఆరోజు తీర్మానం పెట్టినప్పుడు కూడా ఏవిధంగా డెవలప్ చేయాలి, ఎక్కడెక్కడ ఏవిధంగా రావాలి, అవన్నీ చాలా స్పష్టంగా చెప్పాము. ఇక్కడ కేపిటల్ డెవలప్ చేస్తే మూడు మెగా సిటీస్, 14స్మార్ట్ సిటీస్ డెవలప్ చేయాలని, ఏ ఏరియాలో ఉండే వనరులను బట్టి ఎక్కడికక్కడ ఇండస్ట్రియల్ హబ్స్ తయారుచేయాలని ఆరోజు ఆలోచించి ముందుకు పోయాం. అదే సమయంలో విశాఖపట్టణంలో అన్ని వనరులు ఉన్నాయి కాబట్టి విశాఖపట్టణాన్ని ఒక ఫిన్‌టెక్ కేపిటల్‌గా తయారుచేయాలని నిర్ణయించాం. అక్కడే అదానీ డేటా సెంటర్‌ను రూ.70,000కోట్లతో పెట్టడానికి ముందుకొచ్చారు. అది వస్తే పెద్దఎత్తున నాలెడ్జ్ ఎకానమీ వస్తుందని, దానికి అనుకూలంగా ఒక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ భోగాపురం తీసుకురావాలని ఆరోజు ముందుకుపోయాం. అదేవిధంగా "లూలూ కన్వెన్షన్ సెంటర్" వస్తే ఆ ఏరియాలో టూరిజం కూడా అభివృద్ధి అవుతుందనే ఉద్దేశంతో ఆరోజు ముందుకుపోయాం. ఆ ప్రాజెక్టులు ఇప్పుడు ఏమిచేశారో వారు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

అదేమారుగా తిరుపతిలో కూడా పెద్దఎత్తున డెవలప్‌మెంట్ చేయాలని ఒక హార్డ్‌వేర్ కింద మన రాష్ట్రంలో ఒక్క ఫోన్ కూడా తయారుచేయలేని పరిస్థితుల నుంచి ఇపుడు ఇండియాలో వందఫోన్లు తయారయితే 25 నుంచి 30ఫోన్లు తిరుపతిలోనే తయారుచేసే విధంగా హార్డ్‌వేర్ హెడ్‌క్వార్టర్స్‌గా తిరుపతిని తయారుచేయాలని ఆరోజు శ్రీకారం చుట్టాం.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

అదేమారుగా తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా తయారుచేయడం కోసం ముందుకుపోయాం. అక్కడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంది కాబట్టి అభివృద్ధి చేశాం.

ఇంకోపక్కన అనంతపురం బెంగళూరుకు దగ్గరగా ఉంది. బెంగళూరు లొకేషన్ వల్ల అనంతపూర్ బాగా అభివృద్ధి అవుతుంది, నేషనల్ హైవే ఉంది, అనంతపూర్‌కు నీళ్లు ఇస్తే బాగా అభివృద్ధి అవుతుందని వాటర్ తీసుకొచ్చి కియా మోటార్స్‌కు ఫౌండేషన్ వేయడమే కాకుండా ఇనాగురేషన్ చేసే పరిస్థితిని కూడా తీసుకొచ్చాము. అంటే వెనుకబడిన ప్రాంతంలో కియా మోటార్స్ వచ్చిందంటే, అదీ తెలుగుదేశం ప్రభుత్వం చూపించిన చొరవ.

ఇంకొకపక్క రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల గురించి ఆలోచించాము. ఓర్వకల్లులో విమానాశ్రయం కట్టాం, ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌కు శ్రీకారంచుట్టాం. 23ఇన్‌స్టిట్యూషన్లు ఇచ్చారని చెప్పారు. ఒక్క అగ్రికల్చర్ యూనివర్సిటీ తప్ప 23 కూడా అమరావతిలో మేం పెట్టలేదు.

మ. 3.50

We have given IIT & IISER in Tirupati, IIM in Visakhapatnam, IIIT in Kurnool and Prasakam districts, Central University, Customs University, Energy University in Anantapur district, NIT in West Godavari district. కడపలో స్టీల్ ప్లాంట్ పెట్టాలని ముందుకు పోయాం.

(అన్నీ సత్యదూరమైన మాటలు అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

ఈవిధంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధిచేయాలని సమదృష్టితో చూశాం. కాకినాడలో రిఫైనరీ, రామాయణపట్నంలో పేపర్ మిల్ తీసుకొచ్చాం.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

రాష్ట్రం మొత్తం అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌ను ఒక్కొక్క జిల్లాలో పెడితే అభివృద్ధి చెందుతుందన్న సిద్ధాంతంతో మాట్లాడుతున్నారు. 13 జిల్లాలో 40 డిపార్ట్‌మెంట్లు పెడతామని మాట్లాడితే మన పిల్లల భవిష్యత్ ఏమవుతుందో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : చంద్రబాబు నాయుడు గారూ ఒక్క నిమిషం ఆగండి, నేను స్పీకర్‌గా కాకుండా శ్రీకాకుళం జిల్లావాసిగా నా అభిప్రాయం చెబుతున్నాను. ప్రసాద రావు గారు చెప్పిన the best International institutions, National level institutions మన రాష్ట్రానికి 23 వచ్చాయి. జిల్లాలో ఉన్న intellectuals, students and people అనుకున్నది 23 సంస్థల్లో మా జిల్లా వెనుకబడిన జిల్లాకు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నది అందరి మనసులో మాట అది, మేమందరం కూడా ఫీల్ అయ్యాం.

రెండోది ఐఐఐటీ అన్నది నాకు తెలిసినంతవరకు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు హయాంలో వచ్చింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ఐఐఐటీ తీసుకురాలేదు, నేనే తెచ్చాను.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఆయన ఇడుపులపాయలో పెట్టారు, దీనిని గుర్తుపెట్టుకోవాలి, మీరు చరిత్ర చూడాలి. మీరు కూడా పార్టీలోనే ఉన్నారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది)

ఐఐఐటీని ప్రారంభించింది హైదరాబాదులోని గచ్చిబౌలీలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్ కింది ఇస్తే వాటిని నేనే ప్రారంభించాను. శ్రీకాకుళంలో ఇచ్చిన ఐఐఐటీ నేను ఇచ్చిందే తప్ప రాజశేఖర్ రెడ్డి కాదు. ఆయన నూజివీడు, ఇడుపులపాయలో ఇచ్చాడు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) ః కాదండీ, ఈ విషయం శ్రీకాకుళం జిల్లాలో చదువుకున్న ఏ విద్యార్థిని అడిగినా చెబుతారు. ఇప్పుడూ చదువుకుంటున్నారు. There are students who are studying in IIIT.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : (మైక్ లేకుండా) శ్రీకాకుళంలో ఉన్న ఐఐఐటీని గత ప్రభుత్వం ఇవ్వలేదంటే నేను ఇప్పుడే రాజీనామ చేసి వెళ్లిపోతాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : అచ్చెన్నాయుడు గారూ వినండి, అన్నీ రాసి ఇద్దువులే. శ్రీకాకుళం జిల్లాలో other remaining process ఏదైతే ఉందో అది తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిందే తప్ప the credit of sanctioning and aim to sanction this IIIT in Srikakulam district, which is backward district, and aim to promote it in Education lines was the lead taken by Dr. Y.S.Rajasekhar Reddy. వంద శాతం ఇదే.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీకాకుళానికి రిమ్స్ కూడా రాజశేఖర్ రెడ్డి హయాంలోనే జరిగింది.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

వచ్చిన సంస్థల గురించి చెబుతున్నాను, వినండి. అచ్చెన్నాయుడు గారు మనం ఒకటి గుర్తుపెట్టుకోవాలి. ఇప్పటికి కూడా నాకు ఆ ఫీలింగ్ అయితే ఉంది. మన జిల్లాపై జరుగుతున్న వివక్ష వల్ల we are losing a lot. దానిని మనం ఆలోచించాలి. Connectivity is ok as it is centrally located. Based on this, మీరు Connectivity with Vijayawada చేయవచ్చు. కనెక్టివిటీకి వైజాగ్ ఉంది, అక్కడ లేని కనెక్టివిటీ ఏమిటి?

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఒకసారి వినండి. అచ్చెన్నాయుడు గారూ మీరు వాస్తవాలు పరిగణనలోకి తీసుకొని మాట్లాడండి. Air connectivity, Rail connectivity, Road connectivity, flight connectivity, port connectivity, sea connectivity ఉంది. ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందినవన్నీ Port town మాత్రమే ప్రపంచ చిత్రపటంలో అభివృద్ధిగా ఉన్నాయి, మీరు తెలుసుకోవాలి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

(అన్నీ సత్యదూరమైన మాటలు అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

అచ్చెన్నాయుడు గారూ పార్టీపరంగా మాట్లాడరాదు, నేను వాస్తవాలు మాట్లాడుతున్నాను. ఈ ఫీలింగ్ అందరికీ ఉంది. సభ్యులు ప్రసాదరావు గారు చెప్పిన వాదనను నేను సపోర్ట్ చేస్తున్నాను. It is a capital town, I also have my right, నా అభిప్రాయం చెప్పుకొనే హక్కు నాకు ఉంది. నాకు సెంటు భూమి కూడా లేదు, కాకపోతే capital town ఎలా ఉండాలన్నది ముఖ్యం. ఈ రాజధాని నాది అనే ఫీలింగ్ కావాలి.

అన్నింటికంటే ముఖ్యమైనది, పోర్ట్ టౌన్స్‌ల్లో మనం చూస్తే, వెనుకబడిన జిల్లాల్లో శ్రీకాకుళం కూడా వస్తుంది. ఈ వికేంద్రీకరణ భావనలో మనం పోకపోతే, ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఒడిశా నుంచి బరంపూర్, పర్లాకిమిడి, కాశీనగర్, చీకటి ప్రాంత ప్రజలు ఉద్యమాలకు సన్నద్ధమవుతున్నారు.

(అంతరాయం)

అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. Capital town నిర్మాణం అందరిది, అందులో మనం ఒక్కరుగా ఉండాలి తప్ప, ఇది మాది అనే ఆలోచన ఎవరికీ కలగరాదు. ఈ రాజధాని అందరిదీ అన్న ఆలోచన అందరిలో రావాలి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

చంద్రబాబు నాయుడు గారూ, మీకున్న అనుభవం, మీ సీనియారిటీని జోడించి మేము తీసుకోబోయే రాజధాని నిర్మాణంపై ఒక మంచి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వండి. I think this Government is in a position to receive your advice.

(Interruptions continued)

Being an opposition leader, you have every right to suggest the Government. Please continue your speech.

(Ruling party Members and Opposition party Members started arguing with each other)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, మీరు కూడా శ్రీకాకుళం వాసిగా, శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన ఒక ఎమ్మెల్యేగా మాట్లాడారు. మీరు సభాపతిగా కాకుండా శ్రీకాకుళం జిల్లా పౌరుడిగా మీ అభిప్రాయం చెప్పారు.

MR.SPEAKER: It is my feeling.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, నేను అర్థం చేసుకున్నాను. ఐఐఐటీ గురించి ప్రజలకు **straighten** చేయడానికి తప్ప మరొకటి కాదు. మొదటిగా గచ్చిబౌలీలో ఐఐఐటీ తీసుకొచ్చాం. రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తరవాత మూడు సంస్థలు బాసర, నూజివీడు, ఇడుపులపాయలో పెట్టారు. మెదక్‌లో కంది ఊర్లో కూడా పెట్టారు, మొత్తం నాలుగు పెట్టారు. నేను ముఖ్యమంత్రిగా పనిచేసినపుడు శ్రీకాకుళం, ప్రకాశం జిల్లా ఒంగోలులో పెట్టాం. మీరు అన్నట్టు Premier institutions లేవు కాబట్టి National Institutions district wise distribution అయ్యాయని శ్రీకాకుళానికి ఒకటి ఇవ్వాలని ఐఐఐటీని తీసుకొచ్చాం. శ్రీకాకుళంలో ఏమీ అభివృద్ధి కాలేదు, మేము ఏమీ చేయలేదని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మీరు వాదిస్తారని నేను చెప్పలేదు, నేను మీతో వాదానికి రాదలచుకోలేదు. మీ అభిప్రాయం మీరు చెప్పవచ్చు. కాకపోతే నా బాధంతా ఒకటే. విశాఖపట్నం రూరల్, విజయనగరం, శ్రీకాకుళం ఈ జిల్లాల్లో రూరల్‌లో చూస్తే ఈరోజుకీ మహిళలకు బ్లౌజులు వేసుకోవాలనే నాగరికత తెలియదు. వెనుకబాటుతనం అన్నది ఎంత కృంగతీస్తుందో ఆ ప్రాంతం నుంచి వచ్చిన మాకు తెలుస్తుంది.

సా.4.00

ఈరోజుకు వారికి ఒంటినిండా చీర ఎలా కట్టుకోవాలో తెలియదు. కాబట్టి మీరు ఎన్ని చెప్పినా ఫీలింగులు బలంగా ముద్రపడినవి. దయచేసి నేను చెప్పిన దానిని మీరు ఏవిధంగా అనుకున్నా సరే. జరుగుతున్న అభివృద్ధిని ఎవరూ చేసినా అభినందిద్దాం. నాకు ఖచ్చితంగా తెలుసు. ఐఐఐటికి ఈరోజుకి అక్కడ ఫౌండేషన్ స్టోన్ ఉంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, మీరు చాలా సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ధర్మాన ప్రసాదరావు గారు కూడా రాజకీయాల్లో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ఉన్నాను సర్..నేనే కాదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, మీ ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మా తాతల కాలం నుంచి మూడు నాల్గైదు సార్లు శాసనసభ్యులుగా గెలిచారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): మీ హిస్టరీ గురించి నాకు తెలుసు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : కానీ, అక్కడ పరిస్థితులు మారడం లేదు.

(సభలో నవ్వులు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): శ్రీకాకుళం జిల్లాలో అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశాం. శ్రీకాకుళంపైన ఎక్కువ శ్రద్ధ పెట్టి డెవలప్ చేశామని చెబుతున్నాను. మేం సమన్యాయంతో చేశామని చెబుతున్నాను.

(అధికారపార్టీ సభ్యులచే అంతరాయం)

మీరు, ధర్మాన ప్రసాదరావు గారు కొన్ని విషయాలు చెప్పారు. కాబట్టి శ్రీకాకుళం అభివృద్ధి జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగింది తప్ప కాంగ్రెస్ హయాంలో కాదనే విషయం మీ మనసుకు తెలుసు. మీరు కూడా భాగస్వాములే, మీరు కూడా మంత్రిగా పనిచేశారు. నేను అంతవరకే చెబుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టడానికి అక్కడ ఫౌండేషన్ వేస్తే తరవాత వారు వచ్చి ఫౌండేషన్ వేసి పూర్తి చేస్తామన్నారు తప్ప ఇంకొకటి కాదు.

ఇంతకుముందు స్విస్ ఛాలెంజ్‌లోనే చాలా మంది పారిశ్రామికవేత్తలకిచ్చారు. పక్కన గల్ఫ్ దేశంలో On Rock company తో స్విస్ ఛాలెంజ్ విధానంలో ఎంఓయూ చేశారు. ఎంఓయూ కూడా కాదు డైరెక్టుగా విశాఖపట్నంలో అల్యూమినియం ప్లాంట్ పెట్టి బాక్సైట్ ఇచ్చారు. కానీ ఇక్కడ వచ్చింది

సింగపూర్ గవర్నమెంట్. సింగపూర్ గవర్నమెంటే కాదన్నారు. మొన్న ఈశ్వరన్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు చూస్తే ఆ స్టేట్‌మెంట్ ... (మైకు కట్ చేయబడింది)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారి దగ్గర సమాచారం ఉంటే అథారిటీగా చెప్పమనండి. ఇందాక కూడా చూశాం. ఆయన మాట్లాడుతున్నారు, కాబట్టి జోక్యం చేసుకోవడం బాధ్యత గల మంత్రిగా గౌరవం ఉండదని ఆగాను. హైదరాబాద్‌ని నేనే డెవలప్ చేశానని అంటారు. హైటెక్ సిటీని నేనే కట్టానని అంటారు. హైటెక్ సిటీకి స్వర్గీయ ఎన్ జనార్దన్ రెడ్డిగారు ఫౌండేషన్ వేసిన విషయం ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఎవరికీ చెప్పక్కరలేదు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారు నాకు మంత్రిగా అవకాశం కల్పించారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు ఎవరు కట్టారు? చంద్రబాబునాయుడు గారు కట్టారా అని అడుగుతున్నాను. ఇప్పుడు On Rock Company కి స్విస్ ఛాలెంజ్ ఇచ్చామని చెబుతున్నారు. On Rock Company కి స్విస్ ఛాలెంజ్ ఇచ్చామని చూపిస్తే దేనికైనా నేను బాధ్యత వహిస్తాను. ఆయన్ని చెప్పమనండి. ఎందుకు ఇన్ని సత్యదూరమైన మాటలు చెబుతారు. ఎంతకాలం చెబుతారు. నా సీటు వారి పక్కన పెట్టారు. రోజూ ఎన్ని సత్యదూరమైన మాటలు వినాలి. మాకు సామర్థ్యం తగ్గిపోతుంది. స్విస్ ఛాలెంజ్‌కు సంబంధించి అచ్చెన్నాయుడుగారిని వివరాలు తీసుకురమ్మని పంపించారు. అంతవరకు ఈ సభను ఆపమనండి. ఎందుకిది? స్విస్ ఛాలెంజ్ అంటారు ఇప్పుడు మళ్లీ ఎంఓయుకి మారింది. ఏమిటిది?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): నేను పది నిమిషాల్లో పూర్తి చేస్తాను. ఆరోజు రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏదైతే కంట్రీ టు కంట్రీ అని ఎంఓయూలు చేశారు. సింగపూర్ కంపెనీ అయినా దేశం అయిన ఆ దేశానికి సంబంధించి sovereign fund తో పెట్టిన కంపెనీలు అయినా మనం స్విస్ ఛాలెంజ్‌కి పిలిచాం. అదే దుబాయ్‌కు సంబంధించిన On Rock కంపెనీకి through MoU route దేశం, దేశమని ప్రభుత్వం, ప్రభుత్వమని చెప్పి ఎంఓయూ చేసుకున్నారు ఆ విషయం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. నేను ఆ మాటే చెప్పాను. ఇది స్విస్ ఛాలెంజ్ కాదు. ఎంఓయూ రూట్‌లో గవర్నమెంట్ టు గవర్నమెంట్ అని వారు చేసిన విషయం మీదృష్టికి తీసుకువస్తున్నాను. వారు రస్-అల్-ఖైమాతో ఎంఓయూ చేశారు. వారు కంట్రీ టు కంట్రీ చేశారు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, స్విస్ ఛాలెంజ్‌కి సంబంధించి రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు మళ్లీ వారు ఏం మార్చారంటే గవర్నమెంట్ టు గవర్నమెంట్ అన్నారు. రస్-అల్-ఖైమాతో అనే ఒక దేశంతో ఒప్పందం చేసుకున్నారని అన్నారు. స్విస్ ఛాలెంజ్‌కి గవర్నమెంట్ టు గవర్నమెంట్‌కి ఎంత తేడా ఉంది. ఆయన అనుభవంతో చెప్పమనండి, అది ఎంత తేడా ఉంది. ఎందుకు ఇలాంటి సత్యదూరమైన మాటలు మాట్లాడి, గంటకో మాట మార్చడం ఆయన వ్యక్తిత్వానికి మంచిది కాదు. ఆయనేమనుకుంటున్నారు? అది కరెక్టు కాదు.

ఏమి చెబుతారు? వారు ఎవరితోనైనా చెప్పించుకుంటారు. వోక్స్‌వేగన్ గురించి నేను మాట్లాడటానికి రెడీగా ఉన్నాను. కాబట్టి చంద్రబాబునాయుడు గారు సొంత అల్లుడి కన్నా ముందు ఎవరైతే సోర్స్ ఉన్నారో అతనితో ఏ విధంగా ప్రవర్తించారో అతని చేతిలో కూడా మేము మోసపోయాము. చంద్రబాబు నాయుడు గారు ఇలాంటి మోసగాళ్లతోనూ, ఇలాంటి అవినీతిపరులతోను స్నేహం చేస్తాడని మేము ఊహించలేదు, అంత ఆలోచన మాకు లేదు. అప్పట్లో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి కదా! ఆయనతో చేస్తున్న వారందరూ కరెక్టుగా ఉంటారని, మేము అప్పుడు కొత్తగా ఎన్నికై వచ్చాం, వారి భ్రమలో పడి మోసపోయాం, మేము మోసపోయి, ఇవాల్టి వరకు కూడా మాటలు పడుతున్నాం. అందు కనే ఆరోజు వారు సీబీఐ ఎంక్వైరీ వేయమని డిమాండ్ చేశారు. వారు రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో సీబీఐ ఎంక్వైరీ వేయమని అడిగారు, మేము వేశాం. ఏం తేలింది. వారి పైన వచ్చిన ఆరోపణలకు ఒక్క సీబీఐ ఎంక్వైరీ వేయించుకున్నారా? ఎన్ని సార్లు చంద్రబాబునాయుడు వేయించుకున్నారు? ఆయనకు ధైర్యం ఉందా? కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునారు. ఏది ఎంక్వైరీ వేసినా మేము కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకోమని చెప్పాం. ఆ మాట మీద నిలబడ్డాం కాబట్టి ఇవాళ రాజకీయాల్లో ఉన్నాం. వీళ్లు వచ్చి గంటకో మాట చెప్తారు. ఆయన పక్కనున్న వ్యక్తి మనిషి పెరిగారు కానీ *** పెరగలేదు.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

వెనుక నుంచి మాట్లాడుతున్నారు. ఏదీ మాట్లాడినా బాధ్యత గల ప్రభుత్వంగా ప్రతీ దానికి సమాధానం చెబుతాం. ప్రతీ విషయానికి మేము బాధ్యత వహిస్తామని మీ ద్వారా ఆయనకు మళ్లీ చెబుతున్నాను. ఆయన అనుభవం ఉన్న వ్యక్తి దాని మీద మాట్లాడాలని కోరుతున్నాను.

(ట్రాన్స్‌లేటర్‌ని పెట్టమని శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (**SRI NARA CHANDRABABU NAIDU**): అధ్యక్షా, నేను చెప్పిన విషయం గవర్నమెంట్ టు గవర్నమెంట్ (జిటుజి) రస్–అల్–ఖైమా చిన్న దేశం. అలాంటి దేశంతో మీరు జి–టు–జి పెట్టుకొని వాన్‌పిక్, బాక్సైట్ ఇవ్వడం? గొప్ప విషయమా? అదే సింగపూర్ లాంటి **most respectable** దేశం ప్రపంచంలో ఇంటిగ్రేషన్‌లో నెంబర్ వన్ దేశమది. అందరూ గౌరవిస్తారు.

సా.4.10

సింగపూర్ దేశంతో స్విజ్ ఛాలెంజ్ పెడితే నా తప్పా? వారు స్విజ్ ఛాలెంజ్‌పై ఇక్కడ సమాధానం చెప్పరా? అంటే వారు ఇక్కడ ఏదంటే అది మాట్లాడితే కుదురుతుందా? సింగపూర్ దేశానికి సంబంధించిన మంత్రి రాసిన లెటర్ ఇది.(కొన్ని పేపర్లను సభకు చూపిస్తూ) ధర్మాన ప్రసాదరావు గారు

*** Expunged as ordered by the Chair

మాట్లాడినపుడు ఆయన మంత్రే కాదు, ఒక కంపెనీ చైర్మన్ అని మాట్లాడతారు. ఈరోజు Minister of Trade and Industry, Singapore Government ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆయన చెప్పినది The Singapore Government notes the decision by the Government of Andhra Pradesh to close the Amaravati Capital City Start-Up Area project via a Government Order dated 11th November, 2019. The closure is based on mutual consent between the Government of Andhra Pradesh and Singapore consortium and their companies. Singapore's Minister in-charge of Trade Relations S Iswaran said, "The Singapore Consortium was appointed by the Government of Andhra Pradesh in 2017 to help master develop the 6.84 km Start Up area of its new capital city Amaravati. We note that the newly elected Government of Andhra Pradesh has decided not to proceed with the Start-Up area given its other priorities for the State. Companies recognise such risks when venturing into any overseas market and factor them into their investment decisions. In this instance, the Singapore Consortium Companies have stated that the project has cost them a few million dollars. Few million dollars అయినా వాళ్లు ఏమంటారంటే......

(అడుగున చదవండి అని పురపాలక శాఖామంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ అన్నారు)

లెటర్ మొత్తం ఉంది. మీరు చదువుకోండి. మొత్తం లెటర్ అంతా చదువుతాను వినమనండి. ఏ దేశం అయినా ఇదే చేస్తారు. వాళ్లు ఇక్కడికి వచ్చినపుడు ఏమంటారు అంటే in this instance, the Singapore Consortium Companies have stated that the project has cost them a few million dollars and that its closure does not impact their investment plans in India. Singapore companies remain interested in opportunities in Andhra Pradesh and other parts of India will continue to explore. అంటే కొన్ని మిలియన్ డాలర్లు మాకు నష్టం వచ్చినా, ప్రభుత్వానికి ఇష్టం లేదు కాబట్టి మేము దీంట్లో నుంచి వైదొలుగుతున్నాం. మేము మంచి ఉద్దేశంతో అభివృద్ధి చెయ్యాలని వచ్చాం. కానీ ఈ ప్రభుత్వం ప్రయారిటీస్ వేరే చెప్పారు కాబట్టి మేము వెళుతున్నాం అని చాలా స్పష్టంగా చెప్పారు. సింగపూర్ గవర్నమెంట్‌లోని most respectable company మన రాష్ట్రానికి వచ్చినపుడు ఆ దేశాన్ని ఉపయోగించుకునే బాధ్యత మీకు లేదా?

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHI) (పెనమలూరు): అధ్యక్షా, వాళ్లు ఇచ్చిన లెటర్‌లోనే Consortium of Companies అని ఉంది కానీ, గవర్నమెంట్ అని ఎక్కడా లేదు. ఆ కంపెనీస్ తరఫున ఆ దేశ మంత్రి మాట్లాడాడు తప్పితే గవర్నమెంట్ కంపెనీ అని ఎక్కడా లేదు. వారికి అంత మిస్‌లీడ్ చెయ్యవలసిన అవసరం ఏమిటి? భారతదేశంలోని కంపెనీస్ వేరే దేశానికి వెళితే ఆ కంపెనీల తరఫున భారత ప్రభుత్వ మంత్రులు కూడా మాట్లాడతారు. ఆయన గవర్నమెంట్ గవర్నమెంట్ అని ఇంకా మిస్‌లీడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారేంటి?

(అధికార, ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఆయన ఆవేదన నాకు అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత సింగపూర్ కంపెనీ ప్రతినిధులు ఎవరైతే మనతో MoU లు చేశారో వాళ్లందరూ ఇక్కడకు రెండు, మూడు సార్లు వచ్చారు. నన్ను, ఆర్థికశాఖ మంత్రిని కలిశారు. మా ఆర్థికశాఖ మంత్రిగారు, నేను అందరం కూడా వారికి చెప్పాం. మాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. స్విస్ ఛాలెంజ్‌పై మాకు అభ్యంతరం ఉంది. అయినప్పటికీ కూడా వారు ఏరకంగా calibre చేసి వేలకోట్లు, లక్షకోట్లు సంపాదిస్తారన్నారు అనే దానిపై ప్రెజెంటేషన్ మాకు ఇవ్వండి అని మేము అడిగాం. మళ్లీ ఒక పదిరోజులలో వస్తామన్నారు. మళ్లీ వచ్చారు. ఎంతసేపు కావాలంటే అంతసేపు కూర్చుంటాం ప్రెజెంటేషన్ ఇవ్వండి అంటే మళ్లీ వస్తామన్నారు. మూడుసార్లు వచ్చారు. మేము అడిగినది వారు చంద్రబాబునాయుడు గారితో ఆ సమయంలో ప్రభుత్వంతో చేసుకున్న MoU లు వారు ఏవిధంగా ఎచీవ్ అవుతారో ఆ విషయాన్ని కూడా మాకు చెప్పండి, మేము దానికి రియలైజ్ అయితే తప్పకుండా ముందుకు వెళ్లచ్చు అని పదేపదే చెప్పాం. వారు కంపెనీలతో చేసుకున్న MoU లు లోపభూయిష్టం. వాటి వెనకాల చాలా విషయాలు దాగి ఉన్నాయి. ఈ విషయాన్ని చివరికి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాం. అలాంటప్పుడు అక్కర్లేదు అంటే వాళ్లు mutual concern తో విడిపోదాం అని వాళ్లు అడిగారు. మీరంతా ఇస్తే గానీ మేం చెయ్యం అంటే మేము ఒక్కపైసా ఇవ్వమన్నాం. అప్పుడు దిల్లీలో పెద్దలు అందరూ కల్పించుకుని mutual understanding వచ్చి ఏదైతే ఎక్స్‌పెండిచర్ అవుతుందో దామాషా ప్రకారం చేద్దామని జెంటిల్‌మెన్ అగ్రిమెంట్‌కి వచ్చి మన ఆర్థికశాఖ మంత్రిగారు సింగపూర్ కాన్ఫరెన్స్‌కి వెళ్లినపుడు చర్చించి దానిపై అంగీకారానికి వచ్చాం. ఇది వాస్తవం. కాదు అంటే ఆయన స్నేహితులందరినీ పిలిపించమనండి. మేము కూర్చుంటాం, మా ముందు చెప్పమనండి. ఈరోజు చెప్పినదాంట్లో కామా, ఫుల్‌స్టాప్ తేడా అయితే దేనికైనా కూడా ఒప్పుకుంటాం. ఈయన ఏదో ఊడపొడిచినట్టు ఎందుకు ఇన్ని మాటలు మాట్లాడతారు? చేసింది తప్పు. ఆ చేసిన తప్పును సమర్థించుకోవడానికి ఇటు నుంచి అటు అటు నుంచి ఇటు తిరుగుతారు. స్విస్ ఛాలెంజ్ గురించి ఈరోజు మొత్తం దేశమంతా, సుప్రీంకోర్టు దగ్గర నుంచి అందరూ ఆక్షేపించారు. భారతదేశంలో Kaka Kalelkar Committee వేశారు. ఆ కమిటీ స్విస్ ఛాలెంజ్ వద్దు మనదేశంలో ఏమీ చెయ్యకూడదు అని చెప్పి ఫైండిగ్స్ ఇచ్చింది. దానిని కూడా పెడచెవిన పెట్టి చేశారు. ఇవన్నీ చేసి ఇంకా అర్థం అవ్వాలి అంటున్నారు. ఇంకా ఏమి అర్థం అవ్వాలి? అచ్చెన్నాయుడుగారికి ఏమి అర్థం అవ్వాలో చెప్పమనండి? దోచెయ్యడం, తినెయ్యడం లేకపోతే లారీకి రూ.10000 వచ్చి ఇసుకకు ఇవ్వడం అవి మాత్రం బాగా అర్థం అవుతాయి. ఆయనకు ఇంక ఏమీ అర్థం కావు. చంద్రబాబునాయుడు గారు ఇంతసేపు ఏమి చెబుతున్నారు? స్విస్ ఛాలెంజ్ అన్నారు. జి2జి అన్నారు. తరవాత రస్ ఆల్ ఖైమా అన్నారు. వాన్‌పిక్ కూడా ఇచ్చామన్నారు. వాన్‌పిక్ ఎలా ఇచ్చారు? వాన్‌పిక్ స్విస్ ఛాలెంజ్‌కి ఇచ్చారని నిరూపించమనండి. లేదా జి2జి కి వాన్‌పిక్ ఇచ్చారు అని నిరూపించమనండి. వారు నోబెల్ ప్రైజ్ గూర్చి చూస్తున్నారు. మాకెందుకు నోబెల్ ప్రైజ్‌లు. వారికి ఆస్కార్ అవార్డులు కావాలేమో. వారు ఇన్ని మాటలు మాట్లాడారు. వారిని మేము సూటిగా అడుగుతున్నాం. స్విస్ ఛాలెంజ్ అన్నారు. జి2జి అన్నారు.

వాన్‌పిక్ అన్నారు. రస్ ఆల్ ఖైమా అన్నారు. ఒకదానికొకటి ఒకదానికొకటి మాట మారుస్తారు తప్ప మిగతావి ఏమి మాట్లాడరే? మేము ఏ మాటలు మార్చలేదే? గంటగంటకి ఒక్కొక్క మాట మార్చుకొస్తున్నారు. దయచేసి అవి అన్నీ ఆపి ఈ సభ సమయం వచ్చి 4.18 నిమిషాలు అయ్యింది. వాస్తవాలకు రమ్మని కోరుతున్నాను.

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHI): అధ్యక్షా, సింగపూర్ గవర్నమెంట్‌కి కొన్ని మిలియన్ డాలర్లు నష్టమైనా కూడా ఈ అగ్రిమెంట్ నుంచి వైదొలుగుతున్నామని అన్నారు. ఈ సభలో చాలామంది వ్యాపారులు ఉన్నారు. ఎవరికైనా సరే న్యాయబద్ధమైన అగ్రిమెంట్ ఉంటే మిలియన్ డాలర్లు ఒక ప్రభుత్వానికి నష్టం అయితే ఆ ప్రభుత్వం కామ్‌గా ఉంటుందా? ప్రభుత్వ ధనం అంటే అది ప్రజాధనం కాదా? అంటే వీళ్లు చేసుకున్న ఒప్పందమే పెద్ద లోపభూయిష్టం. అది ప్రభుత్వాల మధ్య చేసుకున్న ఒప్పందం కాదు. వీళ్ల కాంట్రాక్టర్లు అందరూ వెళ్లి వాళ్ల కాంట్రాక్టర్లతో ఒక లోపభూయిష్టమైన ఒప్పందం **back to back** ఒప్పందం చేసుకున్నారు కాబట్టి కంపెనీలు అన్నీ తోకముడుచుకుని వెళ్లిపోయాయి కానీ అది న్యాయబద్ధమైనది కాదు. అది ప్రభుత్వం-ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందం కాదు అని వారు చదివిన లెటర్ ద్వారా అర్థం అవుతుంది.

సా.4.20

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : చంద్రబాబు నాయుడుగారూ, వైండ్‌అప్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రజలకు కూడా అర్థం కావలసిన అవసరమున్నది. ప్రభుత్వాల మధ్య అవగాహనా ఒప్పందాలు చేసుకోవడం ఒకటి. వాటినే **G2G** అంటారు. అవతలిది ప్రభుత్వమైనా స్విస్ ఛాలెంజ్ విధానంలో వేరే దేశాలు ముందుకు వస్తే వారితో కూడా నెగోషియేట్ చేసి ఏది బాగుంటే అది చేయడం రెండో విధానం. స్విస్ ఛాలెంజ్‌కు, **G2G**కి తేడా తెలియకుండా మంత్రిగారు ఉన్నారంటే వారితో ఆర్గ్యూ చేయడం కూడా వృథానే. రస్‌అల్‌ఖైమా పేరుతో ప్రభుత్వం నుంచి ప్రభుత్వం అని చెప్పి దోపిడీ చేయడం జరిగింది. అదే విధానంలో అన్‌రాక్‌కు, వాన్‌పిక్‌కు, బాక్సైట్ మైనింగ్‌కు ఇచ్చారు. ఆ విషయమే నేను చెప్పాను.

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, ఈయన అపుడు ముఖ్యమంత్రిగా మన రాష్ట్రానికి ఉండడం మన కర్మ. వారు స్విస్ ఛాలెంజ్ అని చెప్తున్నారు కానీ ఆ విధానం స్విస్ ఛాలెంజ్ విధానం కాదు. అపుడు మరలా మార్చి ఎంఓయూ అన్నారు. స్విస్ ఛాలెంజ్‌కు, **G2G** కి నాకు తేడా తెలియదని అన్నారు. అపుడు మేం కూడా మంత్రిగా ఉన్నాం కాబట్టే ఆ తేడాలు తెలుసు కాబట్టే వారు చెబుతున్నది సత్యదూరమని నేను లేచి చెబుతున్నాను. నన్ను కర్మ అన్నారు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తరవాత ఈయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం మన రాష్ట్రం

చేసుకున్న కర్మ కాదా? రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కన్నా ఈయన గత అయిదు సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడంవలన మన రాష్ట్రం ఇరవై సంవత్సరాలు వెనక్కు వెళ్లింది. ఇది వాస్తవం. రాష్ట్రంలోని అయిదుకోట్ల మందిలో ఒక్కరిని అడిగినా కూడా ఈ విషయం చెప్తారు. ఆ ఆక్రోశం, బాధతోనే వారు చేసిన పనులవలనే కేవలం 23మందిని మాత్రమే ఈ సభలో కూర్చోబెట్టారు. వారికి ఇంకా జ్ఞానోదయం కలగలేదు, పరివర్తన కలగలేదు. చెప్పిందే చెప్పి నేను ఇంకా ***అనుకుంటే ఎలా అధ్యక్షా? అది తప్పు కాదా! దయచేసి ఆయన ఆలోచించుకోవాలి.

(ఎన్టీ రామారావు గారు ఆయనను అవినీతి చక్రవర్తి అన్నారు అని శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, పది నిమిషాలలో పూర్తి చేస్తాను. ఈ రాజధాని ప్రాంతం ఏ సామాజికవర్గానికీ చెందినది కాదు. ఈ ప్రాంతంలో ఎస్సీ, బీసీలు, మైనారిటీలు 75శాతం ఉన్నారు. 29 పంచాయతీలలో 18 పంచాయతీలలో కాపులు ఎక్కువగా ఉన్నారు. రెడ్లు, కమ్మవారు ఈ ప్రాంతంలో సమానంగా ఉన్నారు. అలాంటి ప్రాంతంలో కులాలు, సామాజికవర్గాలు తేవడం చాలా దుర్మార్గం, బాధాకరం, నేను దీన్ని ఖండిస్తున్నాను. ఇటీవల కేబినెట్‌లో పీఓటీ తీసుకొచ్చినపుడు ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఈ చట్టం 1977లో వచ్చింది. ఇదే మాదిరిగా వాన్‌పిక్‌లో ఎకరానికి రూ.50వేల చొప్పున 18వేల ఎకరాలు ఇచ్చారు. లేపాక్షిలో 8848 ఎకరాలు జీవో ద్వారా అసైన్‌మెంట్ భూములు కూడా ఎకరాకు రూ.50వేలు ఇచ్చి తీసుకున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఇడుపులపాయలో ఆక్రమించిన 700 ఎకరాల అసైన్ భూమిని గురించి మేం బయటపెడితే జీవో మార్చి వారిమీద యాక్షన్ లేకుండా చేసుకున్నారు. తిరుపతిలో కూడా ఎయిర్‌పోర్టు దగ్గర అసైన్ భూమిని ....(మైక్ కట్)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఏమి చెప్పాలనుకుంటున్నారో, ఏమి చెబుతున్నారో, సబ్జెక్ట్ ఏమిటో, వారెందుకు అంత కన్‌ఫ్యూజ్ అవుతున్నారో తెలియడంలేదు. పేపర్లు వెతుక్కుంటున్నారు, పేపర్లు చూసుకోలేకుండా ఉన్నారు. వారి తిప్పలు ఏమిటో మాకు అర్థం కావడంలేదు. వారు చెప్పిన అసత్యాలు చెప్పాలంటే నాదగ్గర పెద్ద కట్ట తయారైనది. నేను మరలా అదంతా చెప్పుకోవాలంటే. వారు చెప్పేది ప్రతి ఒక్కటీ తప్పే. దానిలో ఒక్కటి కూడా కరెక్ట్ లేదు. వారు తప్పు చెప్పే కొద్దీ నావద్ద పెద్ద కట్ట తయారవుతున్నది. ఆయన

*** Expunged as ordered by the Chair

కన్ఫ్యూజ్ కావడం ఏమో కానీ నేను కూడా పేపర్లు ఎక్కువైపోయి కన్ఫ్యూజ్ అవుతున్నాను. సబ్జెక్ట్ అమరావతి. కానీ సింగపూర్ అంటారు, గవర్నమెంట్ అంటారు. అన్నీ తప్పే. పురపాలక శాఖ మంత్రిగారు చెప్పేవన్నీ కరెక్ట్. స్విస్ చాలెంజ్‌కు దీనికి సంబంధం ఏమిటో తెలియడంలేదు. ఎంఓయూకు స్విస్ ఛాలెంజ్‌కు కన్ఫ్యూజ్ అవుతున్నారు, ఎందుకంత కన్ఫ్యూజ్ అవుతున్నారో తెలియడంలేదు. సింపుల్‌గా అమరావతి గురించి చెప్పమనండి. కన్ఫ్యూజ్ కాకుండా ఉంటారు.

MR.SPEAKER: Minister garu, go for reply.

(ఐదు నిమిషాలు సమయం ఇచ్చి ఆ తరవాత మైక్ ఆపేయండి. అయిదు నిమిషాలలో ముగిస్తారని శ్రీ కె.అచ్చెన్నాయుడు గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: అమరావతి గురించి మాట్లాడమంటే ఇడుపులపాయ పరుగెడతారు. అమరావతి గురించి మాట్లాడమంటే అక్కడికి వెళతారు. **Be on straight to the subject.**

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)** : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు, పురపాలక శాఖ మంత్రిగారు నాకు కన్ఫ్యూజ్ ఉందని అంటున్నారు. నాకు కన్ఫ్యూజన్ లేదు, నేను **G2G** గురించి, స్విస్ ఛాలెంజ్ విధానం గురించి చెప్పాను. వారు కంట్రీ టు కంట్రీ పేరుతో వారు **G2G** విధానంలో బాక్సైట్ వెలికితీత అల్యూమినియం ఫ్యాక్టరీలో వాన్‌పిక్‌లో చేశారు. ఆ దేశంతో అయినా నేను స్విస్ ఛాలెంజ్ విధానంలో పిలిపించి చేశాను. ఏది మంచిదో ఆలోచించాల్సిన బాధ్యత ప్రజలమీద ఉంది. వారు తెలివైనవారు అనుకుంటున్నారు కానీ వారికంటె తెలివైనవారు ప్రజలు. ఆ విషయం వారు గుర్తుపెట్టుకోవాలి. పీఓటీ విషయంలో ఇక్కడ రాజధాని విషయంలో అసైన్ ల్యాండ్ రైతులకు అన్యాయం జరిగిందని మాట్లాడారు. అసైన్డ్ ల్యాండ్‌వారికి భూసమీకరణలో కొంత భూమి తక్కువ ఇచ్చినా వారందరికీ ఇచ్చిన ప్లాట్లలో హక్కులు కల్పించి వారు అమ్ముకోవడానికి అవకాశం కల్పించాం. అదే విధానంలో అసైన్డ్ భూములకు వాన్‌పిక్‌లో ఎకరాకు కేవలం రూ.50వేలు ఇచ్చారు. అదే విధంగా లేపాక్షి నాలెడ్జ్ పార్క్‌లో, తిరుపతి విమానాశ్రయానికి తీసుకున్న భూములలో కూడా అలాగే చేశారు. వాటికి సమాధానం చెప్పమని వారిని కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ఎపుడూ కూడా ప్రజలకు న్యాయమే చేసింది. ప్రైవేట్ భూములను కూడా డబ్బులిచ్చి తీసుకున్నాం తప్ప అసైన్ భూములలో ఎక్కడా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేయలేదని ఈ సభద్వారా మీకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. అమరావతిలో ఎవరో భూములు కొన్నారని అన్నారు. ప్రభుత్వం దగ్గర రుజువులుంటే చర్యలు తీసుకోమనండి. ప్రతిరోజూ మాట్లాడుతున్నారు కాబట్టి చర్యలు తీసుకోమని మేమే ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అనవసరంగా ఆరోపణలు చేయడంకన్నా వారి దగ్గర ఆధారాలుంటే చట్టపరంగా చర్యలు తీసుకోమని కోరుతున్నాం. మేము దానికి అడ్డువచ్చే పరిస్థితి లేదు. ....(మైక్ కట్)

MR.SPEAKER: Minister for Finance.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, మీరిచ్చిన సమయం ఇంకా మూడు నిమిషాలుంది. మీరిచ్చిన టైమ్‌ను మీరే పాటించడంలేదు. I am asking for only two minutes.

మిస్టర్‌స్పీకర్(MR.SPEAKER) : చంద్రబాబు నాయుడుగారూ, మీరు త్వరగా ముగించాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : అధ్యక్షా, కొంతమంది సభ్యులు కూడా మాట్లాడారు. పవిత్ర నదుల నుంచి, దేవాలయాల నుంచి, చర్చిల నుంచి, మసీదుల నుంచి పవిత్ర జలాలను, మట్టిని తీసుకొచ్చి ఈ ఏరియా అంతా చేశారని అన్నారు. నేను ఇపుడు కూడా చెబుతున్నాను. ప్రపంచంలోని అందరు దేవుళ్లు, పవిత్రస్థలాల నుంచి తీసుకొచ్చిన జలాలను, మట్టి ఈ స్థలంలో ఉంది. తప్పకుండా దీనిని కాపాడుకోవడంలో మళ్లీ అమరావతిని నిర్మించుకోవడంలో శక్తివంతమైన ప్రాంతం ఇదని గుర్తుపెట్టుకోవాలి. నాకోసం చేయలేదు. ....(మైక్ కట్)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, దాదాపు గంటా పదిహేను నిమిషాలు అమరావతి గురించి చర్చ పెడితే అమరావతి తప్ప మిగతావన్నీ మాట్లాడారు. టెలికాస్ట్ కోసం చివరలో చూసి గట్టిగా మాట్లాడారు అది తప్ప అమరావతి గురించి ఏమీ లేదు.

సా.4.30

అధ్యక్షా, వాస్తవానికి 2014 మన ప్రాంతానికి చాలా బ్యాడ్ టైము. పునర్వ్యవస్థీకరణ జరిగింది. తరువాత మనకు కొన్ని ఛాలెంజెస్ ఏర్పడ్డాయి. ఎందుకంటే 60 సంవత్సరాలపాటు కలసికట్టుగా ఒక రాష్ట్రంగా అభివృద్ధి చేసుకున్నాము. హైదరాబాద్‌ను ఒక మహానగరంగా 60 సంవత్సరాలు అందరూ కష్టపడి ఒక పెద్ద నగరంగా ఎకనమిక్ పవర్‌హౌస్‌గా అభివృద్ధి చేసుకోవడం జరిగింది. పలు విద్యాసంస్థలు, కేంద్రానికి సంబంధించిన ఎన్నో ఎస్టాబ్లిష్‌మెంట్స్, అదే విధంగా ప్రతీ ఒక్క పరిశ్రమ హైదరాబాద్‌లో ఏర్పరచుకున్నాము. దానిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రతీ ఒక్కరి పాత్ర ఉంది. అనుకోకుండా విభజన జరిగి 13 జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిపోయిన తరువాత మనకు కొన్ని ఛాలెంజెస్ ఏర్పడ్డాయి. ప్రధానంగా విభజన తరువాత వ్యవసాయం పైనే ఆధారపడిన రాష్ట్రంగా తయారయ్యాము. వ్యవసాయం మీద ఆధారపడినా కూడా ఏడున్నర జిల్లాల్లో విపరీతంగా వెనుకబడిన ప్రాంతము ఉంది. వ్యవసాయానికి సరైన నీటి వసతి లేదు. వ్యవసాయాన్ని విడిచిపెడితే త్రాగునీటికి కూడా నీటివసతి లేకుండా ఉంది. దీనితోబాటు మనకు చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు లేకుండా అయిపోయాయి. దీనితోబాటు ఒక పెద్ద విషయం ఏమంటే మనకు పరిపాలన చేసేందుకు ఒక రాజధాని కూడా లేకుండా

పోయింది. ఆరోజుకు కొత్త ప్రభుత్వానికి ఛాలెంజెస్ ఏమున్నాయి. మనము వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడము, పదమూడు జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా హోలిస్టిక్‌గా, సంపూర్ణంగా, పరిపూర్ణంగా అభివృద్ధి చేసుకోవడం ఒక బాధ్యత. ఒక రాజధాని ఏర్పరచుకునే బాధ్యత, పరిశ్రమలు ఏర్పరచుకునే బాధ్యత మనమీద ఉంది. విద్యాసంస్థలు, ఇతర సంస్థలను తెలంగాణకు వదిలిపెట్టి రావలసివచ్చిందో అవన్నీ కూడా ఇక్కడ ఏర్పరచుకునే బాధ్యత, మరీ ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అయితే ఇన్ని బాధ్యతలు పెట్టుకుని ఆరోజు ప్రభుత్వం ఏ విధంగా ఐదు సంవత్సరాలు పాలించారని చూస్తే.. ఇటువంటి పరిస్థితుల్లో మొదటి పది సంవత్సరాలు చాలా కీలకము. ఈ మొదటి పది సంవత్సరాల్లోనే పునాది పడుతుంది. ఏ విధంగా చేశారని వరుసగా చూస్తే చాలా వివరణ అవుతుంది కాబట్టి ఇప్పుడు జరుగుతున్న సబ్జెక్టు రాజధాని కాబట్టి రాజధాని విషయానికే నేరుగా వస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకుముందే పెద్దలు ధర్మాన ప్రసాదరావు గారు, మిగతా సభ్యులు కూడా కోట్ చేయడం జరిగింది. శివరామకృష్ణన్ కమిటీ గురించి, ఆ కమిటీలో నిపుణుల గురించి పెద్దలు ధర్మాన ప్రసాదరావు గారు చెప్పడం జరిగింది. అయితే మనం ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. శివరామకృష్ణన్ గారు తనకు కేంద్రం చట్టంగా ఒక బాధ్యత అప్పజెప్పిన తరువాత రాజధాని ఎక్కడ పెడితే సూచించమని తనకు బాధ్యత అప్పగించారో ఆ రిపోర్టు సమర్పించిన తరవాత కొన్ని నెలలకే క్యాన్సర్‌తో ఆయన చనిపోయారు. అంటే అర్థమేమంటే అంతకు దాదాపు ఒకటిన్నర, రెండు సంవత్సరాల ముందు నుంచి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కానీ ఆయన 13 జిల్లాల్లో 10 జిల్లాల్లో ఆయనే స్వయంగా తిరిగారు. ఆయన ఒక రిపోర్టు సమర్పిస్తే క్యాన్సర్‌తో బాధపడే మనిషి భారతదేశంలో అర్బన్ ప్లానింగ్‌లో ఒక నిపుణుడైన శివరామకృష్ణన్ గారు ఒక రిపోర్టును సమర్పించారు. **That report is actually a product of the Act of Parliament** ఆ నివేదికను కనీసం వాళ్లు అసెంబ్లీలో టేబుల్ చేసిన పాపాన కూడా పోలేదు. చర్చకు కూడా తీసుకురాకపోగా వాళ్లు ఇంకొక చక్కటి కమిటీ వేశారు. దానిపేరు నారాయణ కమిటీ. అంటే అటుపక్క రవిచంద్ర గారు, శివరామకృష్ణన్ గారు భారతదేశంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన నిపుణులందరూ ఒక కమిటీ అయితే, ఈ ప్రక్కన మన వ్యాపారస్తుల కమిటీ. దాంట్లో అందరూ వ్యాపారస్తులే. నారాయణ గారు, బీద మస్తాన్ రావు గారు లాంటి వ్యాపారస్తులతో ఒక కమిటీ వేసుకున్నారు. ఎంత ఆశ్చర్యకరంగా ఇప్పుడు చెబుతున్నారంటే మెజారిటీ పీపుల్ అభిప్రాయం చెప్పారని చెబుతున్నారు. రాజధానిని ఎక్కడ పెట్టాలి, ఎక్కడ పెట్టకూడదు అనేది వేరే సబ్జెక్టు. అది పక్కన పెడదాం. మెజారిటీ పీపుల్ అభిప్రాయమని 1400 మంది ఫోన్‌లో చెప్పారట. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల్లో 1400 మంది ఫోన్‌లో చెప్పినది మెజారిటీ అవుతుందా? అసలు మాట్లాడే దాంట్లో ఇది ఏమన్నా న్యాయమా, భావ్యమా? ఎంత ఆశ్చర్యకరంగా అక్కడ నుంచి హుటాహుటిన పరుగెత్తుకుని ఏ పరిస్థితుల్లో వచ్చారంటే అనవసరంగా పక్క రాష్ట్రంలోని రాజకీయం జోలికి వెళ్లి చేతులు కాల్చుకుని వచ్చి అందర్నీ ఇబ్బందిపెట్టారు. దాంట్లో వారు సాధించింది ఏమంటే ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ భార్యలు ఇక్కడ, భర్తలు అక్కడ. భర్తలు ఇక్కడ, భార్యలు అక్కడ. పిల్లలు

అక్కడ భార్య ఇక్కడ.. ఈ విధంగా కొన్ని సంవత్సరాల పాటు ఇబ్బందిపడ్డారు. ఎందుకు ఇబ్బందిపడ్డారంటే...

(సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అని తెలుగుదేశం సభ్యులు డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

అధ్యక్షా, కేవలం వీళ్లు చేసిన పొరపాటు. తరువాత సీక్వెన్స్ చూసుకుంటూ వస్తే వీళ్లు చేసిన పని ఏమిటంటే మొట్టమెదట చాలా ప్లాన్డ్‌గా ఒక ఉద్దేశంతో వాళ్లు గుంటూరులో రాజధాని కట్టబోతున్నామన్నారు. తరువాత హైదరాబాద్‌లోని వ్యాపారస్తులందరు గుంటూరు వెళ్లి భూములు కొన్నారు. తరువాత నూజివీడు అని చెప్పారు. తరువాత హైదరాబాద్‌లోని వ్యాపారస్తులు, స్థానిక వ్యాపారస్తులు నూజివీడులో భూములు కొంటే ఇదంతా జరిగేటప్పుడు చాలా చక్కగా సైలెంట్‌గా ఎవరికీ తెలియకుండా అమరావతి ప్రాంతంలో వీళ్లు భూములు కొనడం మొదలు పెట్టారు. ఏవిధంగా అంటే తేది.01.06.2014న ప్రభుత్వం ఏర్పరచుకునేటప్పటికి తేది.30.12.2014న ఇక్కడ రాబోతున్నది రాజధాని అమరావతి నగరమని చెప్పేటప్పటికి ఆరు నెలల్లోపల.. ఈరోజుకీ జాగ్రత్తగా చూస్తే 4070 ఎకరాలు వాళ్లకు, వాళ్లకు కావలసిన పేర్లకు మొత్తం కొనుగోలు చేసి పెట్టుకున్నారు. ఇదొక్కటే కాదు. ఈ విధంగా 10,000 ఎకరాల నుంచి 15,000 ఎకరాలు తేది.01.06.2014 నుంచి తేది.31.12.2014 అంటే వాళ్లు ఎప్పుడైతే ప్రభుత్వం ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారో ఆరు నెలల లోపల ఇది జరిగింది. ఈరోజుకు 4070 ఎకరాలు వాళ్లు, వాళ్ల కుటుంబీకులు, వాళ్ల పార్టీకి సంబంధిన వాళ్లు కొనుగోలు చేశారు. పేర్లు చదువుతాను. అధ్యక్షా, మీరు ఒకసారి అనుమతిస్తే ఎవరెవరికి ఎక్కడెక్కడ ఉన్నాయో కూడా చూపిస్తాను.మీ అనుమతితో ఒకసారి వీడియో చూపిస్తాను.

(అనంతరం శాసనసభలోని ఎల్ఇడి తెరలలో రాజధాని మ్యాప్‌ను చూపించారు)

అధ్యక్షా, ఏదైతే వాళ్లు రాజధాని ప్రాంతమని చెబుతున్నారో అమరావతిలో హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ 14.22 ఎకరాలు కొనుగోలు చేశారు. నేరుగా వాళ్ల కంపెనీ కొనుగోలు చేసింది. తరువాత ముఖ్యమైన వాళ్ల వివరాలు చూపిస్తే ఏయే సర్వే నెంబర్లలో ఉన్నాయో కూడా చెబుతాను. కంతేరు అనే గ్రామంలో సర్వే నెం .27/ఎ – ఒక ఎకరా, సర్వే నెం.27/3బి మరియు సర్వే నెం.28/2ఎ – 1.1 ఎకరాలు, సర్వే నెం.56 –4.4 ఎకరాలు, సర్వే నెం.62/22బి – 2 ఎకరాలు, సర్వే నెం.63/1 – 2.93 ఎకరాలు, సర్వే నెం.63/2బి – 2.70 ఎకరాలు మొత్తం 14 ఎకరాల 22 సెంట్లు స్వయానా వాళ్లపేరు మీదనే కొనుగోలు చేశారు. తరువాత ముఖ్యమైన వాళ్ల పేర్లు అంటే ఎప్పుడూ ఎక్కడా సంబంధం లేని వాళ్లు అకస్మాత్తుగా ఎవరికీ తెలియని వాళ్లు ఇంత మంది పేర్లు చదువుతాను. ఇది కేవలం ఒక శాతం మాత్రమే. 99 శాతం ఇంకా ఉంది.

సా.4.40

ఈ పేర్లు ఏమంటే శ్రీ పొంగూరు నారాయణ గారు ఆవుల మునిశంకర్‌గారి పేరు మీద, రావూరు సాంబశివరావు గారి పేరు మీద, ప్రమీల గారి పేరు మీద 55.27 ఎకరాల భూమిని కొన్నారు. వీళ్లదరూ తన దగ్గర ఉండే బావలు, బావమర్దులు, ఉద్యోగులు. ప్రత్తిపాటి పుల్లారావుగారు గుమ్మడి సురేష్ గారి పేరు మీద 38.84 ఎకరాలను కొన్నారు. మనకు ఉన్న సమాచారం ప్రకారం ఆయన కూడా ప్రత్తిపాటి పుల్లారావు గారికి సంబంధించిన వ్యక్తే. శ్రీమతి పరిటాల సునీత గారు ప్రత్యక్షంగా తన అల్లుడి పేరు మీద కొనుగోలు చేశారు. రావెల కిషోర్‌బాబు గారు తనకు సంబంధించిన మైత్రి ఇన్‌ఫ్రా విశాఖపట్నం పేరు మీద 40.85 ఎకరాలను కొనుగోలు చేశారు. అప్పటి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గారు అభినందన హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్ పేరిట 68.60 ఎకరాలను కొన్నారు. అప్పటి ఎమ్మెల్యే జివిఎస్ అంజనేయులు గారు 37.84 ఎకరాలను గోనుగుంట్ల లక్ష్మీ సౌజన్య అనే తనకు సంబంధించిన వారి పేరు మీద కొనుగోలు చేశారు. పయ్యావుల కేశవ్ గారు పయ్యావుల శ్రీనివాసులు అండ్ వేం నరేందర్‌రెడ్డి పేరుతో 15.30 ఎకరాలను కొనుగోలు చేశారు. పల్లె రఘునాథరెడ్డి గారు తన కొడుకు పల్లె వెంకట కిషోర్ కుమార్‌రెడ్డి పేరు మీద 7.56 ఎకరాలను కొనుగోలు చేశారు. వేమూరు రవికుమార్ ప్రసాద్ 25.68 ఎకరాలను కొన్నారు. వేమూరు రవికుమార్ ప్రసాద్ గురించి ఎవర్ని అడిగినా చెబుతారు. ఆయన శ్రీశ్రీశ్రీ నారా లోకేష్ నాయుడు గారికి సమీప వ్యక్తి, బిజినెస్ పార్టనర్. లింగమనేని రమేష్ గారు సుజనా గారి పేరు మీద, ప్రశాంత్ పేరు మీద, ఇతర కంపెనీల పేరు మీద దాదాపు 351 ఎకరాలను కొనుగోలు చేశారు. ఆ లింగమనేని గారి ఇంట్లోనే ఈరోజు గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు నారా చంద్రబాబు నాయుడు గారు ఉంటున్నారు. అది ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్ అయినప్పటికీ కూడా అధికారికమైన బంగ్లాగా మార్చుకుని నివసిస్తున్నారు. గత ఆర్థికశాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ యాదవ్ గారి పేరున 7 ఎకరాలను కొనుగోలు చేశారు. కోడెల శివప్రసాద్ గారు శశి ఇన్‌ఫ్రా అనే తనకు సంబంధించిన కంపెనీ పేరున 17.13 ఎకరాలను కొనుగోలు చేశారు. ధూళిపాళ్ల నరేంద్ర చౌదరి గారు ధూళిపాళ్ల వైష్ణవి మరియు దేవురపు పుల్లయ్య పేర్లతో 13.50 ఎకరాలను కొనుగోలు చేశారు.

ఇది కాకుండా, ఈ విధంగా మనకు కనబడినవి దాదాపు నాలుగు వేల ఎకరాల చిల్లర. వీళ్లందరు 1 జూన్, 2014 నుంచి డిసెంబర్ లోపల అనంతపురం నుంచి ఇద్దరు, గుంటూరు నుంచి ఒకరు, హైదరాబాద్ నుంచి ఒకరు, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సంబంధించిన వాళ్లందరు కూడా ఎందుకు ఈ పల్లెటూళ్లకు వచ్చి భూములను కొన్నారు? ఇప్పుడు నేను అడుగుతున్నాను. విజయవాడకు గానీ, గుంటూరుకు గానీ సంబంధించిన వాళ్లు ఎంత మంది వచ్చి లింగాయపాలెం, ఉద్ధండరాయునిపాలెం ప్రాంతాలకు వచ్చి చూసిపోయారని నేను అడుగుతున్నాను. లింగాయపాలెం, ఉద్ధండరాయుని పాలెం, తుళ్లూరు ఈ ఊర్లు ఉన్నాయని అప్పట్లో ఎవరికైనా తెలుసా? ఈ లోపలికి వచ్చి ఎవరన్నా చూసిపోయారా? వీళ్లందరు హైదరాబాద్ నుంచి అనంతపూర్ నుంచి, కర్నూలు నుంచి, గుంటూరు నుంచి ఇంత మంది వచ్చి ఇక్కడ భూములను కొన్నారంటే తెలియకుండా

ఎట్లా కొంటారు? అంటే వాళ్లు చాలా న్యాక్‌తో అక్కడ గుంటూరులో రాజధాని అని చెప్పి అందర్నీ అక్కడికి డైవర్ట్ చేసి, మళ్లీ నూజివీడులో రాజధాని వస్తుందని కొందర్ని అటు డైవర్ట్ చేసి, ఈ లోపల తక్కువ ధరలకు వీళ్లందరు కూడా ఇక్కడ భూములను కొనుగోలు చేశారు. దీనిని insider trading అనకుండా ఏమంటారని అడుగుతున్నాను? ఇది ఇంతటితో అయిపోలేదు. దీని తర్వాత వీళ్లు ఇంకొక కొత్త రకమైనది విధానాన్ని మొదలు పెట్టారు. వాస్తవానికి రాజధాని ప్రాంతం ఎంత అంటే 8352 చదరపు కిలో మీటర్లు. వీళ్ల ఆలోచన ఏమిటో వీళ్ల తెలివితేటలు ఎట్లా ఉన్నాయో ఒక్కసారి చూద్దాం. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఢిల్లీ 1397 చదరపు కిలో మీటర్ల పరిధిలో ఉంది. మనది మాత్రం 8352 చదరపు కిలో మీటర్లు ఎందుకంటే మనది విజన్ పెద్దది కదా! 13 జిల్లాల రాజధానికి ఢిల్లీ కంటే ఎనిమిదంతలు కావాలంట వీళ్లకు. ఎందుకు కావాలో, ఎందుకు అలా చేశారో కూడా చెబుతాను. చెన్నై 426 చదరపు కిలో మీటర్లు. కలకత్తా 1886 చదరపు కిలో మీటర్లు. కానీ వీళ్లకు మాత్రం 8352 చదరపు కిలో మీటర్లు కావాలి. 8352 చదరపు కిలో మీటర్లంటే ఎంత అవుతుంది అధ్యక్షా? 21 లక్ష 25 వేల ఎకరాలు అవుతుంది. అంటే కొట్టేది కూడా చాలా పెద్దేటు కొట్టాలని ప్లాన్ వేశారు. అంతకంటే మనకేమి అర్థం కావడం లేదు. దీని వలన ఎవరెవరు బాగుపడ్డారంటే, విపిసి ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ ఎంఎస్‌పి రామారావు గారు బాగుపడ్డారు. ఈ ఎంఎస్‌పి రామారావు గారు ఎవరు? తన బావమర్ది అయిన బాలకృష్ణగారికి వియ్యంకుడు. ఆయనకు జగ్గయ్యపేటలో పరిశ్రమను పెట్టేందుకు 499 ఎకరాలను ఇస్తారు. ఆ 499 ఎకరాలను కూడా ఎట్లా ఇస్తారు? వాళ్లు పరిశ్రమను నెలకొల్పేందుకు కారుచౌక ధరకు ముందు గవర్నమెంటు వాళ్లకు ల్యాండ్‌ను ఎలినియేట్ చేసి, తర్వాత మళ్లా సీఆర్‌డీఏ ప్రాంతంలోకి తీసుకొస్తారు. ఈ ప్లాన్ ఎంత చక్కగా ఉంది ఇది. ఇంత మంచి బ్యూటిఫుల్ ప్లాన్ ఉంటే అందరూ కోటీశ్వరులు ఎందుకు కారు? నాకు తెలిసి దీని మీద పుస్తకం రాయొచ్చు. ఒక నెల లోపల ఎట్లా కోటీశ్వరులు కావాలనే విషయంలో మంచి పుస్తకాన్ని రాయొచ్చు.

దీని వలన కోడెల శివప్రసాద్ గారు 17.13 ఎకరాలను, లింగమనేని రమేష్ గారు 1.76 ఎకరాలను, లింగమనేని రమేష్ గారు 2.34 ఎకరాలను, ఎలమంచిలి శివలింగ ప్రసాద్ గారు 4.00 ఎకరాలను ఈ విధంగా మొత్తం 525 ఎకరాలను ప్రొటెక్ట్ చేసుకునే విధంగా ఈ ప్లాన్‌ను మళ్లీ మారుస్తారు. ఇది వీళ్లు చేసే ప్లాను. ఇది ఎంత ఆలోచన ప్రకారం చేశారంటే ఒక్కొక్కసారి ఎట్లా వచ్చిందబ్బా ఇలాంటి ఐడియా అనిపిస్తుంది. తర్వాత మన రాజధాని ప్లాన్‌ని తయారు చేస్తారు.

(అంతరాయం)

అధ్యక్షా 30 డిసెంబర్, 2014లో జారీ చేసిన జీఓఎంఎస్ నెం.252 ప్రకారం 7068 చదరపు కిలో మీటర్లకు బౌండరీని ఫిక్స్ చేస్తారు. ఆ తర్వాత మళ్లీ జీఓఎంఎస్ నెం.269 తేది.22.09.2015 ప్రకారం విబిజి ఫెర్టిలైజర్స్‌కు ల్యాండ్ అలాట్ చేస్తారు. ఆ తర్వాత మళ్లీ జీఓనెం.207 ప్రకారం, అంటే ఒక రౌండ్ ఫిక్స్ చేస్తారు ఆ తర్వాత ల్యాండ్ అలాట్‌మెంటు అవుతుంది, అయిన తర్వాత రెండు నెలల తర్వాత

బౌండరీని మారుస్తారు. అంటే ఎంతకు మార్చారు? 8352 చదరపు కిలో మీటర్లకు మారుస్తారు. వీళ్లకు ఇది చాలలేదు. తర్వాత ఏమి చేశారంటే దీనిని క్యాపిటల్ ఏరియా అన్నారు. సీఆర్‌డీఏ కాకుండా దీనికి క్యాపిటల్ ఏరియా అని పేరు పెట్టారు. క్యాపిటల్ ఏరియాలో ఏమి చేశారంటే జురాంగ్ అండ్ సుర్బాన్ అనే ఒక సింగపూర్‌కు చెందిన ప్రైవేటు సంస్థకు వీటికి డిజైన్స్‌ని తయారు చేసేందుకు ఇచ్చారు. వాళ్లేమి చేశారు? 30 డిసెంబర్, 2014 నాడు ఈ ప్రాంతాన్ని అమరావతి అని డిక్లేర్ చేస్తే 2015 జూన్‌కంతా 391 చదరపు కిలో మీటర్ల పరిధిలో ఇక్కడ రాజధాని ప్రాంతం రాబోతోందని వాళ్లు డిజైన్స్ ఇచ్చారు. అందుకు వీళ్లేమి చేశారు? దానిని మోడిఫికేషన్స్ చేసి, చేసి, చేసి 2016 వరకు లాగి, 2015 జూన్‌లో ఇచ్చిన 391 చదరపు కిలో మీటర్ల డిజైన్స్‌ని కాస్త 217 చదరపు కిలో మీటర్లకు తగ్గించారు. ఎందుకు తగ్గించారంటే 391 చదరపు కిలో మీటర్లలో భూములు ఎవరివైతే వస్తాయో వాళ్లంతా ల్యాండ్ పూలింగ్‌కి ఇచ్చినప్పుడు – వాళ్లకు ఎకరానికి వెయ్యి గజాలు ఇల్లు కట్టుకోవడానికి రెసిడెన్షియల్‌గానూ, 250, 200, 450 గానీ కేటగిరీల ప్రకారం కమర్షియల్‌గా ఇచ్చారు. అయితే తగ్గించినప్పుడు ఏమైయ్యిందంటే ఆ తగ్గిన నూట చిల్లర చదరపు కిలో మీటర్లలో వీళ్లకు సంబంధించిన వాళ్ల భూములున్నాయో వాళ్లకు ఏమవుతుంది? రాజధానిలో ఉన్నట్లే ఉంటారు కానీ ల్యాండ్ పూలింగ్‌కి ఇవ్వాల్సిన అవసరం లేదు, ఎకరాకు ఎకరం మిగిలిపోతుంది, లోపల సెంటర్ క్యాపిటల్ దగ్గర కొనుక్కున్నారు కాబట్టి అక్కడా లాభం రావాలి, తగ్గించిన దాంట్లో లాభం కావాలి, ఎనిమిది వేల చదరపు మీటర్లు పోయిన దాంట్లో అక్కడా లాభం రావాలి.

సా.4.50

వీళ్లు చేసిన నిర్వాకం ఇక్కడితో ఆగిపోలేదు. రింగ్ రోడ్డు డిజైన్ కూడా కరెక్టుగా వాళ్ల భూమికి ఆనుకుని పోయేట్టుగా పెట్టుకున్నారు. ఎ. 14.22 సెంట్ల చంద్రబాబు నాయుడు గారి హెరిటేజ్ కంపెనీ భూమికి ప్రక్కనే రింగ్ రోడ్డు పోయేట్టుగా పెడతారు. అదే విధంగా లింగమనేని రమేష్ గారి భూమికి ఆనుకుని పోయేట్టుగా రింగ్ రోడ్డు డిజైన్ జరుగుతుంది. ఎంత బాగా, అంటే క్యాపిటల్ జోన్‌కు కరెక్టు బయట ఉండాలి, ఎక. 14.22 సెంట్ల భూమికి ఆనుకుని రింగ్ రోడ్డు నిర్మాణం జరగాలి. గీత ప్రక్కనే రింగ్ రోడ్డు ఉండేట్టుగా డిజైన్ చేశారు. అంటే ఒక సెంటు భూమి కూడా మనది పోకూడదు. మనకేమో **full fledged value** రావాలి, ప్రక్కనే రింగ్ రోడ్డు రావాలి, లోపల రాజధాని రావాలి. అధ్యక్షా, ఇన్ని రకాల ఆలోచనలు వీళ్లకు ఎట్లా వచ్చాయా అని నాకు అనిపిస్తోంది. ఆలోచనలు రావాలంటే ఎంతో సమయం కావాలి. వీళ్లు పరిపాలన మీద శ్రద్ధ పెట్టకుండా మొత్తం దీని మీదనే శ్రద్ధ పెట్టినట్టున్నారు. ఇంత ఆలోచన రావాలంటే ఎక్కడ నుంచి వస్తుంది? కానీ వాళ్లకు ఇన్ని ఆలోచనలు వచ్చాయి. ఇవి కాకుండా వీళ్లు చేసిన పనులు అన్నీ ఇన్నీ కావు. ఎట్లాంటి పనులు చేశారంటే, పాపం అన్యాయంగా ఎస్సీ, ఎస్టీలు ఎవరైతే ఉన్నారో వాళ్ల దగ్గరకు పోయి మీ భూములను **acquire** చేస్తామని భయపెట్టడం జరిగింది. వాళ్లు పాపం అమాయకులు కాబట్టి భయపడిపోయారు. ఏయే గ్రామాల్లో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారంటే కురగల్లు, యర్రబాలెం, నవులూరు. ముఖ్యంగా ఈ

ప్రాంతంలో భయపెట్టి భూములను కొనుక్కోండని చెప్పి వీళ్లకు సంబంధించిన వాళ్లు ఆయా గ్రామాలకు పోతారు, పోయిన తరువాత భయపెట్టి అమాయక ఎస్సీలను, అమాయక బీ.సీ.లకు ఎవరికైతే అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయో వాళ్లను భయపెట్టి వాళ్లనుంచి కొనుక్కునేందుకు సిద్ధ పడినారు. ఒకవేళ ఆ భూమి మాకు అమ్మకుంటే అక్విజిషన్ అవుతుందని చెప్పి తక్కువ రేటుకు ఆ భూమిని కొనుక్కునే విధంగా వాళ్లతో మాట్లాడుకున్న తరువాత మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ గారు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా పెడతారు. బాగా ప్లాన్డ్‌గా వ్యవహారం జరుగుతుంది. ఎందుకు మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ భూములను రిజిస్ట్రేషన్ చేయడంటే ఇది అసైన్డ్ ల్యాండ్ అనే కారణం చెబుతారు. మళ్లీ కొత్తగా ఇప్పుడు దాన్ని మన వాళ్లు ఎవరైతే వాళ్లకు సంబంధించిన వాళ్లు గ్రామాలకు పోయి భూములను ఎవరైతే కొనుక్కున్నారో వాళ్లకు మరలా ఈ భూమి చేతికి వచ్చేట్టుగా చేయాలి కాబట్టి G.O.Ms.No. 258, 580, 575 ఈ మూడు జి.ఓ.లను రిలీజ్ చేసి ఎవరైతే భూములు వదులుకున్నారో, ఎవరైతే డి.పట్టా భూములను కొన్నారో వాళ్లకు శివాయి జమేదారి క్రింద పరిగణించి తరువాత ల్యాండ్ పూలింగ్‌లోకి తీసుకుంటారు. ఎంత అన్యాయమో చూడండి.

ఎక్కడన్నా ఇట్లా జరుగుతుందా? అసలు వీళ్లకు ఇంత ఆలోచన ఎక్కడిదని నాకు అనిపిస్తోంది. పాపం ఈ ఆలోచన అసలు వీళ్లు పరిపాలన మీద పెట్టి ఉంటే ఎంత బాగుండేదని నాకు ప్రతిసారి అనిపిస్తుంది. ఇంత తెలివితేటలతో ఉన్నారు. 900 మంది ఎల్.పి.ఎస్. ప్లాట్లు ఉండేవాళ్లలో 400 పైచిలుకు సంఖ్యలో ఉన్న రైతులు 289 ఎకరాల భూమి కల్గి ఉన్నారో ఇటువంటి శివాయి జమేదార్లు, డి.కె.టి ల్యాండ్ ఎస్సీల నుంచి బలవంతంగా మోసగించి తీసుకుని,భయపెట్టి తీసుకున్న భూములున్న లెక్క చేస్తే కరెక్టుగా ట్యాలీ అవుతున్నాయి. అక్కడకు ఇక్కడకు లెక్కలు ట్యాలీ అవుతున్నాయి. అంటే అర్థమేమి? 289 ఎకరాల ఆ భూమిని ఎస్సీల నుంచి బలవంతంగా తీసుకున్నారో, బెదిరించి తీసుకున్నారో, భయపెట్టి తీసుకున్నారో, ఆ తీసుకున్న భూమి శివాయి జమీందార్ల క్రింద మూడు జి.ఓ.లు జారీ చేసి ఎవరైతే మార్చుకున్నారో వాళ్లకు 900 ప్లాట్లు ఇంచుమించు ఆ 289 ఎకరాల భూమికి ట్యాలీ అవుతుంది. అంటే, వీళ్లకు ఈ ఆలోచన ఎక్కడిదనే భావన అందరిలో ఉంది. ఇక్కడితో వీళ్లు ఆగలేదు. తదుపరి లంక భూములపైన వీళ్ల దృష్టి పెట్టారు. వాస్తవంగా లేని లంక భూములను ఉన్నట్టుగా రికార్డుల్లో వ్రాసి వాళ్ల వాళ్లకు ప్లాట్లు వచ్చేట్టుగా చేశారు. లేని భూములకు సంబంధించిన లిస్ట్ కూడా ఉంది. వాస్తవానికి లంక అసలు ఉండనే ఉండదు. దాన్ని ఉన్నట్టుగా సృష్టించి వాళ్లకు ఎల్.పి.ఎస్. క్రింద పెట్టి మళ్లీ వాళ్లకు ప్లాట్లు ఇచ్చేట్టుగా చేశారు. ఇదికాకుండా అసలు objectionable government lands, unobjectionable government lands, ఎవరైతే encroachment లో ఉంటారో వారికి ప్రభుత్వ భూమి మీద అబ్జెక్షన్ ఉన్నా, అబ్జెక్షన్ ఉన్న వాళ్లను వెకేట్ చేసి మళ్లీ వాళ్లకు ప్లాట్లు ఇప్పించడం ఎక్కడన్నా విన్నామా? అంటే తప్పు చేసి సమర్థిస్తూ మళ్లీ తప్పు చేసినందుకు రివార్డ్ ఇవ్వడమనేది వారి హయాంలో జరిగింది. ఇట్లాంటి పనులు వీళ్లతో మాత్రమే అయినాయి. మరెవరితో

ఇట్లాంటి పనులు కావు. ఇట్లాంటి beautiful ideas నాకు తెలిసి ఎవరికీ రావు. ఇటువంటి విచిత్రమైన, వినూత్నమైన ఎన్ని రకాల భాష ఉందో, అన్ని రకాల భాషల్లో వీరి చేష్టలను చెప్పవచ్చు.

అధ్యక్షా, నిజంగా చెప్పాలంటే, ఎస్సీ, ఎస్టీల నుంచి తీసుకున్న భూముల విషయంలోనైతే యాక్చువల్‌గా పి.ఓ.ఎ. యాక్ట్ అప్లై అవుతుంది. ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ యాక్ట్, దాని తరువాత పి.ఓ.టి. యాక్ట్ వర్తిస్తుంది. అన్ని యాక్ట్‌లు కూడా వర్తిస్తాయి. దాంట్లో కూడా ఎవరెవరి పేర్లు ఉన్నాయో చదువుతాను వినండి. ఈ కేటగిరీలో ఉన్న వాళ్ల పేర్లు చదువుతాను వినండి. శ్రీ కొల్లి శివరామ్, ఈయన నారా లోకేష్ గారికి అసోషియేట్ అనేది బయట ఎవరిని అడిగినా చెబుతారు, వారికి 47.39ఎకరాల భూమి; శ్రీ గుమ్మడి సురేష్ నారా లోకేశ్ గారి అసోసియేట్ వారికి 42.92ఎకరాలు, శ్రీ బలుసు శ్రీనివాసరావు నారా లోకేశ్ గారి అసోసియేట్‌కు 14.07ఎకరాలు, శ్రీమతి నిమ్మగడ్డ శాంతకుమారి 13.19ఎకరాలు, శ్రీ కాశిరెడ్డి పేరయ్య 10.96 ఎకరాలు, మైత్రి ఇన్‌ఫ్రా ఎం.డి. శ్రీ తెల్లా శ్రీనివాసరావు గారికి 10.48ఎకరాలు, శ్రీమతి ధూళిపాళ్ల పద్మావతి గారికి 9.90ఎకరాలు, శ్రీమతి ధూళిపాళ్ల సృజన గారికి 9.05 ఎకరాలు, శ్రీమతి లక్ష్మిశెట్టి సుజాత గారికి 8.91ఎకరాలు..................

(గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ డా. డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, మద్దాళి గిరిధర్ రావు, వెలగపూడి రామకృష్ణ బాబు, బెందాళం అశోక్, డా. నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, అనగాని సత్యప్రసాద్, కె.అచ్చెన్నాయుడు తదితరులు వారి స్థానాల నుంచి పోడియం వద్దకు చేరి "అమరావతి ఇక్కడ ఉంటుందా, లేదా చెప్పండి; కేపిటల్ ఉంటుందా, లేదా చెప్పండి" అంటూ నినాదాలు చేస్తూ సభా కార్యక్రమానికి అంతరాయం కల్గించసాగారు)

చిక్కాల విజయశాంతి గారికి 8.76ఎకరాలు, చల్లా వెంకట హనుమంత విజయకుమార్ గారికి 8.14ఎకరాలు, యాగంటి శ్రీకాంత్ గారికి 7.33ఎకరాలు, పరుచూరి ప్రభాకర్ రావు గారికి 6.23 ఎకరాలు, ఎల్లమాటి ప్రసాద్ కుమార్ గారికి 5.96ఎకరాలు, అంబటి సీతారామ్ గారికి 5.70ఎకరాలు, గొట్టిముక్కల వెంకట విజయ హరి......

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

ఇలా చదువుకుంటూ పోతే పర్చూరి, ఎల్లమాటి, గోగినేని, బడే కొండయ్య, కాట్రగడ్డ, పొట్లూరి, పోలవరపు, సితవాసి, పోలూరి, వెల్లంకి, లక్కవత్తుల, జనవోలు, బోయినపల్లి, అంబటి, మద్దినేని, మైనేని, కోటి, పాలూరి, పులి, కప్పటాళ్ల, గాడిపర్తి, కేశబోయిన, ధూళిపాళ్ల, బలుసు, బొద్దులూరి, నిడదవోలు, పోలూరు, మున్నంటి, సర్దార్, ప్రత్తి, పిడతల, మోటూరి, పులివర్తి, దండమూడి, మేకా .... ఇవన్నీ చదవాలంటే సాయంత్రం అవుతుంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

ఇప్పుడు చెప్పండి అధ్యక్షా, ఇది వీళ్లకు తెలిసి జరిగిందో, తెలియక జరిగిందో వాళ్లనే చెప్పమనండి. ఇది వాళ్లు చేసిన నిర్వాకం. ఆనాడు వీళ్లు చేసి మళ్లీ ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఏదో సిస్టమ్స్ అని అంటున్నారు. మనకు సిస్టమ్స్ గురించి వీళ్లు చెబుతారంట. అసలు ఎంత అన్యాయంగా తయారయ్యారంటే ఇంతటితో వీళ్లకు ల్యాండ్ అలాట్‌మెంట్ చాలలేదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

ల్యాండ్ అలాట్‌మెంట్ ఎట్లా చేశారంటే వీళ్లు భూమిని సేకరించారు కదా, సేకరించిన తరువాత ప్రభుత్వానికి వాటా ఏదైతే వస్తుందో వాళ్లకు నచ్చిన వాళ్లకు భూమిని ఇవ్వడం జరిగింది. ఆ విధానం గురించి మనం ఎక్కడైనా విన్నామా? రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఎకరం భూమిని రూ.4.00 కోట్లకు ఇచ్చారు. కానీ మనకు నచ్చిన విద్యా సంస్థలకు మాత్రం ఎకరం భూమి రూ.20.00 లక్షలకు ఇవ్వడం జరిగింది. అంటే మనకు నచ్చిన వాళ్లకు ఒక రేటు, నచ్చని వాళ్లకు ఒక రేటు ప్రకారం భూమిని విక్రయించడం జరిగింది. అదే విధంగా Comptroller and Audit Generalకు ఎకరం భూమి ఖరీదు రూ.4.00 కోట్లు ఉండగా, మనకు నచ్చిన వాళ్లకైతే ఎకరం భూమి రూ.40.00 లక్షలకు విక్రయించడం జరిగింది. బ్యాంకులకు కూడా అలాగే అలాట్‌మెంట్ జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, సిండికేట్ బ్యాంకుకు, కెనరా బ్యాంకుకు, బ్యాంకులకు కూడా ఎకరం భూమి రూ.4.00 కోట్లకు కాగా మనకు నచ్చిన వాళ్లకు మాత్రం ఎకరం భూమి రూ.20.00 లక్షలు, రూ.40.00 లక్షలకు ఎకరం భూమి ప్రకారం విక్రయించడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

ల్యాండ్ అలాట్‌మెంట్ చేసేటప్పుడు ఒక పాలసీ లేకుండా చేయడమనేది ఎంతో అన్యాయం. ఇంత అన్యాయంగా పరిపాలన చేసి వీళ్లు ఈరోజు అమరావతి గురించి చర్చ పెట్టమని అడుగుతున్నారు. ఏ విషయంలో చర్చ పెట్టాలో నాకైతే అర్థం కావడం లేదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

అధ్యక్షా, ఇప్పుడు సింగపూర్ స్టోరీకి వస్తాను. అధ్యక్షా, ఆ పేర్ల లిస్ట్ వింటుంటేనే వీళ్లకు గుండె దడ పుడుతోంది. అయినా ఏమి ఫర్వాలేదు. తదుపరి సింగపూర్ స్టోరీ చెబుతాను. నేను కూడా సింగపూర్‌కు వెళ్లాను. నేను కూడా మైత్రీ ఇన్‌ఫ్రా ఎం.డి. శ్రీనివాసరావు గారితో చాలా సార్లు మాట్లాడాను. వీళ్ల ప్లాన్ ఏమిటంటే, ఇప్పుడు ఇది మొత్తం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలి కదా, ఈ వ్యాపారం బాగా జరగాలంటే ఎవరో ఒకరు ముందుకు వచ్చి అందుకు పూనుకోవాలి. వ్యాపారాన్ని బాగా పైకి తీసుకుని పోయేందుకు వీళ్లు ఏమి చేశారంటే, సింగపూర్ ప్లాన్‌ను వెంటబడి తెచ్చుకున్నారు.

ఈరోజున గౌరవ ప్రతిపక్షనాయకుడు ఏమని చెబుతున్నారంటే గవర్నమెంట్ టు గవర్నమెంట్ అని చెబుతున్నారు. కానీ ఎట్లా అవుతుంది?

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

అధ్యక్షా, 08.12.2014 వ తేదీనాటి ఎం.ఓ.యు.లో ఏమని ఉందంటే, appoint one or more.... అంటే ఎం.ఓ.యు. ఎవరెవరి మధ్య ఉండేదంటే MoU between Infrastructure Corporation of Andhra Pradesh and International Enterprises, Singapore (i.e., Singapore). It is not Government of Singapore. ఏమని ఉందంటే to appoint one or more Singapore Private Sector Enterprises to be the Master Developers either solely or jointly with the Andhra Pradesh Capital Region Development Authority for the seed capital. అంటే దీంట్లో ఏమని ఉంది? ఇంత క్లియర్‌గా సింగపూర్ ప్రైవేట్ సంస్థలు అని చెప్పిన తరువాత మళ్లీ ఇప్పుడు వాళ్లు మాట్లాడడం ఎంత దారుణమో చూడండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

అసలు స్విస్ ఛాలెంజ్‌కు ఎం.ఓ.యు.కు తేడా లేకుండా వాళ్లు మాట్లాడుతున్నారు. స్విస్ ఛాలెంజ్ అనేది ఎప్పుడైనా గానీ వినూత్నమైన కాంట్రాక్టు, వినూత్నమైన పని మేం ఒక్కరమే చేస్తామంటే, వాళ్లు ఆ వినూత్నమైన పనిని ఒకవేళ చేసేందుకు గవర్నమెంట్‌కు, Unsolicited అంటే దాని అర్థం మనం అడుగకున్నా కూడా, మనం ఎవరైనా సరే నేను ఒక వినూత్నమైన కార్యక్రమం చేస్తానంటే, దానికి సంబంధించి అంతకంటే తక్కువ ధరకు ఎవరైనా ముందుకు వచ్చి పని చేస్తామంటే అది స్విస్ ఛాలెంజ్ క్రిందకు వస్తుంది. అది స్విస్ ఛాలెంజ్ అవుతుంది గానీ రాజధానిలో వాళ్ల అవసరం, వాళ్ల పని వేరే వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేసి, ఆ విధంగా కట్టబెట్టిన తరువాత మళ్లీ ఎవరూ పని చేసేందుకు రానివ్వకుండా ఉండేందుకు చేసేందుకే మాస్టర్ ప్లాన్. వాస్తవానికి చెప్పాలంటే మాస్టర్ ప్లాన్ రాజధానికి కాదు, మాస్టర్ ప్లాన్‌ను డబ్బులు దండుకునేందుకే వేశారని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

అధ్యక్షా, ఎక్కడైనా గవర్నమెంట్ స్విస్ ఛాలెంజ్ నందు participate చేస్తుందా? కనీసం వాళ్లకు ఎం.ఓ.యు.కు, స్విస్ ఛాలెంజ్‌కు ఉన్న తేడా కూడా తెలియదు. ఎవరన్నా అందులో పార్టిసిపేట్ చేస్తారా? అసలు స్విస్ ఛాలెంజ్ అనేది కేవలం ప్రైవేట్ సంస్థలకు మాత్రమే సంబంధించినది. APIDE Act (Andhra Pradesh Infrastructure Development Enabling Act) నందు ఏమని చెప్పారంటే, దాంట్లో ఎవరైనా పార్టిసిపేట్ చేయవచ్చు, పాల్గొనవచ్చు అనే దాన్ని వాళ్లకు నచ్చడం లేదని సొంత కంపెనీలు, ఇండియా కంపెనీలు వస్తున్నాయని చెప్పి భారతదేశానికి సంబంధించిన కంపెనీలు

రాకుండా ఉండేందుకు గాను వాళ్లు యాక్ట్‌నే అమెండ్ చేశారు. జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు గారు అక్షింతలు, మొట్టికాయలు వేసిన తరవాత జరిగింది. వారు చేసింది తప్పు అని వారు స్పష్టంగా చెప్పినా వీళ్లు చేసిన తప్పును ఒప్పుకునే బదులుగా చట్టాన్నే సవరించినారు. అది వీళ్ల ఘనత. ఈరోజు వాళ్లు స్విస్ ఛాలెంజ్ గురించి మాట్లాడుతున్నారు.

సా.5.00

అధ్యక్షా, వీరు తప్పును ఒప్పుకునే దాని బదులుగా చట్టాన్ని సవరించారు అది వీళ్ల ఘనత.

(పోడియం వద్దకు చేరి ఉన్న ప్రతి పక్ష సభ్యులు రాజధానిపై క్లారిటీ ఇవ్వండి అంటూ నినాదాలు చేయసాగారు)

వీళ్లు స్విస్ ఛాలెంజ్ గురించి మాట్లాడుతారు. అయినా స్విస్ ఛాలెంజ్ తరవాత కూడా ఫైనల్‌గా సింగపూర్ వాళ్లు లెటరు ఏమని రాశారంటే The Singapore Government notes the decision by the Government of Andhra Pradesh(GoAP) to close the Amaravati Capital City Start-up Area Project vide Government Order dated 11th November, 2019. The closure is based on mutual consent between the GoAP and the Singapore Consortium. దీని అర్థం ఏమంటే ఎవరితో మనం ఉండేది సింగపూర్ కంపెనీలతో.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు అమరావతిపై క్లారిటీ ఇవ్వాలి, ప్రజా రాజధాని అమరావతిపై క్లారిటీ ఇవ్వాలి "We want Justice, We want Justice" అంటూ నినాదాలు కొనసాగింపు)

సింగపూర్ కంపెనీలతో కరస్పాండెన్స్ జరుగుతూ ఉంటే సింగపూర్ ప్రభుత్వం అసలు ఎక్కడ నుండి వచ్చిందో నాకు అర్థం కాలేదు. Singapore Consortium comprising of Ascendas Singbridge Private Limited (now part of CapitaLand Group) and Sembcorp Development Ltd. ఎవరైనా ఈ రోజు APIIC(Andhra Pradesh Industrial Infrastructure Corporation) ఉంది ఈ కార్పోరేషన్ ఏదైనా ఒక వేళ మనకు సంబంధించిన సంస్థలు వేరే చోట వ్యాపారం చేస్తామంటే వాళ్ల తరఫున ప్రభుత్వంగా మనం వెళుతాము. Ministry of Trade కూడా వాళ్ల తరఫున పోతుంది. అంతే కానీ అది మనం చేస్తున్నట్లు కాదు. ఇక్కడ వీళ్లు చేయడమంటే Sembcorp Development and Ascendas Singbridge వీళ్ల ఇద్దరూ మనం చేసుకున్న ఒప్పందం ఏదైతే ఉందో వాళ్లు వచ్చి కూర్చున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY)ః అధ్యక్షా, దయచేసి వీరందరనూ సస్పెండ్ చేసే కార్యక్రమం చేయండి. చంద్రబాబు నాయుడు గారు ఎటువంటి అన్యాయాలు, అక్రమాలు చేశారో పూర్తిగా ప్రజలకు తెలిసే పరిస్థితి వస్తుంది. ప్రజలు వింటారు. ఇది వినపడకూడదు, ప్రజలకు తెలియకూడదు అని అదేపనిగా మైకుల దగ్గరకు వచ్చి ఈ విషయాలు

తెలియకుండా చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. We will move motion for Suspension of these people(Members of Opposition).

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు రాజధాని మీద చాలా చాలా గొప్ప మాటలు మాట్లాడారు. వారు మతం, దేవుని గురించి మాట్లాడుతారు. రాజధానిలో తిరుమల, తిరుపతి దేవస్థానానికి ఎకరా రూ.50.00లక్షలకు ఇచ్చారు. అదే ప్రైవేట్ సంస్థలకు ఎకరా throw away price కి ఇచ్చారు. (అంతరాయం) అధ్యక్షా, వెంకటేశ్వర స్వామికి ఎకరా భూమి 50.00లక్షలకు ఇచ్చారంటే దీనిని బట్టి ఎంత చిత్తశుద్ధి ఉందో చూడండి బయటకు వచ్చి మతం, కులం గురించి మాట్లాడుతారు.

శ్రీ బొత్స సత్యన్నారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా, వీరంతా పోడియం దగ్గరకు వచ్చి క్లారిటీ కావాలి అంటున్నారు. వారు వెనుదిరిగి వచ్చి కూర్చుంటే కదా క్లారిటీ వచ్చేది. కొంత ఓపిక పడితే ఆర్థిక శాఖ మంత్రి గారు మాట్లాడుతారు, తరువాత మేము చెబుతాము, ఓపిక పట్టమనండి. కాని వారికి కావల్సింది ఎలా దోచుకోవాలన్నది వారి తాపత్రయం అధ్యక్షా. వారు నిజంగా క్లారిటీ కావాలంటే, తెలుసుకోవాలంటే విషయం చెప్పేదాక ఓర్పుగా ఉండమనండి. నిజంగా వారికి చిత్తశుద్ధి లేదు.

శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా) (SRI DADISETTI RAMALINGESWA RAO) (RAJA): అధ్యక్షా, వారి దోపిడీ బయటకు వస్తుందని ఈ కార్యక్రమం చేస్తున్నారు. ప్రజలకు తెలియకూడదనే అక్కడకు వచ్చి అల్లరి చేస్తున్నారు. అందులోనూ మాజీ ముఖ్యమంత్రి గారు ఇంతకు మునుపు అసత్యాలు మాట్లాడారు. అదంతా ప్రజలకు అర్థం అవుతుందని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు మాజీ ముఖ్యమంత్రి గారికి సంబంధం ఏమిటి అధ్యక్షా? మా సహచరుడు దానికి సంబంధించి మీరేదైనా ఒక పని చేసినట్లు నిరూపిస్తే నేను రాజీనామ చేస్తామన్నారు. అందుకు నిలబడ్డారా అంటే నిలబడలేదు. అధ్యక్షా, ప్రజలను వంచన చేయచేయడానికే తెలుగుదేశం నాయకులు రాజధాని పేరు చెప్పి డ్రామాలాడుతున్నారని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) : అధ్యక్షా, ఈ రోజు సభలో వారు చేసిన అవినీతిపై స్పష్టంగా పేర్లతో సహా బయటకు వచ్చిన సందర్భంలో అది చూసి ఓర్చుకోలేక స్వయాన చంద్రబాబు నాయుడు గారు లేచి వెళ్లండి, వెళ్లండి, గొడవ చేయండి అని పోడియం వద్దకు పంపించి వాస్తవాలు కూడా ప్రజలకు వినిపించ కూడదు అనే ఉద్దేశంతో గొడవ చేపిస్తున్నారు. ఇదేనా వీరి నీతి, ఇలానా చేయాల్సింది? వాస్తవాలు ప్రజలకు తెలియాలి. వారు గంటా ఇరవై నిమిషాలు మైకు తీసుకున్నారు. ఆర్థిక మంత్రి గారు వాస్తవాలను బయట పెడుతుంటే ఉలిక్కిపడి ప్రజలకు మెసేజ్ పోకూడదు అని ఈ విధంగా చేయడం సమంజసమా ? మేము వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించుకున్నాం. గొడవ చేస్తున్న సభ్యులపై చర్య తీసుకోవాలని శాసనసభ

వ్యవహారా శాఖ మంత్రిగారికి చెప్పాం. చర్చ తీసుకోవడం ద్వారా వాస్తవాలను ప్రజలకు తెలియజేసే అవకాశం వస్తుంది.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా, వారు చేస్తున్న గొడవకు కారణం ఏమంటే నిజానిజాలన్నీ సభ ద్వారా ప్రజలందరకూ తెలుస్తున్నాయనీ దురుద్దేశంతో అల్లరి చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు ఒక గంటా 15 నిమిషాలు మాట్లాడారు. ఎంఓయూకు, స్విస్ ఛాలెంజ్‌కు, ప్రభుత్వానికి, ప్రైవేట్‌కు తేడా తెలియకుండా అమరావతి గురించి మాట్లాడమంటే శ్రీకాకుళం గురించి మాట్లాడారు. అన్నీ విన్నాము కదా అధ్యక్షా, ఈ రోజు నిజాలు చెబుతుంటే వారు కూర్చోని వినడానికి ఇష్టం లేక కావాలని **disturb** చేస్తున్నారు. అయితే నిజాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వపై ఉంది. సజావుగా, సక్రమంగా పరిపాలన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

సా.5.10

(అప్పటికే పోడియం వద్దనున్న కొంతమంది ప్రతిపక్ష సభ్యులు శ్రీ బెందాళం అశోక్, శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు, శ్రీ గద్దె రామ్మోహన్, శ్రీ అనగాని సత్యప్రసాద్, శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, శ్రీ ఏలూరి సాంబశివరావు ప్రజా రాజధాని అమరావతిపై క్లారిటీ ఇవ్వాలి, ఐదుకోట్ల ఆంధ్రుల ప్రజా రాజధానిపై క్లారిటీ ఇవ్వాలి, ప్రజలను మోసం చేస్తోన్న ప్రభుత్వం షేమ్ షేమ్ అంటూ నినాదాలు కొనసాగించారు)

Sir, with your permission, I beg to move:

"That as per the proviso-2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following members may be suspended from the service of the House for today i.e. 17-12-2019."

1) Dr. Nimmala Rama Naidu
2) Sri Atchannaidu Kinjarapu
3) Sri Ramakrishna Babu Velagapudi
4) Sri Ashok Bendalam
5) Sri Gadde Rama Mohan
6) Sri Yeluri Sambasiva Rao
7) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy
8) Sri Maddali Giridhara Rao
9) Sri Anagani Satya Prasad

అధ్యక్షా, ఈరోజు అమరావతిపైన చర్చ చేయాలని వాళ్లే అడిగారు. ఈరోజు నిజనిజాలు బయటపెడుతుంటే వాళ్లు ఇంత అన్యాయంగా, వినేందుకు ఓపిక లేకుండా, ఉద్దేశపూర్వకంగా డిస్టబ్

చేయడం సమంజసం కాదు, భావ్యం కాదు. దయచేసి వీళ్లను సస్పెండ్ చేసి ఈరోజు ఈ సభను సజవుగా జరిపించాలని కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

MR.SPEAKER: Motion moved.
Now the question is:

"That as per the proviso-2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following members may be suspended from the service of the House for today i.e. 17-12-2019."

1) Dr. Nimmala Rama Naidu
2) Sri Atchannaidu Kinjarapu
3) Sri Ramakrishna Babu Velagapudi
4) Sri Ashok Bendalam
5) Sri Gadde Rama Mohan
6) Sri Yeluri Sambasiva Rao
7) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy
8) Sri Maddali Giridhara Rao
9) Sri Anagani Satya Prasad

(Pause)

The Motion was adopted and the Members were suspended from the service of the House for today i.e. 17-12-2019.

(నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : గౌరవ సభ్యులు దయచేసి గౌరవప్రదంగా బయటకు వెళ్లాలి. Please leave the House.

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు, మేం ఏం తప్పు చేశాము సార్ అన్నారు)

మీరు ఏమి తప్పుచేశారన్నది ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పారు. మీరు ఎందుకు ఇలా చేస్తున్నారనేది ప్రభుత్వం తరఫునుండి ఆర్థిక మంత్రిగారు చెప్పారు. దానికి అనుగుణంగా ఇవాళ సస్పెండ్ చేశారు.

(నినాదాల కొనసాగింపు)

(సభలోకి మార్షల్స్ వచ్చి కొంతమంది ప్రతిపక్ష సభ్యుల్ని మార్షల్స్ ఎత్తుకుని వెళ్లారు, మరి కొంతమంది సభ్యులు సభనుంచి బయటికి వెళ్లారు, సభ్యులు శ్రీ మద్దాలి గిరిధరరావు కొన్ని పేపర్లు విసురుకుంటూ బయటకు వెళ్లారు)

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు కూడా సభ నుంచి వెళ్లిపోయారు)

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు (SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU) : అధ్యక్షా, ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరికీ కూడా రాజధానిమీద క్లారిటీ ఇవ్వాలనే ఉద్దేశంతో, అక్రమాల మీద జరిగిన వాస్తవాలన్నీ కూడా ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఇప్పటివరకూ సుమారు రెండు గంటల నుంచి చర్చ జరిగింది. దాని వాస్తవాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతో, ప్రతిపక్ష నాయకుడే గం.1.10 నిమిషాలు మాట్లాడారు. మా గౌరవ ముఖ్యమంత్రిగారు పూర్తిగా దీనిని పారదర్శకంగా, ఎక్కడా అరమరికలు లేకుండా ప్రజలకు నిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే, ఇవన్నీ ప్రజలకు తెలుస్తాయనే ఉద్దేశంతో ఇదంతా క్రియేట్ చేసి సస్పెండ్ చేయించుకుని బయటికెళ్లి లబ్ధి పొందాలని చూస్తున్నారు. కానీ ప్రజలందరూ కూడా దీనిని గమనిస్తున్నారు. తప్పకుండా ఈ చర్చ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : గడిచిన ఈ వారం రోజులుగా శాసనసభ సమావేశాల క్రమాన్ని మనం గమనిస్తున్నాము. ప్రతి చిన్న దానికి పోడియం దగ్గరకు వచ్చి టోటల్‌గా పాండిమోనియం క్రియేట్ చేసి అసలు విషయం ప్రజలకు తెలియని పరిస్థితుల్ని క్రియేట్ చేస్తున్న సభ్యుల్ని, వాళ్లు చేస్తున్నవాటిని భరిస్తూనే ముఖ్యమంత్రిగారు, మంత్రులు, గౌరవ శాసనసభ్యులు ఎంతో హుందాగా ఈ సభలో వ్యవహరించారు. అయితే గౌరవ సభ్యుల్ని సస్పెండ్ చేయడమన్నది సభా నాయకుడికి, మంత్రులకు, శాసనసభ సభ్యులకు, అలాగే నాకు కూడా ఇష్టం లేదు. వారూ గౌరవ సభ్యులే. కానీ వారు గౌరవంగా వ్యవహరించే పరిస్థితిలు ఈ వారం రోజులుగా ఎక్కడా కూడా నాకు కనిపించలేదు. ప్రతి చిన్న విషయంలో కూడా రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచనతో చేస్తున్న ఈ ప్రక్రియను చివరకు ఈరోజు రాజధాని విషయంలో కూడా వారికి సంపూర్ణమైన అవకాశం ఇచ్చాను. సంబంధిత మంత్రిగారు కూడా వారికి చాలా సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అలాగే ఆర్థికశాఖ మంత్రిగారు కూడా వివరణ ఇచ్చారు. ఒక సబ్జెక్టు మీద ఇరువర్గాలు వాళ్ల అభిప్రాయాలను చెబుతున్నప్పుడు కొన్ని వ్యాసవాలు బయటకు రావలసిన అవసరం ఉంది. దానికోసమే మనం చర్చ పెడతాం. ఆ చర్చే ఇక్కడ జరిగింది. ఇన్ని సంవత్సరాలుగా రాజధాని మీద చాలామంది ప్రజలకు భ్రమ ఉంది. అక్కడ కడతామంటే వీళ్లు ఎందుకు వద్దు అంటున్నారన్నది రెండు విధాలైన వాదన ప్రజల మధ్య ఉంది. అది ఈరోజు పటాపంచలవుతోన్న పరిస్థితులు. ఇవాళ ఎంతోమంది ఆ పేర్లు చదువుతుంటే, అందులో చాలామంది నాకు తెలిసినవాళ్లే. వాళ్లు ఎవరు ఏంటో అన్నది నాకు తెలుసు. వాళ్లంతా కూడా ఇక్కడ ఉన్నారా అని ఇప్పుడు నేను అనుకోవలసి వస్తుంది. So, this is very tragedy. కాబట్టి ఇవాళ ప్రభుత్వం వాస్తవాలతో బయటకు వచ్చేసరికి True callers బయటపడే అవకాశం వస్తున్నందున ఈవిధంగా చేయడం సరికాదు. ప్రతిపక్ష నాయకుడికి మనం సఫిషియంట్ టైం ఇచ్చాం. మినిస్టరుగారు రిప్లై ఇచ్చిన తర్వాత మళ్లీ ఆయనకు ఏమైనా క్లారిటీ కావాలీ అంటే ఇంకా మాట్లాడేందుకు ఇచ్చి ఉండేవాళ్లం. బాధాతప్త హృదయంతో, ఉద్దేశపూర్వకంగా మనం గౌరవ సభ్యులను సస్పెండ్ చేయలేదు. ఒక సమస్యకు అడ్డంకి పడుతున్న పరిస్థితిలో, వాస్తవాలు బయటకు వస్తున్న పరిస్థితిలో, ప్రభుత్వం

ప్రజలకు వాస్తవాలు చెబుతోన్న పరిస్థితిలో ఈవిధమైన ఈ కార్యక్రమం జరగడం నేను చాలా మనస్తాపానికి గురయ్యాను. గౌరవ శాసనసభ్యుల్ని సస్పెండ్ చేయాలని నాకు తెలిసీ ఏ సభాపతికీ కూడా ఉంటుందని అనుకోను. అందుకు భిన్నంగా ఈరోజు ఇది జరిగింది. చాలా బాధతోనే ఈ కార్యక్రమాన్ని చేయవలసి వస్తోందని సభకు నేను తెలియజేసుకుంటున్నాను.

సా.5.20

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, విభజన తరవాత ఎంతో బాధ్యతలు, ఎన్నో రకాల ఇబ్బందులు, ఎన్నో ఛాలెంజెస్‌లు పెట్టుకొని వాటినన్నింటినీ విస్మరించి కేవలం అమరావతిని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి శాశ్వతంగా కామధేనువు మాదిరిగా పాలు పిండుకోవచ్చుననే భావనకు వచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని, ప్రజల్ని ఇబ్బంది పెట్టి, అమాయకమైన రైతులందర్నీ మోసగించి భూములు తీసుకొని, కొంతమందిని బెదిరించి, మరీ ముఖ్యంగా బడుగు బలహీనవర్గాలను బెదిరించి భూములు తీసుకున్నారు. ఒక పక్క నాలుగు వేల ఎకరాల భూమి కనబడుతుంది, కానీ ఇంకా వేల ఎకరాలు ఉన్నాయి. ఈ భూములు 01-06-2014 నుంచి 30-12-2014 వరకు కొన్నారు. 01-06-2014 తేదీన వాళ్ళ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొని 30-12-2014 అమరావతి అని ప్రకటించారు. ఈ ఆరు నెలల్లో నాలుగు వేల ఎకరాలు రిజిస్ట్రేషన్స్ జరిగాయి. ఇవే కాకుండా ఇంకా ఎంతో ఉంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రికార్డులు తీస్తే అంతా బయటకు వస్తుంది. ఈ నాలుగు వేల ఎకరాలు ఇంకా ఎన్నో వేల ఎకరాలు ఈ ఆరు నెలల్లో రిజిస్ట్రేషన్ అయ్యాయి.

రాజధాని అమరావతిలో పెట్టబోతున్నామని వాళ్లకు తెలిసి భూములు సేకరించారంటే రాజ్యాంగపరంగా ఎంత తప్పు అవుతుందో మనం గమనించాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో సందర్భాలుగా చెప్పారు, మనం ఒక బాధ్యత గల రాజ్యాంగపరమైన పదవిలో ఉన్నప్పుడు ఏవైతే సమాచారం మనకు తెలిస్తే అది మనకే తప్ప వేరే ఎవ్వరికీ కూడా చెప్పరాదనేది Secrets Act కింద కవర్ అవుతుంది. దాన్ని కూడా గత ప్రభుత్వం ఉల్లంఘించింది. ఎంత అన్యాయమైన పరిస్థితికి వెళ్లారని మనం గమనించాలి. ఆ భూమి చాలక, రింగ్‌రోడ్ వాళ్లకు అనుకూలంగా వచ్చేటట్లు, తరవాత సీఆర్‌డీఏ ప్రాంతాన్ని పెద్దదిగా చేసుకొనేటట్లు, కేపిటల్ ప్రాంతాన్ని చిన్నదిగా చేసుకొనేటట్లు, భూముల్ని వారికి ఇష్టమొచ్చిన వాళ్లకు ఇచ్చేటట్లు ఎన్నో రకాల manipulations చేశారు. ఇవి చూసిన తరవాత చాలా బాధ అనిపిస్తుంది.

ఎంతో పటిష్టాత్మకంగా నిర్మించుకోవాల్సిన రాజధానిని ఒక వ్యాపార సంస్థ డీల్ చేసినట్లుగా, ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి, ఎంతోమంది జీవితాలతో వాళ్లు ఆడుకున్నారంటే ఇది ఎంత తప్పో, పొరపాటో అర్థం అవుతుంది. 2014లో ప్రభుత్వ బాధ్యత వారికి ఇచ్చిన తరవాత ప్రజలకు ఇలా చేయడం చాలా తప్పని ఎంతో దుఃఖంతో చెప్పాల్సి వచ్చింది.

ఇంతకుముందు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ తాను చాలా broad mind ఉన్నట్లు వారంతట వారే చెప్పుకుంటుంటారు, ఇలా ఎవరూ చెప్పుకోరు. నాకు తెలిసి ఒక చిన్న స్థాయి నాయకుడు కూడా తన గురించి తాను ఏమైనా చెప్పుకోవాలనిపిస్తే పక్కన ఒకర్ని పెట్టుకుంటాడు. ఈయన చాలా గొప్ప మనిషి, ఈయన త్యాగశీలి, ఈయన చాలా మేధావి అని చెప్పుకోడానికి, కానీ ప్రతిపక్ష నాయకుడు ఎందుకో తానే చెప్పుకుంటాడు. నేను మేధావిని, నేను విజనరీని, అసలు క్రమశిక్షణ అంటే నేనే, క్రమశిక్షణకు మారు పేరు నేనే, నాకు ఎన్నో ప్రశంసలు వచ్చాయి అని చెప్పుకుంటుంటారు. ఆయన గురించి చెప్పడానికి ఎవరూ లేకనా, అది ఒక అలవాటో ఆశ్చర్యకరంగా ఉంటుంది, ఒకసారి అంటే పొరపాటు, ఎప్పుడూ చెప్పుకుంటుంటారు.

గతంలో తహశీల్దారు వనజాక్షి గారిని అధికార ఎమ్మెల్యే జుట్టుపట్టుకొని లాగి బయటకి గెంటితే, అతన్ని ఏమీ చేయలేదు, కేసులు కూడా పెట్టలేదు, క్రమశిక్షణకు మారుపేరు నేను అని ప్రతిపక్ష నాయకుడు అంటాడు. ఒక ఐజీపి స్థాయి వ్యక్తి బాలసుబ్రమణ్యం గారిని వాళ్ల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గళ్ళా పట్టుకున్నారు, కానీ క్రమశిక్షణకు మారుపేరు నేను అని అంటాడు. పంచాయతీ చేస్తాడని అంటారు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : ఆయన క్రమశిక్షణ గల అధికారి, కానీ వీరికి క్రమశిక్షణ లేదు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా కరెక్ట్, ఏదిఏమైనా ఇది ఆశ్చర్యకరంగా ఉంది. తాను చెప్పిన కొన్ని సమాధానాలు నేను చెప్పేస్తాను. ఈ విషయాలు సభకు, ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. 13 జిల్లాల్లో ఆదాయ వనరులు పెంచుతామని అన్నారు (పేపర్ క్లిప్పింగ్స్ చదువుతూ). ఇక్కడ అమరావతి కడితే 13 జిల్లాల్లో ఆదాయ వనరులు పెరుగుతాయంట. ఇది ఎక్కడైనా విన్నామా! రాజధాని ఇక్కడ కడితే శ్రీకాకుళంలో, చిత్తూరులో, విజయనగరంలో ఆదాయ వనరులు పెరగడం ఏంది! ఇలాంటి విచిత్రమైన స్టేంట్‌మెంట్స్ ఇచ్చారు. ఎక్కడైనా గానీ ప్రపంచవ్యాప్తంగా decentralization is the concept Sir. అది ఎందుకు ఉందంటే ఏ దేశంలోనైనాగానీ, రాష్ట్రంలో గానీ అభివృద్ధి రావాలంటే అక్కడ ఏదో ఒక ప్రగతి రావాలి.

ప్రతిపక్ష నాయకుడి ఆలోచన ఎలా ఉందంటే, ప్రజలను ఫూల్స్ చేయడానికి కొత్త థియరీ చెబుతాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నగరాలను చూద్దాం. ఎక్కడైనా ఒక నగరం కట్టడానికి వీలవుతుందా! గత ప్రభుత్వం కావాలంటే కడుతుంది. అమరావతి, నూజివీడు, గుంటూరు, వైజాగ్, తిరుపతిల్లో ఎక్కడైనా కట్టుకోవచ్చు. అది వేరే విషయం, కానీ కట్టే పద్ధతి ఎలా ఉంటుంది, ప్రభుత్వ భూమి 1,500 ఎకరాలు, 2,000 ఎకరాలు, 3,000 ఎకరాలు తీసుకొని, అందులో ప్రభుత్వ భవనాలను కట్టాలి. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు సహాయం అందుతుంది. ఆ సహాయం నగరం కట్టడానికి అందదు. శాసనసభ, గవర్నర్ బంగ్లా, హైకోర్టు ముఖ్యమంత్రి కార్యాలయం, ఎమ్మెల్యేలు,

ఎమ్మెల్సీలకు భవనాలు కట్టుకోడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది తప్ప నగరం కట్టడానికి ఎవరు సహాయం అందించరు.

ఈ రాజధాని ప్రాంతంలో వ్యాపారం చేయాలని గత ప్రభుత్వ ఆలోచన. సింగపూర్ వాళ్లు పాపం అమాయకులని వాళ్లతో వ్యాపారం చేయడానికి ఒప్పందాలు చేసుకున్నారు. **Ascendas Singbridge and Sembcorp** అనే ప్రైవేటు కంపెనీలను పట్టుకున్నారు. ప్రైవేటు సంస్థలను వీళ్లు పోయి పదే పదే అప్రోచ్ అయ్యారు. ఆ సమయంలో మేము కూడా వేరే పనిపై సింగపూర్ పోయాం. అక్కడున్న ముఖ్యమైన ప్రభుత్వ మంత్రులను కలిశాం. ఇక్కడ ఏమి జరుగుతుందని అడిగితే, వారేమన్నారంటే ఈ వ్యాపారమంతా పైకి రావాలంటే ఏదో ఒక **sparkle** కావాలి కదా! ఆ ఊపు రావడానికి సింగపూర్ వాళ్లను తెచ్చిపెడితే రాష్ట్రంలో ఆ ఊపు వస్తుందని, తద్వారా వ్యాపారం చేసుకోవచ్చని అనుకున్నారు. సుమారు 50,000 ఎకరాల్లో ఈ ప్రాంతం కడతారంటా, 21 లక్షల ఎకరాలు మొత్తం సీఆర్‌డీఏ ప్రాంతంలో 1,690 ఎకరాలు మాత్రం సింగపూర్‌కు చెందిన కంపెనీలను పిలిపించి దీన్ని మీరు అభివృద్ధి చేయండని చెప్పారు. అభివృద్ధి చేయడమంటే కేవలం ప్లాట్లు వేయడం అన్నమాట. ప్లాట్లు వేసి ఒక భవనాన్ని మాత్రమే కట్టడం. ఆ భవనం పేరు **Iconic building**. అంటే హైదరాబాదులో హైటెక్ సిటీ కట్టినట్లు ఒక భవనం కట్టడం, మిగతా భూమికి అంతా ప్లాట్లు వేయడం, దానికోసం సింగపూర్ నుంచి కంపెనీలు రావడం, దానికి భారతదేశంలో ఎవరూ కూడా పాల్గొనకుండా ఉండడానికి **APIDC Act (Andhra Pradesh Infrastructure Development Enabling Act) Amend** చేయడం, దానికి కోర్టు అక్షింతలు వేసినా దానిచుట్టే తిరగడం చేశారు.

సింగపూర్ కంపెనీలు వచ్చి ప్లాట్లు వేయడం ఏమిటో అని మేము చూశాం. సింగపూర్ కంపెనీలు పెట్టుబడి పెట్టేది రూ.300 కోట్లు, ఆంధ్ర రాష్ట్రం పెట్టుబడి పెట్టేది దాదాపు రూ.12,000 కోట్లకు పైగా, 1,690 ఎకరాలకు సింగపూర్ కంపెనీలు చెప్పిన **upset price Rs.4crores** తీసుకున్నా దానికి రూ.5,500 కోట్లు రోడ్లు, మౌలిక వసతులు కల్పించడానికి, పెట్టుబడి రూ.8,000 కోట్లు, ఇసుక, కరెంట్, గ్యాస్ ఫ్రీ చేస్తే దాదాపు రూ.14,000 కోట్ల దాకా అవుతుంది. భాగంలో సింగపూర్ కంపెనీలకు 52 శాతం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి 48 శాతం. దాదాపు రూ.14,000 కోట్ల పెట్టుబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పెట్టాలి, మనకు చేతికి వచ్చేది రూ.3,000 కోట్లు, రూ.4,000 కోట్లు, ఇది ఎక్కడైనా విన్నామా! ఇదంతా ఎందుకు చేశారంటే సింగపూర్ కంపెనీలు రావాలి, వాళ్లు ప్లాట్ల వ్యాపారం చేస్తే సింగపూర్ వచ్చింది.. సింగపూర్ వచ్చింది .. అని ఒక రకమైన **real estate boom pickup** చేసి ఆ బూమ్ ద్వారా వాళ్ల భూములకు విలువలు పెరగాలనేది వాళ్ల కాన్సెప్ట్. ప్రజల భూమి, రైతులు ఇచ్చిన భూమి తీసుకొని వేలాది కోట్లు, వాళ్లు చెప్పే ధర **Rs.4crores of upset price**, వేలాది ఎకరాల భూముల్ని ప్రైవేట్ కంపెనీ చేతుల్లో పెట్టి, ఆ కంపెనీలకు ఎక్కువ భాగం, మనకు తక్కువ భాగం .

సింగపూర్ ప్రైవేటు సంస్థలు ఏ కంపెనీని అయితే మూడవ కంపెనీని స్థాపిస్తారో ఆ కంపెనీ ప్లాట్లు అమ్ముతారు, ప్లాట్లను బాడుగకు, గుత్తకు ఇస్తారంట, దానికి కూడా కమీషన్ ఇవ్వాలంట. ఇది ఎంతో ఆశ్చర్యకరంగా ఉంటుంది. అన్నింటికంటే పెద్దది ఏమంటే, ఈ ప్రాసెస్‌లో అప్పు తెచ్చినా ఆ ప్రైవేటు కంపెనీలకు సంబంధం లేదట, మొత్తం తెచ్చిన అప్పుకు గ్యారంటీ ఇచ్చేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఇటువంటిది ఎక్కడైనా విన్నామా! ఆస్తి మనది కానీ భాగం తక్కువ.

సా.5.30

అప్పు మనది వాళ్లకు సంబంధం లేదు. ఏదీ చేసినా అక్కడ పర్సంటేజ్ పోవాలి. అంతా చూస్తే మనం ఏదైతే పెట్టుబడిగా పెడుతున్నామో ఆ పెట్టుబడిలో నాల్గవ భాగమంటే పావలా భాగం కూడా మనకు వాపస్ రావడం లేదు. ఇదీ వాళ్లు చేసిన వ్యాపారం. వీళ్లకు ఏదో లోపల మతలబు లేనిదే ఇటు వంటి వ్యాపారం ఎవరైనా చేస్తారా అని మనం ఆలోచించాల్సిన అవసరముంది. ఏదైనా వివాదం వస్తే ఇక్కడ కోర్టుకు కాదు లండన్ కోర్టుకు వెళ్లాలి. వారు మాట మాట్లాడితే నేనే హైదరాబాదు కట్టానంటా రు. ఇంతకుముందు మంత్రి నాని గారు చెప్పినట్టు ఒక అసత్యాన్ని నిజం చేసుకోవాలని అందరికీ చెప్తారు. వారు నిజంగానే హైదరాబాదు కట్టి ఉంటే కులీకుతుబ్‌షా ఏమి చేసినట్టు? అసలు 400 సంవ త్సరాల నుంచి హైదరాబాదు ఎక్కడున్నట్లు? వారు హైటెక్ సిటీ దగ్గర ఐదెకరాల్లో ఒక రౌండ్ బిల్డింగు కట్టించారు. అక్కడ కూడా తేడా ఉంది. వాస్తవానికి ఇది చాలా మందికి తెలియాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్ణాటక రాష్ట్రం అంత అభివృద్ధి చెందలేదని ప్రజలందరికి ఈరోజు తెలియాలి. ఎప్పుడైతే 1990లో కంప్యూటర్ యుగం, కంప్యూటర్ల వాడకం ప్రారంభమైందో ఆరోజు ప్రభుత్వ రంగ సంస్థలు ఒరిజినల్‌గా డ్రైవర్స్. ఉదాహరణకు కంప్యూటరైజేషన్ జరగాలంటే ఏపీఎస్ఆర్టీసి, ఏపీ ట్రాన్స్‌కో వారు పుస్తకాల్లో కంప్యూటరైజేషన్ చేస్తారు. వాళ్లు టెండర్లు ఫ్లోట్ చేస్తే ప్రైవేట్ కంపెనీలు వస్తాయి. టెండర్‌లో పార్టీసిపేట్ చేస్తారు. టెండర్‌లో పాల్గొన్న తరవాత చిన్న చిన్నగా ఆ సంస్థలే పెద్దగా అయ్యాయి. విప్రో, టీసీఎస్, ఇన్ఫోసిస్, సత్యం ఆ విధంగా పెరిగిన కంపెనీలే. ఈరోజు మనం గమనించినట్లయితే, దాదాపు భారతదేశంలో ఉండే ఐటీ ఎగుమతుల్లో 45శాతం కర్ణాటకలో జరుగుతున్నాయి. హైదరాబాదు 12శాతం, ఢిల్లీ, నోయిడా 14శాతం, 15శాతం దాదాపు చెన్నై ఉంది. పుణే, ముంబై కలిసి 15శాతం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కర్ణాటక రాష్ట్రం కంటే ఎక్కువ ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నా ఎందుకు ఇంత వెనుకబడి ఉన్నాం. ఆంధ్రరాష్ట్ర ప్రజల దగ్గర భారతదేశంలో అందరి కంటే గట్టి పట్టుదలతో పనిచేసే, ఎక్కడికి వెళ్లినా అందరితో అడ్జస్ట్ అయ్యే నైపుణ్యం మన ప్రజల దగ్గర ఉందని గర్వంగా చెప్పుకోవచ్చు. కానీ ఈ పెద్ద మనిషి వల్ల డెవలప్ కాలేకపోయాం. నిజం చెప్పాలంటే, వీళ్లు బెస్ట్ టైలర్లు, అన్నీ టైలర్‌మేడ్. వాళ్లకు కావలసిన సంస్థలకు ఇచ్చుకోవాలనుకుంటారు. ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు, నీటిపారుదల ప్రాజెక్టులు అన్నీ జరుగుతున్నాయో అదేవిధంగా వాళ్లకు కావలసిన సంస్థలకు ఈ కంప్యూటరీకరణలో ప్రభుత్వ పని ఇచ్చుకోవాలని ఉందో ఉదాహరణకు రెండు కోట్ల రూపాయల పని ఉంటే, వాళ్లు రెండు కోట్లు, రెండు కోట్లు కలిపి ఆవిధంగా ఐదు పనులు కలిపి పదికోట్లు చేసి, ఎవరికైతే

ఆ శక్తి ఉందో, వాళ్లు మాత్రమే రావాలంటే ఆ శక్తి ఉన్న సంస్థలు ఒకటో రెండో కంపెనీలు వస్తాయి. కాబట్టి ఆ కంపెనీలు మాత్రం వచ్చి టెండర్‌లో పాల్గొంటాయి. కర్ణాటకలో ఏం చేశారంటే, రెండు కోట్ల పని ఉంటే 25లక్షలు చొప్పున పనిని విడకొట్టి 8 సంస్థలు టెండర్ వేస్తే, 8సంస్థలు సెపరేట్‌గా ఆఫీసులు పెట్టి, ఆ సంస్థలు పనులు పూర్తి చేస్తాయి. అందువలన కర్ణాటక అంత అభివృద్ధి చెందింది. అందుకనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాలేదు. నేనే కంప్యూటరీకరణ చేశానని ఈయన చెబుతారు. మీరు చేసింది 10శాతమే కదా ! ఏరోజైనా జయలలిత గారు నేనే తమిళనాడుని అభివృద్ధి చేశానని చెప్పుకున్నారా? ఎక్కడైనా ఎస్ఎం కృష్ణగారు కానీ, యడ్యూరప్ప గారు గానీ మేమే తెచ్చామని ఎప్పుడైనా చెప్పారా? అది రొటీనుగా జరిగింది. ప్రభుత్వ పాలసీ అనుకూలంగా ఉంది కాబట్టి బెంగళూరు సిటీలో ఎంతోమంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు వచ్చారు కాబట్టి అనుకూలంగా ఉంది. అది ఆంధ్రప్రదేశ్‌కు, కర్ణాటకకు ఉన్న వ్యత్యాసం. ఈయన నేనే సైబరాబాదు కట్టాను, నేనే హైదరాబాదు కట్టానని చెబుతారు. ఐటీ సంస్థలు డెవలప్ చేసేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈయన కంప్యూటర్ సంస్థలకు కేటాయించలేదు, రియల్ ఎస్టేట్ వాళ్లకు కేటాయించారు. ఈరోజు రహేజా మైండ్ స్పేస్, ఎల్ అండ్ టి సంస్థలు కంప్యూటర్ వ్యాపారంలో లేరు. ఈయన రియల్ ఎస్టేట్ వారికి ఇస్తే వారు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో బిల్డింగు కట్టి, భాగాలు చేసి ముక్కలు చేసి అమ్ముకున్నారు లేదా బాడుగకు ఇచ్చారు. కర్ణాటకలో ఎవరైతే కంప్యూటర్ పరిశ్రమ స్థాపిస్తున్నారో నేరుగా వారికి ఇచ్చారు తప్ప మధ్యలో రియల్ ఎస్టేట్ వారికి ఇవ్వలేదు. ఈ గొప్ప తేడా అనేది ఈరోజు ఎవరూ గమనించుకోలేదని తాను ఊహించుకుని చెబుతున్నాడు. ఇది చాలా అన్యాయం. వాస్తవానికి నిజం చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈరోజు కేవలం 10 నుంచి 12శాతంలోనే ఉంది. కర్ణాటకతో సమానంగా 45శాతంలో లేదంటే దానికి కారణం ఈయన అని మనం చెప్పొచ్చు. అసలు కంప్యూటరైజేషన్ అనేది 1995లో చాలా చిన్నస్థాయిలో ఉంది. అయినా, ఆరోజుకు ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉంది. ఈయన కంప్యూటర్‌ను నేనే కనిపెట్టానని చెబుతాడు కదా. ఈయన దిగిపోయినప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 5వ స్థానానికి వచ్చింది. మరి దీనికి ఎవరేం చెప్పాలి? ఈయనే కంప్యూటర్ కనిపెట్టాడని అంటారు. మూడవ స్థాయి నుంచి ఐదవ స్థాయికి వచ్చింది. ఏరోజు అయినా విజయభాస్కరరెడ్డిగారు నేనే కంప్యూటరైజేషన్‌ను డెవలప్ చేశానని అడుగుతున్నాను. వెంగళరావుగారు గానీ, చెన్నారెడ్డిగారు చెప్పారా? ఇంత అన్యాయంగా మాట్లాడుతున్నారు.

ఇదిగాక ఆయన ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్‌రోడ్డు, ప్రతిఒక్కటి నేనే అంటాడు. అసలు ఎయిర్‌పోర్టుకు ఫౌండేషన్ స్టోన్‌ను 2004లో వేశారు. 2007లో పూర్తయింది. అప్పుడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగారు. ఒక చిన్న బిట్, శంషాబాద్ టు గచ్చిబౌలి 24కిలోమీటర్లు ఈయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్లాన్ చేశారు. మొత్తం 158 కిలోమీటర్లు బ్రహ్మాండమైన ఎయిట్ లేన్ రహదారి ఎవరి పీరియడ్‌లో వేశారు? దివంగత నేత రాజశేఖరరెడ్డిగారి పీరియడ్‌లో ఔటర్‌రింగ్‌రోడ్డు చేశారు. వింటున్నారని ఇంత అన్యాయంగా చెబుతారు.

పి.వి.నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే ఎవరి పీరియడ్‌లో వేశారు. ఫౌండేషన్ వేసింది, దానిని పూర్తి చేసింది, ఇనాగ్యురేషన్ చేసింది ఎప్పుడు? నిజంగా చెప్పాలంటే ఐదు సంవత్సరాలు విజయవాడలో దుర్గ గుడి బ్రిడ్జి కట్టలేకపోయారు.

గుండుగొలను - కాజ నేషనల్ హైవే, అదేవిధంగా మచిలీపట్నం ఓడరేవు, 5 సంవత్సరాలు అయినా ఇంతవరకు విజయవాడ కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణం కూడా పూర్తికాలేదు. ఈరోజు వింటున్నారు కదా, పత్రికల వారు రాస్తున్నారని ఇన్నిరకాలుగా మాట్లాడారు. ఇంతకుముందు మీ సొంత జిల్లా శ్రీకాకుళం గురించి మాట్లాడారు. మీకంటే తెలిసినవాళ్లు ఉంటారా? ఇక్కడ పెద్దలు ప్రసాదరావుగారు కూడా ఉన్నారు. శ్రీకాకుళంలో కూడా ఏదో చేశానని అంటారు. తోటపల్లి, వంశధార ప్రాజెక్టులను కట్టింది ఎవరు? వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు కాదా? ఇంత అన్యాయంగా మాట్లాడుతుంటే అసలు వినాలంటే ఆశ్చర్యంగా ఉంది. ఇన్ని రకాల అసత్యాలు చెప్పగలరా ఎవరైనా అని ఆశ్చర్యం కలుగుతోంది.

అధ్యక్షా, ఈయన స్పెషాలిటి సెల్ఫ్ ఫైనాన్సింగ్. అంటే అమరావతి నగరం కడతారంట. సెల్ఫ్ ఫైనాన్సింగ్ తనే చేస్తారంట. ఆయన చెప్పే దానిలో ఒక్కదానికన్నా అర్థం ఉందా? ఈయన కట్టాలనుకునేది ఫస్ట్ భాగమే, మొదటి భాగానికి రూ.1,10,000కోట్లు కావాలంట. దానికి గాను రూ.52కోట్లకు ఈయన 2019లో దిగిపోక ముందు ఆరు నెలల ముందర పనులకు టెండర్లు కాల్‌ఫర్ చేశారు. మొదటి భాగానికి రూ.1,10,000కోట్లు అవసరం కాగా రూ.50,000 చిల్లర ఆల్‌రెడీ టెండర్లు పిలిచారు. కానీ వాస్తవానికి ఖర్చుపెట్టింది రూ.5,600కోట్లు. రూ.5,600కోట్లల్లో కూడా రాష్ట్ర బడ్జెట్ నుంచి కేవలం రూ.277కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. రూ.1,10,000కోట్లు ఎక్కడ, రూ.50,000కోట్లు ఎక్కడ, రూ.5,000కోట్లు ఎక్కడ, రూ.277కోట్లు ఎక్కడ? మోటారు సైకిల్ వేసుకుని నేను కూడా చంద్రమండలం యాత్రకు పోతానన్నట్లు ఉంది. మాట్లాడేదానికి ఏమైనా అర్థం ఉందా? మాట మాట్లాడితే సెల్ఫ్ ఫైనాన్సింగ్ అంటారు. ఆ రూ.5,000కోట్లు కూడా ఎక్కడి నుంచి తెచ్చారో తెలుసా హడ్కో నుంచి రూ.1275కోట్లు, ఆంధ్రాబ్యాంకు, విజయాబ్యాంకు కన్సార్షియం నుంచి రూ.2,060కోట్లు, అమరావతి బాండ్స్ తెచ్చారు. అధ్యక్షా, నాకు తెలిసి అప్పు ఎప్పుడైనా చేయాలంటే మనం దిగులుగా చేస్తాం. ఎందుకంటే అప్పు భావితరాలు కట్టాలి కదా. అప్పు చేసి కూడా సంబరాలు చేసుకుని పండగ చేసుకున్న ఘనత వారికొక్కరికే ఉంది. అమరావతి బాండ్స్ అని వాళ్లు పండగ చేసుకున్నారు. అప్పు చేసేటప్పుడు కూడా పండగ చేసుకోవడం. ఎక్కడైనా విన్నామా ఇది? ఒకవేళ ఆయన చెప్పినట్టుగా రూ.1,10,000కోట్లు ఫస్ట్ ఫేజ్‌లో రూ.1,00,000చిల్లర కోట్లు, సెకెండ్ ఫేజ్‌లో రెండు మూడు లక్షల కోట్ల రూపాయలు కావాలి. నిజంగానే అప్పు చేసి కట్టాలంటే ఎవరు తీర్చాలి అప్పు? దానికి వడ్డీలు ఎంత? దానికి మళ్లీ ఆయన ఏమంటారో తెలుసా? అమ్ముతాడంట. అమ్మకానికి కూడా ఒక ఛార్ట్ ఉంది. అమ్మకం కూడా ఇప్పుడే. ఇంతవరకు కొబ్బరికాయ కొట్టారు ఏమీ కాలేదు. అప్పుడే అమ్మేందుకు కూడా ప్లాన్ వేశారు. 2017లో 425కోట్ల రూపాయల విలువైన భూమిని

అమ్ముతాడంట.. 2023లో 1295కోట్ల రూపాయల విలువైన భూమిని అమ్ముతాడంట. 2024లో 1834కోట్ల రూపాయల విలువైన భూమిని అమ్ముతారంట..2025లో 2885కోట్ల రూపాయల విలువైన భూమిని అమ్ముతారంట.

సా.5.40

వారు సంవత్సరం సంవత్సరం సగటున 4,000-5,000 కోట్ల భూమి అమ్ముతారట. It is self financing. ఏమి ఫైనాన్స్? అది ఇక్కడ ఉన్న ప్రజల ఆస్తి. ఆయనది ఏమి పోతుంది? అసలు ఎవరు కొంటారు, ఎవరు అమ్ముతారు? ఇది ఏమైనా రియల్‌ఎస్టేట్ వ్యాపారమా? అమరావతి బాండ్స్ ఎప్పుడూ లేని విధంగా 10.32శాతానికి వడ్డీకి తీసుకువచ్చారు. ఈరోజు SDLs ఆరు శాతం, ఏడు శాతం ఉన్నాయి. వాళ్ల సొమ్ము ఏమి పోతుంది? వాళ్లు ఎటువంటి ప్లాన్ వేశారంటే ఇది నడపడానికి ఎక్కడెక్కడ నుంచి డబ్బులు వస్తాయంటే Revenue share and dividends, HRA lease rentals, అంటే ప్రభుత్వోద్యోగ్యులు అద్దె భత్యం అదొక ఆదాయం. HID lease rentals దాని తరవాత యుటిలిటీ ఛార్జెస్ నీళ్లకు, సాలిడ్ వేస్ట్, సీవరేజ్ అన్నిటికీ డబ్బులే. ప్రతీ దానికి గ్యాస్ స్టేషన్ డబ్బులు. అడర్వటైజింగ్ రెవిన్యూ, ప్రోపర్టీ ట్యాక్స్ రెవిన్యూ అంటే ఇక్కడ ఆయన కట్టాలని అనుకున్న దానికి ఎంత ఖర్చు అవుతుందో ఆయనకు తెలియదు. ఎక్కడ నుంచి డబ్బులు తేవాలో తెలియదు. దానికి వడ్డీలు ఎంతో ఆయనకు తెలియదు. ఆస్తి ఏమో అమ్ముతాడట.. మొత్తం ఇక్కడ నివసించే వాళ్లందరి దగ్గర నుంచి కూర్చుంటే డబ్బులు, లేస్తే డబ్బులు, పడుకుంటే డబ్బులు, భోజనం చేస్తే డబ్బులు ప్రతీ దానికి డబ్బులు వసూలు చేస్తారట. ఈ డబ్బుల ద్వారా సెల్ఫ్ ఫైనాన్సింగ్. అసలు వీళ్ల ఆలోచన ఏమిటి? వీళ్ల కథ ఏమిటి?

అప్పు చేయడానికి కూడా ప్లాన్ వేసేశారు. ఎటువంటి ప్లాన్ అంటే Rs.2440 Crores untied funds, Rs.7477 Crores Government of Andhra Pradesh Equity, Rs.2500 Crores Government of India, Rs.2000 Crores bonds, CB1, CB2 two types of bonds Rs.5000 Crores each, from HUDCO Rs.12965 Crores. World Bank1, World Bank2 Rs.3200 Crores, Rs.3100 Crores, HUDCO1 Rs.7500 Crores అంటే రూ.51కోట్ల పనులకు మొత్తం అప్పు అని చెబుతున్నారు. అసలు ఈ రకంగా అప్పు చేస్తే, ఈరోజు వాస్తవానికి మన రాష్ట్రానికి ఎన్నో ఛాలెంజెస్ ఉన్నాయి. ఈరోజు వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయి. రాయలసీమ నాలుగు జిల్లాలు, ప్రకాశం జిల్లా, ఉత్తరకోస్తా మూడు జిల్లాలు ఎంతో వెనకబడి ఉన్నాయి. ఈరోజు సాగునీరు, తాగునీరు సరఫరా చెయ్యాల్సిన బాధ్యత మనపై ఉంది. మనం ఉన్న కెనాల్స్‌ను వెడల్పు చేసుకోవాలి. కృష్ణా నది నుంచి నీళ్లు వచ్చాయి కదా ఎందుకు తోడుకోలేకపోయారని మళ్లీ వాళ్లే అడుగుతారు. తోడుకోవడానికి కెనాల్ ఉండవద్దా? ఎక్కడ నుంచి తోడుకుంటారు? ఒకవేళ కరవు ప్రాంతానికి నీళ్లు అందించడానికి కెనాల్ పెంచాలంటే ఎస్టిమేట్ వేస్తే దాదాపు రూ.25,000కోట్లు ఖర్చు అవుతుంది. గోదావరి, కృష్ణా, పెన్నా లింక్ తీసుకురావాలని ఈ ప్రాంతానికి అంతా కూడా నీటిని సరఫరా చెయ్యాలంటే దాదాపు

రూ.50,000కోట్లు అవసరం ఉంటుంది. తాగునీరు లేక ఉద్దానం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, ప్రకాశం జిల్లా, కడప జిల్లాలో ఒక ప్రాంతం, అనంతపురం అవన్నీ లెక్కవేస్తే, దాదాపు రూ.50-60వేలకోట్లు అవసరముంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి దాదాపు రూ.15,000కోట్లు అవసరం ఉంది. బళ్లు, ఆసుపత్రులు అన్నీ కూడా మరమ్మత్తులు చేసి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే రూ.30,000కోట్లు కావాలి. ఇంత డబ్బులు అవసరముంటే ఆయన రూ.1,10,000కోట్లు అప్పు తెస్తాడట. మళ్లీ రూ.1,10,000కోట్లు అప్పు చేస్తాడట. అప్పు ఏమిటి? వడ్డీలు ఏమిటి? మన బాధ్యతలు ఏమిటి? ఇన్ని బాధ్యతలు పెట్టుకుని చిన్నపిల్లల బళ్లు, ఆసుపత్రుల గురించి చూడాలా, పెద్దవాళ్ల ఆసుపత్రుల గురించి చూడాలా, కరవు ప్రాంతానికి నీటి సరఫరా చూడాలా, తాగడానికి నీళ్లు చూడాలా ఇవన్నీ చూడాలా లేక ఈయనకు నచ్చిన మాహిష్మతి కట్టాలా? మాహిష్మతి మన దగ్గర సరిపడా డబ్బులు సమృద్ధిగా ఉంటే కట్టవచ్చు కానీ ఆయన కి.మీ రోడ్డుకి రూ.46కోట్లు ఖర్చుపెట్టారు. ఈయన ఏమైనా పైన చంద్రమండలానికి రోడ్డు వేస్తున్నాడా? స్వర్గానికి రోడ్డు వేస్తున్నాడా? ఎక్కడికి వేస్తున్నారు? స్థూల ఉత్పత్తిలో హైదరాబాద్ వాటా 60 శాతం అట అంటే ఎవరూ వినరు, ఎవరు చదవరు అని అనుకుంటారు. అసలు వాస్తవానికి మొత్తం హైదరాబాద్ జిల్లా అంతా కలిసి ఈరోజు తెలంగాణా స్థూల ఉత్పత్తిలో 24శాతం ఉంది. ఆయన అంటారు హైదరాబాద్ 60శాతం, కోల్‌కతా 70శాతం అంటే ఎవరు వినడం లేదు, చెప్పుకుంటే పోతే ఎవరూ చూసుకోరని అన్యాయంగా మాట్లాడుతున్నారు తెలంగాణాలో అదిలాబాద్, హైదరాబాద్, నిజామాబాద్ మొత్తం చూస్తినట్లైతే హైదరాబాద్ జిల్లా కేవలం ఒక భాగం ఉంది. ఇంత ఆశ్చర్యంగా మాట్లాడే ఆయన ఇంకొకటి చెప్పారు. అమరావతిలో కట్టడానికి తక్కువ ఖర్చు అవుతుందట. విజయవాడ, హైదరాబాద్‌లో కట్టడానికి ఎక్కువ అవుతుందట. ఇది ఎవరైనా విన్నారా? ఇక్కడ చూడండి. సాయిల్ బేరింగ్ కెపాసిటీ (ఎస్‌బిసి) చూసినట్లైతే, ఎప్పుడైనా భూమిలో భవనాలు కట్టడానికి భూమికి ఉన్న పటుత్వం ఎంత అని చూసినట్లైతే హైదరాబాద్ చ.మీకు 30 టన్నులు భరిస్తే, చెన్నై 12-15టన్నులు భరిస్తే, బెంగుళూరు 25-30 టన్నులు భరిస్తే, అమరావతి 9 టన్నులు భరిస్తుంది. ఇక్కడ ఇంచుమించు 33మీటర్లు లోపలికి పోవాలి. సునాయాసంగా, కాన్ఫిడెంట్‌గా, కన్విక్షన్‌తో ఇక్కడ చాలా తక్కువ ఖర్చు అవుతుందని అంటారు. ఎవరు చూడడం లేదనా? వారు కళ్లు మిటకరించి చాలా తక్కువండీ అంటారు. ఎంత అన్యాయం. నేను చాలాసార్లు చూశాను ఈయనకి తొందరపాటు ఎక్కువ. ఎందుకంటే ఎవరంటే వాళ్లు పేపర్ తెచ్చిస్తే, దానిని చదివేస్తారు. ఈయనని చూసిన తరవాత ఈయనకు సరిపోయే కథ ఒకటి చెప్పదలుచుకున్నాను. ఒక హెలికాప్టర్‌లో పైలట్‌తోపాటు, నలుగురు ప్రయాణిస్తూ ఉంటారట. ఒకాయన మంచి క్రీడాకారుడు. ఒకాయన మంచి ఎకానమిస్ట్, మన ప్రతిపక్షనాయకులు గారు, అదేవిధంగా ఒక స్కూల్ పిల్లాడు. నలుగురు వెళ్తుంటారు. మధ్యలో ఇబ్బంది కలుగుతుంది. హెలికాప్టర్‌లో ప్యారాచూట్‌లు నాలుగు ఉంటాయి. క్రీడాకారుడు మొదట నేను ఈ రాష్ట్రానికి చాలా అవసరం, నేను క్రికెట్ ఆడకపోతే భారతదేశం ఏమైపోతుంది? రేపొద్దున పాకిస్తాన్‌తో ఆడేవాళ్లు ఎవరు అని అంటే పైలట్ మీరు ప్యారాచూట్ వేసుకుని దూకెయ్యండి ఇది కూలిపోయేటట్టు ఉందని అంటారు. వెంటనే ఆయన

ప్యారాచూట్ వేసుకుని దూకేస్తాడు. రెండవ ఆయన అమర్త్యసేన్ లాంటి ఎకానమిస్ట్. అసలే ఆర్థికమాంద్యం వచ్చేలా ఉంది. నేను లేకుండా భారతదేశం ఏమి కావాలి? ఇబ్బందికరంగా ఉంటుంది. నేను కూడా అవసరమే అని ఆయన దూకేస్తారు. దాని తరవాత చంద్రబాబునాయుడు గబాగబా నేను లేకుండా ఆంధ్రప్రదేశ్ ఏమవుతుందని ఆయన వెళ్లిపోతారు. మిగిలినది స్కూల్ పిల్లాడు, ఇంకొక పెద్దమనిషి మిగులుతారు. నాయనా ఒకటే ప్యారాచూట్ మిగిలింది, నువ్వు తీసుకుని వెళ్లు అని స్కూల్ పిల్లాడికి చెబుతాడు. వద్దు స్వామి మీరు వెళ్లండి అని చెబుతాడు. ఆ పెద్దమనిషి నా వయసు అయిపోయింది. నీకు భవిష్యత్తు ఉంది. నువ్వు వెళ్లు బాబు అని పెద్దమనిషి చెబుతారు. ఆ పిల్లవాడు వెంటనే రెండు ప్యారాచూట్‌లు ఉన్నాయి. మనం ఇద్దరం వెళ్లవచ్చు అని చెబుతారు. ఆయన రెండు ఎక్కడ నుంచి వచ్చాయని అడుగుతారు. చంద్రబాబునాయుడు గారు పొరపాటున ప్యారాచూట్ అనుకొని నా స్కూల్ బ్యాగ్ వేసుకుని దూకేశాడు అని చెబుతాడు.

(సభలో నవ్వులు)

వారికి చాలా తొందర. అనవసరంగా చేతికి ఏది వస్తే అది చదివెయ్యడమే. అందరు వింటారు కదా అని ఏదేదో చెప్పేస్తున్నాడు. ఇంకొకటి ఎస్‌బిసి గురించి. ఇంతకుముందు కూడా చెప్పారు. కియ నా వల్ల వచ్చిందని చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాలలో చదివాను. పార్క్‌గారు ఏమన్నారంటే 2007లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఉండగా తనతో మాట్లాడినప్పుడు ఒక మంచి పెద్ద కార్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టాలని కోరడం జరిగింది. అప్పుడు నేను హుండాయ్ కంపెనీలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ప్రతినిధిగా ఉన్నాను. కాబట్టి అది మనసులో గుర్తు పెట్టుకుని అప్పటి నుంచి వర్క్‌అవుట్ చేసి ఆ వర్క్‌అవుట్‌లో భాగంగా మేము ఈరోజు అక్కడ అనంతపురంలో కియా ప్లాంట్ పెట్టామని చెప్పారు. ఆయన 2005 సంవత్సరం నుంచి కొరియన్ కంపెనీలు భారతదేశంలో ప్లాంట్ పెట్టాలని ప్లానింగ్ చేస్తే, ముఖ్యంగా రాజశేఖర్‌రెడ్డిగారు ఉండగా ఐడియా ఇవ్వడం, ఆ తరవాత ఐడియాని పరిశీలించి ఒక లెటర్ రాశారు. అయినా కూడా నేనే కియా తెచ్చాను అంటారు. వారి ప్రయత్నం కూడా ఉండవచ్చు. కాదనడం లేదు. కానీ శ్రీకాకుళంలో IIIT గురించి మీకే తెలుసు. ఈరోజు HNSS నేనే అంటారు. HNSS రూ.5000 చిల్లర కోట్లు ఉంటే రాజశేఖర్‌రెడ్డిగారు ఉండగా రూ.3000-3500కోట్లు ఖర్చుపెడితే ఈయన వచ్చి చివరిలో ఆపక్క, ఈపక్క లైనింగ్ చేసి HNSS నేనే చేశానంటారు. ఇవి చాలా అన్యాయమైన మాటలు, అన్యాయమైన పరిస్థితి. ఆయనకు ఎవ్వరికీ రాని విచిత్రమైన ఆలోచనలు వస్తాయి. ఆ ఆలోచనలు ఎలా ఉన్నాయంటే ఒకసారి అధికారులు చెప్పినవి వింటుంటే ఆశ్చర్యకరంగా ఉంది. ఒకరోజు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాస్తవంగా జరిగినది విచిత్రమైన, వినూత్నమైన ఆలోచనలు. ప్రతీ పని అప్పుచేసి అప్పు ద్వారా చేద్దామని.

సా.5.50

గురువుకు వందనం కార్యక్రమం పెడదామన్నారంట, వారి పేషీలోని అధికారి పేరు చెబితే బాగుండదు. గురువుకు వందనం అని పూజించితే ప్రజలు మనల్ని చూసి గురువుపట్ల ఎంత భక్తిశ్రద్ధలు అనుకుంటారు. పొద్దున్నే గురువు కాళ్లు కడిగి ఆ నీళ్లు తలమీద వేసుకొని కొద్దిగా తాగడం అన్నారంట. ఇది వాస్తవంగా జరిగింది. ఆ సీనియర్ ఆఫీసర్ కాళ్లు కడిగి నెత్తిమీద చల్లుకొని తాగాలంటే అది ఆరోగ్యమో కాదో అంటే నేను చెబితే మీకు అసలు అర్థం కావడంలేదు. ప్రజలు నన్ను చూసి ఇదనకుంటారు అన్నారంట. ఒకసారి ఆలోచించమని ఆ అధికారి కోరితే, లేదు పొద్దున్నే నేను మెడిటేషన్ చేసేటప్పుడు నాకు ఈ ఐడియా వచ్చిందని చెప్పారట. మెడిటేషన్ చేసేది ఆలోచనలు రాకుండా చేయడానికి కదా, మీరు మెడిటేషన్ చేస్తూ ఎలా ఆలోచించారని ఆ అధికారి అన్నారంట. ఈవిధంగా ఇన్ని రకాలుగా చేసి అమరావతి రాజధాని అని చెప్పి ఇక్కడవారిని మోసంచేసి, అన్యాయం చేసి, రాష్ట్రానికంతటికీ అన్యాయం చేసి, రాజధానిని రియల్ఎస్టేట్ వ్యాపారం చేసి రాష్ట్ర భవిష్యత్తును పక్కనపెట్టి విపరీతంగా అప్పులు చేశారు. స్మార్ట్ సిటీగా శ్రీకాకుళం అన్నారు, శ్రీకాకుళం స్మార్ట్ సిటీ అయినదో లేదో సభాధ్యక్షులకు తెలియాలి. జిల్లాలో నూతన పారిశ్రామిక నగరం, భావనపాడు, కళింగపట్నం పోర్టులు అన్నారు. కృష్ణా, విజయనగరం, పశ్చిమ గోదావరి జిల్లాతోబాటు కర్నూలు స్మార్ట్ సిటీలు అన్నారు. కర్నూలు జిల్లా శ్రీశైలంలో పులులకు పార్క్, ఆలూరులో జింకలకు పార్క్లన్నారు. మొదటి సంవత్సరంలోనే వందకు పైగా వాగ్దానాలు చేశారు. వీజీటీఎం ఉడాలో మెట్రో రైలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎయిమ్స్, చిత్తూరు, తిరుపతి స్మార్ట్ సిటీలన్నారు. ఆయనవి పూర్తిగా చెప్పుకుంటూ పోతే ఎక్కడికో వెళ్లిపోతాం.

2014లో మన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగిన తరవాత ఆర్థికంగా చాలా దెబ్బతిన్నది. ఆ ఇబ్బందులను ఇంకా ఇబ్బందులలోకి నెట్టిపారేశారు. రాష్ట్ర విభజననాటికి రూ.95వేల కోట్లు ఉన్న అప్పులను రూ.2.65లక్షల కోట్లకు పెంచారు. ఆ అప్పులతో ఏమి చేశారంటే కాంక్రీట్, స్టీల్ ఎక్కడా కనపడడంలేదు. ఈయన పరిపాలన చేసిన ప్రతిసారీ అప్పులు పెంచుతాడు. స్థూలోత్పత్తి అప్పుల నిష్పత్తిని కూడా పెంచుతాడు. ఆస్తిని తగ్గించి అప్పులు పెంచి రకరకాలుగా చేస్తాడు. మనకు బాధ్యతలు ఎన్నో ఉన్నాయి. మన రాష్ట్రంలోని 13 జిల్లాలు అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. మనం మాహిష్మతి కట్టాలి, ఫిలిం డైరెక్టర్నుంచి డిజైన్లు తీసుకోవాలి లాంటి ఐడియాలు ఇపుడు మనముండే పరిస్థితుల్లో మనకు సరిపోతాయా? రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలి, మన పిల్లలు బాగా చదువుకోవడానికి బడులను బాగుచేసుకోవాలి. ఆసుపత్రులను బాగుచేసుకోవాలి, యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు స్థాపించాలి, వెనుకబడిన ప్రాంతాలలోని రైతులకు సాగునీరు అందించాలి, తాగునీటికి ఇబ్బంది ఉన్న ప్రాంతాలలో తాగునీరు అందించాలి. అన్ని బాధ్యతలున్నాయి కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఎంతో దూరదృష్టితో భావితరాలకు మేలు చేకూర్చేలా బాధ్యతతోబాటు ఈ ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పరిపాలన చేస్తున్నాం. ప్రతిపక్షం కూడా కేవలం ప్రభుత్వంమీద

బురదజల్లాలనే ఆలోచన లేకుండా రాబోయే కాలంలో వారు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తే తప్పకుండా తీసకుంటాం. బురదజల్లకుండా వారు మంచి సలహాలు ఇస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ **(SRI BOTCHA SATYANARAYANA)**: అధ్యక్షా, గౌరవ ఆర్థికమంత్రిగారు అమరావతి రాజధాని గురించి అన్ని విషయాలు చెప్పారు. వాస్తవంగా.......

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: మంత్రిగారూ, కొంచెం ఆగండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి **(SRI Y.S. JAGANMOHAN REDDY)**: అధ్యక్షా, రాజధాని ప్రాంతం గురించి చాలా వివరంగా అందరూ చెప్పాల్సినవి చెప్పారు. ఇక్కడ జరిగిన కుంభకోణాల గురించి ఆర్థికమంత్రిగారు చాలా వివరంగా ప్రెజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటిదాకా 4,070 ఎకరాలు ఐడెంటిఫై చేశారు. తాను, తన బినామీలు ఇక్కడ ఏవిధంగా తక్కువ రేటుకు కొనుగోలు చేశారో, వారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఇక్కడ రాజధాని ప్రకటించక ముందు ఆ మధ్యకాలంలో, ఆ తరవాత రేట్లు పెంచుకొనే క్రమంలో భాగంగా గత ముఖ్యమంత్రిగారు ఏమి చేశారో ఇంతకు ముందు ప్రెజెంటేషన్‌లో ఆర్థికమంత్రిగారు తెలియజేశారు. అందరూ చూశారు, పెద్దలు ధర్మాన ప్రసాదరావుగారు, అమరనాథ్ కూడా మాట్లాడారు, వారి అభిప్రాయాలు చెప్పారు. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా కొన్ని కొన్ని విషయాలు మాత్రమే క్లుప్తంగా తెలియజేస్తాను. రాజధాని ప్రాంతం అన్ని **out of nowhere** ఒక ప్రాంతాన్ని ఆయన ఎంపిక చేశారు. చుట్టూ తన బినామీలతో భూములు కొనిపించారు. ఆ తరవాత ఇక్కడ రాజధాని అని ప్రకటించారు. **Because it is nowhere** ఈ ప్రాంతంలో రాజధాని కట్టాలి కాబట్టి ఈ 53వేల ఎకరాలు డెవలప్ చేయాలంటే బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అయిన రోడ్లు, డ్రెయినేజ్, విద్యుత్, తాగునీరు కల్పించాలంటే ఎకరాకు రెండు కోట్ల రూపాయల చొప్పున రూ.1,09,000 కోట్లు కావాలని వారే తేల్చారు. ఒకసారి కట్టడం మొదలుపెడితే వడ్డీలమీద వడ్డీలు కలిపితే చివరకు మూడు లక్షల కోట్లకో, నాలుగు లక్షల కోట్లకో చేరుతుంది. **Because it is out of nowhere** ఇది కట్టాలనుకున్న పరిస్థితుల్లో కడుతున్నారు కాబట్టి మౌలికవసతులకు ఇంతమేర ఖర్చుపెట్టాలి.

రూ.1,09,000 కోట్లు కావలసి ఉన్నా చంద్రబాబు నాయుడు తన అయిదు సంవత్సరాల పాలనాకాలంలోఎంత ఖర్చు పెట్టారంటే కేవలం రూ.5,800కోట్లు మాత్రమే. రాజధాని నిర్మాణంకోసం అమరావతి బాండ్లు విడుదల చేసి వాటికి వడ్డీ 10.32శాతం చెల్లిస్తామన్నారు. అవిగాక రకరకాల బ్యాంకులనుంచి కూడా రుణాలు తీసుకొచ్చారు. ఇప్పటివరకు ఖర్చుచేసిన రూ.5,800కోట్లకు ప్రతి సంవత్సరం వడ్డీ రూ.700కోట్లు కట్టాలి. రాజధాని నిర్మాణానికి రూ.1,09,000 కోట్లు కావలసి ఉన్నా గత అయిదు సంవత్సరాలలో కేవలం రూ.5,800కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే మిగిలిన లక్షా చిల్లర కోట్లు

ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడనుంచి తెస్తాం, వాటికి వడ్డీఎంత అవుతుంది, దానికి వడ్డీ కట్టే పరిస్థితుల్లో మనం ఉన్నామా అని మనమందరం ఆలోచించాలి. నాకు కూడా అమరావతి కట్టాలనే ఉంది. నా దగ్గర లక్ష కోట్ల రూపాయలుంటే వాటిని ఎక్కడ ఖర్చుపెట్టాలన్నది కూడా ఆలోచించాల్సిన పరిస్థితుల్లో ఉన్నాను. పోలవరం ప్రాజెక్టు నుంచి బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మించి గోదావరి నీటిని తరలించడం, మధ్యలో పులిచింతల నింపడం, ఆ తరవాత కరవుసీమ అయిన రాయలసీమలోని బనకచర్లకు నీటిని తరలించాలని రిపోర్టులు తయారుచేస్తున్నాం.

సా.6.00

అధ్యక్షా, ఈ ప్రాజెక్టు ప్రిలిమినరీ రిపోర్టు ప్రకారం దాదాపుగా రూ.55,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్ల వరకు ఖర్చవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు. మనకు ఇంత భారీగా వర్షాలు పడినా కూడా రాయలసీమలోని డ్యాములు ఇంకా నిండ లేదు. ఇంతకు ముందు ఇదే సభలో ఏ రకంగా డ్యాములు నిండని పరిస్థితి కనిపిస్తున్నదో మనం చర్చించాము. కెనాల్ క్యారీయింగ్ కెపాసిటీ సరిపోవడం లేదు. చంద్రబాబు నాయుడు గారు 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కెనాల్ క్యారీయింగ్‌ను పట్టించుకోని పరిస్థితి. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇంకా ఇవ్వని పరిస్థితి. ఇన్ని వర్షాలు పడినా రాయలసీమలో డ్యాములు నింపాలంటే, కెనాల్ క్యారీయింగ్ కెపాసిటీ పెంచాలంటే, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు ఎంత అవుతుందో మొత్తం ప్రతిపాదనలను ఇంజనీర్లను తయారు చేయమంటే దానికి రూ.23,000 కోట్లు అవసరమని వాళ్లు లెక్కలు చెబుతున్నారు.

అధ్యక్షా, ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లా. పోలవరం నుంచి ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే దాదాపుగా రూ.16,000 కోట్లు ఖర్చవుతుందని లెక్కలు చెబుతున్నారు. డ్రింకింగ్ వాటర్ లేవు, కలుషితమైన నీళ్లు వస్తున్నాయి, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో క్రిందకు నీళ్లు వెళ్లేసరికి ఆక్వాసాగు వలన త్రాగేందుకు నీళ్లు లేవు. బోర్లు వేస్తే ఉప్పు నీళ్లు వస్తున్నాయి. పైనుంచి వచ్చే సర్ఫేస్ వాటర్ కలుషితమై వస్తున్నాయి. కనీసం పోలవరం నుంచో ధవళేశ్వరం నుంచో వాటర్‌గ్రిడ్ తీసుకుని వచ్చి ప్రతీ ఊరుకి తాగునీటిని అందించేందుకు, ఫిల్టరేషన్ యూనిట్‌ను ధవళేశ్వరం వద్ద పెట్టి పైపులో ప్రతీ ఊరికి నీటిని తీసుకుని రావాలంటే కేవలం ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరికి నీరందించడానికి దాదాపుగా ఒక్కొక్క జిల్లాకు రూ.4000 కోట్లు చొప్పున రూ.8000 కోట్లు అవుతుందని లెక్కలు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇది చేయాలంటే ప్రతీ జిల్లాకు త్రాగడానికి నీరివ్వడానికి రూ.40,000 కోట్లు అవుతుందని ప్రతిపాదనలు చూస్తే అర్ధమవుతుంది.

అధ్యక్షా, నాడు-నేడు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. శిథిలావస్థలో ఆసుపత్రులున్నాయి, స్కూళ్లున్నాయి. మన స్కూళ్లల్లో బాత్రూములు లేవు, త్రాగడానికి నీళ్లు లేవు, ఫ్యాన్లు లేవు, ఫర్నీచర్ లేదు. కాంపౌండ్ వాల్ లేదు, పెయింటింగ్ లేదు, శిథిలావస్థలో ఉన్న పరిస్థితుల్లో

స్కూళ్లు కనిపిస్తున్నాయి. ఆసుపత్రులలో సెల్‌ఫోన్ లైట్లతో ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు గారి ఐదు సంవత్సరాల పాలనలో ఎలుకలు కొరికి పసిబిడ్డలు చనిపోయిన పరిస్థితులు చూశాము. నాడు - నేడు కార్యక్రమం ద్వారా ఆసుపత్రులను బాగుపరచాలంటే రూ.15,000 కోట్ల వరకు ఖర్చవుతుందని అంటున్నారు. స్కూళ్లను బాగుపరచాలంటే రూ.14,000 కోట్లు ఖర్చవుతుందని లెక్కలు చెబుతున్నారు. మొత్తం మీద నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆసుపత్రులు, స్కూళ్లు బాగుచేయాలంటే రూ.30,000 కోట్లు ఖర్చవుతుందని లెక్కలు చెబుతున్నారు. రాష్ట్రంలో ప్రతీ ప్రాంతానికి మేలు చేయడానికి ఇన్ని కార్యక్రమాలు చేయాలంటే వేల కోట్ల రూపాయలు కావాలని లెక్కలు చెబుతున్నారు. మరోవైపు సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు కావాలి. అధ్యక్షా, అదే సమయంలో ఈ 53,000 ఎకరాలను అభివృద్ధి చేసేందుకు కేవలం ఈ 20 కిలోమీటర్ల వరకే అభివృద్ధి చేసేందుకు మరలా లక్ష కోట్ల రూపాయలు పెడితే తప్ప ఇక్కడ అభివృద్ధి జరగదు. ఆ లక్ష కోట్ల రూపాయలు కూడా వడ్డీలు లేకుండా చెబుతున్నాను. వడ్డీలతో కలిపితే అది ఎంతవుతుందో ఏ మూడు లక్షల కోట్ల రూపాయలో, నాలుగు లక్షల కోట్ల రూపాయలో అవుతుంది. కేవలం ఆ 20 కిలోమీటర్లలో రోడ్లు వేయడానికి, డ్రైనేజీలు వేయడానికి, కరెంటు తేవడానికి లక్ష కోట్లు ఖర్చవుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాక్టికల్‌గా ఆలోచనలు చేసి మన పరిస్థితి ఏమిటి, మన దగ్గర అంత డబ్బులున్నాయా, మనం దీనిని చేయగలుగుతామా ఆలోచన చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పిన వ్యక్తే ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసి కేవలం రూ.5800 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన పరిస్థితి, దానిమీద ఏటేటా రూ.700 కోట్లు వడ్డీలు కడుతున్న పరిస్థితి. ఇదీ ఈ రాష్ట్ర పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మనం వేసే ప్రతీ అడుగూ ఆలోచనతో వేయాలి. ఇంతకు ముందే ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడుతూ చెప్పారు. డీసెంట్రలైజేషన్ అనేది నిజమైన కాన్సెప్ట్.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, మనం కూడా మారాలి. దక్షిణాఫ్రికా లాంటి దేశం చూస్తే దానికి మూడు రాజధానులున్నాయి. మనం కూడా మారాలి. బహుశా ఇక్కడ లెజిస్లేచర్ కేపిటల్ పెట్టొచ్చు. ఇక్కడే అసెంబ్లీ పెట్టొచ్చు. విశాఖపట్టణంలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్ పెట్టొచ్చు. యంత్రాంగమంతా అక్కడి నుంచే పనిచేయడం మొదలు పెట్టొచ్చు. కర్నూలులో హైకోర్టు పెట్టొచ్చు.

(కొంత మంది అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, ఈ రకంగా జుడీషియల్ కేపిటల్ ఒకవైపున, ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ఒకవైపున, లెజిస్లేచర్ కేపిటల్ ఇక్కడ ఈ విధంగా రకరకాలుగా మనం కూడా ఆలోచనలు చేయాల్సిన అవసరమున్న పరిస్థితుల్లో మనం ఉన్నాం. బహుశా ఆంధ్ర రాష్ట్రానికి మూడు రాజధానులు వస్తాయేమో!

(కొంత మంది అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ జై జగన్ అంటూ నినాదాలు చేశారు)

అధ్యక్షా, ఎగ్జిక్యూటివ్ కేపిటల్, లెజిస్లేచర్ కేపిటల్, జ్యుడీషియల్ కేపిటల్ మూడు రాజధానులు రావలసిన పరిస్థితి కనిపిస్తున్నది. ఎందుకంటే డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయి, మన దగ్గర డబ్బులున్న పరిస్థితిలో మనం ఉన్నామా అని నిజంగా ఆలోచన చేయాల్సిన పరిస్థితి. విశాఖపట్టణంలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్ పెడితే ఖర్చు ఏమీ ఉండదు. అక్కడ ఇప్పటికే పూర్తిగా అన్నీ ఉన్నాయి.

(జై జగన్ అంటూ ఉత్తరాంధ్ర ప్రాంత సభ్యులు నినాదాలు చేశారు)

